Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(94)

మల్లన రాజశేఖర చరిత్ర పరామర్శము

డాక్టర్ కుమారి పుల్లూరి ఉమ.
ఎం.ఏ. పిహెచ్.డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

maj Foundation Ch

. Gurukul Kangr

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
D 6747

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

మల్లన రాజశేఖర చరిత్ర-
పరామర్శము

GURUKUL KANGRI LIBRARY
Accession
Class on
Cat on
Tag etc.
Checked
Any Other
6747

पुस्तकालय
पुस्तकालय

"Forwarded free of Cost and with the Complements of the Department of Education, Government of india New Delhi".

డాక్టర్ కుమారి పుల్లూరి ఉమ,
ఎం.ఏ. పిహెచ్.డి.

ఆంధ్రోపన్యాసకురాలు - రాజధాని కళాశాల,
మద్రాసు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Mallana's Rajasekhara Charitra - A study"
Doctoral Thesis of Dr. P. Uma, Professor of
Telugu, Presidency College, Madras - 600 005.

ప్రథమ ముద్రణము :
August 1985

ప్రతులు : 1000.

వెల : రూ. 36/-

సర్వ హక్కులు రచయితవి.

ప్రతులకు :

అపర్ణా ప్రచురణలు,
16, 4 వ వీధి,
లక్ష్మీనగర్,
వంగవల్లూర్,
మద్రాసు - 600 061.

ముద్రణము :

ఫ్రీడమ్ ప్రెస్,
528, టి. హెచ్. రోడ్,
మద్రాసు - 21.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా తల్లిదండ్రులకు

జానకీరాఘువేశ్వరులు జగతి నేడు
సంభవించిరని యాశ్చర్యమొంద
దైవస్వరూపులే తల్లిదండ్రులు నాగ
భువియందు వెలిగిరి పుణ్యమొదవ.
సత్యధర్మములలో సతతంబు మెలగుచు
నన్యోన్య మైత్రిని నాచరించి
శాంత సౌశీల్యాది సద్గుణ గరిమతో
నియతిగా గడిపిరి నిమ్మ లెల్ల.

పూర్వ పుణ్య ఫలము పొందితి కాదొకో
వారి నిసువునైతి వరము పొంది
శతసహస్రకోటి సాంజలు లర్పించి
కాంతు తీరనిత్తు గ్రంథసుమము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిప్రాయం

రాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాల్లో లెక్కకెక్కిన మల్లన అదృష్టవంతుడు. మల్లన రచించిన కావ్యం రాజశేఖర చరిత్ర. ఇదొక ప్రబంధం. ఈ ప్రబంధాన్ని తిమ్మరుసు మంత్రికి మేనల్లుడయిన నాదెండ్ల అప్పనకు మల్లన అంకితం చేసినాడు. తన లోకజ్ఞతవల్ల రాయల ఆస్థానంలో ఒక దిగ్గజపీఠాన్ని మల్లన అలంకరించాడు. అష్టదిగ్గజాల్లో ఒకడైన తర్వాత మల్లన రచించిన కృతులు ఏమిటో మనకు తెలియదు. మొత్తానికి మల్లన ఏకైక కావ్యపుత్రిక రాజశేఖర చరిత్ర.

యుగ ధర్మాన్ని బట్టి ప్రబంధంగా రూపొందిన కావ్యం రాజశేఖర చరిత్ర. ఇతివృత్తవరణంలో, కథా నిర్వహణలో, పాత్రపోషణలో, సన్నివేశ చిత్రణలో, వర్ణనల్లో కొంత మౌలికతను ప్రదర్శించడానికి మల్లన చేసిన ప్రయత్నం మెచ్చదగింది. మనువసు కళాపూర్ణోదయాది ప్రబంధాల సహపంక్తిస్థానం రాజశేఖర చరిత్రకు లభించ లేదన్నది నిజమే. మల్లన రాజశేఖర చరిత్రకు తగినంత వ్యాప్తి, పాఠకాదరణ కలుగలేదు. ఈ విషయాన్ని గుర్తించిన కుమారి ఉమ తన పరిశోధనకు రాజశేఖర చరిత్రను స్వీకరించి సమగ్రమైన ఒక సిద్ధాంత వ్యాసాన్ని రచించడం, డాక్టరేట్ పట్టాన్ని పొందడం పైగా దాన్ని ప్రచురించడం సంతోషించదగ్గ విషయం. అందుకు ఈ గ్రంథ రచయిత్రిని అభినందిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లన మీద సాధికారికమైన విమర్శ గ్రంథ మిది. రాజశేఖర చరిత్రలోని ఇతివృత్తాది సాహిత్య విమర్శ వరకే పరిమితం కాకుండ మల్లన భాషా పరిశీలనకు కూడా సముచిత ప్రాధాన్యాన్ని రచయిత్రి ఇవ్వడం ప్రశంసార్హం. ఇందులో మల్లన భాషను చక్కగా విశ్లేషించినందువల్ల తెలుగు భాషా పరిణామ జిజ్ఞాసువులకు కూడా ఈ గ్రంథం ఆకర్షణీయం. ఛందోవిశేషాలు సమకాలీన సాంఘిక జీవిత విశేషాలు కూడా ఈ విమర్శ గ్రంథంలో ప్రస్తావించబడి వుండడం గమనార్హం. రాజశేఖర చరిత్రకు ఇదొక సమగ్రమైన విమర్శ గ్రంథం. ఈ విమర్శ గ్రంథంలో అతిశయోక్తులు లేవు. విమర్శలో చాటిన అంశాలకు తగిన ఉదాహరణలివ్వడం మెచ్చదగిన విషయం. తెలుగు ప్రబంధ వాఙ్మయ విమర్శగ్రంథాలలో డా॥ ఉమ రచించిన ఈ పరామర్శ గ్రంథానికి సముచితమైన స్థానం, పాఠకాదరణ తప్పక లభిస్తుందని ఆశయం.

జి. ఎన్. రెడ్డి,

ఉపాధ్యక్షులు,

తిరుపతి, ఆంధ్రప్రదేశ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభినందన

మాదయ్యగారి మల్లన శ్రీ కృష్ణదేవరాయల అష్ట దిగ్గజములలో నొకడు. రాయవాచక శ్రీ కృష్ణరాయ విజయములలో ఇతడు రాయల విజయ యాత్రలలో పెద్దన తిమ్మనలతో కూడ పోయెడివాడని యున్నది. అష్ట దిగ్గజములలో పెద్దవారు ఈ ముప్పురే. మిగిలినవారు చిన్నవారు కాబట్టి రాయల వారికి అంకిత మీయలేదు. అందరిలోను మల్లన పెద్దవాడు కాబట్టి అతడు రాయల కీమక సర్వశిరః ప్రధాని తిమ్మరుసు యొక్క మేనల్లుడును అల్లుడును అయిన అప్పనామాత్యునికి క్రీ. శ. 1511 లో అంకితమిచ్చెను. ఇందుకు కారణము లేకపోలేదు. రాయలింకను జైత్ర యాత్రాదులు ప్రారంభించి యుండక పోవుటయే. వాటికింకను తిమ్మరుసే ప్రధానుడు. తిమ్మరుసు మహామంత్రి మూలకముగా రాయలవారి భువన విజయమును మల్లన చేరియుండును.

ఇది కృష్ణరాయల యుగమని చాల మంది అభిప్రాయము. చాల వరకు సమంజసమే కాని, ఈ యుగము సాళువ నరసింహరాయల నాటి పిల్లలమర్రి పిన వీరభద్రుని శృంగార శాకుంతలముతో ప్రారంభమగు చున్నదనుట నిజము.

ఏక నాయకాశ్రయమై అష్టాదశ వర్ణనల తోడి కావ్యము ప్రబంధ మను నూతన కావ్య ప్రక్రియా నిర్వచనమునకు సరిగా నుండును. సృజ నాత్మక రచనల ప్రారంభ కాలము. మల్లనది పిన వీరభద్రుని పద్ధతి. మల్లన చక్కని కథను కాదంబరి, విక్రమార్కుని కథలలోని అంశము లను గ్రహించి, ఊహా ప్రపంచమున చదువరులు విహరించునట్లు కథను అల్లినాడు. ఈ కథాంశ సంగ్రహ వివరణమును సిద్ధాంతముద్వారా రచయిత్రి చక్కగా నిరూపించినారు.

నాడు శైవ మత ముండినను తగ్గుమొగమై వైష్ణవము ప్రాధాన్యము కింద సాగినది. కవులు శైవులుగా నుండినను వీరశైవులు గారు. శంకరా ద్వైతులు. ఇచ్చట రచయిత్రి చెప్పినది. కర్ణాటక దేశ వీరశైవమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కారము చెంది ఆంధ్ర దేశమున ఆరాధ్య శైవముగ మార్పు పొందె నది' అన్నది కొంత చరిత్ర దూరము. పండిత త్రయము వేదములను వదలలేదు. మల్లికార్జున పండితారాధ్యుడు బసవేశ్వరుని చూడలేదు. కాబట్టి తెలుగువారు ఇతరులను అనువదించిన వారు కారు.

ఈ రాజశేఖర చరిత్రకు అనంతర కవులు ప్రాధాన్యమీయక పోవుటకు కారణము రాయలు పెద్దన తిమ్మనాదుల రచనల పొందే కారణము.

కావ్యమున పాత్ర చిత్రణ. రస నిర్వహణ ఔచిత్య విచారాది విమర్శ నీయంశములను గూర్చి పరిశోధన ప్రశంసనీయము. భాషా విషయమున ఈ సిద్ధాంత వ్యాసములు విపులముగ చర్చించుట విశేషము. ఇది ఆధునిక మార్గమున చారిత్రక వ్యాకరణ రచనకు చాల సహాయకారి.

ఇట్టి సాహిత్య భాషా పరిశోధనను శాస్త్రీయ మార్గమున నిర్వహించిన కుమారి. ఉమ అభినందనీయురాలు. సారస్వత ప్రపంచము దీనిని ఆదరించును గాక!

ఆచార్య కోరాడ మహాదేవశాస్త్రి, ఎమ్. ఏ. డి. లిట్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞత

ఈ పరిశోధన చేయుట కవకాశము కలిగించిన ప్రభుత్వ కళాశాల అధ్యక్షులకు, మదరాసు విశ్వవిద్యాలయాధికారులకు హృత్పూర్వక ధన్యవాదములు.

నా పరిశోధనము నిరాటంకముగ సాగించుట కన్నివిధముల సహాయపడి ప్రోత్సహించిన మా తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య సాళ్వ కృష్ణమూర్తిగారికి,

పరిశోధనకు పర్యవేక్షకులుగనుండి తగిన సలహాల నిచ్చిన డా॥ ఎల్. బి. శంకరరావుగారికి,

సముచితమగు ననుశీలనముతో, పరిశోధనకు సహాయము చేసిన డా॥ డి. చిన్నికృష్ణయ్యగారికి—

నా కృతజ్ఞతలు.

తాళపత్ర ప్రతిని చూచుటకు ననుమతించిన తంజావూరు సరస్వతీ పుస్తక భాండాగారాధికారులు స్మరణీయులు.

ఈ గ్రంథమును అచ్చొత్తించుటకు ఆర్థిక సహాయము చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యా సాంస్కృతిక శాఖకు నా ధన్యవాదములు.

అడిగినంతనే ఈ నా గ్రంథమును పరిశీలించి 'అభిప్రాయము' అందించిన ఆచార్య జీ. యన్. రెడ్డిగారికి, ఆచార్య కోరాడ మహాదేవ శాస్త్రిగారికి నా నమస్సుమనస్సులు.

పుల్లూరి ఉమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవేశిక

కవి పరిచయము :

రాజశేఖర చరిత్రమును ప్రబంధీకరించినది మాదయగారి మల్లన. ఇతడు శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానము నలంకరించిన అష్టదిగ్గజములలో నొకడనుట అనుశ్రుతివార్త. సాహితీ విమర్శకులు పలువు రీ యంశము నామోదించియున్నారు. ఆంధ్రకవి వతంసులు మల్లన నామాభిఖ్యులు పెక్కురగుటచే నితడు మాదయగారి మల్లనగ పితృనామపూర్వుడై ప్రశస్తుడయ్యెను. ఈకవి శౌనకస గోత్రుడు, శంకర భక్తుడు, సత్ కవీశ్వరుడు [1-13], అయ్యంకి పురాగ్రహార దానగృహీత, అఘోర శివాచార్యుని అంతేవాసి.

కృతి విషయము :

రాజశేఖర చరిత్ర సమగ్ర సుందర ప్రబంధము. నాయకుడు రాజశేఖరుడు. నాయిక కాంతిమతి. నాయకుని వీరకృత్యాదులు మొదటి భాగమునను, ప్రణయ పరిణయాదులు తరువాతి భాగమునను, వర్ణితములైన మూడాశ్వాసముల కావ్యము. కావ్యగీతికకు కవి ఆత్మీయత అంతర్లయాపాది. ప్రబంధమున మల్లన మాహేశ్వర భక్తి అంతర్వాహిని.

ఆనాటి ప్రబంధముల కేమాత్రము తీసిపోని సులక్షణము లిందు కలవు. కథాగమనము, పాత్రపోషణము రసపుష్టి, రచనారామణీయకము, అలంకారదీప్తి మున్నగు ప్రబంధ శోభాకర శిల్ప చతురిమతో సర్వాంగసుందరముగ పొలుపొందు ప్రబంధ రాజమిది. విసుగుదలలేని కథాగతి, దాని కనువుగ హితమితమగు ప్రకృతి వర్ణనలు, నముచిత రస భావ రమ్యత, సహజ సరళ శైలి మున్నగు ప్రశస్తాంశములతో ప్రతి పద్య హృద్యముగను ప్రతిష్ఠితమైన ప్రబంధము రాజశేఖర చరితము.

కావ్యావతరణిక :

కావ్యమున కవతారిక ప్రథమాంగము. ఇందలి చారిత్రకాంశములు కృతి కర్తృ సూచనమునకును, కావ్యపరిచయాది విషయములు కవి ఆత్మీయతాదర్శనమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కును సహకరించును. ప్రారంభమున పద్యపంచకమున దైవస్తుతికలదు. శ్రీ వేంకటగిరినాథుడు, మహాదేవుడు, చతుర్ముఖుడు, వాణి, విఘ్నేశ్వరుడు మల్లనకు. వరుసగ నారాధ్యులు. అమరభాషా కవులెల్లరు వంద్యులు. గీర్వాణ కుసుమ గుచ్ఛమునందలి నెత్తావిని తెనుగున వర్వచేసిన కవిత్రయమను పవమాన మితనికి హృదయాహ్లాది. ఔచిత్య నిర్వహణము, గాఢార్థప్రతిపాదనము అను కవితాగుణము లితనికి ఆదరణీయములు.

కృతిపతి :

తిమ్మరుసు మంత్రికి మేనల్లుడు, అల్లుడు నగు నాదిండ్ల అప్పన ఈ కావ్య కృతిపతి. ముప్పదిరెండు గద్య పద్యములయందు కృతిపతి వంశాభివర్ణనము కలదు. కృతి భర్త కౌశిక గోత్రుడు, ఆరువేల నియోగి బ్రాహ్మణుడు. మంత్రి నామన ఇతని వంశప్రతిష్ఠాపకులలో పూర్వుడు.

సాళువ తిమ్మరుసు సోదరి కృష్ణమాంబ. కృష్ణమాంబ నాదిండ్ల తిమ్మనకు భార్య. వీరి తనూజులు కోనయ, అప్పన, గోపన అనువారలు. వీరిలో అప్పన సాళువ తిమ్మరుసు కుమార్తె లక్ష్మమాంబను వివాహమాడి తిమ్మరుసున కల్లుడయ్యెను.

షష్ఠ్యంతములు, ఆశ్వాసాంతములు నగు పద్యములందట్టి నాదిండ్ల అప్పన రూపవంతుడు, వివేకి, విక్రముడు, వైష్ణవుడు, కృష్ణమంత్రోపాసకుడు. దానశీల మితని మహోన్నతగుణము.

ఆనాటి ప్రబంధ ప్రణాళికయందు నిండుగ నిముడదగిన లక్ష్యగ్రంథమని శ్లాఘించుచు శ్రీ వీరేశలింగం పంతులుగారు క్రీ॥ శ॥ 1899 లో నీ గ్రంథమునకు ప్రథమ ముద్రణావకాశమును కలిగించిరి. క్రీ॥ శ॥ 1937 లో వెలువడినది, శ్రీ వందిరాజు చలపతిరావుగారి ద్వితీయ ప్రచురణము. క్రీ॥ శ॥ 1967 లో శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల పీఠికతో ఆంధ్ర సాహిత్య అకాడమీవారు తృతీయ ముద్రణ గావించిరి.

ప్రబంధములనగనే యందలి సుదీర్ఘవర్ణనలు, విశృంఖలమగు శృంగారము, పాండితీమండితమును, జటిల సమాస బంధురమునగు ఆలంకారికశైలిగల రచనలు పాఠస్వతేయులకు సాక్షాత్కరించును. కాని అష్టదిగ్గజకవులలో పేరెన్నిక గన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాడును, ప్రబంధ నిర్మాణ దక్షుడునగు మాదయగారి మల్లన రాజశేఖర చరిత్ర ఇక్షువునుండి గ్రహించిన రసము. అనవసరములు, ననౌచిత్యములు, నపుష్టార్థములు మున్నగునవి పరిహరింపగా శేషించిన సారమువలె నిది యందఱకు నాస్వాద యోగ్యమైనది.

ఇందు వర్ణన లున్నవి. కాని యవి దీర్ఘములు కావు. సంక్షిప్త సుందర ములు. రసవాహిని యున్నది. కాని యది స్వైరవిహారము గావింపలేదు, ప్రసన్న గంభీరస్రవంతి. సమాసబంధమున్నది, కాని శబ్దాడంబర వేష్టితము కాదు. పేశల సుధామయోక్తులు.

ఈ దృశాలంకృత మూర్తియగుటవలననే కాటోలు, బండారు తమ్మయ గారు, చేకుమళ్ళ అచ్యుతరావుగారు, వోణంగి శ్రీరామ అప్పారావుగారు ఈ ప్రబంధరాజమునకు భక్తితో కైమోడ్పు లొసంగిరి. ఈ కారణముచేతనే నేనును దీనిని పరిశోధనకర్హమగు ఉత్తమగ్రంథముగ స్వీకరించితిని.

సిద్ధాంతవ్యాసమునలేని కొన్ని విశేషాంశములను ముద్రణలో చేర్పించితిని. మల్లన ఆత్మీయత, శాక్తము అనునని. క్రియా నిర్మాణమునందు సిద్ధాంత గ్రంథమునలేని ప్రణాళికను గ్రహించితిని. ఇందుకు నాకు తోడ్పడిన గ్రంథము "డాక్టర్ నేతి అనంతరామశాస్త్రిగారి శ్రీనాథ భాషా పరిశీలన'.

ఈ సిద్ధాంతవ్యాసమున రెండుభాగము లున్నవి. ప్రథమవిభాగమున సాహి త్యాంశ సమీక్ష కలదు. ద్వితీయవిభాగమున కావ్యభాషా పరిశీలనమున్నది.

వర్ణనాత్మకదృష్టితో నిందలి భాషవ్యాకరింపబడినది. ధ్వనులు - ధ్వని మార్పులు, సంధి, నామము, లింగము, వచనము మున్నగునవి వివరింపబడినవి.

ఒక ప్రబంధము నిట్లు ద్విధాకరించి పరిశీలించు నిమిత్తమే పరిమాణమున చిన్నదగు నీ కృతిని పరిశోధనకు గ్రహించితిని.

ఈ సిద్ధాంతవ్యాసమున అనుబంధము కలదు. అందు పరిశోధన కుపకరించు శాసనములు, మల్లనను సమాదరించిన లాక్షణికులు కొంద ఱుదాహరించిన ప్రయో గములు, ప్రబంధశబ్దవిచారము - సమన్వయము, పాఠాంతరములు, క్రియాధాతు వులు - శబ్దపల్లవములు అను విషయములు ప్రస్తావింపబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకేతములు - వాని స్వరూపార్థములు

అధి.	అధికరణము
అధ్యా.	అధ్యాయము
ఆం. సా. అ.	ఆంధ్ర సాహిత్య అకాడమీ
ఆ. ఆం.	ఆధునికాంధ్రము
అచ్చిక.	అచ్చికపరిచ్ఛేదము
ఆశ్వా.	ఆశ్వాసము
ఉ. పు.	ఉత్తమ పురుష
ఉదా.	ఉదాహరణము
ఏక.	ఏకవచనము
ఔచిత్య.	ఔచిత్య విచారచర్చ
కారక.	కారక పరిచ్ఛేదము
కావ్య అలం.	కావ్యాలంకార సంగ్రహము
కాళ. మా.	శ్రీ కాళహస్తి-మాహాత్మ్యము
కు. సం.	కుమార సంభవము
క్రియా.	క్రియాపరిచ్ఛేదము
చిం.	చింతామణి
చూ.	చూడుము
తత్సమ	తత్సమ పరిచ్ఛేదము
తద్ధిత	తద్ధిత పరిచ్ఛేదము
ద్వి. భా.	ద్వితీయ భాగము
ధ్వ. లో.	ధ్వన్యాలోకము
న.	నపుంసకలింగము
నా. శా.	నాట్యశాస్త్రము
పద్య.	పద్యము
పరి.	పరిచ్ఛేదము
పుం.	పుంలింగము
ప్ర.	ప్రథమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకీర్ణ.	ప్రకీర్ణ పరిచ్ఛేదము
ప్రౌఢ.	ప్రౌఢ వ్యాకరణము
బహు.	బహువచనము
బాల.	బాలవ్యాకరణము
భా.	భాగము
భా. ప్ర.	భావ ప్రకాశనము
భూత.	భూతకాలము
మం.	మంజువాణి
మ. పు.	మధ్యమ పురుష
రా. శే. చ.	రాజశేఖర చరిత్రము
రామా.	రామాయణము
వాక్య.	వాక్యపరిచ్ఛేదము
వ్యా. సం. స.	వ్యాకరణ సంహితా సర్వస్వము
విశ.	విశేషణము
శ. ర.	శబ్దరత్నాకరము
శ్లో.	శ్లోకము
సంధి.	సంధిపరిచ్ఛేదము
సమాస.	సమాస పరిచ్ఛేదము
సర్వ.	సర్వనామము
సూ.	సూత్రము
స్త్రీ.	స్త్రీలింగము
C. G. D.	**Comparative Grammar of Dravidian Languages**
P.	**Page**
T. V. B.	**Telugu Verbal Bases**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లన రాజశేఖర చరిత్ర - పరామర్శము

విషయసూచిక

సాహిత్యవిభాగము

అధ్యాయ సంఖ్య.	విషయము		పుట
1	అష్టదిగ్గజములు - మల్లన	....	3
2	కృతికాల నిర్ణయము	....	7
3	మూలము - ఇతివృత్త వైలక్షణ్యము	....	13
4	పాత్రచిత్రణము	....	19
5	రసనిర్వహణము	....	29
6	వర్ణన వైశద్యము	....	35
7	శైలి	....	49
8	ఔచిత్యవిచారము	....	70
9	మతదృష్టి	....	89
10	సాంఘిక వ్యవస్థ	....	101
11	ఛందః పరిశీలనము	....	107

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషావిభాగము

అధ్యాయ సంఖ్య.	విషయము		పుట
1.	ధ్వనులు - ధ్వనిమార్పులు	....	117
2,	సంధి	....	122
3.	నామములు (Nouns)	....	130
4.	లింగము (Gender)	....	139
5.	వచనము (Number)	....	140
6.	విభక్తి (Declension)	....	142
7.	సర్వనామములు (Pronouns)	....	150
8.	సంఖ్యావాచకములు (Numerals)	....	154
9.	క్రియా - నిర్మాణము (Verbs)	....	158
10.	విశేషణములు (Adjectives)	....	182
11.	అవ్యయములు (Adverbs)	....	185
12.	పదకల్పముల వర్ణకములు (Clitics)	....	187
13.	వాక్యనిర్మాణము (Syntax)	....	189
14.	అర్థ విపరిణామము (Semantics)	....	192

అనుబంధము

1.	శాసనములు మొదలగునవి తిప్పలూరి కైఫీయతు	....	199
2.	మల్లన ప్రామాణికత	....	203
3.	ప్రబంధ శబ్దవిచారము - సమన్వయము	....	209
4.	పాఠాంతరములు	....	219
5.	దేశ్యక్రియాధాతువులు - శబ్దపల్లవములు	....	230
	ఉపయుక్త గ్రంథసూచిక	....	237

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్య విభాగము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అష్టదిగ్గజములు - మల్లన

శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానమును అష్టదిగ్గజ కవులలంకరించియుండిరని ప్రసిద్ధి. రాజశేఖరచరిత్రకారుడగు మాదయగారి మల్లన ఆ అష్టదిగ్గజ కవులలో నొకడుగా పరిగణింపబడుచున్నాడు. రాయల ఆస్థానము నలంకరించిన అష్ట దిక్కవీశ్వరులు ఎవరు? అను విషయమై పండితులలో భేదాభిప్రాయములు కలవు. ఈ విషయమును వివిధపండితుల వాదములతో పరిశీలించి వారిలో మాదయగారి మల్లన ఒకడను విషయమును స్థాపింపవలసియున్నది.

వస్తుగుణముల సంఖ్య వాసి కెక్కినపుడు ఆ వస్తుసంఖ్యను ప్రశస్తరూఢ్యర్థ పరిమాణ చిహ్నమున పిలుచుట రాజాస్థానములలోని యొక సంప్రదాయము. ముఖ్యముగా కవి, పండితుల సంఖ్య కిట్టివి నిర్దేశింపబడినవి.

విక్రమార్కుని యాస్థానమున నవరత్నములనుపేర తొమ్మండుగురు కవి, పండితు లున్నట్లు ప్రసిద్ధి.[1]

దక్షిణదేశమున పాండ్య మండలమున మధుర రాజు సభయందు పండ్రెండుగురు కవీశ్వరు లుండెడివారనుట కాధారములు కలవు.[2]

ఆస్థానమున నష్టదిగ్గజములవంటి వా రుండినట్లు చెప్పుట వైష్ణవ సంప్రదాయము. విశిష్టాద్వైత ప్రవక్తలు శ్రీ రామానుజులవారి సభలో అష్టదిగ్గజము లుండెడివారు. అపర రామానుజులైన మణవాళ మహామునుల సభలోను అష్టదిగ్గజము లుండిరి.[3]

---

1. "ధన్వంతరి క్షపణ కామర సింహ శంకు
   భేతాళ భట్ట ఘట కర్పర కాళిదాసాః
   ఖ్యాతో వరాహ మిహిరో నృపతే స్సభాయాం
   రత్నాని వై వరరుచిర్నవ విక్రమస్య"

2. నత్కీరాది కవీంద్రులన్ దివిషదన్న ప్రాయ వాగ్గుంభ సం
   పత్కావ్య ప్రతిపాదన ప్రతిభులన్ పన్నిద్దఱన్ శైవ సం
   విత్కాసార మరాళరత్నముల తద్విద్యా రసాపేక్ష భూ
   భృత్కంఠీరవుడుంచె సంపదల తృప్తింబొందగా జేయుచున్.

   కాళ. మా. 3-145.

3. ఆముక్తమాల్యదా సౌందర్యము-పుట. 322. డా. కోటీశ్వరరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విషయములవలన క్రీ. శ. 12 వ శతాబ్దమునకు పూర్వమే 'అష్టదిగ్గజములు' అను సంప్రదాయమున్నదని స్పష్టమగుచున్నది. ఈ అష్టదిగ్గజములు మతమునకు సంబంధించినవారు. అష్టదిగ్గజ సంప్రదాయమును సాహిత్యమున ప్రవేశపెట్టినవారు కృష్ణరాయలు. వీరి యాస్థానమున అష్టదిగ్గజ కవు లుండిరనుటకు శాసనాధారము కలదు.[4] తిప్పలూరు శాసనమువలన నాడు అష్టదిగ్గజ కవులు రాయల ఆస్థానమున నుండిరనుట స్పష్టము. అష్టదిగ్గజ కవీశ్వరులు, ఆ వంశీయులు, ఈ గ్రామదాన గృహీతలు.

భువన విజయమున అష్టదిగ్గజములు ఆసీనులై తమ కవితామోదమును ప్రసరింప చేయుచుండిరట.[5]

మైసూరు ప్రాంతమున నందిదుర్గలో సోమశంకరస్వామి ఆలయమున గల శాసనములో అష్టదిగ్గజముల విషయము కలదు.[6] ఇది పదినేడు శ్లోకములు గల సంస్కృత శాసనము. అందు ఎనిమిదవ శ్లోకములో అష్టదిగ్గజముల ప్రశంస కలదు. ఈ శాసనకాలము క్రీ. శ. 1527 అని చారిత్రక నిర్ణయము.

రాయలసభ అష్టదిగ్గజ శోభితమనుట హేతుసిద్ధము. అష్టదిగ్గజ కవుల నిర్ణయమున సాహితీ విమర్శకులలో భిన్నాభిప్రాయములు కలవు.

---

4. **Local Records. Vol. II. P. 356.**
   Compiled by C. P. Brown - Thippaluru Kaiphiyath.
   చూ. అనుబంధము.

5. **History of Telugu Literature by Chenchayya and Bhujanga Rao. P. 76.**

6. యత్కీర్తిః భువనైక భూషణ మభూద్యస్య ప్రసాదాన్నరాః
   సర్వేరాజ సమానతా ముపగతా స్సంప్రాప్య విత్తంబహు
   యస్యాష్టాకవి దిగ్గజాః పృథుయశోభారై ర్జగచ్ఛోభనా
   యద్దానోదక సామ్యమేవ సరితా మాసేతు శీతాచలమ్.

   Bulletin of the Govt. oriental manuscript Library No. II. P. 41. నంది దుర్గాలయ శాసనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా. నేలటూరి వేంకటరమణయ్యగారు పెద్దన, తిమ్మన, ధూర్జటి, మల్లన, రామరాజ భూషణుడు, రామకృష్ణ కవి, పింగళిసూరన, రుద్రకవి అష్టదిగ్గజములనిరి.[7]

శ్రీ చాగంటి శేషయ్యగారు అష్టదిగ్గజములలో నైదుగురుమాత్రమే తెలుగు కవులనియు తక్కిన ముగ్గురు సంస్కృత కర్ణాట కవులనియు చెప్పిరి.[8] అల్లసాని పెద్దన, నంది తిమ్మన, దూర్జటి, మాదయగారిమల్లన, అయ్యలరాజు రామభద్రుడు వీరైదుగురు రాయల ఆస్థానమున అష్టదిగ్గజములవారని నిరూపించిరి.

డా. నిడదవోలు వెంకట్రావుగారు అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మాదయగారి మల్లన, ధూర్జటి, తెనాలిరామలింగ కవి, రామభద్రకవి, చింతలపూడి ఎల్లన, కందుకూరి రుద్రకవి అష్టదిగ్గజముల వారనిరి.[9] ఈ సందర్భమున వారితర విమర్శకుల అష్టదిగ్గజ నిర్ణయముల పట్టిక నిచ్చిరి.

గోల్కొండ సంస్థానములలో నష్టదిగ్గజ కవు లుండెడివారని తూర్పు గోదావరి మండలమున పెద్దాపురము సంస్థానములో శృంగారకవి, మధురకవి, బంధకవి, దిట్టకవి, నిమిషకవి, త్వరకవి, ఘోరకవి, శతఘంట కవి యని అష్ట దిగ్గజకవు లుండెడివారని కార్వేటినగర సంస్థానమున అష్టదిగ్గజకవు లుండినట్లు తెలిపిరి. ఈ సంప్రదాయప్రవేశము రాయల యుగముననే జరిగినదనుట నిస్సందేహము.

కావున రాయల ఆస్థానమున అష్టదిగ్గజములను బిరుదు వాచకముతో కవి పండితు లుండిరనుటకు రెండు శాసనాధారములు కలవు. భువనవిజయమునం దష్ట దిగ్గజ సింహాసనము లుండి కాలానుగుణముగ నాస్థానమును కవిపండితు లాక్రమించుచుండిరి. మంత్రి తిమ్మరుసువంటి ఆప్తుల మాటల ననుసరించి భువన విజయ సభాభవనము పండిత ప్రకాండులచే నలంకరింపబడుచుండెడివని ఊహింప వచ్చును. కావున కవి పండితు లెప్పటి కప్పుడు మారుచు సమయమునుబట్టి అష్టదిగ్గజములుగ ప్రశస్తి కెక్కుచుండి రనవచ్చును.

---

7. Studies in History of the 3rd Dynasty of Vijayanagara. P. 421.
8. ఆంధ్ర కవితరంగిణి సప్తమ సంపుటము. పు. 144-145.
9. ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక 1955. అష్టదిగ్గజములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కారణముచేతనే ఆనాడు వెలసిన కావ్యములయందు అష్టదిగ్గజకవులను పేరుగాని తద్విషయములు కాని ప్రస్తావితము కాలేదు. విమర్శకులకు కొఱుకరాని కొయ్య యైనది.

అష్టదిగ్గజకవు లెవరను విషయమున భేదాభిప్రాయము లున్నప్పటికి విమర్శకు లెల్లరును మల్లనను అష్టదిగ్గజకవులలో నొకరుగా నంగీకరించియున్నారు.

రాయవాచకమున "అప్పాజీ మొదలైన నియ్యోగులలో నున్న ముక్కు తిమ్మయ్య, అల్లసాని పెద్దన, మాదనగారి మల్ల మొదలైనవారు విన్నపం చేసినందులకు,"[10] అని ముగ్గురు కవుల పేరులు కలవు.

కుమార ధూర్జటి వ్రాసిన కృష్ణరాయ విజయమున మల్లన ప్రసక్తి కలదు.

తే-గీ. సరస సాహిత్యరచన విస్ఫురణ మెరయ
సార మధురోక్తి మాదయగారి మల్ల
నార్యుడల యల్లసాని పెద్దార్యవరుడు
ముక్కు తిమ్మన మొదలైన ముఖ్యకవులు.[11]

పోలూరి గోవింద మంత్రికృత 'రాగ తాళ చింతామణి'[12] లోని పూర్వకవి స్తుతిలో.

సీ. "పెద్దార్య తిమ్మార్య బినవీర నార్యుని
రామభద్రు తెనాలి రామకవిని

తే-గీ. మల్లనాభిఖ్యు ధూర్జటి మఱియు సంకు
సాల సింగార్యు వెంగార్యు సరసులయిన
ప్రాక్త నాంధ్ర కవీంద్రుల ప్రస్తుతించి
యాధునికులైన సుకవుల నభినుతింతు."

పెద్దన, తిమ్మనాదులతో మల్లనను నుతించియుండుటవలనను నితడష్టదిగ్గజకవులలో నొకడనుట స్పష్టము.

ఆధునిక విమర్శకులలో శ్రీ గురజాడ శ్రీరామమూర్తి, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి తప్ప తక్కిన వారందరును మల్లనను అష్టదిగ్గజకవులలో చేర్చిరి.

---

10. రాయవాచకము. పుట-89.
11. కృష్ణరాయ విజయము - కుమార ధూర్జటి. [పుట-71-72]
12. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమువారిచే ముద్రితము. 1950.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లన రాయల యాస్థానమును ప్రవేశించుటకు మంత్రి తిమ్మరుసు కారణము కావచ్చును. తిమ్మరుసు మేనల్లుడు నాదెండ్ల అప్పన మల్లన రాజశేఖర చరిత్రమునకు కృతి భర్త. నాదెండ్ల అప్పనకు తిమ్మరుసు మంత్రికి గల బాంధవ్యమువలన నాదెండ్ల అప్పనమాట ననుసరించి మల్లనను తిమ్మరుసు రాయల యాస్థానమున చేర్పించియుండునను విమర్శకాభిప్రాయము సహేతుకము.

అష్టదిగ్గజపీఠము నాక్రమించుటలో కవిపండితులలో తీవ్రమైన స్పర్థ యుండి యుండును. వారి వారి బుద్ధి సామర్థ్యము ననుసరించి వా రాయాపీఠముల నాక్రమించి యుందురు. ఇవి యథాక్రమముగ జరుగుటవలన మనకీ విషయము గ్రంథస్థమగుట కవకాశము లేకపోయెను.

రాయల ఆస్థానమున నున్న కవు లెల్లరును తమ కృతిని రాయల కంకిత మీయలేదు. కవుల కట్టి నిబంధనము లేదు. వారు నిరంకుశులు. తమ మనోభీష్టము ననుసరించి తమ కృతులకు పతుల నిర్ణయించిరి. మల్లనయు రాయల ఆస్థానమునకు రావలయునన్న కాంక్షతో తన కృతిని నాదెండ్ల అప్పన కొసగి అతని సలహాపై పెద్దన తిమ్మనల ప్రక్క చేరెను. కృతికాలము 1512 అని పూర్వ శాసనాధారములవలన నిర్ణయింప వీలగుచున్నది.[13] తదనంతరమే మల్లన రాయలకు పరిచయమయి ఉండును.

కృతికాల నిర్ణయము

ఈ కృతి కాలవిషయమున విమర్శకులలో భిన్నాభిప్రాయములు కలవు.[1]

విమర్శకులు :	కాలనిర్ణయము :
(a) శ్రీ వీరేశలింగం	హూణశకము - 1540.
(b) శ్రీ చాగంటి	క్రీ. శ. 1510 - 1515.
(c) శ్రీ చేకుమళ్ళ అచ్యుతరావు	క్రీ. శ. 15 వ శతాబ్దము.
(d) శ్రీ పోణంగి	క్రీ. శ. 1515 పూర్వము.
(e) శ్రీ పుట్టపర్తి	మనుచరిత్ర రచనానంతరము, మనుచరిత్ర రచన కాలము 1523-24 అని చారిత్రక నిర్ణయము.

---

13. చూ. అధ్యాయము, కృతికాలనిర్ణయము. పుట-8.
1. (a) ఆంధ్రకవుల చరిత్రము - 2 వ భాగము, పుట. 62.
   (b) ఆంధ్ర కవితరంగిణి - సప్తమ సంపుటి. పుట. 202.
   (c) ఆంధ్ర వాఙ్మయచరిత్రము - ద్వితీయ భాగము. పుట. 291,
   (d) అష్టదిగ్గజములు - శ్రీ మాదయగారి మల్లన.
   (e) రాజశేఖర చరిత్రము - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ముద్రణ- పుట, VIII.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై విషయాంశములవలన కొందరు విమర్శకుల యభిప్రాయమున నీ కృతి రచనకాలము 15 వ శతాబ్దమనియు, మరికొందరి యభిప్రాయమున 16 వ శతాబ్ది పూర్వార్ధమనియు తెలియుచున్నది. ప్రస్తుతము వారి యభిప్రాయములను పరిశీలించి యితరములగు నాధారముల సహాయముతో కృతి రచనకాలము నిర్ణయింపవలసి యున్నది.

శ్రీ వీరేశలింగంగారు ఈ కవి యించుమించుగ హూణశకము 1540 ప్రాంతమువఱకు బ్రతికియుండెనని చెప్పవచ్చుననిరి. వీరు చూపిన చారిత్రకాధారములు మూడు. కృతి భర్తయగు నాదెండ్ల అప్పన తిమ్మరుసు జామాత. కావున మల్లన తిమ్మరుసు సమకాలికుడు.

"కృతిపతియైన నాదెండ్ల యప్పామాత్యుని ముత్తాత తమ్ముడైన చిట్టి గంగన్న కృష్ణదేవరాయుని తాతయగు నీశ్వరరాజునకు ప్రభువుగ నుండినట్టియు జైమిని భారత కృతిపతి యయినట్టియు సాళువ నరసింహరాజునొద్ద మంత్రిగా నున్నట్లు చెప్పిన—

ఉ. సాళువనారసింహ మనుజ ప్రభుకార్య కళాధురంధరుం
డై, లవణాబ్ధివేష్టిత ధరాధిప దుర్మతమంత్ర మంత్రిశుం
డాల వితాన కేసరి యనంగ, ననంగ సమానరూప శే
ఖాలలితాంగుఁ డట్టిచిటి గంగనయొప్పు గుణానుషంగుఁడై.

పద్యము కవికాలనిర్ణయమునకు తోడుపడు ననిరి. 1-19.

శ్రీ చాగంటి శేషయ్యగారు మల్లన క్రీ. శ. 1510-1515 మధ్యప్రాంతమున కృతి వ్రాసియుండుననిరి. ఈవిషయమునకు వారు చూపిన యాధారములు. మల్లన గురువగు అఘోర శివాచార్యుని గురించిన శాసనములు రెండు కడప మండలములో పుష్పగిరియందు దొరికినవట. శాసనకాలము క్రీ. శ. 1423, క్రీ. శ. 1463. దీని నాధారముగగొని ఆచార్యులు క్రీ. శ. 1445-న జన్మించి 90 సంవత్సరములు జీవించియుండునని, ఈ మధ్యకాలములోనే నంది మల్లయ, ఘంట సింగన, ముక్కు తిమ్మన, మాదయగారి మల్లన మున్నగువారు వారి శిష్యకోటియందు చేరియుందురని, దీనినిబట్టి మల్లన 1470 లో జన్మించి 1485 లో శిష్యుడై తన ముప్పది, ముప్పదై దేండ్లలో రాజశేఖర చరిత్ర వ్రాసియుండు ననిరి. అనగా సుమారు క్రీ. శ. 1510-1515 మధ్యప్రాంతమని వారి నిర్ణయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ పోణంగి అప్పారావుగారు మల్లన క్రీ. శ. 1515-వ సంవత్సరమునకు పూర్వమనిరి. మంగళగిరి శాసనమున మంత్రి తిమ్మరుసు 23-6-1515 కాలమున కొండవీటిని జయించి నాదిండ్ల గోపనను పాలకుడుగ నిర్ణయించెను. అంతకు పూర్వము గోపన గుత్తి దుర్గ పాలకుడుగ నుండెను. రాజశేఖర చరిత్రమునందు గోపన గుత్తి దుర్గపాలకుడని యున్నదే కాని కొండవీడు ప్రస్తావనము లేదు. ఈ కారణముచే కృతి క్రీ. శ. 1515 పూర్వమని నిర్ణయింపవచ్చు ననిరి.

శ్రీ ఏకుమళ్ళ అచ్యుతరావు మంగళగిరి దానశాసనములబట్టి 15 వ శతాబ్ది మని చెప్పిరి కాని ఇదమిత్థమని నిర్ణయించలేదు.

కృతికాల నిర్ణయమునకు మంగళగిరి శాసనము కొంతవఱకు తోడ్పడగల దనిరి.

శ్రీ బండారు తమ్మయ్యగారు కావ్యమున ఆశ్వాసాంత పద్యములలో నాదెండ్ల అప్పనగురించి "శుంభత్పూర్వ భూభృద్దిశా నారీ మన్మథ!" [1-91] అను సమాసమున కొక విశేషార్థమును సూచించిరి. (f) పూర్వభూభృత్ అనగ తూర్పుకొండ అని అదియే ఉదయగిరియనిరి. అనగ, అప్పన ఉదయగిరి పాలకుడుగా నున్నప్పు డీ గ్రంథమును నంకితము పొందియుండు ననిరి. సమాసమునకు వీ రిచ్చిన తాత్పర్యము దూరాన్వయము. పైగ నిట్టి దుర్గమును అప్పన పాలించి నట్టుగ మంగళగిరి శాసనమునగాని అప్పనకు సంబంధించిన మరి యితర శాసనములయందు కాని లేకపోవుటచే కృతి కాలనిర్ణయమున నయ్యదియు ప్రబల సాక్ష్యము కానేరదు.

శ్రీ పుట్టపర్తివారు రాజశేఖర చరిత్రములోని రచనలను పెద్దన వ్రాసిన మనుచరిత్రలోని యట్టి రచనతోకూడిన కొన్ని పద్యముల పోల్చి, ఈ కృతి మను చరిత్రమునకు తరువాత రచింపబడిన ట్లూహించిరి. సదృశములగు పద్యరచనల లనవ కృతికాలమును నిర్ణయించుట కవకాశము లేదు.

శ్రీ ఆరుద్రగారు కృతికాలవిషయమున "నాదెండ్ల అప్పన క్రీ. శ. 1516-1520 మధ్య వినుకొండ, గుత్తి సీమలకు పరిపాలకుడుగ నుండేవాడు" అని చెప్పిరి. 1-(g)

(f) ఆంధ్రపత్రిక శుక్ల ఉగాది. వ్యాసము, మాదయగారి మల్లన.

1-(g) సమగ్ర ఆంధ్ర సాహిత్యము-VII. సం. పుట-54.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాదెండ్ల అప్పన క్రీ. శ. 1516 ఏడు దానములు, క్రీ. శ. 1517 లో పది దానములు, క్రీ. శ. 1518 లో ఒక దానము చేసినట్లు మంగళగిరి శాసనమున కలదు.[2] కాని శాసనము పేర్కొనిన గ్రామనామము లేవియు గ్రంథమున లేవు.

క్రీ. శ. 1515 తిమ్మరుసు కొండవీటిని యాక్రమించి తాత్కాలికముగ నాదెండ్ల అప్పనను ఆ దుర్గాధిపతిగ నియమించెను.

నాదెండ్ల అప్పన పైన పేర్కొనబడిన యే దుర్గమునకు కాని పాలకుడుగ కావ్యమునం దెచ్చటను పేర్కొనబడక పోవుటవలనను, కొండవీటి యాక్రమణ ప్రస్తావన లేకపోవుటవలనను కృతి రచనకాలము కొండవీటి దుర్గము నాక్రమించుటకు పూర్వము అనగా క్రీ. శ. 1515 నకు పూర్వమే రచింపబడిన దనుట నిర్వివాదాంశము.

తిమ్మరుసు మంత్రి తన కూతురు తిరుమలాంబను నాదెండ్ల అప్పన కిచ్చి వివాహము చేయించుసందర్భమున తిరుపతి క్షేత్రమున శ్రీ వేంకటేశ్వరస్వామికి పీతాంబరము సమర్పించినట్టుగ దేవస్థాన శాసనమున కలదు.[3] ఈశాసనకాలము 13-1-1512.

రాజశేఖర చరిత్ర ప్రబంధ ప్రారంభమున కృత్యాది పద్యములో శ్రీ వెంకటేశ్వర స్తుతి యుండుట గమనార్హము.

---

2. Epigraphia, Indica Vol. IV· Page-111.
3. Tirumala Tirupathi Devasthanam-Inscription No. 229 Inscription of Krishna Raya. P. 96.

1. శ్రీమత్తిమ్మణ మంత్రీంద్ర సద్భాక్త్యా సుప్రతిష్ఠితః
ప్రసన్న శ్రీనివాసోవః ప్రసాదయతు సంపదం.

2. శ్రీనివాస పదాంభోజ సేవా షట్పద మానసః
శ్రీమత్తిమ్మణ మంత్రీం ద్రోజీయదా చంద్రతారకం.

3. శ్రీమత్తిమ్మణ మంత్రి కల్పిత నవప్రస్ఫీత పీతాంబర
ప్రోద్యన్నిర్భర కాంతి పూరలహరీ పీతాంబరా శాంతరః
లక్ష్మీనేత్ర సుఖా వహామభినవాం లక్ష్మీం వహన్నన్వహమ్
లోకానంద విధాయకో విజయతే శ్రీ వేంకటాద్రీశ్వరః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. శ్రీ వక్షోరుహ శాతకుంభకలశ శ్రీ విభ్రమాపాదన
ప్రావీణ్య స్థితిమించు వేంకటగిరి గ్రావ ద్వయాగ్రంబునం
దావిర్భూత జనానురాగమునఁ బత్యాకృతిం బొల్చు న
ద్దేవోత్తంసుఁడు, బ్రోచుఁగాత, మన నాదిండ్ల ప్ప దండాధిపున్.
1-1.

ఈ పద్యమా ప్రత్యేక సందర్భమునమనుసరించి తత్ జ్ఞాపకముగ మల్లన రచించియుండునని యూహింపవలపియున్నది. తిమ్మరుసు భార్యయగు లక్ష్మమాంబ వేయించిన శాసన మొకటి తిరుపతిక్షేత్రమున కలదు.[4] ఇది తిమ్మరుసు శ్రీ వేంకటేశ్వరునికి పీతాంబరము సమర్పించుట కిరువది దినములకు పూర్వము వేయింప బడినది. ఈ శాసనమున నాదెండ్ల అప్పన పేర్కొనబడెను. ఈ శాసనము తమిళ భాషలో నున్నది. ఈ శాసనకాలము, 25-12-1511.

తిరుపతి దేవస్థానమువారి శాసన నివేదికలో ఈ శాసన వివరణ కలదు[5]. లక్ష్మమాంబ తన కుమార్తె వివాహానంతరము తనకు వచ్చు శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసాదమును తన యల్లుడు అప్పన మంత్రికి నిత్యము నిచ్చునటుల నియమము చేసి యీ శాసనము వేయించినది.

అట్లు అప్పన మంత్రి ప్రతిదినము ప్రసాదము స్వీకరింపవలెనన్నచో నతడు తిరుపతికి సమీపమున నెచ్చటనైనను నుండవలెను. నివేదికలో పేర్కొనినట్లు అప్పమంత్రి తిరుపతి సమీపమున నున్న చంద్రగిరి దుర్గమున నొక యధికార స్థానమున నుండవచ్చుననుట సంభావ్యము.

కావ్యప్రారంభములో "అద్దేవోత్తంసుడు బ్రోచుగాత మన నాదిండ్లప్ప దండాధిపున్" అని అప్పనమంత్రి దండనాయకుడుగ పేర్కొనబడెను. దేవస్థానము వారి నివేదికనుబట్టి యితడు చంద్రగిరి దుర్గమునకు దండనాయకుడై యధిపతియై యుండెనని తెలియుచున్నది.

4. Tirumala Tirupathi Devasthanam. Inscription. Inscription of Krishna Raya's time Vol. III. No. 19. No. 334. T. T. చూ. అనుబంధము.

5. Tirumala Tirupathi Devasthanam. Epigraphical report - 2x : 72.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మమాంబ వేయించిన శాసనమున తన కుమార్తెకు వివాహానంతరము జరుగవలసిన దేవస్థానము వారి నిత్యవిధిని నియమించెను. ఈ శాసనకాలము 25-12-1511. అనగ నింతకుపూర్వమే తిరుమలాంబకు నాదెండ్ల అప్పనతో వివాహము జరిగియుండును. వివాహాది శుభకార్యములు దైవ సన్నిధానమునందును జరుగుట మన హైందవ సంప్రదాయము. ఆవిధముగ నాదెండ్ల అప్పన తిరుమలాంబల వివాహము తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి సమక్షమున జరిగియుండునని ఊహింపవచ్చును. ఈశాసనము వేయించునాటికి వారిరువురి వివాహము జరిగి కొన్నిదినములు మాత్రమే అయియుండవచ్చును. వివాహానంతర మిరువది దినములకు నిత్యము ప్రసాద పంపకపు ఏర్పాటు లక్ష్మమాంబ చేయగ, నిరువది రోజుల యనంతరము మంత్రి తిమ్మరుసు శ్రీ వేంకటేశ్వరునకు పీతాంబరము సమర్పించెను. ఈ శాసనకాలము 13-1-1512 అనుట నిదివరకే గుర్తించితిమి. కావున నీ శుభసమయమును పురస్కరించుకొని మాదయగారి మల్లన శ్రీ వేంకటేశుని స్తుతితో కావ్యమునకు శ్రీకారము చుట్టి నాదెండ్ల అప్పన కంకితము గావించియుండునని ఊహించుట కవకాశము కలదు.

కావున రాజశేఖర చరిత్ర 25-12-1511 నకు పూర్వము అనగ క్రీ. శ. 1511 లో అక్టోబరు, నవంబరు నెలలయందు పూర్తిగావించి నాదెండ్ల అప్పన వివాహసందర్భమున కృతిని కానుకగ నిచ్చియుండును. ఆసమయముననే మంత్రి తిమ్మరుసు నాదెండ్ల అప్పన కలిసియున్న సదవకాశమును జారనీక మల్లన నాదెండ్ల అప్పన సహాయముతో మంత్రి తిమ్మరుసువలన శ్రీ కృష్ణరాయల భువన విజయమున స్థానము నాక్రమించియుండునని ఊహింపవచ్చును.

నాదెండ్ల అప్పన వివాహకాలమునాటికి మల్లన అతనికి రాజశేఖర చరిత్ర నంకితము గావించెననుటకు గ్రంథస్థాధారములు గలవు. కావ్యప్రారంభ పద్యమున శ్రీ వేంకటేశ్వరుడు అప్పమంత్రిని బ్రోచునట్లు కలదు. వివాహకాలమునాటికి కాక కొంతకాలము తర్వాత అప్పమంత్రికి గ్రంథము కృతి యిచ్చియున్నచో నవతారికలో ప్రారంభపద్యము మరియొక విధముగనే విష్ణుపరముగనో యుండెడిది. అప్ప మంత్రి "రాధావిట మంత్రలిఖిత మతి సంపుటి." 1-39- అని స్తుతింపబడెను. కావున విట రాధామాధవ భక్తుడుగ చెప్పిన మల్లన ప్రారంభమునను నాదెండ్ల అప్పనను శ్రీ కృష్ణుడు బ్రోచుగాక అని వ్రాసియుండవలెను. ఆవిధముగ కాక శ్రీ వేంకటేశ్వరుడు అందును వేంకటగిరియం దున్నవాడని నిర్దిష్టముచేసి చెప్పుటచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివాహసందర్భముననే రాజశేఖరచరిత్రను నప్పమంత్రికి నిచ్చినట్లు నిశ్చయింప వచ్చును.

ఇట్టి కావ్యమునగల కథావిషయము ప్రబంధోచితమగు ఏకనాయకాశ్రయ మైనది. దీని మాతృకావిషయమై చర్చింపవలసియున్నది.

మూలము - ఇతివృత్త వైలక్షణ్యము

రాజశేఖర చరిత్ర స్వతంత్రకావ్యమా? మూల మేదేని కలదా? అను విషయము పరిశీలనార్హ్వము. ఇందు రాజశేఖర కాంతిమతుల వివాహ మభివర్ణింప బడినది. ఈ కథావస్తువు కల్పితమని యభిప్రాయము.[1] కాని జక్కన విక్రమార్క చరిత్రయందలి సప్తమాశ్వాస కథ దీనికి మూలమని పల్లా దుర్గయ్యగారు అభిప్రాయ పడుచున్నారు.[2] ఈ సప్తమాశ్వాస కథకు కథా సరిత్సాగరమునందలి పండ్రెండవ తరంగములోని మూడవ భేతాళకథ కొంతవఱకు మూలమనికూడ వారి అభి ప్రాయము.

కథాసరిత్సాగర కథ:-పాటలీపుత్ర పాలకుడు విక్రమకేసరి. అతనికడ శాస్త్ర మర్మముల నెఱిగిన విదగ్ధచూడామణియను శుక ముండెను. విక్రమకేసరి భార్య చంద్రప్రభ. ఆమెయొద్ద ప్రజ్ఞాశాలియగు నొక శారిక యుండెను. శుక శారికలు ప్రస్తావవశమున వాదోపవాదములతో, కథల నల్లినవి. విహంగములు విస్తరించిన యా కథలకు మల్లన రాజశేఖర చరిత్ర కథ కెట్టి సంబంధము లేదు. శుకప్రస్తావన మాత్రమే మల్లన గ్రహించెను.

1. వీరేశలింగం పంతులు. ఆంధ్రకవుల చరిత్రము, II-భా. పుట. 62.
   బండారు తమ్మయ్య. ఆంధ్రపత్రిక-శుక్ల సంవత్సర ఉగాది సంచిక.
   చేకుమళ్ల అచ్యుతరావు. విజయనగర సామ్రాజ్యాంధ్ర వాఙ్మయ చరిత్రము. ద్వి-భా. పుట. 305.
   ఆరుద్ర. సమగ్ర ఆంధ్రసాహిత్యము, VII. సం. పుట. 60.
2. విక్రమార్క చరిత్ర. పీఠిక. ఆం. సా. అ. ప్రతి. పుట. 21-25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జక్కన విక్రమార్కచరిత్ర కథా[3] సారము :— అవంచక పురాధీశ్వరుడు విక్రమకేసరి. ఇతని పట్టపుదేవి ఉమావతి. వారి కుమారుడు రాజశేఖరుడు. రాకుమారుడు మృగయావిహారమున శర్వాణి మందిరమును ప్రవేశించి దేవికి మ్రొక్కెను. అంత నచ్చట సంభాషణా చతురయగు శుకము నొకదానిని చూచి దానితో ప్రసంగించెను. యోగిని వచ్చి ఆ శుకమును పంజరమున నుంచి రాజశేఖరున కొసగెను. చతుష్షష్టి కళల నేర్చిన నాకీరనామము త్రికాలవేది. రాకుమారుడు చూత లతాగృహమున విశ్రమించి తన ఆగామి దేవేరి విషయమై త్రికాలవేదిని ప్రశ్నించెను. అవంతీపురాధీశుని కుమార్తె కర్పూరమంజరియే ఆ భాగ్యవతియని చిలుక నుడివెను.

కర్పూరమంజరి సఖి చతురిక దూతికగ నేతెంచి యామె విషయముల రాకుమారున కెఱింగించెను. అవంతి దేశాధిపతి సత్యధర్ముడు. అతని సతి లీలావతి. వీరి యనుంగు పట్టి కర్పూరమంజరి. ఒకనా డామె మన్మథపూజకై సఖీసమేతయై వెడలగ నట నొక శారికను గాంచెను. ఆ శారిక తాను భారతీదేవి చిలుకచే లాలితయై నటులను త్రికాలవేది ననియు నుడివెను. కర్పూరమంజరి నిజ భర్తృప్రాప్తిని ప్రశ్నింపగ నాశారిక యా యదృష్టవంతు డవంచకరాజు సుతు డనెను. ఆనాటినుండి కర్పూరమంజరి విరహానల తప్త యగుటనుగాంచి చెలులు సత్యధర్మున కావిషయమును నివేదించిరి. కర్పూరమంజరి సఖి చతురిక దూతికగ నేతెంచి యామె విషయముల వెల్లడించెను. సపరివారముగ రాసుతుడు పురోద్యానమున విడిసెనని చతురిక సత్యధర్మునకు తెలిపెను. రాజు స్వాగతముల పలికి నిజపుత్రిక నిచ్చి వివాహమహోత్సవము గావించెను. దారసమేతుడై యవంచకపురమున రాజశేఖరుడు సుఖముండెను.

రాజశేఖర చరిత్ర-కథాసంగ్రహము:-అవంచక భూవిభుడు హేమధన్వుడు. అతని దేవి పాలిక. మహాదేవుని వరప్రసాదమున రాజశేఖరుడు జనించెను.

హేమధన్వుని పేరోలగమున కొకనాడు కోపోద్రిక్తస్వాంతుడై యొక మహర్షి యేతెంచెను. తాను జటిల కౌశికుడని వరతంతుముని శిష్యుడని విదితపఱచి తన ఏడేళ్ల కుమార్తె భానుమతి విశంకట దనుజాపహృతయైనటుల వాపోయెను. తద్రక్షణకై రాకుమారుని తనవెంట పంపవలయునని కోరెను. రాజశేఖరుడు పితృవాక్యపాలకుడై మహర్షి ననుసరించి దనుజ నివాసమగు మంథర మహీధర సమీప

3. విక్రమార్కచరిత్రము - జక్కన-7. ఆశ్వా. 7-81 వఱకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున విశంకటుని నిజ పరాక్రమ విక్రమకేళితో భయకంపితుని గావించెను. భీతుడై దైత్యుడు శర్వాణి మందిరమును ప్రవేశించి దేవిని శరణు వేడెను. కాని పట్టు వదలని రాకుమారు డతని ననుసరించి శక్తిస్వరూపమును గాంచి నిజ భక్తి భావ ప్రస్ఫుట సాష్టాంగ దండ దండక ప్రణామముల స్తుతించి ప్రసన్నురాలైన దేవి సాక్షాత్కారమును పొంది యభీప్సితము నీడేర్చు దివ్యమణిని వరప్రసాదముగ పొందెను. విశంకటుడు తన భక్తుడగుటచే విడిచివేయవలసినదిగ నాదేశించి యొక యోగిని తాపసపుత్రికను గొనివచ్చునని తెలిపి యంతర్థానమయ్యెను. ఆవిధముగనే యోగిని భానుమతిని కొనివచ్చి రాకుమారున కొసగి త్రికాలవేదియగు శుకమును తన కానుగక కుమారున కిచ్చి వెడలెను. రాసుతుడు నిజకర్తవ్య నిర్వహణ ఫలితముగ భానుమతిని మహర్షికి సమర్పించెను. సమీప కాసారమున స్నానమాచరించి దేవీదత్త మణి ప్రభావమున భోజనప్రాప్తిని పొంది చూతలతాగృహమున శుకముతో నుబుసు పుచ్చుచు విశ్రమించెను. కీరరాజము దివ్యమణి మహిమాతిశయ కథనముచే వీనుల చల్ల చేయుచుండెను. మధుమాసమగుటచే సింధురాజ పుత్రిక కాంతిమతి జలక్రీడానంతరము పుష్పాపచయమునకై రాజశేఖరుడు విశ్రమించిన వన వాటిక కేతెంచెను. దృక్సంగమ ఫలితముగ నిరువురును మోహోన్మత్తులైరి. నాయిక జననకథ తెలిసికొనుటకు నాయకుడుత్కంఠుడయ్యెను. త్రికాలవేది కాంతిమతి పూర్వవృత్తాంతమును విశదపరచెను.

గంధర్వ రాజకుమార్తె లతయే కాంతిమతి. ఆమె పూర్వజన్మ కథ యిది. అరుణపురమున ముకుందుడు అరుణుడను నిరువురు బ్రాహ్మణు లుండిరి. ఇరువురును గొప్ప పండితులు. వీరిలో ముకుందుడు ధనికుడు. అరుణుడు దరిద్రుడు. అరుణుడు భార్య ప్రోత్సాహమున యమునానదీతీరమున సకల వైభవ ప్రాప్తికై విష్ణుమూర్తినిగురించి తపముచేయ పూనుకొనెను.

పుష్పవతీనగర గంధర్వరాజు నందకుడు. అతని తనూజ లత. మహేంద్ర నగరాధినాథుడు చిత్రవాహనుడు. అతని దుహిత కనకమంజరి. లతా కనకమంజరులు అనుంగు నెచ్చెలులు. యమునానదీతీరమున కిరువురు క్రీడార్థ మేతెంచి యొక నవ్య పుష్పమంజరికై వాదులాడుకొనిరి. వాదము మించగ సమీపమున తపోనిమగ్నుడగు మునిని చూచి యతని తపస్సు నెవ్వరు భగ్నము కావింతురో వారికే యీ పుష్పగుచ్ఛమని తీర్మానించుకొనిరి. లత నిజ రూప లావణ్య విలాసముల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహర్షి సమక్షమున ప్రదర్శించెను. అరుణుడు కోపారుణుడై ఆమె రసాతలమున జన్మించునని శాపమిచ్చెను. తత్ఫలితముగ లత సింధురాజకుమార్తె కాంతిమతి యైనది. అని శుకరాజు కాంతిమతి పూర్వవృత్తాంతము నెఱుకపరచెను.

రాజశేఖరునికి కాంతిమతిపై కాంక్ష కథాశ్రవణముతో తీవ్రమయ్యెను. నాయకుని చూచినదాది కాంతిమతి తదేకచిత్తయై విలపింపసాగెను. శుకము సింధు రాజుకడ కేతెంచి రాకుమారుని కాంక్షావిషయమును వ్యక్తపరచెను. చతురిక కాంతి మతి విషయమును నాయకునకు వివరించెను. పరస్పర దూత్యకార్యానంతరము రాకుమారుని సముచితరీతి సింధు రాజాహ్వానించి కాంతిమతితో వివాహమహో త్సవము గావించెను.

సామ్యము:-కథానిర్వహణమున, పాత్రల నామగ్రహణమున, రచనా విధాన మునను జక్కన విక్రమార్క చరిత్రయందలి సప్తమాశ్వాస కథకు మల్లన రాజ శేఖర చరిత్రకును సామ్యములు కలవు.

రాకుమారుడు శర్వాణి మందిరమును ప్రవేశించి దేవిని మ్రొక్కుట రెండు కథలయందును కలదు. యోగినివచ్చి ఒక శుకమును రాకుమారుని కొసగు సన్ని వేశము రెంటను సమానమే. దూత్యనిర్వహణము చతురిక కొనసాగించుటలోను సామ్యమున్నది. విరహానల తప్తయగు నాయిక వర్ణనము ప్రబంధౌచిత్య కథాభాగ మైనను జక్కన విక్రమార్కచరిత్రలో సప్తమాశ్వాసఘట్టమున నీవిషయము పరిహ రింపకపోవుటచే దీనిని సదృశ సన్నివేశముగ పరిగణింపవలసి యున్నది.

రెంటియందును పురనామము అవంచకము. రెంటను కథానాయకుని పేరు రాజశేఖరుడు, శుకము త్రికాలవేది, దూతిక చతురిక.

యోగిని వర్ణనము కావ్యద్వయములయందు సీసపద్యమున నిమిడియున్నది. జక్కన విక్రమార్కచరిత్రయందు,

సీ. మత్తిరికాటుక పొత్తుమరిగిన నునుగెంపుఁ
జూపులఁ గలికి మించులు నటింపఁ
బెక్కువన్నెల కంథ చక్కిఁ జిక్కక నిక్కి
చనుదోయి కెలకులఁ జౌకళింప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకు బూసల క్రొత్త సరుల నిగారించి
కంబుకంఠము నూత్న కాంతి నొసగఁ
బలుగుఁ గుండలముల ప్రభఁ బ్రోవి సేయుచుఁ
జెక్కులఁ జిరునవ్వు చెన్ను మీర

తే-గీ. యోగదండాగ్రగత పాణి యుగళి మీర
చిబుక భాగంబు నిలిపి రాచిలుకతోడ
సకల విద్యానుసంధాన సరసగోష్ఠిఁ
గలసి భాషించి యోగీంద్రకాంత గనియె. 7-14.

మల్లన రాజశేఖర చరిత్రమునందు—

సీ. అలికంబుపై రక్తతిలకంబు, తెలిగన్నుఁ
గవయందుఁ గాటుక, కర్ణపాశ
ములఁ బటికంపుఁ గుండలములు, గళమున
సంకుఁబూసల కంఠసరులు, గుబ్బ
చనుదోయి వన్నె కుచ్చెలిగింత, దాపలి
కరమునందు విభూతి కత్తుపాల
పాణిపద్మంబున మాణిక్యమయ వీణ,
పదయుగంబునఁ బైఁడి పాదుకలును

గీ. నుదరబంధంబు, లాతంబు, యోగపట్టె,
సింగినాదంబు, బెత్తంబు, చెన్ను మెఱయ
నుట్టిపడ్డట్టు యోగిని యోర్తు వచ్చి
లీల నా రాజశేఖరు మ్రోలనిలిచి; 2-94.

శుకరాజ వర్ణనకు జక్కన మల్లనలకు కంద మందమైన వృత్తమైనది.

జక్కన విక్రమార్క చరిత్రములో—

క. పలుకులు వేయి యికేటికి
పలుకును బంతంబు నొక్క భంగిగఁ బొసగం
బలుకగ నేర్తుగదాయని
చిలుకను తిలకించి ప్రియము చిలుకం బలికెన్. 7-68.

2

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లన రాజశేఖర చరిత్రమున—

క. శీత మయూఖ కళాధర
శాతోదరి పంచినట్టి శాంభవి యొసగెన్
భూతలనాథ కుమారుని
చేతికిఁ గరుణారసంబు చిలుకం, జిలుకన్. 2-103.

కల్పనలు:—మల్లన రాజశేఖరచరిత్ర ప్రధానకథకు ప్రబంధౌచితి కనుగుణముగ సన్నివేశములను కూర్చెను.

రాజశేఖరుడు మహాదేవుని వరప్రసాదమున జన్మించుట, జటిలకౌశికుని కుమార్తెను కాపాడుటకై విశంకటుడను దనుజునితో పోరుసలుపుట. శుకము కాంతిమతి పూర్వజన్మవృత్తాంతమును నుగ్గడించుట అను కథాసన్నివేశములు. జక్కన విక్రమార్కచరిత్రములోని సప్తమాశ్వాస కథ కన్నను భిన్నములు. కాని రాజశేఖరచరిత్ర ప్రబంధమగుటచే మల్లన సన్నివేశములను సందర్భానుగుణముగ కల్పించెను.

నాయకుని వీరోచిత కృత్యప్రదర్శనమునకై విశంకటునితో యుద్ధము చేయు ఘట్టములు కల్పితములు. నాయికా నాయకుల అన్యోన్యానురాగోద్దీప్తికై వనసంచారము, వారి విహారము, వసంతాగమ సన్నివేశములు కూర్పబడినవి. నాయిక అభిజాత్యోత్కర్షకై పూర్వజన్మవృత్తాంతమును కల్పించెను.

రసదీప్తికై కొన్నియెడల కథ విస్తరింపబడినది. జటిలకౌశికుడు హేమధన్వుని సభకు ప్రవేశించు సన్నివేశము రౌద్రరస స్థాపనకై కల్పించెను. నాయకుడు దనుజునితో యుద్ధముచేయు ఘట్టము వీరరసపోషణమునకు, దివ్యమణి, త్రికాలవేదుల వృత్తాంతము అద్భుతరస నిర్వహణమునకు అరుణుని దారిద్ర్యబాధ కరుణ రసావాప్తికి అతని తపోవైభవ వర్ణనము శాంతరసస్థాపనమునకునై కల్పింపబడినవి.

రాకుమారుని వరపుత్రునిగ కల్పించుటలో నాయకుని యాభిజాత్యోత్కర్షము ప్రదర్శించుట ప్రథమ ప్రయోజనము. శివభక్తి, శివమహిమ, శైవాచారము మొదలగు శివపారమ్య విషయముల విస్తరించుట కవకాశమేర్పడుట ద్వితీయప్రయోజనము. మల్లన శివభక్తు డనుటకు నిదియు నొక తార్కాణము కావచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధోచిత ప్రాసంగేతి వృత్తకల్పనలు, శృంగారరసదీప్తికై సౌందర్య వస్తువివరణలు, రమణీయరచనకై ప్రకృతివర్ణనలు సముచితముగ కావ్యమున ప్రవేశింపఁజేయబడినవి. కావ్యేతివృత్తమున కనుగుణమగు పాత్రచిత్రణము గావించుటలో మల్లన అద్వితీయుడు.

పాత్రచిత్రణము

కావ్యమున నితివృత్తము ననుసరించి పాత్రలు, రసము, ఆలంకారికశైలి మున్నగు ప్రధానాంశములన్నియు ఆధారపడియున్నవి.

పాత్రల సంభాషణవలన కథాగతి నడచును. నాయికా నాయకులవలన ప్రధానరసమును ఈ పాత్రలతోపాటు తదితరపాత్రలవలన అంగరసమును పోషింపబడును. ఆ పాత్రలస్వరూప స్వభావాదుల వర్ణించునెడను పాత్రచిత్రణమునను ప్రతి కవియు ప్రత్యేకశ్రద్ధ వహించును.

పాత్రపోషణమును కవి రెండు విధములుగా చేయునని శ్రీ పింగళివారి యభిప్రాయము.[1] ఒకటి ప్రత్యక్షపద్ధతి, రెండవది పరోక్షపద్ధతి. ప్రత్యక్షపద్ధతియందు పాత్రల స్వరూప స్వభావములను కవి స్వయముగా వర్ణించును. పరోక్షపద్ధతియందితరపాత్రలచే మరొక పాత్రను కవి వర్ణించును.

డా॥ కె. వి. ఆర్. నరసింహముగారు పాత్రలు సజీవములు, నిర్జీవములు అని రెండు రకములుగా నుండుననిరి.[2] అలంకారశాస్త్ర సమ్మతముతో నొకపాత్రను యథాతథముగా సృష్టించుట నిర్జీవమని, తద్భిన్నముగా సకల మనోభావోద్రిక్త కార్యాసక్తచేతనముగా సృష్టించుట సజీవమనియు చెప్పిరి.

సమాన ప్రతిపత్తిగల రెండు పాత్రల ప్రవేశపెట్టి వారి సంభాషణమువలన నొకపాత్ర మహోన్నతస్వభావము వెల్లడియగునట్లు చేయుటయు కవులకు పరిపాటి. రాజశేఖరచరిత్రమున హేమధన్వుడు సహజముగా శాంతస్వభావము కలవాడు. అతని సభామంటపమున కోపఘూర్ణితనేత్రుడై జటిలకౌశికు దేతెంచి రాజుల తూలనాడుచు రాజుల మదోన్మత్తతకు కారణము. "కలశపాదోధి పుత్రి క్రేగంటి చూడ్కిగాని, రాజుల నేరమికాదు సువ్వె!" అని ఈసడించి పలుకునెడ హేమధన్వుడు

1. ఆంధ్రసాహిత్య చరిత్ర-పుట. 224.

2. ఆంధ్రప్రబంధము-అవతరణ వికాసము. పుట. 34.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శివ శివ' అనుచు మహర్షి కోపావేశమునకు కారణము తెలిసికొన ప్రయత్నించును. ఇట్లు ఈ రెండుపాత్రల ప్రవర్తింపజేయుటచే నా పాత్రల వ్యక్తిత్వములు సజీవములై పరస్పరస్వభావములకు పోషకములైనవి.

రాజశేఖరచరిత్ర - విభిన్నపాత్రలు:—రాజశేఖరచరిత్రమున నితివృత్తము స్వల్పముగానున్నను, నందు పాత్రపోషణము ప్రశంసనీయముగా నిర్వహింపబడినది. ఇందు నాయకుడు రాజశేఖరుడు, నాయిక కాంతిమతి, వీరిరువురి ఉద్వాహ మిందు ప్రధానవిషయము. జటిలకౌశిక వృత్తాంత మిత్యాది ప్రాసంగికేతివృత్తమున కనుగుణముగ మరికొన్ని పాత్ర లిందు కల్పింపబడినవి. కావ్యములోని ప్రధాన పాత్రల కివి సహాయకములు.

ఇందు వచ్చు పురుషపాత్రలు హేమధన్వుడు, రాజశేఖరుడు, జటిల కౌశికుడు, విశంకటుడు, అరుణుడు. స్త్రీ పాత్రలు పాలిక, కాంతిమతి, యోగిని, కనకమంజరి, చతురిక, భానుమతి. వీరుగాక త్రికాలవేది అను పేరుగల నొక చిలుక కూడ నిందు ప్రధానపాత్రను నిర్వహించుచున్నది.

పాలికా హేమధన్వులు రాజశేఖరుని తల్లి దండ్రులు. జటిలకౌశికునిపాత్ర విశంకటుడను రాక్షసమాయల నడంచుటకై ఆవశ్యకమయ్యెను. కౌశికుని కుమార్తె యగు భానుమతిని రాజశేఖరుని ద్వారమున జటిలకౌశికుని కప్పగించుటకు యోగిని ప్రవేశము కలదు. కాంతిమతి పూర్వజన్మవృత్తాంత కథనమునకై అరుణుని తపస్సు, లత చెలికత్తెయగు కనకమంజరి విషయము ప్రస్తావితములు. నాయికా నాయకుల పరస్పర ప్రణయసందేశము లందజేయుటకు త్రికాలవేదియను పతగరాజము కలదు. ఆ చిలుకను కాంతిమతి తండ్రి సమక్షమునకు కొనివచ్చునది చతురిక. ఇట్లీ పాత్రలన్నియు కథానిర్వహణమున కత్యంతావశ్యకములు.

రాజశేఖర జననముతో ప్రథమాశ్వాసము సమాప్తము. ద్వితీయాశ్వాసమున రాజశేఖర కాంతిమతుల ప్రథమ సందర్శనము వర్ణితము. వారి వివాహముతో తృతీయాశ్వాసము ముగియును. మొదటి రెండాశ్వాసములు నాయకేతి వృత్తముతో కూడినవి. తృతీయాశ్వాసములో రాజశేఖర కాంతిమతు లిరువురు ప్రవేశింతురు.

ఇందలి ఆశ్వాస విభాగమున ఒక అంతర్నిగూఢభావము కలదేమోయని తోచుచున్నది. మల్లన శివభక్తుడు.[3] ప్రణవముననున్న అక్షరములు మూడు. [ఓం = అ, ఉ, మ్.] ఈ కావ్యమును మూడాశ్వాసములుగా విభజించుట కిదియే పరమార్థమేమో?

---

3. ఉ. శంకరపాద సేవనవశంవద మానసపంకజాత।

రా. శే. చ. 1. ఆశ్వా. 13.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజశేఖరుడు:—ఆభిజాత్యము కలవాడు. పరమేశ్వర వరప్రసాద సంభవుడు. ఇతని జననకాలమున "పువ్వులవాన కురిసినది. కమ్మని చల్లగాలి వీచినది. దెసల వింతకాంతులు నిండినవి ప్రజ లత్యంతానందము నొందిరి." [1-88]

రాజశేఖరుడు మహావీరుడు. వీరపురుష సంభవమున శుభసూచనములు స్వభావసిద్ధములు. అతనికి శైశవమున శివప్రబోధము జరిగినది. "ప్రాలేయాచల కన్యకా ధవ కృపాపారంగతా నిద్రపోవే" (2-4] అను జోలయందే యతడు నిదురపోవును. ఫాలభాగమున కట్టిన రావిరేకు త్ర్యంబకుని మూడవ కన్నువలె నుండుటచే ప్రజ లాశిశువును శివస్వరూపుడని భావించిరి.

6747

యౌవన ప్రాదుర్భావమున నతనిమూర్తి మూర్తీభవించిన మన్మథునివలె ప్రకాశించెను. అతని ఆజానుబాహువులు, విశాల వక్షస్థలము, నూనూగు మీసములు, దీర్ఘ నేత్రములు, స్వచ్ఛ శరీరకాంతి పురుషులనుకూడ నాకర్షింప జాలి యుండెను. ఆ శరీరసౌందర్యము కాంతలకు కాంక్షాజనకములు. [2-7,8]

అతని ధీశక్తి యపారము. అతడు చతుష్షష్టికళల చతురుడు. సమర విద్యా సామర్థ్యము కలవాడు. పరిపూర్ణ యౌవన ప్రాదుర్భావముతో నతనికి రాజ్యాంగ విద్యాపరిశ్రమయు సంపూర్ణమైనది. రాజశేఖరుడు రాజ్యరమణు డయ్యెను.

విశంకటుడను దనుజుడు కౌశికముని బాలికయగు భానుమతిని అపహరించెను. ఆ దనుజుడు మంథరపర్వత గహ్వరమున నొకపురము నిర్మించి లోహ సైంధవమునెక్కి జైత్రయాత్ర చేయుచుండెను. కాళీదత్త వరప్రసాదుడగుటచే నజేయుడై యతడు ప్రజల బాధించెడివాడు. తుల్యబల ప్రతాపోన్నతుడు రాజశేఖరుడని జటిల కౌశికుడు గుర్తించెను. అందుచే నతడు విశంకటుని నిరంకుశత్వము రూపుమాపుటకై రాజశేఖరుని కొనివచ్చి మాయావిభేదిని మంత్రోపదేశము చేసెను.

నాయకుడు ప్రతిపక్ష లోహసైంధవమును సమరస్థానమున జూచి నిజాయుధ ప్రసరణ కౌశలమును ప్రదర్శించి లోహాశ్వమును తుత్తునియలు గావించిన సాహసుడు. నాయకుని ప్రతాప ప్రభంజన వీచికలకు తాళలేక అసురుడు సమరస్థానము నుండి పలాయనముచేసి కాళికాదేవిని శరణు వేడెను. కాని అతనిని వెన్నంటిన రాకుమారునికి శాంభవి నిజదర్శనభాగ్యము కలిగించి దనుజుని వదిలిపెట్టవలసినదిగా ఆదేశించెను. జటిల కౌశికుని పుత్రిక చెరనుండి విముక్తయయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళికాదేవి శాంతరూప సాక్షాత్కారము నాయకుని భక్తి భావ ప్రదర్శనమున కవకాశ మొసంగెను. రాజశేఖరుడు సాష్టాంగనమస్కారముచేసి లేచి తన చేతులు జోడించి "జయజయ జగదీశ్వరీ...." [2-89] అని భక్త్యావేశపూరితుడై నుతించుటతో దేవి అతని కీప్సితములు సమకూర్చు నొక దివ్యమణి నిచ్చెను. రాజశేఖరుడు మునీశ్వరులయందు భక్తిప్రపత్తులు కలవాడు. అతడు బదరికాశ్రమ మునిబృందముల నాశీర్వచనముల పొందెను.

యోగిని తన కొసంగిన చిలుకపై రాజశేఖరున కత్యంతాభిమానము. మధ్యాహ్నవేళ నిదాఘతాపమునకు డస్సిన విహంగమును సేదతీర్చుటలో నాయకునికిగల దయార్ద్రభావము స్పష్టమగుచున్నది. దానికి స్నానముచేయించి, ఒడలి తడి తుడిచి "నీవు చాల డస్సితివి" అని ఊరార్చెను. కథానాయకునికి గల దయార్ద్రహృదయమును వెల్లడిచేయుటకై మల్లన యిట్టి సన్నివేశమును కల్పించెను.

కావ్యమున రెండవ ఆశ్వాసము సగమువఱకు నాయకుని వీరోచితకార్యములు వర్ణింపబడినవి. తదనంతరము శృంగారభావముల ప్రసక్తి కలదు. వీర శృంగారములకు సంధిస్థానమున చిలుకపాత్ర ప్రస్తావనము కలదు.

శృంగార రసావస్థలయందు చక్షుః ప్రీతి ప్రథమము. రాజశేఖరునకు చూత లతా సమీపమున విద్యుల్లతను పోలిన కాంతిమతి దర్శనము చక్షుఃప్రీతిని కలిగించెను. అది విభావాదిసామగ్రిచే పరిపుష్టమై తత్ఫలితముగా నేర్పడిన ననురాగసుధా వీచికలవలన మనస్సంగమము జరిగినది. నాయకుడు శుకసమక్షమున కాంతిమతి కమనీయ రూపవర్ణనము చేయుటవలన అతనియందు సంకల్పమను మన్మథావస్థ రూపొందెను. నాయకుడు తమ వివాహమును జరుపవలసినదిగ చిలుక నర్థించెను.

తత్కార్యార్థమై త్రికాలవేది సింధురాజును దర్శించి నాయకుని చక్కదనమును, సద్గుణమును, సామర్థ్యమును వివరించెను. ఇట్లు ఈకావ్యమున రాజశేఖరుడు ధీరోదాత్త నాయకుడు.

కాంతిమతి:- ఈమె తొలిపుట్టువున పుష్పవతీనగర భూపాలుడగు నందకుడను గంధర్వరాజు పుత్రిక. లతయను పేరుగల నీమెకు యక్షరాజు చిత్రవాహనుని కుమార్తెయగు కనకమంజరి నెచ్చెలి. వీరిరువురును జలకేళికై యమునానదీతటమును సమీపింపగ నందు అరుణుడను మునీశ్వరుడు తపోనిమగ్నుడై యుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త త్తీరమున విరబూసిన తరువున నాకు జొంపముల గుబురున ఒక పుష్పగుచ్ఛము వారిని ఆకర్షించెను. ఆ పుష్పగ్రహణమునకై వారిరువురికి వాగ్వాదము జరిగెను. చివరకది కలహమయ్యెను. పుష్పగుచ్ఛ మెవరికి చెందవలెనో నిర్ణయించుటకు వారు ఆ మహర్షిని సమీపించిరి. వారిలో లత తన లావణ్యమును ప్రదర్శించి మహర్షి కోపావేశమునకు గురియై మర్త్యలోకమున సింధుభూపతి కుమార్తె కాంతిమతిగా జన్మించెను.

కాంతిమతి తొలిపుట్టుపుననే పట్టువలతోడి మనస్తత్వమున్న వ్యక్తిగా కవి ఇట్లు చిత్రించెను. ఈమె ఆభిజాత్యము పూర్వజన్మమున గంధర్వకన్య. మర్త్యలోకమునందును ఈమె ఉత్తమజాతి భూపతి పుత్రికగా ఉద్భవించెను.

కేళీవనమున నాయికా నాయకులకు దృఙ్మనస్సంగమములు సిద్ధించినవి. తదనంతరము చిలుక రాయబారము జరిపెను.

కాంతిమతి రూపచిత్రణ మనంత కల్పనాసమన్వితముగా నిర్వహింపబడినది. ఈమె సర్వలక్షణ లక్షితయగు సర్వాంగసుందరి, సౌభాగ్యవతి, శీలవతి. నాయకుడు ఆమె సౌందర్యమునకు ముగ్ధుడై ఆమె నిట్లు వర్ణించెను.

ఉ. ప్రన్నని పాదముల్, చిలుకవారినఁ గందెడుమేను దీఁగెయున్
వెన్నెలవాలు నెమ్మొగము, నిద్దపుముద్దుమెఱుంగుఁ జెక్కులున్
గ్రొన్నెలవంటి నెన్నుదురు, గోమలబాహు మృణాల యుగ్మమున్
గన్నులఁగట్టినట్లు పొడగానఁగ నయ్యెడు నాకు నెచ్చెలీ!
2-176.

ఈమె కులశీలగౌరవము చిలుకచే నిట్లు ప్రస్తావింపబడినది.

క. కుటిలాలక ! నీ పుత్రిక
యఁట! యట గుణశీల గరిమ మడుగఁగ నేలా ?
నిటలాంబక కులకాంతకు
నిటువంటి వివేక మేది ? యే నెఱుఁగుదుగా ! 3-208.

ఇట్లు కాంతిమతి గుణశీలగరిమము ఆ పార్వతీదేవికన్నను మిన్నయైనదని చిలుక వివరించెను. ఆమె పుట్టినింటికి, మెట్టినింటికి వన్నెయు వాసియు చేకూర్చెనట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. ఉభయవంశ పవిత్ర యీ యుత్పలాక్షి
సర్వలక్షణ సౌభాగ్య జన్మసీమ
యీ కుమారిక చొచ్చినయిల్లుఁ, బుట్టి
నిల్లు, నెంతయు వన్నెకు నెక్కుఁ గున్నె? 3-209

త్రికాలవేది :—రాజశేఖరచరిత్రయందు నాయికా నాయకుల యనంతరము త్రికాలవేదియను చిలుకపాత్ర యెన్నదగినది. నాయికా నాయకులమధ్య ప్రణయ సందేశమును నీ చిలుకయే జరిపినది.

సమయస్ఫూర్తి, చమత్కారభాషణము దూతకు నావశ్యకగుణములు. ఈ గుణములను విస్తరించుట కవకాశముండుటచేత కొందరు కవులు తమ కావ్యముల యం దిట్టిపాత్రల ప్రవేశపెట్టిరి.

దూతలక్షణములను శారదాతనయుడు పేర్కొనెను.[4] దేశకాలమును గుర్తించి ప్రవర్తించుట, మధురభాషణముతో సంభాషించుట, వైదగ్ధ్యము చూపుట, ఆయావిషయములలో ప్రోత్సాహమును కలుగజేయునట్లు ప్రవర్తించుట, రహస్యాలోచనము దాచియుంచుట, యథోచితముగా వర్తించుట అనునవి దూతలక్షణములు.

ప్రబంధములలో ప్రణయసందేశములకు దూతికలు బయలుదేరిరి. ప్రకృతి ప్రియులైన కవులకు సరససంభాషణ చమత్కారములకు ప్రకృతి వస్తువులే సరసము లనిపించినవి. తత్ఫలితముగా కావ్యములలో విధువలాహకములు శుక చక్రాంగములు రాయబారులైనవి.

విహంగయూథమున సుందరోజ్వలముగ ప్రకాశించునది శుకరాజము. కావుననే మధురసందేశముల కిది మచ్చికయైనది. ప్రణయభావముననకే కాక పారమార్థికతత్వమునకును నిది ప్రతినిధి.[5]

---

4. "దేశకాలజ్ఞతా, భాషామధురత్వం విదగ్ధతా
ప్రోత్సాహనేషు ప్రౌఢత్వం తథా సంవృత మంత్రతా
యథోక్త కథనంచేతి గుణాదౌత్యం ప్రపత్యతామ్."
భా. ప్ర. 4-192.

5. "ద్వాసుపర్ణా సయుజా సఖాయా
సమానం వృక్షమ్ పరిషస్వజాతే
తయోరేకః పిప్పలమ్ స్వాద్వత్తి
అనశ్నన్నన్యో అభిచాక శీతి."
యాజుషీశ్వేతాశ్వతరోపనిషత్తు. 4-6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భట్టబాణుని కాదంబరిలో శుకము శాపగ్రస్త జ్ఞాని. కథాసరిత్సాగరములో శుకకథిత వృత్తాంతములు, శుకసప్తతిలో డెబ్బదిరెండు కథల ప్రస్తావనములు కలవు. సత్కథలను నాసక్తిజనకముగా చెప్పుట సాహిత్యమునందలి శుకములకు లక్షణము.

నైషధమునందలి హంసదూత్యము ప్రసిద్ధమైనది. ఈ మానసౌకసముల మంజులభాషణములు కవి పండితులప్రజ్ఞకు నిదర్శనములు.

తెలుగు సాహిత్యమున విహంగముల కిట్టి విశిష్టస్థానము నాపాదించిన వారిలో మల్లన ఒకడు. రాజశేఖరచరిత్రమునగల త్రికాలవేదియను శుకమునకు గల స్థానము మహోన్నతమైనది. ఈ శుకేంద్రుడు సరసకథాప్రవీణుడు, సార్థక నామధేయుడు.

శాంభవి సేవకురాలు యోగిని రాజశేఖరునకు శుకేంద్రు నొసగి తన కది దేవీదత్తమని నుడివెను. దీనివలన చిలుక జాత్యుత్కర్షము విదితము. శంభురాణి యింట నది లాలితయై శుకలోకమునకు శుకవిరించియైనది. త్రికాలవేది ప్రజ్ఞా చక్షువు కలిగిన ప్రతిభాశాలి. దివ్యమణివిషయము చెప్పుచు పార్వతీదేవి పరమేశ్వరుని ద్యూతమున గెలిచిన మణి యని నివేదించెను. కావున నా మణి సకలదేవతలకు వంద్యమయ్యెను. అది దేవేంద్రునికి సహిత మలభ్యము, అని త్రికాలవేది మణి మహిమను నిటు మహీపతి పుణ్యప్రాప్తిని పేశల చతురిమతో నుడివి రాకుమారుని మన్ననకు పాత్రమయ్యెను.

కాంతిమతి వయోవిశేష గుణసంపద కౌకృష్టుడైన రాజశేఖరునకు నాయిక పూర్వవృత్తాంతమును సవిస్తరముగా విన్నవించెను. ఆమెకు నాయకునకు సంధానముకూర్ప సన్నద్ధుడయ్యెను. సింధుభూపాలునకు నిజవృత్తాంతమును, వైదుష్యమును విన్నవించి రాజకుమారునికి సగౌరవసన్మానమును గావించెను. నాయికానాయకుల వివాహమునకు వారి దృక్సంగమము పూర్వరంగము కాగ వారి మానసిక కళ్యాణమునకు చిలుక పురోహితు డయ్యెను.

చ. చిలుక పురోహితుండగుచుఁ జెంగటనుండఁగ; సిగ్గు పెందెరల్
దొలఁగఁగద్రోచి, బంధుగతిఁ దొరపుఁగోర్కులు సందడింపఁగా
దలఁపులతాంగి కన్నమును తాన కనుఁగవ దోయిలించి చూ
పులఁ దలఁబ్రాలుపోసె నృపపుత్రునిపై, విరహాగ్ని సాక్షిగన్.
3-131.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివాహమహోత్సవ రూపకమునకు నాందీప్రస్తావన జరిపిన సూత్రధారుడు శుకేంద్రుడు.

సరస వచన విచక్షణత్వము, సకల విద్యాదక్షత ఈ కీరనాథుని గుణద్వయము. చిలుక మధురవచన యనుటకు నీ సాభిప్రాయసంబోధన తార్కాణము. "అహీన వచోరచనా విశారదా!" [2-175] చిలుక మేటియగు సూటిమాటల పలుకు సామర్థ్యము కలది. "భాషాలలనా కలకల మంజీరధ్వని గలకల నగదగిన కలికి కమ్మని పలుకుల్" [3-119]. కమ్మని పలుకులు గీర్వాణీ హంసక నినదమువలె మనోహరములేకాక దాని నపహసించునటు లుండెనట. ఆ మాటలతీపు శర్కరా కదళీఫల మాధుర్య సదృశమట. [3-143]

ఆ చిలుక సింధుభూపాలుని చూచి—

సీ. "శుభమస్తు! వైభవ ప్రభుగుణ సంభవ
శ్లాఘాపరాభూత శక్ర! నీకు
భద్రమస్తు! సముద్ర ముద్రిత క్ష్మాభరా
భరణ కద్రూసుత ప్రౌఢి! నీకు
విజయోస్తు! నిష్ఠురనిజ భుజాసముదగ్ర
విక్రమక్రమ కళావిజయ! నీకు
కల్యాణమస్తు! సత్కవిరాజి సంకల్ప
కల్పనా కల్పనాకల్ప! నీకు

గీ. నాయురస్తు! తుషార నీహారహార
ధాళధళ్య ప్రభామల ధవళకీర్తి
సాంద్ర చంద్రాతప క్లాంత శత్రురాజ!
విరహిణీ లోక హృదయాగవింద! నీకు. 3 120.

అని ఆశీర్వచనముతోడి స్తుతి గావించి తన భావప్రకటనకు ఆముఖము పలికినది.

"నన్నేమోకా మదిలో తలంపకు...." [3-121] అని తన ఆభిజాత్యమును శక్తిసామర్థ్యములను స్పష్టపరచి ఆత్మవిశ్వాసమును చాటెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శుకమాత్రంబని నన్ను చూడకు" [32123] అని తనమాట లనాదృత ములు కావని నుడివెను. రాజును "ఇచ్చిలుక యాహాపుట్ట నిట్టాడునే మన మాశ్చర్యశ పయోనిధి న్మునిగె" [3-126] అని తన హృదయమున విస్మయమునుపొంది కీరమును కాంతిమతి కొసగెను. మధుర మంజులభాషణములతో నృపాలుని మనో హర రూపగుణముల వర్ణించెను. సరస వచన విచక్షణతో తన కార్యమును నెర వేర్చుకొనినది.

సకల విద్యాదక్షత దీని రెండవగుణము. దీని వైదుష్యమును యోగిని యిట్లు వ్యక్తపరచెను.

శా. తూచాతప్పక యుండ నాగమకథాస్తోమంబులం జెప్పు, వా
చాచాతుర్యము గానరాగత భవిష్యద్వర్తమానార్థముల్
సూచించుర్, మదిమెచ్చ నీకుబుసుపుచ్చుర్ నెచ్చెలింబోలి, యీ
రాచిల్కం గయికొమ్ము పార్థివకుమారా!" యంచు
వర్ణించుచుర్. [2-102]

ఆ చిలుక ఆగమకథల నొక అక్షరమైనను పొల్లుపోకుండ చెప్పకలదు. భూతభవిష్యద్వర్తమాన కాలజ్ఞాని. కావుననే త్రికాలవేదియైనది. నెచ్చెలివలె నుబుసుపుచ్చునట.

తన పాండిత్యవైభవమును స్వయముగా నిట్లు చెప్పుకొనెను.

శా. వాదింతున్ బహు వేదశాస్త్ర కలనావైయాత్య సంసిద్ధి న
వ్వేదవ్యాసులతోడనైన, మదిసంవీక్షించి మెచ్చోట నేఁ
గాదన్నన్ మఱి నిర్వహింపఁగ నశక్యంబే, కస్మద్వచ
శ్శ్రీదాంపత్యము నాకనాక యనుకో సిగ్గయ్యెడున్ భూవరా!
[3-122]

వేదవ్యాసునితోనైనను వాదించి మెప్పించగలదట. పార్వతీదేవిచే పెంప బడినదగుటచే నీ శుకము వ్యాసునితో వాదించి జయమును పొందగలదు. తన్ను గూర్చి చెప్పుకొనుట తనకే సిగ్గనియు ఆత్మస్తుతి చేసికొనుట పాపమనియు నెఱింగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. శుకకుల పంకజ సంభవ!
సకల పురాణేతిహాస చాతుర్య కళా
ప్రకటన కుతు కాపాదివి,
త్రికాలవేదివి, భవన్మతికి నెనగలదే! [2-183]

అనుటచేత పురాణేతిహాస పాండిత్య మపారమని చెప్పవచ్చును. ఇట్లు కథను నడిపిన సూత్రధారుడుగా త్రికాలవేదిపాత్రను కవి చిత్రించియున్నాడు. అప్రధానములైన ఇతరపాత్రలను అయ్యైరీతుల మల్లన చక్కగా తీర్చిదిద్దెను.

ప్రధా నానుషంగికపాత్ర చిత్రణకౌశలమును ప్రదర్శించు సందర్భమున మల్లన తదనుగుణముగ రసనిర్వహణ గావించి రసదీప్తిని కలిగించెను.

రసనిర్వహణము

"రస్" అను ధాతువునకు ఆస్వాదించు అని అర్థము. కావున రసమనగా ఆస్వాదింపబడునది.[1] సామాజికులచే మనోజ్ఞమగు అనుభవమును పొందునది రసము.

విభావానుభావ సంచారీభావ సంయోగమున రసనిష్పత్తి కలుగునని భరత మహర్షి అభిప్రాయము.[2] విభావము, ఆలంబనమనియు, ఉద్దీపనమనియు రెండు విధములు. దేనివలన రసోత్పత్తి జరుగునో అది ఆలంబనవిభావము. నాయికా నాయకాదులు రసనిష్పత్తికి కారకులగుటచే వారు ఆలంబనవిభావములు. రసమును ఉద్దీపింపచేయునవి ఉద్దీపనవిభావములు. నాయికా నాయకుల యౌవనాది రూప గుణములు, హావభావాది చేష్టలు, వనసంచారము, వారి విహారము మున్నగునవి ఉద్దీపన విభావములు. ఇతరుల సుఖదుఃఖాదు లనుభవపూర్వకముగా చిత్తమున కలుగుట సాత్త్వికభావము.[3] స్థాయిభావమువలన పుట్టునవి సంచారీభావములు. ఇవి పుట్టుచు గిట్టుచు స్థాయిభావమునకు పోషకముగా నుండును. కావున రసనిష్పత్తికిపైన పేర్కొనిన భావములన్నియు ఆవశ్యకములని ఆలంకారికుల అభిమతము.

1. రస్యన్తే ఆస్వాద్యన్త ఇతి రసాః సామాజికైః.
అమరకోశము-పుట. 151.
[గురుబాల ప్రబోధిక]
2. విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః.
నా. శా. VI. పుట. 154.
3. సాహిత్యదర్పణము - పరిచ్ఛేదము. 3, శారదాతనయుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసములలో శృంగారము రసరాజము. శృంగమ్-అనగా ప్రధానమని అర్థము. అట్టి ప్రాధాన్యము పొందినది కావున శృంగారమైనది. శృంగమనగా మన్మథోద్భేదము. దానికారణముచే శృంగార మేర్పడుచున్నదని సాహిత్యదర్పణము. పలువురు, ఈవిషయమును వ్యాఖ్యానించిరి.[4] శృంగారము ప్రధానరసము, వీరాద్భుతాదులే తదంగములు.

కవితకు రసము జీవగఱ్ఱయనుట మల్లన యభిమతము. కావుననే 'చెప్ప దగుఁ గవిత రసముల్చిప్పిల, నప్పప్పు, బళిబళీయన'' [1-8] అని తాను చెప్పిన లక్షణమునకు సమగ్రలక్ష్యముగా తనకృతిని సంతరించెను.

రాజశేఖరచరిత్రమునందు శృంగారమునకే శిఖరస్థానము. తదితరములు యథాసంభవముగా పోషితములైనవి. కథలోని పూర్వభాగము వీరరసప్రధానము. ఉత్తరభాగము శృంగారరస ప్రధానము. భావసంయమనముచే కలుగురసము రస దీప్తికి హేతువు. రసభంగము కాని ఔచిత్యవర్ణనమునకు నీ రెండు గుణములు రాజశేఖరచరిత్రయందలి అంగిరసమున కుదాత్తత నాపాదించుచున్నవి.

విశంకటాపహృతయగు భానుమతి జటిల కౌశికుని పుత్రిక. ఆమె రక్షణార్థమై రాజశేఖరుడు విశంకటుడను దనుజునితో పోరాడుట వీరరసోచిత ఘట్టము. ఈ రసమునకు స్థాయి ఉత్సాహము. రౌద్రోద్రేక ఘూర్ణమానసుడగు దనుజునకు దుర్వార వీరతరమానసుడగు రాజశేఖరునకు పరస్పరము యుద్ధము జరుగుటలో

---

4. ''యస్తు శృంగార శబ్దస్యాన్మయేన [స్వమత్యర్థీయేన]
వ్యుత్పత్తిమాహ, తస్యరూపమపి విస్మృతం అరకన్
ప్రత్యయోత అరర్థః [శృంగ భృంగాఖ్యా మారకన్ వార్తిక 5-2-121]
బృందారక ఇత్యథా అత ఏవ ఉణాదిషు
నిపాతితోయం శబ్దః [శృంగార భృంగారౌ ఉ. సూ.]
[అభినవభారతి-1-వ భా. పుట. 302]

"It is derived from root Sr. Kill [Sr. hims-yam]. The affix is arak-n, and 'I' are inserted and r is replaced by r [Srinati himsati iti Sringarah] Sringara is so called because it kills-eliminates the possibility of one who has its experience."
[Indian Easthetics. 206]

ఆముక్తమాల్యదా సౌందర్యము. డా॥ టి. కోటీశ్వరరావు. పుట. 40.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరరసము పోషింపబడినది. నాయకునకే జయము కలుగునని ప్రకృతి ఉపశ్రుతి పలికినటులుగా కవి యిట్లు వివరించెను.

సీ. తొలఁగు నీరీతి దైత్యులమాయలని చూపు
    విధమునఁ జీఁకటి విచ్చిపోయె
జరగు నీరీతి నిశాట ఫాలాక్షరపంక్తి
    నాఁదారకాపటలి విరిసెఁ
దలఁకు నీగతియాతుధానుల ప్రాణంబు
    లను జాడఁ బొలసె మందానిలంబు
దరికొను నిబ్భంగి దైత్యుల హృదయంబు
    లనుమాడ్కి నర్కోపలాలి మండె. [2-68[

ఆ ఉభయసైన్యములవారు నతి భయంకరముగా పోరుసలిపిరి. వారి ముసల పరిఘా విస్ఫులింగము లాకాశమార్గము నంటెను. విశంకట ప్రతాప తపను దస్తమింపదొడగెను.

"పటుపటహ భేరీ ఢక్కా ఢమఢమధ్వానంబులవలన, మదకరటి పటల చటుల ఘీంకారంబులవలన, నఖర్వ పవన జవసత్వ నిర్వాపణ ధూర్వహ మహిత మహావాహ వ్యూహ దోహల హేషానినాదంబులవలన, వికట దితిజవదన కుహర ముహుర్ముహురుదిత బహుళ కహకహారవంబులవలన—" [2-74] రాజశేఖర విశంకటుల యుద్ధరావము మిన్నుముట్టెను. ఆసమరము ప్రళయకాల సముద్రమటు లుండెను. రాజశేఖరుడు దనుజుని లోహసైంధవమును నాగ్నేయాస్త్రముచే నీరుగావించెను. భీతుడై విశంకటుడు కాళికాదేవి శరణు వేడెను.

కథానాయకుని నిరంకుశ విక్రమకేళివర్ణితమై వీరరసమునకు దీప్తి కలిగించినది. దైత్యుని మాయారూపములచే నద్భుతరసము స్థాపితమైనది.

సీ. ఒకవేళ సింహమై యుఱుకుచు బెదరించు,
    నొకవేళ హరిణమై యొద్దనిలుచు
నొకవేళ భూజముల్ పెకలించు ఘోణియై,
    యొకవేళ శలభమై యుద్భవిల్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నొకవేళ మానినియై యెయ్యనొయ్యనవచ్చు,
నొకవేళ నగ్నియై యుఱక వెలుఁగు
నొకనేళ మేఘమై యుఱుముచు నేతెంచు,
నొకవేళ శైలమై యుండునడుమ. [2-30]

లోహ సైంధవసమరము, రాజశేఖరుని ప్రార్థనవలన దుర్గాదేవి సాక్షాత్కారము, యోగినిచే భానుమతి సమర్పణము, నాయకుని దివ్యమణి శుకరాజముల సంగ్రహణము అనునవి అచ్చెరువును కలిగించుటచే విస్మయము స్థాయిగాగల అద్భుతరసము స్థాపితమైనది. వీరరసమున కిది అంగము.

జటిల కౌశికుడు నిజతనయను తాను కోల్పోయినవిషయము హేమధన్వ భూపాలునకు ప్రకటనముచేయు సన్నివేశమున క్రోధభావస్థాయివలన రౌద్రరసము పోషింపబడినది. మహీపతి పేరోలగమునకు రౌద్రరసమే యాకృతి దాల్చినట్లు కౌశికు దేతెంచెను.

చ. కనుఁగవ నిప్పుకల్ చెదరఁగా నదరుల్ వెదజల్లు కెంజడల్
పెనఁగొన నత్తుహారములు బిట్టుగ నిట్టటులూఁగ నెంతయున్
గినుకవహించి యొక్కముని కేసరి గొబ్బునఁ జేరవచ్చె న
జ్జనపతియున్ సభాసదులు సాధ్వసమంది వడంకునట్లుగన్. [2-14]

రౌద్రరూపముతో భూపాలుని అనవధానతను గర్హించెను. దీనికంతకు కారణము రాజులయెడ "కలశపాథోధిపుత్రి క్రేఁగంటి చూడ్కిగాని, రాజుల నేరమి కాదు సువ్వె!" [2-21] యని పండ్లు పటపట కొరికెనట. రౌద్రము నుపశమింపఁ జేయుటకై నృపాలుడు శివశివ యని శాంతవాక్యములు పలికెను.

రసదేవతకు శృంగారము మణిమకుటము. కాంతిమతీ రాజశేఖరులు శృంగారమున కాలంబన విభావములు. ద్వితీయాశ్వాసాంతమునను, తృతీయాశ్వాసమునందును శృంగారరస ప్రధానమైన కథాభాగము వర్ణితము. పరస్పరసందర్శనము మధుమాసమునందు నాయిక వనకేళి, జలకేళి నాయిక ప్రత్యంగ సౌందర్య వర్ణనమిత్యాదిసందర్భముల వర్ణన ఉద్దీపన విభావములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకుడు విహంగసపక్షమున నిజమనోగతకాంక్షను వెల్లడించుట యందు శృంగారరసస్థాయియగు రతిభావము కలదు. ఇందును కవియొక్క భావ సంయమనగుణము కనిపించుచున్నది.

ఉ. చంచలనేత్రపోవు నెడ, సన్నపుఁబయ్యెద కొంగుజాఱఁ గాం
క్షించుటెగాని చన్నుఁగవ క్రేవలఁ బ్రోవులు గట్టియున్న క్రొ
మ్మించులనాదుచూడ్కి మిఱుమిట్లుగొనం గనరాకపోయె నో
క్కించుకయేని, తద్గరిమ యెట్లు భరింపుదు! నిచ్చనెచ్చెలీ!

[3-78]

పై పద్యమున నొకే సందర్భమునందు కాంతిమతి లావణ్యరూప వివరణ మును నాయకుని కాంక్షోద్వేగమును వర్ణితమైయుండుట శృంగారరసమునకు నౌచిత్యము నాపాదించుచున్నది.

ఇవి అయోగశృంగారమునకు సముచిత సన్నివేశములు. నాయకాధీన మనస్కయగు కాంతిమతి పరిస్థితిని కవి యిట్లు వర్ణించెను.

చ. వెడవెడజాఱు నీవి, యరవీడిన పెన్నెఱిగొప్పు నెన్నడం
దడఁబడు పాదపద్మములు, దారిన కన్గవచూపు, తోరమై
బడిబడి వెళ్ళునూర్పుగమి, పయ్యెదయొయ్యన జాఱగా బయల్
పడు చనుగుబ్బలుం గలవిలాసిని చందముఁజూచి నెచ్చెలుల్.

[3-82]

విరహాతురయగు నాయిక మనోభీష్టమును గుర్తెరింగి చెలులామెకు శిశిరోపచారములు చేసిరి. ఆమె వియోగవ్యథాబాధిత యగుటచే మారుత మన్మథ మృగాంకులను తిట్టి పోసినది.

సఖి సహజతారుణ్య క్రీడల యలసతకు నెచ్చెలులు కలవరపాటు చెందిరి. వారు కాంతిమతి తల్లి దండ్రుల కీ విషయమును తెలియజేయు కథాభాగమువరకు శృంగార సాత్త్వికభావములు పరిపోషింపబడినవి. స్తంభము, ప్రళయము, స్వేదము అను సాత్త్వికభావత్రయము లొకే పద్యమున సూచితములై యుండుట గమనింపదగిన విషయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. కేలం దామరఁ ద్రొవ్వి ర్రిది బిరబిరన్ గేలీగతిం ద్రిప్పుచున్
వాలారుం గొనగోళ్ళ ఘర్మకణికా వ్రాతంబు పోమీటుచున్
గ్రాలుంగన్నుల ముద్దులేనగ విగుర్పన్, ఱెప్పలల్లార్పక
వ్వాలుంగంటి, ననుంగనుంగొనిన భావం బెన్నడుం బాయునే?
[2-178]

వివాహానంతర మిరువురు కులదేవతాదర్శనము గావించుకొని విప్రమిథునములకు వీటికావణల నిచ్చిరట.

మల్లన తన కావ్యమున నాయికా నాయకుల సంభోగవర్ణనము ఔచితీస్ఫోరకముగా గావించియుండుట ప్రశంసనీయాంశము. వారి సంభోగ శృంగారమును కవి యిట్లు వర్ణించెను.

ఉ. ఈడిత మాధవీకుటజ హింజుల మంజుకానన
క్రోడములన్, విహారగిరికూటములన్, దమకంబు త్రోపుత్రో
పాడ మనోనురాగమనయంబును లోఁదొలఁకాడ, మన్మథ
క్రీడలు సల్పుచుండె నురరీకృత సౌఖ్య కళాభిరాముఁడై.
[3-233]

వారిరువురు మన్మథక్రీడల తేలిరని వాచ్యముచేసి తదనంతర విషయములప్రస్తావింపకుండుటలో మల్లన ఉత్తమసంస్కారము, ఉదాత్తరసపోషణము ప్రస్ఫుటమగుచున్నది.

అరుణునిభార్య దుస్సహ దారిద్ర్యదుఃఖ విధురితాంతఃకరణయై విలపించిన ఘట్టము శోకము స్థాయిగాగల కరుణరసమునకు స్థానము. "మంగలమువంటి సంసారమును దినదినగండం బేరీతిగ నడుపగాదగు" అని ఆమె వాపోయినది,
[3-19]

క. "పెనిమిటి యనతఁ రాస్యుఁడు
ననభిజ్ఞుఁడు నైన దైవమా! యని మదిలో
వనరుచు లేమిం బడఁదగు;
నినుఁజెందియు నాకు నింత నెవ్వగయగునే! [3-18]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని దారిద్ర్యబాధా పవారణమునకు తరుణోపాయమున్నదని యుపశ మించెను.

హేమధన్వుడును పుత్రులలేమికి దుఃఖితుడగుటయు కరుణరసఘట్టమే యగును. "మచ్చికతోడఁ బాలుల కుమారుని నక్కునఁజేర్చి—ముద్దు పేయఁగా ....ముచ్చటదీఱ" [1-61] చూచెడి భాగ్యమెపుడు కలుగునోకదాయని చింతించెను.

జటిలుడు తన కుమార్తెను దనుజు డపహరింపగా నృపాలసమక్షమున ననుంగు కూతురు చెయ్దములను హృదయవిదారకముగ నివేదించుట కరుణరస పూరితము.

క. ఏడవ యేటిది, యెవ్వరు
వేడుకఁ గదలించిరేని వెక్కుచు నేడ్చుఁ
జూడ భయంకరయగు తన
చేడియ కుడిగంబు లెట్లుచేయు నృపాలా! [2-33]

తన కుమార్తె యేమియు నెఱుగని బాలికయట. ఎవరైనను వేడుకతో కదిలించినను వెక్కివెక్కి యేడ్చునట. తన అత్త సమీపముననే నిద్రించునట. అట్టిబాలిక రాక్షసునిభార్య కుడిగ మెట్లుచేయునో [2-34] కదా! అని విలపించెను.

విశంకటుని మాయలడంచుటకు కౌశికుడు హేమధన్వుని కుమారుడగు రాజ శేఖరుని పంపవలసినదిగా కోరగ ఆ నృపాలుని చిత్తము తల్లడిల్లినది. "కానక కన్న వీని నెటుగాఁ గుటిలాసురకోటి మీఁదికిఁ గానన సీమకంపు" [2-38] వాడనని దురపిల్లుట కరుణరస భరితము.

నవరసములకు శాంతమే భూమిక. ఇట్టి ఉత్కృష్ట రసావిష్కారమునకు శక్తిస్వరూపిణియగు ఉమాదేవి వర్ణన ముచిత మనిపించినది.

సీ. కొప్పుపై నొప్పెడు కొదమ చంద్రునితోడఁ,
గస్తూరికా తిలకంబుతోడ
సీమంత విరచిత సింధూర రుచితోడఁ,
గ్రొత్త ముత్తియపుఁ జేర్చుక్కతోడఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దళతళమను దంత తాటంకములతోడ,
రమణీయ నాగహారములతోడ
గల్లుగల్లను రత్న కంకణాబులతోడఁ
జిలుఁగైన చెంగావి వలువతోడ

గీ. ముద్దుమోమున లేనవ్వు మొలకతోడఁ
జల్లచూపులఁ గరుణారసంబుతోడ
శాంతరూపంబు గైకొన్న శంభురాణి
యమ్మహాకాళి ప్రత్యక్ష మయ్యెనపుడు. [2-87]

ఇచ్చట శమము స్థాయి. ప్రణవరూపిణి ప్రసన్నయగుట హృద్యము.

ఈ కావ్యమున నొక సందర్భమున ననౌచిత్యము కలదని విమర్శకాభిప్రాయము.[5] సింధుభూపాలుడు తనకుమార్తెను నానావిధరత్నభూషణాలంకృతయైన వధువుగా విలోకించినపు డతవి యంగములపై రోమాంచములు పొడమెను. [3-161] కుమార్తె యెదుట తండ్రి ఆమె అందమునకు పులకించుట అనౌచిత్యమని వారి వాదము. కాని రోమాంచము కలుగుట సంతోషాతిశయమువలననే కాని శృంగారభావమువలన కాదని తెలుపుటకే మల్లన ఈపద్యమున "ప్రీతిన్ విలోకించి" అని చెప్పెను. కావున నది వాత్సల్యకారణముగా గల్గిన రోమాంచమే కాని శృంగారకారణముగ కల్గిన రోమాంచము కాదు.

కావ్యమున రసముల నుద్దీపింపచేయునవి యందలి ప్రకృతి వస్తువిషయ వర్ణనలు. ఈ వర్ణనవైశద్యఫలితముగా రసాకృతి యినుమడించును.

వర్ణన వైశద్యము

ప్రబంధకవులు వర్ణన వైశద్యమున కగ్రతాంబూల మిచ్చిరి. కవి తానూహించిన దృశ్యమును కన్నులకుకట్టినట్లు చేయుటకును, కథాగమనము పేలవముకాకుండ మాత్రచైతన్యము కలిగియుండుటకు వర్ణనలు చేయునని విమర్శకాభిప్రాయము.[1] కాని రస ప్రధానములగు ప్రబంధములకు వర్ణన లావశ్యకములగు చున్నవి.

5. చేకుమళ్ళ అచ్యుతరావు — విజయనగరసామ్రాజ్యమందలి ఆంధ్ర వాఙ్మయచరిత్రము - ద్వి. భా. పుట. 318.

1. కె. వి. ఆర్. నరసింహం పంతులు. ఆంధ్ర ప్రబంధము- అవతరణ వికాసము. పుట - 78.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆలోచనా పాటవ మేకవస్తు విషయ కేంద్రీకృతమగుటకు యేతద్వస్త్వా లోకనము సమగ్ర సుందర వర్ణనాత్మకముగ నుండవలెను. ఇట్టి యేకాగ్రస్థితి యందే భావ ముత్పన్నమగును. భావ తీవ్రత అనుభవ యోగ్యమగుటయే రసో త్పాదక కారణము. ఈ హేతువువలన రసప్రాధాన్యము కల ప్రబంధములకు వర్ణనలావశ్యకము లయ్యెను.

తెలుగు సాహిత్యమున నష్టా దశవర్ణనా ప్రసక్తి ప్రప్రథమముగ నన్నె చోడుని కుమార సంభవమున కలదు.[2] విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడా మణి యందీ వర్ణనలే కలవు.[3] అప్పకవి పదునెనిమిది వర్ణనలకు అదనముగ నాల్గింటిని చేర్చి ఇరువది రెండు వర్ణనలుండుట ప్రబంధ లక్షణముగ నిర్దేశించెను.[4] ఆశ్రమ, కన్యాంగనా, దౌహృద, మృగయా వర్ణనలు నూత్నాంశములు.

---

2. వనజల కేళీ రవిశశి
తనయోదయ మంత్రగతి రతిక్షితిపరణాం
బునిధి మధు ఋతు పురోద్వా
హన విరహ ద్యూత వర్ణనాష్టా దశమున్. [కు. సం. 1-44]

3. మ. పురవారాశి మహీధరర్తు శశభృత్పూషో దయోద్యాన పు
ష్కరకేళీ మధు పాన మోహన వియోగ క్షేమయాన స్వయం
వర పుత్రోత్సవ మంత్ర దూత్యరణ దోర్వైభ్రాంతి సంకీర్తనా
కరమష్టా దశవర్ణ నాన్వితము తత్కావ్యంబు భవ్యం బిలన్.

తృతీయోల్లాసము. పద్య. 92

4. సీ. పురమును ఋతుషట్కమును ప్రయాణంబును
శైలంబు వేటయు సాగరంబు
మౌనీంద్ర పుణ్యాశ్రమంబును మంత్రంబు
ద్యూతంబు పిదప నద్భుత రణంబు
విజయంబు మద్యపానజ వికారంబును
వన విహారంబును వారికేళి
కన్యాంగ సౌందర్య కథనంబు హిమకరా
భ్యుదయంబు విప్రలంభోదితంబు

గీ. పద్మమిత్రో దయంబును బరిణయంబు
సురతమును దౌహృదంబును సుత జననము
ననగ నిరువది రెండు వర్ణనలు గూర్చి
చెప్పవలయుఁ బ్రబంధంబు శ్రీనివాస. 1-28.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజశేఖర చరిత్రలో మధుపాన వర్ణనము మృగ్యము. కాని అప్పకవి పేర్కొనిన ఆశ్రమ దౌహృద కన్యాంగనా వర్ణనము లిందు కలవు.

అష్టాదశ వర్ణనల పూర్వోజ్జ్వలములుగ నుదాత్త భావనా మిళితమై యీ కావ్యమున సంతరింపబడి యున్నది. వివిధ వర్ణములపుష్ప సంచయము. లొక్క సూత్రమున నిబంధింపబడి నట్టుల కథా సంవిధానమున కనుగుణముగ నీ కావ్యములో వర్ణనలు కూర్పబడి యున్నవి. కవి, వర్ణనలను రెండంశములపై గావించెను. 1. ప్రకృతి వర్ణనలు. 2. వస్తు విషయ వర్ణనలు.

ప్రకృతి వర్ణనలు

అష్టాదశ వర్ణనలలో ప్రకృతి వర్ణనలుగ సూర్య, చంద్ర, నగ, ఋతు, అంబునిధి వర్ణనలు కలవు. ఈ వర్ణనలు ప్రకృతి రమణీయకతకు పసిడి వన్నెలను కూర్చును. మచ్చునకు కొన్ని ఈ దిగువ నుదాహృతములైనవి.

సూర్యోదయ వర్ణనము :- కథా భాగమున కీ వర్ణనములెల్ల ప్రకృత వర్ణనములతో పాటు నుపశ్రుతులైనవి.

సీ॥ తొలఁగు నీరీతి దైత్యుల మాయలని చూపు
విధమునఁ జీఁకటి విచ్చిపోయె
జరగు నీరీతి నిశాట ఫాలాక్షర
పంక్తినాఁ దారకాపటలిఁ విరిసెఁ
దలఁకు నీగతి యాతుధానుల ప్రాణంబు
లను జాడఁబొలసె మందానిలంబు
దరికొను నిబ్భంగి దైత్యుల హృదయంబు
లను మాడ్కి నర్కోపలాలి మండె

గీ. దనుజ శుద్ధాంత కాంతా వితానవక్త్ర
కాంతి యీపోల్కిఁ బొలియు నాఁ గమలవైరి
తన కళాస్ఫూర్తి యంతకంతకుఁ దొలంగ
వరుణ దిగ్వధికడఁ జేరి వాడఁ బాఱె. 2-68

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథానాయకుని బలిమి చెద్దయములకు శత్రువులు వెఱవ నున్నారనుట సూచితము. దైత్యుల మాయలు చీకటితోను వారి లలాట లిఖితములు తారకాపటలితోను సరిపోల్చ బడినవి. వానిని దూరము కావించుట కుత్సాహస్ఫోరకమగు నాయకుని వీరమను కమలవైరి దిగ్వీధిలో నరుదెంచు చున్నాడని కవి యూహ.

ఈ క్రింది పద్యము నందును సూర్యోదయ వర్ణన కలదు.

గీ. రతిపశర వర్ష నాశనక్రమలు దెలుప
మొనసి దీపించు నల యింద్రధను వనంగఁ
బ్రాచి యుమిసిన తాంబూలరస మనంగ
నుదయరాగంబు మెల్లన నుప్పతిల్లె. 3-152

ఉదయరాగము ఇంద్ర ధనువుతోను ప్రాగ్దిగంగన ఉమిసిన తాంబూల రసముతోను పోల్చబడినవి. ఇచ్చటను కథానాయకునికి కల్యాణప్రాప్తి కలుగునను సందేశమును సూచించుటకే మన్మథుని శరవర్ష క్రమమునకు నాశనము కలుగు ననుటను కవి నిర్దేశించెను.

సకలాధివతుల సత్కరింప నెంచి సవితృడక్షతల పెట్టెనాయను నటుల యతని దీప్తి సర్వదిశల పర్వెనట. [3-153]

సూర్యాస్తమయ వర్ణనము :- ఇది ఉత్ప్రేక్షా సహితము. కవి కల్పనా శిల్పమున కిది సమగ్ర నిదర్శనము.

చ. పనివడి పద్మినిం బగలుఁ బైకొనియుండుట గానసీకవం
చన నటియించి, పశ్చిమదిశా రమణిం గలయంగఁ బోవుచో,
వనజహితుండు, మైతుడిచివైవఁగ, రాలు పరాగపుంజమో
యనఁ గనుపట్టె, నస్తశిఖరాంతరసీమల సాంధ్యరాగముల్.
3-139

వనజహితుడు పశ్చిమ దిశారమణిని కలయ బోవునెడ పద్మినీ కాంత సంయోగానంతరము కానవచ్చు చిహ్నముల గోపనార్థము శరీరమును తుడిచివేయగ రాలు పరాగమట్లు సాంధ్యరాగము పర్వినదని కవి యూహ. ప్రకృతి వర్ణనయందు ఒక చిన్న కథా భాగమును కవి యూహించిన తీరు సహృదయ వేద్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చీకటి మెల్లమెల్లగ దిశలను వ్యాపించియుండుటను కవి భల్లూక చయముగ నూహించెను. [2-61]. ఇట్లు నిశావర్ణనము నక్షత్ర వర్ణనము కవికి, కథా భాగమునకు నుపశ్రుతులైనవి. [2-62, 63, 64]

సముద్ర వర్ణనము,- ఇందు సముద్రుని అంతః స్వరూపము వర్ణితమైనది. ప్రతిపాదమున కొక భావమును ధ్వనింపజేసి యాలంకారిక నిర్దిష్టభావధునిని ప్రతిపాదించెను.

సీ. వామదేవుని మౌళి వాడని క్రొవ్విరిఁ
బూజగావించిన పుణ్యుఁ డితఁడు
సకలామరశ్రేణి సంప్రీతిఁ బొందంగ
దానమిచ్చిన మహాధర్మియితఁడు
తులసిఁ గల్పించి మర్త్యులఁ బావనంబుగఁ
జేసిన యుపకార జీవి యితఁడు
[దేవర్షులకుఁ గామధేనువుఁ గలిగించి
తలఁపు లీడేర్చిన ధన్యుఁ డితఁడు]

గీ. పాఁపతర్రిదాటఁ ద్రచ్చు నిర్బంధమునకు
నోర్చి, త్రిప్పటనొందిన యుత్తముండు
ఇతఁడు సర్వప్రదానైక హేతువనుట
గలశవార్ధికిఁ గల్పనా గౌరవంబు. 2-47

సముద్రమునం దుద్భవించిన సుధాకరుడు శివునకు శిరోభూషణము. సముద్రు డనవరతము వాడని పువ్వను చంద్రుని శివుని కర్పించెననుట శివపూజ పుష్పముతో చేయుట ధ్వనితము. ఆత్మజనితమైన అమృతమును అమరుల కిచ్చిన ధర్మదాతగ సముద్రుని చెప్పుట హృద్యము. తులసీ దళదామము విష్ణువునకు ప్రీతి పాత్రము. ఆ తులసి సముద్రమునుండి పుట్టినదని చెప్పుట విశేషము. పుణ్యుడు ధర్మి ఉపకార జీవి, ధన్యుడు అను విశేషణముల చెప్పి సముద్రుని మహోదార స్వరూపమును వ్యక్తపరచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పన్నగేంద్రముచే పరివృతమైన మంథరపర్వతము యొక్క పరిభ్రమణమునకు వశుడైన ఉత్తముడు సముద్రుడు." అని చెప్పుటచే పరోపకారార్థమై మహాపురుషు లెట్టి కష్టములనైనను సహింతు రను విషయము సూచితమైనది.

అష్టాదశ వర్ణనలో ప్రకృతి వర్ణనలుగ పేర్కొనదగిన నగ, ఋతు వర్ణనము కావ్యమున ప్రస్తావితములైనవే కాని విస్తారముగ వర్ణింప బడలేదు. నగ వర్ణనము [2-48], ఋతు వర్ణనము [2-141] పద్యములందు సూచింప బడినవి. వసంతా గమనానంతరము వనవిహారము రగడవృత్తమున వర్ణితమైనది. కావున నీ సందర్భము నందును నిది వనకేళీ వర్ణనముగ గ్రహింప నగునేకాని, ఋతు వర్ణనము కాదు.

ఇవికాక అష్టాదశ వర్ణనలలో నిముడని నదివర్ణన మిందు చోటు చేసికొని యున్నది.

యమునా నది వర్ణనము :- ఈ వర్ణనమున కొక ప్రయోజనమున్నది, కృతిభర్త యగు నాదెండ్ల అప్పన రాధావిట మంత్రోపాసకుడు [1-39] కృష్ణ భక్తుడు. కృతిభర్త మన్ననల బొందుట కవి సంప్రదాయము. ఈ కారణము చేతనే రాధాప్రియుని రమణీయ వాటికయగు నీయమునా స్రవంతి వర్ణనా వేదిక యైనది.

ఇది ఎనిమిది పద్యములయందు వర్ణితము. ఇంత విస్తరముగ నితర ప్రకృతి వర్ణనల నితడు చేయలేదు. యమునానది వైశిష్ట్యము పావన గుణ సంపన్నత యిందు వివరింపబడినవి.

క. అన్నది పావనగుణ సం
పన్నత నుతియింపఁగలడె పన్నగ పతియున్
మిన్నక యన్నది మునిఁగిన
యన్నరుఁ డమ్మరుని తండ్రి, యనఁదగుఁ బెరిమన్. 3-32

ఇందు శ్రీకృష్ణుని ప్రస్తావన కలదు. ఈ నది ముక్తిమార్గమునకు సోపానము. ఇదియే ముల్లోకముల పావనము చేయు గంగ కాధారము. సూర్యనారాయణుని పొందినది యమునా నది. [3-39]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యమునా నదిని వర్ణించు చరమపద్యము లయగ్రాహి. రయ విచలత్కల్లో లినియగు యమునాస్రోతస్వినిని అను ప్రాస సహితమగు లయగ్రాహి వృత్తమున కూర్చి ఉల్లేఖించుటచే కవికి వర్ణనలోగల ప్రత్యేకదృష్టి ప్రస్ఫుటమగుచున్నది.

ఆశ్రమ వర్ణనము :- ప్రాచీన కవులు నన్నయ నన్నెచోడ నాచన సోమ నాథాదులు ఆశ్రమ వర్ణనలయం దుదాత్త భావముల ప్రదర్శించిరి. మల్లన తదను యాయియై వర్ణన గావించెను. నైసర్గిక విరోధముకల ప్రాణికోటి నిజ శత్రుత్వ గుణముల వీడుట మాత్రమేకాక పరస్పర మతి స్నేహభావముతో కలిసి మెలిసి చరించు చుండుట యాశ్రమోచితము.

సీ. హోమధేను వ్రాత మొయ్యనట్లలు చాపఁ
గొనగోళ్ళ దువ్వెడు క్రోలుపులులఁ
జిగురు దర్భలు గిల్లి మృగపోతములకర్థి
నందంద యిచ్చు పంచాననముల
రాచిల్క బోదలఁ ద్రోచి ఱెక్కల నీడఁ
జల్లగాఁ బొదివెడు సాళువముల
బర్హిణ నిలయంపుఁ బన్నగార్భకముల
కుగ్గులు వెట్టు మయూరములను

గీ. దొండముల్సాంచి కలగఁక యుండఁ దీర్థ
వారి దరినుండి క్రోలెడు వారణములఁ
జూచి యచ్చెరువంది యస్తోక మౌని
వర తపశ్శక్తి మెచ్చుచు వచ్చునపుడు. 2-107

రాకుమారుడు సందర్శించిన బదరికాశ్రమమును నాధారముగా గొని కవి యిట్టి వర్ణనను గావించెను.

అష్టాదశ వర్ణనయందు పరిగణింపబడని గంధవాహ వర్ణనము మల్లన గావించెను. సురభిళ సుందర శీతలమగు మందమారుత మభివర్ణింప బడినది. [2-45]

ఇట్లు మల్లన గావించిన ప్రకృతి వర్ణనలయందు ప్రధానముగా రెండంశ ములు గోచరించు చున్నవి. కవి తనకుగల భావనా శక్తితో వస్తువుల నూహించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వానికి రూపములను దిద్ది పాఠక లోకమునకు ప్రసాదించెను. ఇయ్యది ఊహ ప్రధానమైనది. వర్ణనల గావించినప్పటికిని కథా భాగమును విస్మరింపక కథ కుప శ్రుతిగా వర్ణనల జోడించి తనకుగల అప్రమత్తతను అవధానతను ప్రకటించెను.

వస్తువిషయ వర్ణనలు

కవి ప్రబంధ పరిపుష్టికై కావించిన కథా వస్తు విషయ వర్ణన లనేకములు కలవు. ఈ క్రింది వస్తువిషయ వర్ణనలను మల్లన గావించెను.

1. పురము, 2. క్షితిపుడు, 3. మంత్రము, 4. గతి, 5. రణము, 6. వనకేళి, 7. జలకేళి, 8. విరహము, 9. దూత్యము, 10. ఉద్వాహము, 11. రతి, 12. తనయోదయము.

1. పురవర్ణనము :- కావ్యమున పురవర్ణనము రెండు మార్లు గావింప బడినవి. ఇందు ఆవంచక పురమును వర్ణించునెడ కవి చమత్కారమును ప్రవేశ పెట్టెను. హేమ హర్మ్యములపై నంగనలు కందుక క్రీడ సలుపుచుండ నా కందుకము సోకి కళంకాంకితు డయ్యెనట శశిధరుడు [1-45] అనగా హర్మ్యములు అంతటి యున్నతములై యుండి ప్రజలకు విలాస స్థానములుగా నమరె ననుట సూచితము. అరుణపురము లక్ష్మికి నిలయము. విద్యకాధారము. యజ్ఞయాగాది క్రతువుల కునికి పట్టు. వీరాధి వీరులకు నెలవు. నవనవాకృతి నొప్పు స్త్రీలకు సుగంధ పరిమళ ద్రవ్యాదులకు ఆకరమై యొప్పెను. [3-7]

2. క్షితిపుడు :- కవికి నాయక వర్ణనమునకు నయముగా తోచినది సీస పద్యము.

సీ. ధరనొక్కమైఁ దాల్పఁ దరముకాదని భోగి
 వరుఁడు దాల్చిన తను ద్వయమనంగ
హృదయ గేహముఁ బాసి యీశుఁడేగకయుండ
 నలవరించిన భోరుఁ దలుపనంగ
సముదీర్ణ లావణ్య జలధిలోఁ జూపట్టు
 లాలిత శైవాల లత యనంగ
నిందిర విహరింప నెడముగా నజుఁడు గా
 వించిన క్రొందమ్మి విరులనంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. నిడుద బాహు యుగంబును వెడదయురము
గొామరు మీసలు, దీర్ఘ నేత్రములు మెఱయ,
మానినీజన మానస మానహరణ
చతురతరమూర్తి, యారాజ సుతుఁడు మెఱసె. 2-8

వర్ణనల వరుసను పద్య పూర్వార్థమునను వర్ణ్య విశేషముల నెత్తుగీతి యందు కూర్చి సమగ్రరూప వివరణము చేయుట యిందలి విశేషము.

3. మంత్రము :- అద్వితీయ ప్రతాపవంతు డగు రాకుమారునకు అశేష బల సంపన్నుడగు దైత్యుడు ప్రతి పక్షి. అతని లోహ సైంధవమును నాశనము చేయుటకై నాయకుడు పూనుకొనగ దైత్యుడు తన సచివ నికరముతోకూడి గావించిన ఆలోచన మంత్రము. [2-54 నుండి 60]

4. గతి :- దనుజుని మదమడంచుటకై నాయకుఁడు జటిలకౌశికుని వెంబడించి మంథర మహీధరము వరకు ప్రయాణము సాగించెను. వీరకృత్యముల కొనసాగించుటకై నాయకుని ప్రయాణము వర్ణింపబడినది. [2-43 నుండి 48]

5. రణము :- నాయకునకు, దనుజునకు జరిగిన సంగ్రామము. [2-70 నుండి 2-81] పండ్రెండు పద్యములయందు సవిస్తరముగ వర్ణింపబడినది. ఇందు దైత్యుని మాయల వలన, నాయకుని ధనుర్విద్యాప్రావీణ్యమువలన నుద్భవించిన ఆయుధముల వర్ణనము వాని పరస్పర సంఘర్షణము ఆశ్చర్య జనకములు. అతడు క్రూరభుజంగమై రూపు ధరించినపుడు నాయకుడు మహా విద్యాప్రభావముచే ఆమ్మాయను ప్రీలజేయుట అద్భుతమును కలిగించును. జటిలపద ప్రయోగముల గావించి మల్లిన అ య్యిరువురి సంగ్రామమును నొక్క వచనమున వివరించెను. నాయకుని ఉత్సాహము, వీరకృత్యము, దనుజుని మాయ, భీత చిత్తము మొదలగు విషయములను పాత్రల మనస్తత్వమును వివరించెను.

6. వనకేళి :- నాయిక సఖీజన సహస్రముతో వనవిహారమును సాగించినది. [2-142 నుండి 2-149 వరకు] ఈ సందర్భమునందు కవి విలాసవతుల విహారక్రీడ కనుగుణముగ శబ్దార్థా లంకారముల జోడించి వనవాటికను, వారి కేళిని చమత్కారముగ వ్యక్తము చేసెను. అంత్యప్రాసలతో రగడను కూర్చి తదనుగుణముగ ఆ లావణ్యవతుల స్వైర విహారమును వివరించెను. ఉదాహరణకు రగడలోని కొన్ని పాదము లీయబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నలిపిపై వకే నవ కలికావలి
యలి నీలాలక! యది మా కావలి
పొదఁ బిక మున్నది వోమున్నాడకు
నది బెదరించిన నటునన్నాడకు
పొగడ భ్రాంతియే పోనేలే! వడి
నిగురుఁ బోఁడి కొ నెంతయు లేవడి. 2-149

7. జలకేళి :- ఇందు కవికి గల పాండితీ గరిమ కల్పనా పటిమ ప్రస్ఫుటము.

గీ. పదువు రొక్కటిపై యొక్క పడఁతిఁ దఱుమ
నిలువుటీఁ తలఁబో, దాని నీలవేణి
తోఁచె, హిమరోచి పెక్కు మూర్తులు ధరించి
రాఁ దలంకుచుఁ బాఱెడి రాహువనఁగ. 2-157

సరోవరమున చంద్రముఖులు పదువు రొక్కటిగా చేరి ఒక్క చంద్ర బింబానను తరుమ నుంకింపగా నామె నీలవేణిచంద్రుడు పెక్కు మూర్తుల ధరించి తరుమగ పరుగులిడు రాహువువలె నొప్పెనని కవి యూహించెను. ఇట చంద్ర రాహువుల ప్రస్తావన యుండుటచే జ్యోతిశ్శాస్త్ర పరిజ్ఞానమున్నదనుట స్పష్టము. ఈ విషయమును వివరించునెడ కవి యిందొక చమత్కారమును ప్రవేశపెట్టెను. రాహువు చంద్రుని కబళించుటచే చంద్రుడు పగ బూని తన రూపమున భిన్నత్వము నేర్పరచుకొని వానిని కబళింప నుంకించెనని చమత్కరించెను.

8. విరహము :- ఈ కావ్యమున అయోగ శృంగారములోని వర్ణన భాగమునే విరహ వర్ణనముగ గ్రహింపనగును. వనకేళి కేతెంచిన నాయికను చూచినది మొదలు వియోగానల తప్తచిత్తుడగు నాయకుని మనోగత భావమును విరహ వర్ణనముగా కావ్యమున రూపొందించెను. నాయకుడు ఆమె విలాస లావణ్యములను తిలకించి సంగమ కాంక్షుడై ఇట్లు విలపించెనట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. కంగిన పైఁడికుండలవకావకలై చనఁ జేయఁ జాలుచ
న్నుంగవ వ్రేఁగునం దనతనూలత యల్లలనాడఁ దేట వా
లుంగనుదోయి చూపులు తళుక్కన నల్లన వచ్చినన్ దృఢా
లింగన మాచరించ కవలీఢ మనోవ్యథ మాన నేర్చునే? 3-79

నాయిక, నాయకుని చూచినది మొదలు అతనిని కామించిన కతమున నిజ కార్యాచరణముల యందు అలసతా భావమును కనుపరచెను. ఆ విషయమును గుర్తించిన నెచ్చెలులు తమ చెలి, నిగూఢ భావమును తెలిసికొని కలత చెందిరి. మల్లన ఈ సన్నివేశమును పురస్కరించుకొని నాయిక విరహమును వివరించెను.

ఉ. "కంటిరె యమ్మలార! యవగాఢము దీని వియోగవహ్ని దా
ర్వెంటఁ దొలంగిపోవలయుఁ గ్రేవకనన్ వలవంతలింక నే
వెంట భరింపవచ్చు? మన వీఁడి బుద్ధుల నేమి చెప్ప; న
ట్లొంటి వసించియున్న పతి యూరును బేరు నెఱుంగఁ బోలదే!
3-102

9. దూత్యము :- కావ్యమున చతురికయు త్రికాలవేదియు దూత్య కార్యమును నిర్వర్తించిరి. వీరి సమయస్ఫూర్తి చమత్కార భాషణము మున్నగు అంశములను కవి సమగ్రసుందరముగా చిత్రీకరించెను. [3]

అష్టాదశవర్ణన పరిగణమున దూత్యాది విషయములను వర్ణించుటలో మల్లన ప్రత్యేక దృష్టిని చూపెను. ఇట్టి వర్ణనలు ప్రబంధ కథావృత్తమునకు పుష్టిని, పాత్ర చిత్రణమునకు వన్నెను చేకూర్చుచున్నవి.

10. ఉద్వాహము :- కాంతిమతీ రాజశేఖరుల వివాహము సవిస్తరముగ మూడవ ఆశ్వాసమున వర్ణింపబడినది. ఆనాటి సంప్రదాయములను వైవాహికాచారములను నెంతమాత్రము విడిచి పెట్టక కవి వివరించిన తీరు హృద్యయముగా నున్నది.

---

3. చూ. అధ్యాయము. ఈ సిద్ధాంత వ్యాసము పాత్రచిత్రణము. పుట. 19.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. మంగళ సూత్రముఁ గట్టెఁ గు
రంగ విలోచనకు నపుడు రాజోత్తంసుం
డంగాంగ యోగ సౌఖ్యత
రంగిత పులకాంకురాళి గ్రందు కొనంగన్. 3-172

అని వర్ణించుచు ఉద్వాహ వర్ణనమును గావించెను.

11. రతి :- వనకేళి యనంతరము నాయికా నాయకుల దృక్సంగమ సన్నివేశమున చక్షుః ప్రీతి వర్ణింపబడినది. కన్నులకు కట్టినట్టు ముగ్ధమోహన మూర్తిగా నాయికను వర్ణించిన తీరు మిక్కిలి రమ్యము.

శా. కేలందామర ద్రొవ్విరిన్ బిరబిరన్ గేలిగతిం ద్రిప్పుచున్
వాలారుం గొనగోళ్ళ ఘర్మకణికా వ్రాతంబుపో మీటుచున్
గ్రాలుం గన్నుల ముద్దులేనగ విగుర్పన్, ఱెప్పలల్లార్పక
వ్వాలుంగంటి, ననుం గనుంగొనిన భావంబెన్నఁడుం బాయునే?
2-178

కథ ఏకైక రతి వర్ణన పద్యములతో ముగియుట విశేషము. [3-233]

12. తనయోదయము :- ప్రబంధములకు వర్ణనలు నిర్బంధ గుణము లగుటచే నీకావ్యమున కథా నాయకుని జననమే కుమారోదయ వర్ణనముగ రూపొందింప బడినది. శివప్రసాదమున పుట్టిన వాడగుటచే ఆ రాకుమారుని జననకాలమున పంచ భూతములు నతనికి ఆశీర్వచనముల పలుకునట్లుగ తమ తమ గుణోత్కర్షమును వెల్లడించినవి. పువ్వులవాన కురిసెను. చల్లగాలి నెత్తావితో మెల్లగా వీచెను. దిక్కుల తేజము నిండెను. ఇట్లు ప్రశాంతగతి సంప్రాప్తించె నట.

అష్టాదశ వర్ణనల కిముడని కొన్ని వర్ణనలు కలవు.

వారాంగనావర్ణనము :- ఒక విషయమును సాధింపనెంచి అనేకవిషయముల సాధించుటయే యిందలి విశేషము.

మలయానిలము వాడవాడలయందు విహరించుచు వారవనితల ముఖపద్మ పరిమళమునకును, కేళీ సరోవర వికసిత సరోరుహ సుగంధమునకు కలహము కల్పించి మరల సజ్జనునివలె వారికి మైత్రివి సాధించుచున్నదట. [1-47]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వర్ణన నెపమున మలయానిలమును క్రీడా సరోవర పుష్పసౌభాగ్యమును వర్ణితములు.

పుష్పలావికల వర్ణనము :- ప్రబంధవర్ణనలలో చతుర వచన రచనా సంయుక్తమైన ఘట్టమిది. చమత్కారభాషణము, రసస్ఫూర్తి నీ వర్ణనలకు ముఖ్యాంగములు. ఇం దీవర్ణన మపూర్వమైనది.

చ. అరవిరి బాగుతో నలరు లమ్మ లతాంగుల లేఁత నవ్వులన్
బెరసి సరంబు లప్పటికిఁ బెంపు వహించుటఁ జేసి చూపఱుల్
గరమనురక్తిమై నిలిచి కైకొని, పిమ్మటఁ బోయి చూచి యా
సరములు గావు పొమ్మనుచు, సారెకుఁ గ్రమ్మఱివత్తు రేమనన్.
1-49

కోరకిత కుసుమము పుష్పలావికల మందస్మితముచే వికసనమంది సొగసు చేరినదట. పౌరులు దానిని రక్తితోకొని తదనంతరము పుష్పమున వికసనము లేమిని చూచి తమ భ్రమను గుర్తించి చింతిల్లిరి.

శైత్యోపచారములు :- ప్రబంధములయందు నీ వర్ణనము అనివార్యమైనది. మల్లన కావ్యమున నిది మృదుమధుర భావకల్పనతో గావింపబడినది. కథాభాగము నకు అనుస్యూతముగా నీ వర్ణనము కలదు.

సీ. "చెంగావి గట్టె నెచ్చెలియోర్తు మానంపు
రవి గ్రుంకనగు సాంధ్యరాగమనఁగఁ
గర్పూరరజ మొకకాంత చల్లె, వియోగ
దహన మహాకీర్తి మహిమ యనఁగఁ
గలువలు కన్నుల కలఁది యొత్తె నొకర్తు
ప్రాణవాయువులోని కడఁచె ననఁగఁ
బొండు మల్లియ లొక పొలఁతిరాశిగఁ బోసె
నంగజ భూతోపహార మనఁగ
గీ. నబల క్కీరీతి శిశిర కృత్యము లొనర్చి"రి.
....
3-110

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపాలంభనములు :- రాకానిశాకర - ఉపాలంభనమును వేరువేరుగను మధుకర మన్మథ పరభృత మందానిలోపాలంభనము లొక పద్యమునను కలవు. [3-149, 150, 3-80]

నాయిక వర్ణనము :- ప్రబంధకవు లెల్లరును తమ కావ్య కథానాయిక ప్రత్యంగ వర్ణనముచేసి తనిసినవారే, కాని కాంతిమతి సౌందర్య మిందు కాల పరముగ చేయబడుట అనిదం పూర్వము. ఆమె సరసభాషణలు శీతకాలము ఆమె మృదుగమనము వసంతకాలము. సౌభాగ్యదృష్టి వర్షాకాలమువలె నొప్పెను. [3-72] మాటల చల్లదనము, నడకల సొంపు, చూపుల ఈవి పై పద్యమున సూచితమైనది.

దౌహృదము :- అప్పకవి పేర్కొనిన ప్రబంధోచిత వర్ణనలలో దౌహృదము కలదు. ఈ కావ్యమున నాయకుని జననమునకు పూర్వము అతన తల్లిని అంత ర్వత్నిగా కవి వర్ణించెను. [1-84, నుండి 1-88]. దీనిని దౌహృద వర్ణనముగ గ్రహింపవచ్చును. పైన పేర్కొనిన నాయిక వర్ణనమును అప్పకవి కన్యాంగనా వర్ణనముగా సూచించెను.

ఇట్లు మల్లన వస్తువిషయ వర్ణనలయందును ప్రధానముగ రెండంశములను పాటించినట్లు తెలియుచున్నది. కవి తాను భావించిన రూపములకు స్పష్టతను నాపాదించుట, యిట్టి అంశములలో తనకు గల పాండితీగరిమను సకల శాస్త్ర దక్షతను ప్రవేశపెట్టుట, అను రెండు గుణములును నీ వర్ణనలయందు కనిపించుచున్నవి. అలంకారశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము మున్నగునవి. కవి వైదుష్యమును వెల్లడి చేయుచున్నవి.

ప్రకృతి వర్ణనయందు కాని వస్తు విషయ వర్ణనలయందు కాని మల్లన సర్వాంగీణ వికాసము నొందిన భావయిత్రీ, కారయిత్రీ, శక్తి సమ్మేళనము ప్రస్ఫుటమగుచున్నది.

కారయిత్రీ శక్తివలన నుద్భవించునది కవి నిజపాండిత్య సమున్నతమగు కవితాశైలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శైలి

శైలి రచనకు సంబంధించినది Style అను ఆంగ్లపదమునకు సమానార్థకముగా వాడబడినను Style పదమునకుగల విస్తృతార్థము శైలిపదమునకు లేదు. కావ్య రచనకై కవి కూర్చెడి పదముల పొందిక శైలి. ఇది రచనావిధానమును తెలుపును.

మానవుల మనస్తత్వములో భిన్నత్వమువలె కవుల కవితా రచనలయందును విభిన్నత్వము కలదు. కావున శైలి ఆయా కవులకు ప్రత్యేకముగా సిద్ధించిన ఆత్మైకవిషయము. ఇది కవి వ్యక్తిత్వముపై ఆధారపడియుండును. "Style is the man himself" అని అందురు.[1] పాండిత్య ప్రకర్షకలిగిన కవులొకే ప్రక్రియకు సంబంధించిన సాహిత్యముల నిర్మించినప్పటికిని శబ్దజాలముల అమరికయందు వారి వారి వ్యక్తిత్వములు స్పష్టములై శైలీవిధానములు తెలియును.

శైలీవిషయమున మల్లన అభిప్రాయమును తెలుపు పద్యములు రెండు కలవు.

క. చెప్పందగుఁ గవిత రసము
లొప్పిప్పిల, నప్పప్ప,-బళిబళీయన; లేదా!
యెప్పుడు చేయక యుండుట
యొప్పొసుమీ సుకవి; యెంత యుచితజ్ఞుఁడొకో! [1-8]

కవితకు రసము ప్రధానము. కవితాశైలి రసవంతముగ నుండవలెననుట మల్లన ఆశయము.

"గాఢార్థ ప్రతిపాదన క్రమ కళాకౌశల్యము" [1-9]తో కావ్యము వ్రాయు నతడే సుకవియని మల్లన ఉద్దేశము.

కావున మల్లన కవితాశైలికి రసోచిత రచన గాఢార్థ ప్రతిపాదన కౌశలము అను నీ రెండంశములు ప్రధానములు.

రసోచిత శైలి :- రసమునకు అనుగుణమగు పదముల ప్రయోగించుటను రసోచిత శైలియని చెప్పవచ్చును. శృంగారాది కోమలరసములకు మృదు

[1] Casselle's classified quotations by W. Gurney .Benham, 1924. P. 48?. (Cowte De Buffou-Ramarques-1753.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధుర శబ్దప్రయోగమును వీరాది కఠోరరసములకు ఉచ్చారణ క్లిష్టత కలిగిన సమాసముల కూడికయు నుచితములై నవని అలంకారశాస్త్రమున కలదు."

దీనినిబట్టి అక్షర రమ్యత రసోచితశైలి కాధారమని చెప్పవచ్చును. మల్లన రసానుగుణముగ పదప్రయోగముల గావించి రసాకృతికి పుష్టిని చేకూర్చియుండుట గమనింపవచ్చును.

చ. వెడవెడ జారు నీవి, యర వీడిన పెన్నెఱిగొప్పు నెన్నడం
దడఁబడు పాదపద్మములు, దారిన కన్గవ చూపు, తోరమై
బడిబడి వెళ్ళు నూర్పుగమి, పయ్యెద యొయ్యన జాఱఁగా బయల్
పడు చనుగుబ్బలుంగల విలాసిని చందముఁ జూచి, నెచ్చెలుల్.

[3-82]

పై పద్యమున "వెడవెడ జారునీవి, తడబడు పాదములు, బడిబడి వెళ్ళు నూర్పులు" అను పదముల ప్రయోగించుటచే నాయిక శృంగార భావానుభవ కాంక్ష వలని కలిగిన యలసతాభావము ప్రస్ఫుటమగుచున్నది. ఈ కారణముచే శృంగార రసాకృతి జరిగినది.

శాంత రసాకృతికి లలితపద ప్రయోగమే సముచితమైనది. మల్లన చక్కని, చిక్కని తెలుగు పదప్రయోగముల గావించి శాంతరసాకృతి నొందిన పరమేశ్వరిని సీసపద్యమునందు వర్ణించెను.

సీ. కొప్పుపై నొప్పెడు కొదమ చంద్రునితోడఁ,
గస్తూరికా తిలకంబుతోడ
సీమంత విరచిత సిందూర రుచితోడఁ,
గ్రొత్తము త్తియపుఁ జేర్చుక్కతోడఁ

---

2. శషౌ, సరేఫ సంయోగౌ, ఢకారశ్చాపి భూయసా
విరోధి నస్స్యుః శృంగారే తేన వర్ణారస చ్యుతః
త ఏవతు నివేశ్యంతే బీభత్సా దౌరసేయదా
తదాతం దీప యంత్యేనతేన వర్ణారస శ్చ్యుతః ధ్వన్యాలోకమ్.
ఉద్యోతః 3, కారిక 3-4.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దళతళమను దంత తాటంకములతోడ,
రమణీయ నాగహారములతోడ
గల్లుగల్లను రత్నకంకణంబులతోడఁ,
జిలుఁగైన చెంగావి వలువతోడ 2-87
....

శంభురాణి శాంతరూపముతో ప్రత్యక్షమయ్యెను.

నాయకుని వీరోచితకృత్యముల వర్ణించుటకై మల్లన సీసపద్యములనే ఎక్కువ గ్రహించెను. విశదమగు భావములను స్పష్టముగా చెప్పుట కీ ఛందమనువైనది.

సీ. ఉప్పరం బెగసి వేకుప్పించి రథ రథ్య
రథికులఁ దుమురుగా రాచివైచు
నురువడిఁ బఱతెంచి యిరుపక్కియలు దాఁకి
.... 2-75

వీరరసాకృతి కనువగు రకారవర్ణమావృత్తియగుటను పై పద్యమున గమనింపవచ్చును.

భయానక రసస్ఫురణమునకై మల్లన మహాప్రాణ వర్ణసంకర ప్రయోగము గావించెను.

సీ. గగన పాథోల్లేఖ గంధ సింధుర ఘటా
ఘంటా ఘణాత్కార కఠిన రవము
తపనాశ్వ సుఖకర ధ్వజ పటపల్లవ
స్థగిత రథావక్ర చక్రరవము
పవన పాణింధమ ప్రథిత వేగ వ్యగ్ర
సైంధవ హేషా ప్రచండ రవము
కటితటాస్ఫాల నోద్భట వీరభట ఖేట
కవ్రాత సంభూతగాఢ రవము 2-50

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు అక్షర రమ్యతయందు భావమును స్ఫురింపజేసిన కవులలో నన్నయ ఆద్యుడు. కవిత్రయములపై మల్లనకు ప్రత్యేకాభిమానము. [1-7] సంస్కృత పుష్పగుచ్ఛమున గల తెనుగను నెత్తావిని నఖిలదిశల వ్యాపింపచేయు తరుణ పవమానమట కవిత్రయము. వారి విశేష చతుర వాచానిరూఢి మల్లన కా దరణీయములైనవట. కావున తన కావ్యరచనలో నన్నయ, తిక్కన, ఎఱ్ఱనల శైలీవిధానము నెడనెడ యనుకరించియున్నాడు.

నన్నయ యక్షర రమ్యత మల్లన నెక్కుడుగ నాకర్షించినటు లున్నది. భావానుగుణ వర్ణముల కూర్పు రమ్యము. రాజశేఖర చరిత్రమున నీ క్రింది పద్యమున మంద సురభి శీతల సమీరము వర్ణింపబడినది. [2-45]

ఉ. విందును బోలెనో విమత వీరభయంకర! రాజలోక సం
క్రందన! నీవురా నెదురురాఁ జనుదెంచె నిలింపకామినీ
బృంద లతాంత కాంత కబరీభర సౌరభ సార సన్మిళ
న్మందర కందరా సవిధ మంథర బంధుర గంధ వాహముల్.
[2-45]

ఇందలి బిందుపూర్వక 'ద' కారప్రాసప్రయోగము మారుతముయొక్క మందగతిని స్ఫురింపజేయుచున్నది.

మ. జటి సంఘాత సమీప సంఘటితరజ్యద్వాలుకాలింగ సం
స్ఫుటముల్, జన్మపరంపరాఘ లతికామూలచ్ఛిదాపాద నో
ద్భటముల్, ముక్తివధూకుచాగ్ర పటముల్, భాస్వత్తనూ సంభవా
తటముల్ ; వానికడ న్వసించు నరుచెంతంజేర వేచింతలున్.
3-33

"జన్మ పరంపరాఘలతికా మూలచ్ఛిదా పాదనోద్భటముల్" అను సమాస రచనలో భవబంధచ్ఛేదభావము ప్రస్ఫురితము.

నాటకీయశైలికి కవిబ్రహ్మ సృష్టికర్త. ప్రబంధ కవుల కీశైలి ప్రాసంగికము కొన్నిచోట్ల సందర్భానుగుణ సన్నివేశములను సంభాషణతో సరిపుచ్చుట కలదు. ఈవిషయమున తిక్కనకు, మల్లన అనుయాయి యయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కావ్యమున జటిల కౌశికముని రాజశేఖరునకు విశంకట నివాసమును సూచించిన సందర్భము నాటకీయశైలికి ఉదాహరణము.

ఉ. అల్లదె కంటివే నృపకులాగ్రణి! మంథమహీధరంబు రా
గిల్లెఁ బ్రఫుల్ల కింశుకవికీర్ణ రుచిచ్ఛవి పిక్కటిల్ల, నీ
యుల్లసిత ప్రతాప దహనోగ్ర శిఖావళి తాను, మున్న. య
బ్బల్లిదుఁడైన రక్కసునిపై నెలగోలున వచ్చెనో యనన్. 2-44

రాకుమారుని మునిపుంగవుడు అక్కునచేర్చి ఆప్యాయతతో తన చేయిచాపి చూపుడు వ్రేలితో "అదిగో చూచితివా ? ఆ పర్వతగుహ" యని నిర్దేశించుచు పలికినటుల రూపచిత్రణ గావించియున్నాడు మల్లన.

రాకుమారుని రాక వనపాలకులు నిర్దేశింపగ విశంకటుడు పలికిన వచనమును నాటకీయశైలి కుదాహరణముగ గ్రహింపవచ్చును.

శా. ఓరోరీ! కలగంటివో, భ్రమసితో, యుగ్రాహవాటోపదు
ర్వారప్రక్రమ మామకీన భుజగర్వం బెన్నరో కాక, నా
పేరెవ్వారు నెఱుంగరో, యకట! నిర్భీతిన్ నరుం డెవ్వఁడేన్
జేరన్వచ్చునె నన్ను, బెబ్బులిపయిన్ జీంబోతు లంఘించునే.
2-54

దనుజుడు దురిత క్రోధోద్రిక్తుడగుచు "ఏమేమి నన్ను పరిమార్చుటకు ప్రతివీరుడు వచ్చుచున్నాడా ? మీరు కలగంటిరా లేదా భ్రమను పొందియున్నారా ?" అని ఊరువును చరచి సవాలు చేసినటుల నొక చక్కని రూపమును సంభాషణ చమత్కారముతో దృశ్యమానము చేసెను.

లతా కనకమంజరుల లీలా క్రీడలకు ముని కినిసి లతను శపింపగ వారు "కినుకన్ మీరాక యింత చూచినఁ త్రిలోకీ లోక సంచారముల్ పొనుఁగై పోవె" [3-60] అని ప్రాధేయపడిరి. "ఒక యింత చూచిన" అనుట సోమయాజి సంభాషణ చతురతను స్ఫురింపచేయును.

సుందరభావ రూపచిత్రణలో మల్లన సిద్ధహస్తుడు. ఈవిషయమున తిక్కన యితనికి మార్గదర్శకుడు. కాంతిమతి కమనీయాకృతిని కవి యిట్లు వర్ణించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. కేలం దామర క్రొవ్విరిన్ బిరబిరన్ గేలీగతిం ద్రిప్పుచున్
వాలారుం గొనగోళ్ళ ఘర్మకణికా వ్రాతంబు పోమీటుచున్
గ్రాలుం గన్నుల ముద్దులేనగ విగుర్పన్. తెప్పలల్లార్పక
వ్వాలుంగంటి, ననుం గనుంగొనిన భావం బెన్నఁడుం బాయు నే?
[2-178]

లీలగ తామరను చేత ద్రిప్పుచు కొనగోళ్ళతో స్వేదవ్రాతమును పోమీటుచు చిరునగవు కాంతుల కనుల నీనుచు రెప్పపాటు లేక నాయకుని చూచిన ఆ విలాసిని రూపవర్ణనము కన్నులకు కట్టినట్లుగ చిత్రఫలకముమీద చిత్రించినరీతి అమరి యున్నది. ఇట్లే శాంతరూపయగు శాంభవి వర్ణనము - [2-87] మల్లన తీర్చిన భావరూప చిత్రణకు చక్కని నిదర్శనము.

మల్లన దృష్టిలో కవిత్రయమున ఎఱ్ఱనకు పూజాపీఠము కలదు. ఇరువురును శంభుదాసులగుటయు దీనికి కారణము కావచ్చును. ఎఱ్ఱనకు సంస్కృతాంధ్రముల రెంటను నాదరము కలదు. ఎఱ్ఱన యాదరించిన యిట్టి శైలి మల్లనకును ఆదరణీయ మయ్యెను.

మల్లన సంస్కృతాంధ్ర పద ఘటిత సమాసములతో పద్యరచనలు గావించెను. అట్టి శైలి కీ క్రిందిపద్యము నుదాహరణముగా గ్రహింపవచ్చును.

శా. రాజచ్చంద్ర శిలాతలాంతర లతారమ్య ప్రదేశంబులన్
గాజుం గుప్పెలలోని యచ్ఛతర గంగావారి నోలార్చియా
రాజున్ దేవియు మంత్రపూతముగ హేరాళంపుఁ బూగుత్తులన్
బూజల్ సేయుదు, రిచ్చలం జెలఁగి ముప్పూటం, బురారాతికిన్.
[1-74]

"రాజచ్చంద్ర శిలాతలాంతర లతా రమ్యప్రదేశము" అను సుదీర్ఘ సంస్కృత సమాస రమ్యహర్మ్యమునకు "గాజుంగుప్పె", "హేరాళంపుఁ బూగుత్తులు", "ముప్పూటలు", అను తెలుగు పదదీపికలు వెలుగురేఖలు.

మల్లన తెలుగు సూక్తుల సందర్భోచితప్రయోగము ఎఱ్ఱన సూక్తివైచిత్రిని తలపింప జేయుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఏరికి బుద్ధి బలంబులు
కారణములుగావు సువ్వె! కలరే ధాత్రిన్
నేరిచి బ్రతికిన వారలు?
నేరక చెడ్డట్టివారు? నీరజనేత్రా! [3-25]

సూది పిరింది దారమయి [3-26], మాసిన ముత్యమవై [3-198], కొరవిన్ తల గోకుకొనుటకుం దలపెట్టెన్ [2-23], సాళ్వము రాచిలుకన్ గొంచు పోవు [2-31], బెబ్బులిపయిన్ జీంబోతు లంఘించునే [2-54], సామెతలను విరివిగా నుపయోగించెను.

గాఢార్థ ప్రతిపాదనము :- మల్లన రసోచితశైలి విషయమునందే కవిత్రయమును యథాస్థానములయం దనుకరించి ఆయా శైలీభేదములను పాటించెను. ఇక మల్లన శైలికి ద్వితీయగుణము గాఢార్థ ప్రతిపాదనము. మల్లన కథాభాగముల వివరించునెడ సామాన్యవిషయములను విస్తరించుచు కొన్ని గంభీర భావముల నందు గుప్తపరచెను. ఇయ్యది కావ్యమునగల తత్త్వార్థసూత్రమునకు అనుస్యూతము గ అనుసంధింపబడినవి.

రాజశేఖరుడు అనగా ఈశ్వరుడను భావమును సూచించుటకొరకే నాయకున కా నామము నొసగెను. ఈశ్వరున కనేక నామము లున్నను చంద్రుని శిఖరమున కలిగినవాడు అను రాజశేఖరపదమునే యుపయోగించుటయందును కవి అంతరార్థమును పొందుపరచెను. నాయిక కాంతిమతి, ప్రకాశము (కాంతిమత్), కలిగినదని భావము.

శివుని శిరమునగల చంద్రప్రకాశమే కాంతిమతియని, అట్టి మహాదేవుని మనసున ధ్యానించువారికి మతి కాంతిమంత మగునని కవి ధ్వనింపజేసెను. అఘోర శివాచార్యుల శిష్యులైన నంది మల్లయ, ఘంట సింగనల ప్రబోధచంద్రోదయ కావ్యమున ప్రబోధమను జ్ఞానప్రాప్తి ధ్వనింపబడినది. ఆ ఆచార్యుల అంతేవాసియగు మల్లనయు రాజశేఖర చరిత్రమున ప్రబోధ కాంతిమతిని నిర్దేశించియే రచించియుండనోపును. జీవేశ్వరుల ఐక్యసిద్ధికై యాత్మల పరితాపము, ప్రయత్నము అను అంశములను సమగ్రముగ వెల్లడిచేయుటకే శుకరాయబారము ప్రవేశింపబడినది. శుకము ఆధ్యాత్మిక వివేకమునకు ప్రతీకమైనది. జీవేశ్వరులమధ్య మనసు సంకటపడు సన్నివేశమే యియ్యది. ఈ గాఢార్థమును మనము నం దిడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కానియే మల్లన సహృదయులకు నెడనెడ చిలుక ప్రస్తావన సందర్భములయందు చిలుకచే "ప్రచుర వివేకసార" [3-74], "నన్నే మోకా మదిలోఁ దలంపకు" [3-121], "బుధస్తోమైక చింతామణీ!" [3-123] అను మాటలను పలికించెను.

మల్లన కొన్నియెడల తత్త్వార్థములను గాఢముగా గుప్తపరచెను.

శా. రేపుల్దామరచూలి చందమున సంక్రీడించి, మధ్యాహ్న వే
ళా పూర్తింగ నకావనీ ధరధనుర్లాలిత్యములూ్చపి, తా
మాపుల్మాధవలీలల న్వెలయు నమ్మార్తాండుఁ డోయమ్మ! ని
న్నే పుణ్యాంబునఁగాంచెనో! యతని పెంపింకేమనర్త బావనీ!

[3-39]

సూర్యదేవుని వర్ణనము సామాన్యార్థమైనను, సూర్యనారాయణ స్తవమిం దంతర్గతమై యున్నది.[3] ఇది త్రిమూర్త్యాత్మక వర్ణనము.

మల్లన శివభక్తుడు. ప్రత్యక్షముగ శివపారమ్యమును ప్రచారము చేసినను, తన శివభక్తిని పరోక్షముగ గూఢార్థమున ప్రతిపాదించెను. నాయిక సౌందర్యమునకు హరి విరించి ముఖుల్ భ్రమ నొందిరి. [3-72] కాని హరుని విషయము ప్రస్తావితము కాలేదు. శివుడు అంగజహరు డనుటను సమర్థించినను, మల్లనకు శంభునిపైగల పక్షపాతము పరోక్షముగా వెల్లడియైనది.

మల్లనకు, నాదెండ్ల అప్పన మన్ననలను పొంది, ఆ హేతువుతో భువన విజయమున కాలూనవలె నను కాంక్ష యుండెనేమో ?[4] నాదెండ్ల అప్పన దాన వైఖరిలో నప్పతిని మించినవాడని వాసికెక్కెను. [1-89] ఈ కారణముచే కావ్యమునందుదారస్వభావ వర్ణన సందర్భములయందు దాన గుణశీలము నంతర్నిగూఢము గావించెను. [2-47]

ఇట్లు కవితాశైలియందలి రెండు గుణములను కావ్యాద్యంతము మల్లన పాటించెను. తాము ప్రతిపాదించిన కవితాశైలికి తోడుగ మల్లన కొక ప్రత్యేక శైలి అమరియుండుట గమనింపదగిన అంశము.

---

3. చూ. అధ్యాయము. మతదృష్టి.

4. చూ. అధ్యాయము. అష్టదిగ్గజములు-మల్లన. పుట. ,.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లన రచన మధురము, మంజులము. మధురమనగ తీయదనమని భావము.[5] కావ్యమును చదువునెడ విసుగుదలలేని శ్రుతి సుభగత్వముతోడి పదముల నడక పునరుక్తిలేని నూత్న భావస్ఫురణము సహృదయులకు హృదయంగమముగ నుండుటచే మల్లనశైలి మధురమైనది. మంజులమనగ నందరిచేతను తలంపబడునది.[6] ఉత్సాహము తరగని ఉత్కంఠము కలిగించుటచే సర్వజనాదరణీయమై ప్రబంధమణిగా నీ కావ్యము సంతరింపబడినది. కావున మల్లన కవితాశైలికి మధురము, మంజులము అనునవి ప్రధానమైన గుణములు.

ఇవిగాక తేటమాటలలో విశేషార్థస్ఫూర్తి కలిగించుట అతని శైలిలో నింకొక గుణవిశేషము.

గీ. నీలకంఠుని శిరసుపై నీళ్ళుచల్లి,
పత్తిరి సుమంత నెవ్వఁడు పాఱవైచుఁ
గామధేనువు వానింటెగాడి పసర
మల్ల సురశాఖి, వానింటి మల్లెచెట్టు. [1-65]

పై పద్యమునందు శివభక్తి మహిమ సూచితము. ఉజ్జ్వలభావము నుచితోక్తులచే నుల్లేఖించెను.

క. మండజఠరాగ్నిఁ దనయులు,
చండత మంగలమునంటె సంసారము, నిం
కొండు గతిలేదు, దినదిన
గండం, బేరీతి నడపఁగాఁ దగు ననఘా! [3-19]

దరిద్రుని దురంత, దుస్సహ విషాదము నలతి యలతి, తేటతెనుగు పలుకులతో తెలిపెను.

ఇవిగాక మచ్చలైన అచ్చ తెనుగుపదములను ప్రయోగించుటలో మల్లనకు మచ్చిక హెచ్చు. "బుద్ధుల ప్రోడ", "తమ్మి పూగద్దియ", "వేలుపుం బెద్ద",

5. "మధుమాధుర్యమస్యాస్తీతి మధురః" అమరకోశము. పుట. 116.
6. "మంజులత్వమస్యేతి మంజుళం" మన్యతే సర్వైరితి మంజు. అమరకోశము. పుట. 658.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[1-3] "ఎలుకల రాచతేజీ", "క్రొన్నెలతాలుపు ముద్దుపట్టి", "కొమ్ములుగల వేల్పు". [1-5] మొదలగునవి కలవు.

మల్లనకు సీసపద్యరచనలో ప్రత్యేకమైన శ్రద్ధ. కావ్యమున 67 సీసపద్యము లున్నవి. ఇతని సీసపద్యములు "ఊకుడు పద్యము"లని, పుట్టపర్తివారి అభిప్రాయము.[7] ఇతని సీసపద్యములలో శ్రుతి సుభగత్వము, పఠనాసౌలభ్యము అను గుణము లుండుట విశేషాంశము.

సీ. వినవయ్య ధరణీశ ! విరివియై కవ్వంపుఁ
    గొండచేరువ నొక్క కోనగలదు
బెడఁగైన యక్కోన నడుచక్కి, మిక్కిలి
    భీకరంబగు నొక్క బిలము గలదు
తలకింతయును లేక తద్బిలద్వారంబు
    సరణిఁబో, నొక రక్త సరసిగలదు
ఘోరతరంబైన యా రక్త సరసి వెం
    బడిఁబోవ, నట నొక్క బయలుగలదు

గీ. పరభయంకరమం దొక్క పురముగలదు
తత్పురంబున నుండి సంతతము వచ్చి
యాత్మతరుణి కుడిగము చేయంగవలసి
పొంచి సరవని పాపల గొంచుపోవు. [2-28]

కావ్యము పరిమాణమున స్వల్పమైనను విభిన్న కవితాశైలియందు దీని పరిధి అపరిమితమైనది. గంభీరభావధుని సంస్కృతాంధ్ర సమాన సమాస శబ్దధ్వని సమాంతరముగ పాటించి సముచిత సూక్తిప్రయోగము గావించి అచ్చ తెనుగు పదముల మువ్వల మాటల పలుకరించి కవితాశైలిని సమగ్ర సర్వంకషముగ ఆదరించెను. ఇట్టి విశిష్టాంశము లీకావ్యమున నుండుటచే మల్లనశైలి మనోరంజక మైనది.

7. రా. శే. చ. ఆం. సా. అ. ప్రతి. ఉపోద్ఘాతము, పుట. 19.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల్లసాని వాని అల్లిక జిగిబిగి
ముక్కు తిమ్మనార్యు ముద్దుపలుకు
పాండురంగవిభుని పదగుంభనంబును
"మల్లనార్యుపలుకు మంజులంబు" [పాంచాలీ పరిణయము]

అని మల్లవను ప్రస్తుతగీతము నం దిముడ్చుట దోషము కానేరదు.

అలంకారములు

కవితాశైలికి శోభ నినుమడింపజేయునవి యందలి అలంకారములు. కవితా సతికి అలంకారము లావశ్యకములనుట లాక్షణికుల యభిమతము.[8]

కావ్యశోభాకర ధర్మముల లంకారములు.[9] కవి నిజప్రతిభచే ప్రకృతిని తద్భిన్నముల శోభావహముగ నూహించి యా యూహకు నిజపాండిత్యప్రకర్షచే రూపకల్పనచేసి రచించుట అలంకార మనవచ్చును. అలంకారములు ద్వివిధములు- శబ్దాలంకారములు, అర్థాలంకారములు. తొలిది శబ్దముల నాశ్రయించినది, మలిది అర్థముల నాశ్రయించినది. ఈ రెండు కవి పండితుల ప్రతిభాపాండిత్యములపై నాధారపడి యుండును.

శబ్దాలంకారము:

అర్థానపేక్షిత శబ్దాశ్రయమైనది. ఇందు అనుప్రాసాదు లంతర్విభాగములు. రసానుగుణ ప్రకృష్ట వర్ణవిన్యాసమను ప్రావము. ఇం దక్షర పౌనరుక్త్యము ప్రధా

గీ. .. ..

8. "కవితా లతాంగికి హార కటక
కంకణాదుల క్రియ నలంకరణ కరణ
పరిణతులచే నలంకార భావమొందు"

[కావ్య. అలం. 4-71.

9. "కావ్యశోభాకరాన్ ధర్మా నలంకారాన్ ప్రచక్షతే"

దండి. పరి. 2. శ్లో. 1.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నము.[10] సాహిత్యదర్పణమున అను[ప్రాసము ఛేక, వృత్తి, శ్రుతి, అంత్య, లాటాను [ప్రాసమని యైదు విధములు.

ఛేకాను [ప్రాసము :

అవ్యవహిత వ్యంజన ద్వయ పౌన రుక్త్యము ఛేకాను[ప్రాసమగును. కొని] యెడల వ్యంజన సంఖ్య అనియతముగ కూడ నుండవచ్చును.

ఉదా :

"లేమావి చిగురాకు లేమావి వేయింక
లేమా! విజృంభింపలేరు నీకుఁ
గురువింద మొలనూలు గురువిందలవె చూడు
గురువిందగతి నొప్ప గోయవలయు
వట్టివేరునకుఁ గేల్వట్టవేరుచిరాంగి!
వట్టివేరుగఁ జేయవలదు నన్ను." [2-143]
....

లేమావి, కురువింద వట్టివేరు అను పదముల పౌనరుక్తి అర్థభేదమును సూచించుచున్నది. ఈ [క్రిందివియు నట్టివే.

"అంచలంచలవచ్చు రాయంచ కదుపు." [2-177]

"అవతార తార తారకహార మందారకీర్తి." [3-6]

వృత్త్యను[ప్రాసము :

ఒక్క వర్ణమునే చివరివఱ కనేక పర్యాయమం దావృత్తి చేసినచో వృత్త్యను[ప్రాసమగును.

---

10. "[ప్రకృష్టోవర్ణ విన్యాసోరసాద్యను గతోహియః
సోఽను[ప్రాస స్సచచ్ఛేక వృత్త్యాది గతోద్విధా."
[కావ్య అలం. చతుర్థ-పుట. 548]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"క్రొత్త నెత్తావి మొత్తంబులు నెత్తుకొని హత్తుకొని
మెత్తనం దిరుగు
జిలిబిలివలి కరు వలి బలంబులును, నిండు నెలమగండు
గండు గండు మెఱసియే తేరఁ దేటి చూచిన తొఁగ
మగువ విరుల నిగ నిగ నిగు డం జూపుఁ జాలనంజాలి
యం దంద యందలి మధుర మధు రసకణ విసరంబు...
......చందన గంధుల యందియల--" [3.142]

శబ్దమాధుర్యమున కీయలంకారము చక్కని నిదర్శనము.

యమకము :

శబ్దార్థ పౌనరుక్త్యముచే అర్థభేదము కలుగుచో యమకము.

క. కనికరము మోడ్చు పగఱ
న్గనికరముసఁ బ్రోచు, లేక కలహించెదనే
నని, లోనఁ, జలము పూనిన
ననిలో, నిజ కోపవహ్ని కాహుతి చేయున్. [1-56]

"కనికరము మోడ్చు"—చూచి చేతుల జోడించు "పగఱ న్గనికరమున బ్రోచు" శత్రువులనైనను కనికరముతో కాపాడునని భావము.

ఇట్లే పెక్కులను ప్రాసములు.

"భవానీ! భవానీత ఖేద భ్రమమూలచ్ఛటాచ్ఛేదినీ!" 2-89
"చేతికిఁ గరుణారసంబు చిలుకం, జిలుకన్." 2-103
"వారివారికి వారిలోఁ గేలిఁ దేలుచు." 2-160
"ముకుందుఁ డనంగ ముకుంద నిభుండు." 3-8
నెవ్వగ నెవ్వగం గడవ నేరుతు !" 3-98

అంత్యప్రాసము :

శబ్దమాధుర్యము కలది అంత్యప్రాసము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టు పట్టుమని పడఁతుక చెంగున
నెట్టు దాటనే యిది పెలుచంగన
నలిపిపైవకే నవకలికావలి
యలనీలాలక। యది మాకావలి. 2-149

రగడ - ఆద్యంత్య మంత్యప్రాస సమన్వితము.

ముక్తపదగ్రస్తము :

పద్యమున ప్రయోగించిన పదమును పునర్గ్రాహ్యముచేసి ప్రయోగించుటను ముక్తపదగ్రస్తమనిరి. ప్రథమపాదాంతమున గల పదమును ద్వితీయపాదాదిని గ్రహించుట. ఇట్లే తక్కిన పాదములకును లక్షణము కూర్చుట యగును.

గీ. నన్ను నెవ్వతె కందుకో నలవి గాదు
గాదురాశలె కాని యక్కాంచ నాలి
నాలి తనములు మానవే నాతి! యేల
యేల వాడుదు చూడుమా! యేల లీల. 2-143

శబ్దాలంకారములు కవి భాషాపాండిత్యమునకు సమగ్ర నిదర్శనములు. ప్రయత్నపూర్వకముగ దీనిని ప్రయోగించుటయు కలదు. కాని మల్లన శబ్దాలంకారములు సహజ సుందరములు. అతని కవితాఝరి కది ఫేన సదృశమైనది.

అర్థాలంకారము :

కావ్యశోభ కాధారము గుణము. తదతిశయకారణము వస్త్వలంకారములు.[11]

అర్థాలంకారము లేక శబ్దసౌందర్యము మనోహరము కాదు.[12]

---

11. "కావ్య శోభాయాః కర్తారో గుణాః
తదతిశయ హేతవస్త్వలంకారాః —వామనుడు. అధి. 3, సూ. 1,2.

12. "అలంకరణ మర్థానామర్థా లంకార ఇష్యతే
తం వినాశబ్ద సౌందర్యమపి, నాస్తి మనోహరం."
అగ్నిపురాణము. అధ్యా. 345, పుట. 500.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థాలంకారము నం దంతర్భేదము లనేకములు కలవు. కాని యందు ఉపమకే ఉత్కృష్టస్థానము.[18]

స్థాలీపులాక న్యాయముగా నీ క్రింది ఉదాహరణముల పరిశీలింతము.

పూర్ణోపమాలంకారము :

ఉపమానోపమేయములకు సమానధర్మమును స్థాపించి యుపమావాచకముతో పోల్చి చెప్పుట.

ఉ. వాడల వాడలన్ మెఱయు వార వధూటుల వక్త్రపద్మసం
క్రీడదనూన వాసనకుఁ గేలి సరోవర ఫుల్లహల్లక
క్రోడసుగంధి గంధములకుం, గలహంబులు చక్కఁబెట్టి చె
ల్లాడఁగఁ జేయు సజ్జను క్రియన్, మలయాచల వాతపోతముల్. 1-47

శీతలసమీరము సజ్జనునివలె ధర్మము నిర్వర్తించినది. పవమాన ముపమేయము, సజ్జనుడు ఉపమానము, క్రియన్ ఉపమావాచకము, కలహములు చక్కబెట్టుట సమానధర్మము.

సంబంధా సంబంధాతిశయోక్తి:

ఉపమేయమునకు సంబంధము లేనిచోట సంబంధమున్నటుల వర్ణించుట.

క. అన్నగరి చిఱుత యేనుఁగు
గున్నలపై నెక్కి, నిక్కి కోయఁగవచ్చున్
మిన్నేటి పసిఁడి తామర
లన్నన్ మఱియేమిచెప్ప నందలి కరులన్. 1-51

ఆకాశపద్మముల ఏనుగు గున్నలపైననే ఎక్కి కోయవచ్చుననగ నందలి ఏనుగులమాట మఱి యేమని చెప్పవలెను. అనుట పద్యభావము. ఇందు ద్వీప పంక్తి ఉపమేయము. వానికి ఆకాశముతో సంబంధము లేదు. కాని సంబంధము లేనిచోట

18. "ఉపమైకా శైలూషీ సంప్రాప్తా చిత్రభూమి కాభేదాత్
రంజయతి కావ్యరంగే నృత్యంతి తద్విదాంచేతః"
చిత్రమీమాంస—అప్పయ. 8-5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంబంధ మున్నటుల వర్ణించుట విశేషము. కావున సంబంధా సంబంధాతిశయోక్తి.
[కాకయిది అర్థాపత్తియా?]

విరోధాభావము :- ప్రత్యక్షముగ విరోధము కనబడుచు నంతరార్థమున విరోధము లేకున్నచో విరోధాభాసము.

"నీతివిహారయోగ్యంబయ్యు నసీతి విహారయోగ్యంబై" [1-53]

అన్ + ఈతి = అనీతి, అనీతి. ఈతిబాధలు లేని, అనుటచే విరోధము తొలగును.

వ్యాజస్తుతి :- నిందించునటులు చెప్పుచు స్తుతి నిందు ధ్వనింపచేయుటను వ్యాజస్తుతి అందురు.

క. ఆ మానవపతి చిత్తా
రామములో నుండమరిగి, రాజత భూభృ
త్సీమకయి పోఁ దలంపక
సోమకళాధరుఁడు, మిగుల సోమరియయ్యెన్. 1-76

ఆ నృపాలుని చిత్తారామము నందుండ నెంచి కైలాసనాథుడు సోమరియై కైలాసమునకు కూడ పోదలంపలేదట. అనగ ఆ క్షితిపుడు సర్వావస్థలయందు సర్వజ్ఞునే చిత్తమున స్మరించుచుండెను. అనుట సూచ్యార్థము.

ఇందు మండలేశ్వరుని గుణమహిమను ప్రశంసించుటకై మహాదేవునకు సోమరితనము చెప్పబడినది. 'సోమరి' అను నీశ్వరుని 'నింద' వలన రాజు, భక్తి భావము స్తుతింపబడుటచే వ్యాజస్తుతి యైనది.

స్వభావోక్తి :- సహృదయ హృదయంగమముగ వర్ణ్యములోని ప్రత్యంగము సహజముగ వర్ణించుట.

ఉ. సిద్ధపురత్నభిత్తిఁ దననీడఁ గనుంగొని తోడనాడు న
మ్ముద్దుల బాలుఁడంచుఁ గరముల్ పలుమాఱును జూఁచి
చీరుచున్
విద్దెము చేయుచుం దిరుగు, విందులు విందులు విందులంచునే
ప్రొద్దు నృపాలుఁడున్ సతియుఁ బొంగుచు నక్కున
గారవింపఁగన్. 2-3

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు శైశవచేష్టితము సలలితముగ వర్ణితము. ఈ క్రింది పద్యమునందును స్వభావోక్తి వర్ణితమైనది.

చ. కనుఁగవ నిప్పుకల్ చెదరఁగా నదరుల్ పెదజల్లు కెంజడల్
పెనఁగొన నక్షహారములు బిట్టుగ నిట్టటు లూఁగ నెంతయున్
గినుక వహించి యొక్క మునికేసరి గొబ్బునఁ జేరవచ్చె న
జ్జన పతియుర్వ సభాసదులు సాధ్వసమంది వడంకునట్లుగన్. 2-14

కన్నులు నిప్పులుగ్రక్క కెంజెడలు పెనగొని అక్షహారము లిట్టటు నూగగ కోపావేశమున నొక మునిపుంగవుడు వచ్చుట. మిక్కిలి స్వభావసుందరము వర్ణింపబడినది,

ఉత్ప్రేక్ష :- ఉపమాన అధ్యాహారమే దీనికి ఆధారము. ఇందు 'ఊహ' ప్రధానము.

గీ. అమ్మహాదైత్యు గెలుచుట కరుగుదెంచు
వీరుఁ డెవ్వాఁడో యని చూచు వేడ్కఁ బెక్కు
కన్నులొక్కటఁ దాల్చెనో గగనలక్ష్మి
యనఁగ నల్లడఁ దారక లతిశయిల్లె. 2-64

ఆ దైత్యుని గెలుచుటకు వచ్చు వీరు డెవ్వడో చూచెదమను నెపమున ఆకాశలక్ష్మి అనేకనేత్రముల ధరించెనో యనునట్లు తారక లతిశయిల్లెను. నక్షత్రములు నభోలక్ష్మికి కన్నులుగ నూహింపబడినది.

అర్థాపత్తి :- ఒక యర్థమును వాచ్యముచేసి వేరొక యర్థమును కైముతిక న్యాయముచే సిద్ధించునటుల వర్ణించుట.

క. ఆ మగువ మోముతోడను
నేమిటనో పెచ్చిరిల్లి హిమకరుఁ డొకనాఁ
డేమో పోలునఁట! యిఁక౦
దామరతాఁ బోలుదు నన దైవము నగదే! 2-179

కళాధరుడు పున్నమినాడు మాత్రమే యా కలికిమోముతో పోలునట. మిగిలిన దినములలో నా కుముదబాంధవుడే పోలలేనియెడ రాత్రియం దెల్లను ముకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శించు నళినముల మాట యేల? చంద్రుడే ఓడినపుడు సరోజము గూర్చి వేరు చెప్పవలయునా యనుట కిముతి న్యాయము.

అలంకార మేళనము :- ఒకే స్థానమునం దనేకాలంకారముల చేరికయుండి లౌకిక భూషణతుల్యమై చమత్కారజనకమైనచో నలంకార మేళన మందురు.

సంసృష్టి :

తిలతండుల న్యాయముచే నలంకారమేళనమున నేయే యలంకారమో స్పష్టముగ భేదము తెలియును. సంసృష్టి కావ్యమున సందర్భోచితముగ భాసితము.

రూపకము - ఉపమ :

క. తరుణ పవమాన మదకే
సరిపోతము. విటపికుంజ సామజ కుంభాం
తరములు గ్రొవ్విరం, దొరంగెడు
గురుమౌక్తికభాతి, రాలెఁ గ్రొవ్విరు లవిగో! 2-118

చిరుగాలి అను సింహకిశోరము పొదరిండ్లు అను ఏనుగుల కుంభాంతరముల గ్రొచ్చుటచే మౌక్తికములవలె పువ్వులు రాలినవి అనుట భావము. ఇట చిరుగాలి కేసరి పోతముగను విటపి కుంజములు ఏనుగులుగను నారోపించుటచే రూపకము. సింహముచే దళితమగు సామజ కుంభాంతరముల నుండి రాలిన ముత్యములభాతి గ్రొవ్విరు లమరినవి. ఉపమేయము గ్రొవ్విరులు, ఉపమానము ముత్యములు. అను సాదృశ ధర్మముండుటచే ఉపమాలంకారము. రూపకము, ఉపమ రెంటికి సంసృష్టి జరిగినది.

సంకరము :

నీరక్షీరన్యాయము వలన అలంకారభేదము స్పష్టముకాక కలిసియున్నచో సంకర మేళనమగును.

"కచనిచయంబు పొల్పమరు కార్కొను
తుమ్మెదచాయ చాయమై
కుచలికుచంబు లింపెసగుఁ గ్రొవ్విరి
బంతుల మేలి బంతులై 3-74

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కచనిచయము, కుచలికుచముల కుపమాన వసువులు, కార్కొను తుమ్మెద ఛాయ, క్రొవ్విరి బంతులు. కాని వర్ణన సాదృశ్య భాజనమా, ఆరోపిత భాసురమా అనుట సందేహాస్పదము. అనగా ఆమె కురులను తుమ్మెదల ఛాయతో పోల్చిన ఉపమ యగును. లేదా తుమ్మెదఛాయను కురుల కారోపించిన రూపకమగును. అలంకారమున ఉపమావాచకము లేకపోవుటచే ఉపమ మని చెప్పజాలము కాని తదితర ధర్మములుండుటచే ఉపమలోలుప్తోపముగ గ్రహించుట కవకాశము కలదు. అట్లే తాద్రూప్యముగ కాని సాదృశ్యముచే కాని ఆరోపణములు జరుగలేదు కాని ఉపమేయములు ఉపమానముల వంటివై యింపెసగినవి. కావున ఆరోపధర్మముండుటచే రూపకమగుచున్నది.

ఇట్లు ఇందలి యలంకారము స్పష్టము కాక రూపకము, ఉపమానము కలిసి యుండుటచే అలంకార సంకరమైనది.

మల్లన - ఆత్మీయత :

ఆనాటి మన తెలుగు సాహిత్యములో కవి జీవితచరిత్రము తెలియ రాకుండుట ఒక గొప్ప లోపము. కావ్యముల నంకితము పొందిన రాజుల కాలమును బట్టి కవి కాల నిర్ణయము చేయుట పరిపాటియైనది. కావ్యాదిలో తల్లిదండ్రుల పేర్లను, గోత్రాదులను పరిగణించి యున్నారు. ఆశ్వాసాంతములో గురుప్రశంస కలదు. ఇవి మాత్రమే కవిని గురించి మనకు తెలియదగు యథార్థములు.

జీవితవృత్త పరిసర ప్రభావములబట్టి మానవుని మానసిక ప్రవృత్తి మారుచుండును. అట్టి స్థితిగతులయందు జీవితము నెదుర్కొనుటలో వ్యక్తికిగల ఆత్మీయత గుర్తించబడును. ఈ ఆత్మీయతను తప్పించి కవులు కావ్యముల సంతరింపలేదు.

కావ్య గీతికి కవి ఆత్మీయత అంతర్లయ. నిశిత పరిశీలనము వలన అతని స్వరూప స్వభావాదులను గుర్తింపవచ్చును. ఆత్మానుభవ విషయములే కావ్యవస్తువైనపుడీ తీక్ష్ణ పరిశీలన కవకాశము లేదు. కావ్యేతివృత్త మన్యమైనపుడీ దృష్టి యవసరము. ప్రత్యేకముగ కొన్ని యంశములయందు కవి జీవితవృత్తము, మనస్తత్వ సత్త్వము బహిర్గతములగును. ఈ రెంటివలన కవి ఆత్మీయత బోధపడును.

రాయల యుగము సాహిత్య దేవాలయమునకు కుంభాభిషేకము జరిగిన శుభ సమయము. తరుణమును హరణము చేయక పండితకవులు కవితాకలశములను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలయ భిత్తికలపై స్థాపింప ప్రయత్నించు చుండిరి. మాదయగారి మల్లన వారిలో నొకడు. రాయల ప్రముఖ ఆస్థానమున అష్టదిగ్గజ కవుల స్థానము నాక్రమించిన వారిలో మల్లనకూడ కలడు.

మల్లన జీవిత వృత్తము: ఆంధ్ర కవివతంసులు మల్లన నామాభిఖ్యులు పెక్కురగుటచే నితడు మాదయగారి మల్లనగ పితృనామ పూర్వుడై ప్రశస్తుడయ్యెను. ఈ కవి శౌనకస గోత్రుడు. శంకర భక్తుడు. సత్కవీశ్వరుడు. అయ్యంకి పురాగ్రహార దానగ్రహీత, అఘోర శివాచార్యుని అంతేవాసి. కవి ఉల్లేఖించిన స్వవిషయము లింత మాత్రమే.

రాజశేఖర చరిత్ర కావ్యమునగల కొన్ని సన్నివేశముల వర్ణనలబట్టి మల్లన గాథ నూహింపగలము.

మల్లన దారిద్ర్యబాధ ననుభవించి శమదమముల నలవరించుకొనిన సహనశీలుడు కానోపును. దారిద్ర్య దావానల మెంతటి దారుణ శోచిష్కశజాల జృంభితమై వ్యక్తి మాన ప్రాణముల దహించివేయునో వాపోయేను. [రాజ. చ. 3. ఆశ్వా. 14 ప. నుండి 17 ప. వఱకు] ఇది స్వానుభవమేమో! ఇతనికి విధి విలాసమున విశ్వాస మధికము. "యేరికిం గాదన రాదు పూర్వకృత కర్మఫలంబు," [రాజ. చ. 3. 26]. "ఫాల తల పద్మజ సమాలిఖిత దుష్టలిపి" [3-46]. "తరశేక్షణ వ్రాత ఫలం బిటుండగన్" [3-64] వంటి సూక్తుల కావ్యమున పొందుపరచుటయే యతని స్వభావమునకు సమగ్రతార్కాణము.

మల్లన మనస్తత్వము:- ఇతడు పరమశైవుడు. భక్తి విశ్వాసము లతని నిశ్చలతత్త్వమునకు సోపానములు. కావుననే అఖిలమున కాది కారణ మీశ్వరుడని [1-64]. శివభక్తుల కభీష్ట ఫలము నిశ్చయముగ సమకూరునని విశ్వసించెను. [1-82]. అలవోకగ శివుని శిరసున నీళ్ళు చల్లి యిసుమంత పత్తిరి వేసిన వాని గృహము సంపన్నిలయ మగునట. [1-52]. ఎంతటి భోగభాగ్యము లున్నను వానిని శివార్పణము చేసి తనిసెడివాడు. [1-83]. శంకరుని సమక్షమున చతుర సంభాషణలు చేయుచు పరిసరముల మరచి భక్త్యున్మాదమున పరవశించిన మల్లన రెండవ తిన్నడేమో [1-67]. ఇతడు శంకర పాదసేవన వశంవద మానస పంకజాతు." [1-13].

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లౌకిక వాంఛకు, తాత్త్విక చింతనకు మహేశ్వరుడే యాశ్రిత చింతామణి యని విశ్వసించి యనుసరించి యనుభవించిన తాత్త్వికుడు మల్లన [1-67].

తత్త్వజ్ఞానమును సంపాదించిన యోగీశ్వరు డగుట వలననే భక్తిలోని సమానత్వమును, సమున్నతమును గుర్తించెనేకాని యందలి దేవతా మూర్తుల విభిన్నతను మల్లన గుర్తింపలేదు. శ్రీహరి సేవాపరులైన పుణ్యులకు దివ్యతేజః స్ఫూర్తి విష్ణుమూర్తి యని నోరార పలికిన భేదాతీతుడు. [1-28] దివ్యమహాను భావుల తపోనిష్ఠలోని గరిష్ఠతను పటిష్ఠముగ నాకళించిన మల్లన వివేకదృఢిమ అపారము [1-55].

మల్లన సరస్వతీదేవి కరుణా విశేషలబ్ధ సారస్వత సంపన్నుడు. ఇతని కవితాధార కమనీయ వాగ్ఝరి. అనవసరములు, అపరిచితములు, అపుష్టార్థ పద ప్రయోగములు లేవు. మధుర మంజుల భావరాగముల నంతరంగమున నవిర ళముగ నాలాపింపగలడు. [2-28, 3-45, 3-89].

ఇతడు పండిత ప్రకాండుడు. తర్క-జ్యోతిశ్శాస్త్ర వేదాంతార్ణవముల సారము చూచినవాడు. [2-157]. సంప్రదాయ సదాచారుడు. సిద్ధాంతముల నార్జ వముతో ననుసరించువాడు. లక్షణమునకు లక్ష్యముగ తన సృజనమును సంత రించెను.

అష్టదిగ్గజ కవులలో నగ్రపీఠము నందుకొనక పోయినను మల్లనకును నొక స్థానముండెను కదా! దాని కీర్తికాంక్ష, ధనాపేక్ష కొఱకు తీవ్రఘర్షణ పొందు స్వార్థజీవుల మధ్య సమానముగ పోరాటము సలుపుటకు మల్లన ఆత్మాభిమాన మంగీకరింపలేదు. గాంభీర్యము, ఔదార్యము మల్లన స్వభావము. చిత్తసంస్కా రము, మనస్సంయమనము, బుద్ధి సందీప్తము మల్లన సహజ గుణములు "నరుల ప్రశంసకు మది తెరలి పడక" [3-12] మనుగడ సాధింప సాహసించెను. అతని నైసర్గిక స్నిగ్ధ గంభీర గమనమగు కవితాస్రవంతిని గుర్తించి సాహిత్యసామ్రాట్టు పూజ్యపదవి నిచ్చెను.

జీవిత పరివర్తనమున పరిణత చిత్తముతో పరిపూర్ణతను సాధించిన మార్గదర్శకుడు మల్లన. సర్వతోముఖ విజ్ఞానార్జన ఫలితముగ సమున్నత భువన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయసభా సింహాసనము నధివసించెను. కావుననే మల్లన సద్గుణ గరిష్ఠుడుగ, సత్కవి పుంగవుడుగ వాసి గాంచుచున్నాడు.

మల్లన ప్రదర్శించిన మనోరంజక కవితాశైలిలో పదపదముల యందు కవి ఉజ్జ్వల గుణము లభివ్యక్తములు, వాక్పారుష్య మెఱుగని మృదుభాషణుడు. అసహన భావమున కీషత్స్థానమేని నీయజాలని ఉత్తముడు. ఆత్మ ప్రశంసకై యత్నులు చాచుట మల్లన ఎరుగడు. [1, 8, 9]

కావ్యమునం దెచ్చటను అమంగళార్థ పద ప్రయోగముల గావింపలేదు. సందర్భము లట్టివి యేర్పడినను సున్నితముగ వానిని జారవిడిచి సన్నివేశమును మంగళాంతము గావించును. [విశంకట వృత్తాంతము ఉదాహరణము] శుభమునే యాశించి, పలికి, ఆచరించిన ఆర్జవ స్వరూపుడు మల్లన.

అతీంద్రియ శక్తిసంపన్నుడగుటచే మల్లన క్రిందియ లౌల్యతృష్ణా విషయ వివరణములు మిక్కిలి అనాదరణీయములైనవి. ధర్మదృష్టి నైతికనిష్ఠ యితని ప్రధానాంశము లగుటచే రసభావ వివరణమున సంయమనమే కాని స్వైరత యెచ్చటను కానరాదు. ఔచిత్యస్ఫోరకమగు నుత్తమ సంస్కారమున కిది సోదాహరణము. నాయిక రూపవర్ణనమున కాని, తపోపుంగవుని తపోభంగ వికారాదుల వివరణమున కాని, సంయోగ కథా కారణమునగాని మల్లన భావ సంయమనమును పాటించి రసాకృతి గావించెను. మల్లన సావధాన చిత్తమునకు సాధుత్వ సంపదకు నివి సాక్ష్యములు. కావున మల్లన సంయమీంద్రుడు. నాయికానాయకుల శృంగార కథనము లక్షణ సంబద్ధము, లౌకిక సంబంధము అంతియేకాని కామశాస్త్ర కల్పితములు, మనోభావోద్రిక్తములు కావు.

ఆనాటి రసికాగ్రేసరులు కవి పండితుల క్షీరోదక సంఘమునకు మల్లన ఒక మరాళరాజము.

ఔచిత్య విచారము

'ఔచితి' శబ్దమునకు 'ఉచితత్వము', 'యోగ్యత' అని అర్థము. [శ. ర.] కావ్యమున ఔచిత్య నిర్వహణమనగ కవి సహృదయ వేద్యముగ చేయు సందర్భానుసార పరిమిత కథనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యమునకు జీవిత భూతమైనది ఔచిత్యమని క్షేమేంద్ర మతము.[1] ఇది రసవత్కావ్యమునకు జీవనప్రాయము. ఇది పద వాక్యాది ఔచిత్యములచే నిరువది యేడుగ వింగడింపబడినది.

ఔచితీ నిర్వహణము ప్రబంధములకు నిర్బంధగుణమని మల్లన పరమోద్దేశము. ఈ విషయమున కీ క్రింది పద్యము సాక్ష్యము.

క. చెప్పఁదగుఁ గవిత రసము
లెచ్చిప్పిల, నప్పుప్పు, బళి బళీయన; లేదా!
యెప్పుడు చేయక యుండుట
యొప్పు సుమీ! సుకవి, యెంత యుచితజ్ఞుఁడో కో! 1-8

ఉచితజ్ఞుడనగా కావ్యౌచిత్యము నెఱిగినవాడు. తెలుగు కావ్యమున నౌచిత్య ప్రస్తావన గావించిన వారిలో శ్రీనాథుని[2] తరువాత నెన్నదగినవాడు మల్లన. క్షేమేంద్ర మతము మల్లన కాదరణీయము. కావుననే రాజశేఖర చరిత్రమున నాతని ఔచిత్యాంగము లన్నింటిని సమన్వయించెను.

పదౌచిత్యము.[3]

కవి చెప్పిన వాక్యమున తిలకమువలె నొక్క పదమున్నచో నది శోభాయమానమగును.

సందర్భానుసారముగ ప్రయోగించు పదము పద్యార్థ భావమును వినుమరింప జేయును.

---

1. ఔచిత్యస్య చమత్కార కారిణశ్చారు చర్వతే
రసజీవిత భూతస్య విచారం కురుతేఽధునా
కావ్యస్యాల మలంకారైః కిం మిథ్యా గణితైర్గుణైః
యస్య జీవిత మౌచిత్యం విచింత్యాపి నదృశ్యతే
అలంకారా స్త్వలంకారా గుణా ఏవగుణాః సదా
ఔచిత్యం రస సిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్.
ఔచిత్య విచార చర్చ 3, 4, 5.
2. శృంగార నైషధము. ఆశ్వా. 8-202.
3. తిలకం బిభ్రతీ సూక్తిర్భాత్యేక ముచితం పదం
చంద్రాననేవ కస్తూరీ కృతం శ్యామేవ చందనమ్. ఔచిత్య. 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఈ రీతి నమ్మ్రుణేక్షణ
యారూఢ మనోనురాగ మై యుండుతఱిన్
మేరు మహీధర కార్ముక
కారుణ్యము కతనఁ గొన్ని ఘస్రంబులకున్ 1-85

మహారాజు హేమధన్వుని భార్య పాలిక. అంతర్వత్నియైనది. లేకలేక కలుగనున్న సంతానప్రాప్తికి శివుడిచ్చిన వరమే కారణము. ఆ విషయము పద్యమున సూచితము. హరునకు పర్యాయపదము లెన్నియున్నను కవి యుద్దేశపూర్వకముగ మేరు పర్వతమును విల్లుగా గలిగినవాడని నిర్దేశించుట మహారాజు హేమధన్వుని నామసార్థక్యమును సూచించుటయే యగును. ప్రయోగించిన పదమునందౌచిత్యము పాటింపబడినది.

వాక్యౌచిత్యము.[4]

ఔచిత్య స్ఫురణముగల వాక్యమనగ నది యెల్లప్పుడును నంగీకార యోగ్యమగుటయే.

చ. కలిత సుధారసంబు తొలుకన్ సరసప్రియ భాషణంబులన్
బలికిన శీతకాలమగుఁ; బల్లవ పాదము లెత్తి లీలమై
మెలఁగ వసంతకాలమగుఁ; మించుకనుంగవ బాఱఁజూచినన్
దలకొను కాఱు కాలమగుఁ; దన్వివిలాసము చిత్ర
మెన్నఁగన్. 3-72

'అతన్విలాసము చిత్ర మెన్నఁగన్' అను వాక్యార్థమున పలికిన శీతకాలమగు, మెలగ వసంత కాలమగు, చూచిన కాఱుకాలమగు' అను వాక్యములు వ్యాఖ్యానముల వంటివి. ఆమె విలాసము సార్వ కాలికము, సర్వ సుందరమని భావము. సర్వదా అంగీకార యోగ్యమను విషయము వాక్యముల వలన విదితము.

ప్రబంధార్థౌ చిత్యము.[5]

విశేషార్థముచే ప్రబంధార్థము ప్రకాశించుట. ప్రబంధ పరమార్థమును విది సూచించును.

---

4. ఔచిత్య రచితం వాక్యం సతతం సమ్మతం సతాం
త్యాగోదగ్ర మివైశ్వర్యం శీలోజ్జ్వల మివశ్రుతమ్. 12

5. ఉచితార్థ విశేషేణ ప్రబంధార్థః ప్రకాశతే
గుణ ప్రభావ భవ్యేన విభవేనేవ సజ్జనః - 13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథా నాయకుడు రాజశేఖరాభిఖ్యుడు. ఇది చంద్రశేఖరా న్వర్థకమగు శివ నామము. అట్టి కుమారోదయ వర్ణన సందర్భమున నష్టమూర్తిని నిర్దేశించెను. గాలి కొదమలు, వైశ్వానరుడు, అప్పతి, దిగంత కాంతి, ధరామండలి అను పంచ భూతముల పరిగణనము కలదు. [1-88-90.] ఈ పదప్రయోగము లుండుటచే కావ్య పరమార్థమగు శివలీలా కథన మంతర్హితము.

గుణౌచిత్యము.[6]

ఓజః, ప్రసాద, మాధుర్య, సౌకుమార్యాదులు కావ్య గుణములు. ఇవి కావ్యోత్కర్ష హేతువులు. మమ్మటుడు మాధుర్యము, ఓజస్సు, ప్రసాదము అను మూడు గుణముల పేర్కొని అందు మాధుర్యము శృంగార కరుణ శాంతములకు, ఓజస్సు వీర బీభత్స రౌద్ర రసములకు, ప్రసాదము సకల రసములకు సమ్మత మని నుడివెను.[7] రచన యందు పదములు విడివిడిగా కూర్చుటచే రసోత్పత్తి కలిగిన మాధుర్యమందురు.[9]

శృంగారము :

శా. కేలందామర క్రొవ్విరిన్ బిరబిరన్ గేలీగతిం ద్రిప్పుచున్
వాలారుం గొనగోళ్ళ ఘర్మ కణికావ్రాతంబు పోమీటుచున్
గ్రాలుం గన్నుల ముద్దులేనగ విగుర్పన్, జెప్పులల్లార్పక
వ్వాలుం గ టి, ననుం గనుం గొనిన భావం బెన్నడుం
బాయునే? 2-178

6. ప్రస్తుతార్థో చితః కావ్యే భవ్యః సౌభాగ్యవాన్ గుణః
స్యంద తీందు రివానందం సంభోగావ సరోదితః. 14

7. మాధుర్యౌజః ప్రసాదాఖ్యాస్త్రయ స్తేన పునర్దశ
అహ్లాదకత్వం మాధుర్యం శృంగారే ద్రుతి కారణమ్
కరుణే విప్రలంబే తచ్ఛాంతే చాతి శయాన్వితమ్
దీప్త్యాత్మ విస్తృతేర్హేతు రోజో వీర రసస్థితి
బీభత్స రౌద్ర రసయో స్త స్యాధిక్యం క్రమేణచ
శుష్కేంధ నాగ్నివత్ స్వచ్ఛ జల వత్సహసైవయః
వ్యాప్నోత్య న్యత్ప్రసాదోఽసౌ సర్వత విహిత స్థితిః.
కావ్యప్రకాశము 8-68-71.

8. పృథక్పదత్వం మాధుర్యమ్ - కావ్యాలంకార సూత్రవృత్తి. పుట. 33

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయికా నాయకుల దృక్సంగమ సన్నివేశ మభివర్ణింపబడినది. మృదు పదముల వేరు వేరుగ విడదీసి కూర్పుటచే శృంగార రసాకృతి జరిగినది.

ఓజస్సునందు పదముల కూర్పు నిబిడముగా నుండవలెను.[9]

వీరము :

స్రగ్ధ :

వచ్చున్ మత్తేభరాజిన్ బ్రకుపితమద హర్యక్షమై
ఘోర భంగిన్
గ్రొచ్చుల్ రథ్యవ్రజంబుల్ ఘుట ఘుట రభటిన్
ఘోణియై పైపయిం; గా
ర్చిచ్చై యేతెంచి యేర్చుల్ జిటజిట మనుచుల్
సేనలంగాన మాడ్కిన్;
వచ్చుం గార్కొంచు గాఢధ్వని మొగులయితావాన
పెన్వెల్లినిండన్ 2-76

వికంకట దనుజుని మాయా విద్యల యుక్కడంచుట కై వర పుత్రుడగు నాయకుని వీరకేళి వర్ణితము. వీరాగ్రేసరుని చెయ్దముల కనువగు పదముల నిబిడత్వము కలదు. సుదీర్ఘ సమాసముల కూర్పే యుండవలయునను నియమము లేదు. భావానుగుణమగు పదముల పొందిక యిందలి ముఖ్యాంశము. వచ్చుల్, గ్రొచ్చుల్, ఏర్చున్ అను పదములు పద్యభావమును స్పష్టపరచుటచే ఓజోగుణము ప్రతిపాదితమైనది.

ప్రసాదమునందు పదముల శైథిల్యము కనిపించును.[10] ఏ రసమునకైనను నీ గుణము నన్వయింప నగును.

వీరము :

ఉ. చివ్వకు నిన్ను మార్కొనఁగ జిష్ణునకైనఁ దరంబుగాదు, వాఁ
డెవ్వఁడొ కాని మమ్ము నొకయించుక యేని గణింప, కెంతయుం
గ్రొవ్వునఁ గన్నుగానక, యకుంఠితదోర్బల ముల్లసిల్లఁగాఁ
గవ్వపుఁ గొండదండ, మన కారడఁ న్ విడియించె
సేనలన్. 2-52

9. గాఢ బంధత్వ మోజః }
10. శైథిల్యం ప్రసాదః } కావ్యాలంకార సూత్రప్రవృత్తి. పుట - 30

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సైనికులు రాజశేఖరుని యుద్ధ సన్నాహవిషయమును తమ నాయకుని కెఱించిచి యతని నిద్రాణోత్సాహ భావమున కుద్దీపన గావించిరి. ఇందు నిబిడముకాని, ప్రసిద్ధార్థములగు పదముల కలయిక వలన సైనికులు సావధానముగ ప్రతి పక్షుని జయించుట వారికి కష్టసాధ్యమైనది కాదని తెలుపునటులుండుటచే గుణౌచిత్యము పాటింపబడినదని చెప్పవచ్చును.

అలంకారౌచిత్యము.[11]

అలంకారములచేత కవి రచన శోభాయమాన మగును.

గీ. నీలకంఠుని శిరసుపై నీళ్ళు చల్లి
పత్తిరి సుమంత నెవ్వఁడు పాఱవైచుఁ
గామధేనువు వానింటిగాడి పసర
మల్లసురశాఖి, వానింటి మల్లెచెట్టు. 1-65

శివభక్తి మహిమను వివరించుట కవి యుద్దేశము. శివుని పూజించు వానికి కామధేనువుగాడి పసరము, కల్పవృక్షము మల్లెచెట్టు అని సూక్తినలంకరించి యుండుటచే అలంకారౌచిత్యమగును.

రసౌచిత్యము.[12]

ఆయా రసముల సాత్త్వికభావముల నౌచిత్యముతో వర్ణించిన రసౌచిత్య మేర్పడును.

శృంగారము :

ఉ. చంచల నేత్రపోవు నెడ, సన్నపుఁ బయ్యెద కొంగుజాఱఁ గాం
క్షించు టెగాని చన్నుఁ గవ క్రేవలఁ బ్రోవులు గట్టియున్న క్రొ
మ్మించుల నాదు చూడ్కి మిఱుమిట్లు గొనం గనరాక పోమెనో
కించుకయేని, తద్గరిమ యెట్లు భరింపుదు! నిచ్చ నెచ్చెలీ! 3-78

---

11. అర్థౌచిత్యవతా సూక్తి రలంకారేణ శోభతే
పీనస్తన స్థితేనేవ హారేణ హరిణేక్షణా - 15.

12. కుర్వన్ సర్వాశయే వ్యాప్తిమౌచిత్య రుచిరోరసః
మధుమాస ఇ వాశోకం కిరోత్యం కురితం మనః - 16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయిక దర్శనానంతరము నాయకుని మనోగతరతి భావోన్నత్యమిట వర్ణితము. తనకు కాంక్ష జనకములగు నాతన్వితనూ విలాసముల వర్ణనము లౌచిత్యస్ఫోరకములు. తజ్జనిత శృంగార రసాకృతి ఔచితీవహము.

క్రియా పదౌచిత్యము[13]

కావ్యమున గుణసంపదల వృత్త్యలంకార శోభలున్నను క్రియతో సమన్వయము పొందిననే ఔచిత్యమేర్పడును.

సీ. చిగురాకులె కత్తులగునేని, నింతకు
దగర కోయిలనోరు తెగకయున్నె?
యలరుఁదేనియ వేడి యగునేని, నింతకుఁ
గండు దుమ్మెదముక్కు కమలకున్నె?
యరవిరులే నిప్పులగునేని, నింతకుఁ
బూవిల్తు నలచేయి పొక్కకున్నె?
యసదుగాలియె వెట్టయగునేని, నింతకుఁ
గమల వనం బెల్లఁ గ్రాఁగకున్నె? 3 - 111

ఇందు తెగకయున్నె, కమల కున్నె, పొక్క కున్నె, క్రాగ కున్నె అను క్రియల ప్రయోగించుటలో నాయిక విరహాన లాతిశయమును ప్రకృతి సంపదల సహజ కారుణ్యగరిమయు విశదమగుచున్నది. ఇట్టి క్రియా పదములలో నౌచిత్య ముండుటచే పద్యభావ స్ఫూర్తి యినుమడించును.

కారకౌచిత్యము.[14]

క్రియాన్వయము కలిగినది కారకము. [ప్రౌఢ. కారక.1] వాక్యమున సముచితమగు కారకప్రయోగమున్న నా వాక్యము భావార్థ స్ఫోరకము.

---

13. సగుణత్వం సువృత్తత్వం సాధుతాచ విరాజతే
కావ్యస్య సుజనస్యేవ యద్యౌచిత్య వతీ క్రియా - 19

14. సాన్వయం శోభతే వాక్యముచితై రేవ కారకైః
కులాభరణ మైశ్వర్య మౌదార్య చరితై రివ - 20

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్తృకారకము [ప్రథమా విభక్తి]

మ. జటి సంఘాత సమీప సంఘటిత రజ్యద్వాలు కాలింగసం
స్ఫుటముల్, జన్మపరం పరాఘలతికానూ లచ్ఛిదాపాదనో
ద్భటముల్, ముక్తివధూకుచాగ్ర పటముల్,
భాస్వత్తనూ సంభవా
తటముల్; వానికడ న్వసించు నరుచెంతం జేరవే
చింతలున్. 3-33

యమునా నది మహిమాతిశయ మిందభి వర్ణితము. సంస్ఫుటముల్, ఉద్భటముల్, పటముల్, తటముల్ యను ప్రథమా విభక్త్యంత పదములు ప్రయోగింపబడినవి. అట్టి యమునాసైకత వేదిక వసించు నరునకెట్టి చింతలుండవను భావార్థమును కలిగించుటకు నందలి కర్తృకారక ప్రయోగములే ప్రధానములు.

కర్మపదౌచిత్యము [ద్వితీయా విభక్తి]

స్రగ్ధ. కొలుతుం దేవాది దేవుంగువలయ సుషమాగుచ్ఛ
సచ్ఛాయకాయున్
గలశాంభోరాశి కన్యాకచభర విచరత్కమ్ర హస్తార
విందున్
బలి విధ్వంసిం దపస్విప్రకర సుఖకరప్రౌఢ కారుణ్యా
లోలున్
జలశాయిన్, జక్రపాణిం, జగదవనపరున్, జంభసంభేది
వంద్యున్. 3-29

శ్రీమన్నారాయణుని గూర్చి అరుణుడను మహర్షి చేయు తప మిందు వర్ణితమైనది. పై పద్యమున తొమ్మిది ద్వితీయాంతములైన పదము లున్నవి. ఇది కర్మపదౌచిత్యమగును.

సహార్థౌచిత్యము [తృతీయా విభక్తి]

సీ. కొప్పుపైనొప్పెడు కొదమ చంద్రునితోడఁ,
గస్తూరికా తిలకంబుతోడ
సీమంత విరచిత సిందూరరుచి తోడఁ,
గ్రొత్త ముత్తియపుఁ జేర్చుక్కతోడఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దళతళ మను దంత తాటంకముల తోడ,
రమణీయ నాగహారముల తోడ
గల్లుగల్లను రత్నకంకణంబుల తోడఁ,
జిలుఁగైన చెంగావి వలువ తోడ

గీ. ముద్దుమోమున లేనవ్వు మొలకతోడఁ
జల్లచూపులఁ గరుణారసంబు తోడ
శాంతరూపంబు గైకొన్న శంభురాణి
యమ్మహాకాళి ప్రత్యక్షమయ్యె నపుడు. 2-87

సహజ సౌందర్యమున కాభరణముల జతచేర్చి శంభురాణి యలంకృతయై సాక్షాత్కరించెను. ప్రతి వాక్యమునను నామె ఒక్కొక్క యలంకరణములతో కూడి వచ్చినట్లు కవి వర్ణించెను. కరణకారకములను ప్రతి వాక్యమునను జోడించి యుండుటచే నామె మనకు కన్నులకు కట్టిన సర్వాంగ సుందరియైనది.

సంప్రదానౌచిత్యము [చతుర్థీ విభక్తి]

గీ. భామ! యేటికిఁ జిగురుకై వాడఁబాఱ
వనిత! యేటికిఁ దేనెపై వడియఁ బాఱ
వెలది! యేటికి ననలకై వెల్లబాఱఁ 3-111
....

విరహానలతప్త యగు నాయికను నుపశమన వాక్యములచే చెలు లనునయించిరి. చిగురు, ననలకై యింతగ వాడుదురా? యను అర్థోక్తిలో సంప్రదాన కారక 'కై' ప్రయోగించుట యందు 'అతి పేశలమగు పువ్వులు చిగుళ్ళ కొఱకా' అనుట సూచితము.

అపాదానౌచిత్యము [పంచమీ విభక్తి]

ఉ. రాముని కంటె, నప్పరశురాముని కంటె, ధనుర్విశేష వి
ద్యా మహనీయుఁడై మెఱసి...... 2-11

నాయకుడు ధనుర్విద్యయందు దశేష ప్రజ్ఞాశాలి. అతడు విరోధి బాహుజ వితాన పౌరుష మడంచి వీరలక్ష్మి వలపును సంగ్రహించెనట. అపాదాన కారక ప్రయోగముచే నాయకుని గుణోన్నతి స్థాపింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధికరణౌచిత్యము [సప్తమీ విభక్తి]

సీ. అలికంబుపై రక్త తిలకంబు, తెలిగన్నుఁ
గవయందుఁ గాటుక, కర్ణ పాశ
ములఁ బటికంపుఁ గుండలములు, గళమున
సంకుఁ బూసల కంఠసరులు, గుబ్బ
చనుదోయి వన్నె కుచ్చులిగింత, దాపలి
కరమునందు విభూతికక్షపాల,
పాణి పద్మంబున మాణిక్యమయ వీణ,
పద యుగంబునఁ బైఁడి పాదుకలును. 2-94

యోగినిమూర్తి యిందభి వర్ణితము. ఆమె అలికము నుండి క్రమముగ నడుగుల వఱకు ప్రత్యంగమునం దాభరణము లమరికగ నందగించినటుల సమగ్రముగా వర్ణించెను. కన్నులందు కాటుక, కర్ణములందు కుండలములు, గళమునందు సంకుపూసలు, చనుదోయి యందు కుచ్చులిగింత కలిగి చెన్నుమీర నొకచేత కక్షపాల నొకచేత వీణియ ధరించి యుండెనట. ప్రతి వర్ణనయందును అధికరణౌచిత్యముండుట స్పష్టము; మరియు తపస్విని; శిరసు నుండి పాదములు వఱకు అవరోహణ వర్ణన గావింపబడినది.

లింగౌచిత్యము. [15]

సందర్భము ననుసరించి లింగముల గ్రహించుటయగును. ఇది సంస్కృత వాఙ్మయమునకు సహజము.

చ. కలిత కపోలకాంతి కళికల్ దళుకొత్త నొక ఋతు తీఁగెయు
య్యాల వడినాడు వేళ........... 2-146

ఉద్యానవనమున నొక యుగ్మలి తీగ ఉయ్యేల లాడినది. ఆమె కపోల కాంతి మెఱసినది. పద్యమున 'ఒకర్తు' అను స్త్రీ విశేష్య సమన్వయమున సంస్కృత పదములందు 'కళిక' అను స్త్రీలింగ నామమునే విశేషణముగ గ్రహించుట ఔచితీ నిర్వహణార్థమే యగును. కాంతి కిరణము అని ప్రయోగించియుండ

15. ఉచితేనైవ లింగేన కావ్యమాయాతి భవ్యతాం
సామ్రాజ్య సూచకేనేవ శరీరం శుభలక్ష్మణా - 21

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చును. కాని కిరణము పుంలింగముగ నుండుటచే లింగౌచిత్యము పాటించి 'కళిక' అను స్త్రీలింగ పదమునే వాడెను. అన్ని సందర్భముల నిట్టి రచన లేక పోవచ్చును.

వచనౌచిత్యము.[16]

సందర్భానుసారముగ వచనముల ప్రయోగించుటచే కావ్య సౌందర్య శోభ అతిశయించును.

మ. కినుకన్ మీరొక యింత చూచినఁ ద్రిలోక లోక
సంచారముల్
పోనుఁగై పోవె?........... 3 - 60

లతా కనక మంజరుల చాపల్య చేష్టలకు కుపితుడై మునిపుంగవుడు శాప మిచ్చెను. అంతట వారు మిక్కిలి గౌరవభావముతో 'మీరొక యింత చూచిన మూడు లోకములు నాశనమగునే' అని వాపోయిరట. కవి యిచట సందర్భ సుందరమగు బహువచన ప్రయోగము గావించియుండుట ఔచిత్యము.

విశేష ణౌచిత్యము.[17]

ఒక విశేష్యమున కనేక విశేషణముల చేర్చుట వలన విశేష్యము నందలి విశేషార్థము ద్యోతకమగును. ఇట్టి రచనల విశేషణౌచిత్యమందురు.

లయ. చాలుకొని మించు నెఱడాలు గల జాతి హరినీలముల
నేలుకొనఁ జాలెడు భవత్క
ల్లోలములు, భక్తజన లోలములు, పాపవన కీలములు,
మోక్ష పద మూలములు, తత్త
ద్బాలిశజన ప్రకర ఫాలతల పద్మజ సమాలిఖిత దుష్ట
లిపి తూల పటలీవా
తూలములు, పుణ్య గుణశీలములు, సంస్తవన కేళి
పర తంత్రములు, లీల నుతియింపన్ 3-40

---

16. ఉచితైరేవ వచనైః కావ్యమాయాతి చారుతాం
అదైన్య ధన్యమనసాం వదనం విదుషామివ - 22
17. విశేషణైః సముచితైర్విశేష్యోఽర్థః ప్రకాశతే
గుణాధికైర్గుణోదారః సుహృద్భిరివసజ్జనః - 23

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యమునా నది పరమ మహిమాతిశయ మిందు వర్ణింపబడినది. భక్త జన సహిత మగుటచేతనే అరుణునకు యమునాతీర మాశ్రయ స్థానమయ్యెను. నొసటి వ్రాతలోని దుష్ట లిపినికూడ పరిహరింప జాలినది. కావుననే నిజ దారిద్ర్యవ్యధా నివారణార్థము అరుణు డా తీరమున తపస్సునకు పూనుకొనెను. ఇచ్చట నుపయోగించిన విశేషణములు సందర్భ సుందరములు.

ఉపసర్గౌచిత్యము.[18]

ఉపసర్గల కలయికతో పద నిర్మాణముల నేర్పరచి రచించునెడ కవి ఉద్దేశించిన భావమునకు సౌందర్య మేర్పడును.

మ. ....రమారం భోజాననా నాయకో

త్కట నిధ్యాన సుధాధు నీలహరి మగ్నస్వచ్ఛ నిర్నిద్రహృ

త్తటి............ 3-55

శ్రీమన్నారాయణుని ఉత్కట ధ్యానమున [ఉత్ + కట మిక్కిలి అధికము] కు, జాగరూకత కలిగిన చిత్తమవసరము [నిర్ + నిద్ర]. ఈ భావమును వ్యక్తీకరించు పదములలో ఉపసర్గ సంసర్గమున్నది. ఉదాత్త భావోత్కర్షమున కిట్టి పదములు సముచితములు.

నిపాతౌచిత్యము.[19]

ఉచిత స్థానముల నిపాతముల వాడుటచే భావము సులభముగ గ్రహింపనగును. ఆహా, ఓహో, అక్కట, ఔర తెలుగున నిపాతములు.

ఉ. రా - యంచ యహా! వెసం దన కులాంగన చెంగట

రెక్క లార్పఁగన్. 2-162

---

18. యోగ్యోప సర్గ సంసర్గైర్నిరర్గల గుణోచితా
సూక్తిర్వి వర్ధతే సంపత్సన్మార్గ గమనై రివో - 24

19. ఉచితస్థాన విన్యస్తై ర్నిపాతై రర్థ సంగతిః
ఉపాదే యైర్భవత్యేవ సచివై రివ నిశ్చలా - 25

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు ఆహా! అను నిపాతము ప్రయుక్తము. ఆరాయంచ నిజకులాంగన సమీపమున రెక్కలార్చుట ఆహా! ఏమని చెప్పగలము అని పద్య పాదార్థము. ఇందు ఆహా! అను నిపాతము సౌందర్య భావావేగ సూచితము.

కాలౌచిత్యము.[20]

కాలౌచిత్యమువలన కావ్య సందర్భార్థము శోభించును.

సీ. తొలఁగు నీరీతి దైత్యుల మాయలని చూపు
విధముగాఁ జీఁకటి విచ్చిపోయె
జరగు నీరీతి నిశాట ఫాలాక్షర
పంక్తినాఁ దారకాపటలి విరిసెఁ. 2-68

ఇందు అరుణోదయ వర్ణనము కలదు. విశంకట దైత్య సంహారార్థము శాకుమారుడు కొండవికి విచ్చేసెను. సూర్యోదయమైనది. దైత్యుల మాయలు తొలగునటుల చీకటి వైదొలగెను. విశంకటుని నొసలి వ్రాత తుడిచిపోవునటుల తారకాపటలము చెదరిపోయెను. అని వర్ణించుచు కథా భాగమునకు కాలవర్ణనముచే నుపశ్రుతి పలికించెను. ఇది కాలౌచిత్యము.

దేశౌచిత్యము.[21]

ఒక క్షేత్రమును గుఱించి గాని, లేదా పుణ్యప్రదమగు నొక తీర్థ మాహాత్మ్యమును గుఱించి గాని సముచితముగ వర్ణించుట.

ఇచట అరుణుడను విష్ణుభక్తుడు నిజదారిద్ర్య వ్యథకు తరుణోపాయముగ శ్రీహరిని గుఱించి యమునా తీరమున తపమొనర్చెను. ఈ సందర్భమున ఆ నది విశేష గుణవైభవ వర్ణనము సవిస్తరము, సముచితము. [3-31 నుండి 41] ఇది ఒక నిర్దిష్టప్రదేశ విషయ వర్ణనము. కావున దేశౌచిత్యము. ఉదాహరణమున కొక పద్య మీయబడినది.

20. కాలౌచిత్యేన యా త్యేవ వాక్యమర్థేన చారుతాం
జనావర్జన రమ్యేణ వేషేణేవ సతాంవపుః - 26

21. దేశౌచిత్యేన కావ్యార్థః ససం వాదేన శోభతే
పరం పరిచయాశంసీ వ్యవహారః సతామివ - 27.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. అన్నదిపావన గుణ సం
పన్నత నుతియింపఁగలఁడె పన్నగ పతియున్
మిన్నక యన్నది మునిఁగిన
యన్నరుఁ డమ్మరుని తండ్రి, యనఁదగుఁ బెరిమన్. 3-32

కులౌచిత్యము.[22]

కావ్యమున నాయికా నాయకుల ఉత్తమాభి జాత్యమును వర్ణించుటచే కావ్య విషయము సముచితముగ నలంకృతమగును.

నాయకుడు క్షత్రియాన్వయుడు. నాయికయు క్షత్రియ కన్య. ఈమె ఉత్తమ గంధర్వ జాతినుండి శాపవశమున మర్త్యకులమున సంభవించినటుల వర్ణించెను. ఈమె అభిజాత్యోత్కర్షకై పూర్వ జన్మవృత్తాంతము సుమారు అరువది గద్య పద్యములయందు వర్ణితమైనది.

వ్రతౌచిత్యము.[23]

వ్రత వర్ణనము సముచితముగ కొనసాగుటవలన కావ్యము సహృదయ రంజకమగును.

శివపూజా వ్రత మిం దభివర్ణింపబడినది. పాలికా హేమధ్వనులు పుత్ర ప్రాప్తికై శివుని గూర్చి పూజావ్రతమును సలిపిరి.

శా. రాజచ్చంద్ర శిలాతలాంతరలతారమ్య ప్రదేశంబులన్
గాజుం గుప్పెలలోని యచ్ఛతర గంగావారి నోలార్చియా
రాజున్ దేవియు మంత్రపూతముగ హేరాళంపుఁ బూగుత్తులన్
బూజల్ సేయుచు, రిచ్చలం జెలఁగి ముప్పూటం బురారాతికిన్.
1-74

22. కులోపచిత మౌచిత్యం విశేషోత్కర్ష కారణం
కావ్యస్య పురుషస్యేవ ప్రియం ప్రాయః సచేతసామ్ - 28.

23. కావ్యార్థః సాధు వాదార్హః సద్వ్రతౌ చిత్యగౌరవాత్
సంతోష నిర్భరం భక్త్యా కరోతి జనమానసమ్ - 29.

CC-0. In Public Domain. Gurukul Kangri Collectioh, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గంధ పుష్పతోయాదుల నమర్పించి శివధ్యానము చేయు నారాధ్య శివపూజా వ్రత మిందు వివరింపబడినది.

తత్త్వౌచిత్యము.[24]

కవి సందర్భోచితముగ లోక యథార్థమును నిశ్చయము చేసి తత్త్వోచితాఖ్యానము చేయును.

క. ఏరికి బుద్ధి బలంబును
కారణములుగావు సువ్వె! కలరే ధాత్రిన్
నేరిచి బ్రతికిన వారలు?
నేరక చెడ్డట్టివారు? నీరజనేత్రా! 3-25

జీవిత వృత్తము పూర్వకర్మ ఫలితమే వారివారి బుద్ధి బలములు కారణములు కావు.

సత్త్వౌచిత్యము.[25]

సత్త్వముతో కూడిన కవి వాక్కు. సత్త్వమనగ మనోబలము.

అరుణుడు దారిద్ర్య బాధకు తరుణోపాయము వెదకుచు శ్రీహరి సేవాపరులైన పుణ్యులకు చింతింపఁ బనిలేదు, ఆ దేవాది దేవుం గొల్చుటయే విహిత ధర్మమని యమునానదీ తీరమున పంచాగ్ని మధ్యమున తపమాచరించెను. ఇట్లు కొన్ని ప్రముఖ పాత్రలయందు సత్త్వగుణమును వర్ణించుట కావ్యౌచిత్యమునకు దోహదము.

అభిప్రాయౌచిత్యము.[26]

---

24. కావ్యం హృదయ సంవాది సత్యప్రత్యయ నిశ్చయాత్
తత్త్వోచితాభిధానేన యాత్యుపాదేయతాం కవేః - 30

25. చమత్కారం కరోత్యేవ వచః సత్త్వోచితం కవేః
విచార రుచిరోదార చరితం సుమతేరివ - 31

26. అకదర్థనయా సూక్తమభిప్రాయ సమర్పకం
చిత్తిమావర్జయత్యేవ సతాం స్వస్థ మివార్జనమ్ - 32

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాత్రల సంభాషణముల వలన వారి మనోగతభావము లంతర్గత విషయము ద్యోతకమగును. ఇట్టివి సహృదయులను నాకర్షించునవిగా నుండును.

జటిలకౌశికుడు కోపోద్రిక్తమానసుడై హేమధన్వుని పేరోలగమున కేతెంచి "ముంపిరి రాజ్యగర్వమున ముందర గానవు గాక, ధాత్రిఁ బాలింపరొ తొంటి రాజులు దిలీపముఖుల్, మునికోటికూఁత లాలింపరొ!" [2-17] అని ఎలుగెత్తి ఘోషించెను.

ఈ మాటలలో పూర్వరాజులు మునుల కాపాడువారిని హేమధన్వుడటుల చేయక నిజ కర్తవ్యతా మూఢు డయ్యెననుట సూచ్యార్థము.

స్వభావౌచిత్యము.[27]

ఒక వ్యక్తి సహజ లక్షణము వర్ణించుటవలన కావ్యమునకు భళో యేర్పడును.

జటిలకౌశికుడు దైత్యుని తునుమాడుటకై హేమధన్వుని కుమారుడగు రాజశేఖరుని పంపించవలసినదిగా నాదేశించెను. రాజశేఖరుడు దైవ కటాక్షమున లేక లేక పుట్టిన తనూజుడు కావున జనకుడు పుత్రవాత్సల్యమున దోలాందోళిత హృదయుడై మనసున నిట్లు పరితపించెనట.

ఉ, కానక కన్న వీని నెటుగాఁ గుటిలాసుర కోటిమీఁదికిన్
గానన సీమకంపు, దటుగాక దురంత విషాద వేదనా
దీనత యీ మహాత్మునకుఁ దీర్పక యేగతి నుండఁగాఁదగున్
దీనికి నెద్ది కార్యమని, నివ్వెఱఁగంద నతండు క్రమ్మఱన్. 2-38

ఇందు పుత్రవాత్సల్యమున నుండు నొక తండ్రి మనసు వర్ణింపబడినది.

సార సంగ్రహౌచిత్యము [28].

27. స్వభావౌచిత్య మాభాతి సూక్తీనాంచారు భూషణం
అకృత్రిమమ సామాన్యం లావణ్యమివయోషితామ్ - 33

28. సారసంగ్రహవాక్యేన కావ్యార్థః ఫల నిశ్చితః
అదీర్ఘసూత్ర వ్యాపార ఇవ కస్యన సమ్మతః. ,- 34

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్కమాటలో, చెప్పదలచిన సారాంశమునంతయు చెప్పుట.

జటిలకౌశికుడు హేమధన్వ భూపాలుని అప్రమత్తతను నిందించుచు, 'ఇంత కివి రాజుల నేరమి కాదు. కలశపాథోధి పుత్రి క్రేగంటి చూడ్కి కాని" అని రాజుల శరీరమున తిమిరమునకు, నేత్రగోళముల పొరకు, కర్ణపుటముల ప్రత్తికి అని అనేక వస్తువిషయముల వర్ణించి కారణమును ఒక్క వాక్యమున సారముగ చెప్పుట ఔచిత్యము.

ప్రతిభౌచిత్యము [29].

కవి నిజప్రతిభచే నర్థము స్ఫురింపజేయునట్లు పద్యార్థమును సూచించిన నది పతిభౌచిత్యము.

సీ. వామదేవుని మౌళివాడని క్రొవ్విరిఁ
బూజ గావించిన పుణ్యుఁ డితఁడు
సకలామర శ్రేణి సంప్రీతిఁ బొందంగ
దాన మిచ్చిన మహాధర్మి యితఁడు
తులసిఁ గల్పించి మర్త్యులఁ బావనంబుగఁ
జేసిన యుపకార జీవి యితఁడు
(దేవర్షులకుఁ గామధేనువుఁ గలిగించి
తలఁపు లీడేర్చిన ధన్యుఁ డితఁడు.)
.... 2-47

సముద్రుని ఆంతరింగిక స్వభావమును వర్ణించిచెప్పుట. 'కలశవార్ధికిఁ గల్పనాగౌరవ' మైనది. సముద్రుడు పుణ్యుడు, ధర్మి, ఉపకారజీవి, ధన్యుడు అనుట సహేతుకముగ వ్యక్తపరచెను. ఇట్టి భావపుష్టికి కవి ప్రతిభయే కారణము.

అవస్థౌచిత్యము [30]

---

29. ప్రతిభాభరణం కావ్యముచితం శోభతే కవేః
నిర్మలం సుగుణస్యేవ కులంభూతి విభూషితమ్. 35

30. అవస్థౌచిత్య మాధత్తే కావ్యం జగతి పూజ్యతాం
విచార్యమాణ రుచిరం కర్తవ్య మివధీమతామ్. 36

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయికా నాయకుల వయోపరిణతిని వివరించుట అవస్థౌచిత్యము.

బాలుడగు రాజశేఖరునకు నొసట రావిరేకు తీర్చుటచే నతడు సర్వజ్ఞునివలె శోభించెను. అతనిలో క్రమముగ యౌవనోదయము కలిగినది.

సీ. ధరనొక్కమైఁదాల్ప దరము కాదని భోగి
వరుఁడు దాల్చిన తనుద్వయమనంగ
హృదయగేహముఁ బాసి యీశుఁ డేగకయుండ
నలవరించిన బోరుఁ దలుపనంగ
సముదీర్ణ లావణ్యజలధిలోఁ జూపట్టు
లాలిత శైవాలలత యనంగ
నిందిర విహరింప నెడముగా నజుఁడు గా
వించిన క్రొందమ్మి విరులనంగ

గీ. నిడుద బాహు యుగంబును, వెడదయురముఁ
గొమరు మీసలు, దీర్ఘనేత్రములు మెఱయ,
మానినీ జన మానసమాన హరణ
చతురతరమూర్తి, యారాజసుతుఁడు మెఱసె. 2-8

నాయకుని ఆజానుబాహువులు విశాలవక్షస్థలము శ్మశ్రురాజి, దీర్ఘనయనములు ఎత్తు గీతియందు పేర్కొని వానిని సాభిప్రాయముగ సీసమున సమన్వయించెను.

విచారౌచిత్యము [31].

సంశయాస్పదవిషయమును నుచితరీతి విచారము సలిపి కర్తవ్య నిర్వహణ గావించుట.

గీ. విన్నవించితి మంతియు వెఱపులేక
యిఁకమీఁదటఁ గర్తవ్య మెద్దిగలదు
తెలిసి బాలిక వ్రభాంశిఁ దీర్పుఁ డనుచుఁ
జెలులు పలుకంగ నప్పూ డచ్చెరువుదోఁప. 3-115

---

31. ఉచితేన విచారేణ చారుతాం యాంతి సూక్తయః
వేద్యతత్త్వావబోధేన విద్యా ఇవ మనీషిణామ్. 37

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంతిమతి రాజశేఖరుని కారనాంతరసీమ చూచినదిమొదలు మన్మథ శరాహతయై దురపిల్లు కథావిషయముల నామె చెలులు కాంతిమతి తలిదండ్రులకు వివరించి కర్తవ్యమును గావింపవలయునని విన్నవించిరి. ఇట్టి సన్నివేశములయందు విచారముచేసి కర్తవ్యనిర్వహణకు పూనుకొనుట శ్రేయోదాయకమని ఆర్యోక్తి. దీనిని విచారౌచిత్య మందురు.

నామౌచిత్యము [32]

నామమున సముచితార్థమును ప్రయోగించుట నామౌచిత్యమగును.

గీ. కలఁకుఁ జూపుల మూడవ కన్ను నంగ
రత్నములు గీలుకొల్పిన రావి రేక
పాలభాగంబు సమ్రగాల బాలుఁడపుడు
శంబరారాతి యభియాతి చందమయ్యె. 2-6

రాజశేఖరునకు నొసట రావిరేకు దిద్దుటచే నతడు త్రిలోచనునివలె నొప్పెనని పద్యభావము. రాజశేఖర శబ్దమున కవయవార్థము ఈశ్వరుడు. నాయకుని నామమునం దౌచిత్యము నాపాదింపబడినది.

ఆశీర్వచనౌచిత్యము [33]

కావ్యప్రయోజనము ననుసరించి యుచితరీతిగ ఆశీర్వచనముల నేదేని పాత్రలచేత చెప్పించుట ఆశీర్వచనౌచిత్యము.

సీ. శుభమస్తు వైభవ ప్రభుగుణ సంభవ
శ్లాఘాపరాభూత శక్ర! నీకు
భద్రమస్తు! సముద్ర ముద్రిత క్ష్మాభరా
భరణ కద్రూసుత ప్రౌఢి! నీకు
విజయోస్తు! నిష్ఠుర నిజభుజా సముదగ్ర
విక్రమ క్రమకళా విజయ! నీకు
కల్యాణమస్తు! సత్కవిరాజ సంకల్ప
కల్పనా కల్పనాకల్ప! నీకు

---

32. నామ్నా కర్మాను రూపేణ జ్ఞాయతే గుణదోషయోః
కావ్యస్య పురుషస్యేవ వ్యక్తిః సంవాదపాతినీ. 38

33. పూర్ణార్థ దాతుః కావ్యస్య సంతోషిత మనీషిణః
ఉచితాశీర్న్యపస్యేవ భవత్య భ్యుదయావహా. 39

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. నాయురస్తు! తుషార నీహార హార
ధాళధళ్య ప్రభామల ధవళకీర్తి
సాంద్ర చంద్రా తపక్లాంత శత్రురాజ!
విరహిణీ లోక హృదయారవింద! నీకు. 8-120

అను మంగళవాక్యములు కావ్యమంగళాంతవిషయమును ప్రత్యక్షముగా సూచించుటయే కాక సహృదయులకును శుభాక్షతల జల్లినట్లున్నది.

క్షేమేంద్రుని నిరువదియేడు ఔచిత్యాంగముల నన్నింటిని మల్లన ఆదరించెను. సర్వలక్షణశోభితమగు నీ సత్కృతి ప్రబంధ నిర్మాణమున కొక సమగ్రోదాహరణమే కాక ప్రత్యంశమున ఔచితీ స్ఫోరకమగు నుదాత్తకావ్యము.

మ త దృ ష్టి

భారతదేశమున వైదిక సంప్రదాయము క్షీణించి బౌద్ధ జైన సిద్ధాంతములు వ్యాప్తిలోనికి వచ్చినయనంతరము శైవ వైష్ణవమతము లేర్పడినటు లూహింపవచ్చును. శైవమత ప్రాదుర్భావము, తత్ప్రచారములవిషయమై భిన్నాభిప్రాయములు కలవు. సంహితాకాలమున ప్రత్యేకముగ శైవ వైష్ణవమతములు లేవు. లౌకిక వాఙ్మయమున బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సృష్టి స్థితిలయ కారకులు.

ఋగ్వేదమున శివ శబ్దమున కీశ్వరుడను రూఢ్యర్థము లేదు. 'రుద్రుడు' రక్షకుడుగ మహిమాన్వితుడుగ, శిక్షకుడుగ పేర్కొనబడెను.[1]

యజుర్వేదమునందు రుద్రుని వీరకృత్యములు వర్ణితములు.[2]

---

1. ఇమారుద్రాయ తవసేకపర్దినేక్షయ ద్వీరాయ ప్రభరా మహేమతీః
యథాశమ సద్విపదే చతుష్పదే విశ్వం పుష్టంగ్రామే అస్మిన్న నాతురమ్.
ఋగ్వేద సంహిత ౧౧౩ సూక్తము-పుట. 493.

2. ఋజుర్వేద కథాసంగ్రహము. బ్రహ్మశ్రీ పారనంది సర్వేశ్వరశాస్త్రి. విరచితము. పుట. 44.
సంహితాభాగము - కాండము-6, ప్రపాఠకము-2, అనువాకము-3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధర్వణవేదమున రుద్రస్తుతి కలదు.[3] కావున వైదికయుగమున శైవ మత ప్రశస్తి కానరాదు,

శివపదములగు నుపనిషత్తులు, శివపారమ్యములగు పురాణములు, శైవ మత ప్రతిపాదకగ్రంథము లనేకములు గలవు. ఈమతము భారతదేశమున భిన్న ప్రదేశముల భిన్నప్రచారముల నొంది ఆయా ప్రాంతీయ ప్రజల యభినివేశమును నభిరుచుల ననుసరించి విశిష్ట శైవాచారములు కలిగి వివిధనామములతో వ్యాప్తి నొందినది.

1. పాశుపతము, 2. కాపాలికము, 3. కాలాముఖము, 4. గోరక్షనాధ సంప్రదాయము, 5. రాసేశ్వర సిద్ధాంతము, 6. శైవసిద్ధాంతము, 7. కాశ్మీర ప్రత్యభిజ్ఞ [స్పంద], 8. వీరశైవము.[4]

ఈ శైవ శాఖాభేదములు ప్రత్యేక పరిణామముల చెందక యొకదాని యం దొకటి కలసి నూత్నసంప్రదాయములకు దారితీసినది.

ఆంధ్ర కన్నడ దేశముల శైవమతము:—కర్ణాటకదేశమున శైవ మతమునకు శ్రీ బసవేశ్వరుడు మూలపురుషుడు. జంగమ సంప్రదాయము ప్రబలి వీరశైవముగ పరిణమించినది. భక్త్యావేశమున శారీరక హింసాకాండలతో చేయు వీరకృత్యములు ప్రధానములగుటచే వీరశైవముగ ప్రచారమైనది. వీరశైవ సంప్ర దాయ ప్రచారప్రవర్తకులు రేవణ, మరులసిద్ధ, పండితారాధ్య [మల్లికార్జున], ఏకో రామ, విశ్వేశ్వరాచార్యులని ఏవురు. వీరిలో రేవణ వరంగల్, గోల్కొండ మధ్య ప్రాంతముననున్న కొల్లిపాక వాస్తవ్యుడు. పండితారాధ్యుడు వేంగీపుర వాసియని చారిత్రకుల నిర్ణయము.[5] వీరు ఆంధ్రవాస్తవ్యులగుటచే కర్ణాటకదేశముల జనించిన వీరశైవ మాంధ్రదేశమునకు వ్యాపించినది.

---

3. సహస్రాక్షమ తిపశ్యం పురస్తాద్ రుద్రమస్యంతం
   బహుధా విపశ్చితం మోపారామ జిహ్వాయేయమానమ్.

   కాండ-11. సూక్తము 2-7.

4. Saiva Philosophy J. Chenna Reddy,
   S. V. U. Oriental Journal-1972.

5. History of Kanarees Literature. P. 54.
   Edward P. Rice, B. A.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12 వ శతాబ్దమున నాంధ్రభూమిలో శైవమతము బహుళ ప్రచారమై విశృంఖలవిహారము చేసినది. సాహిత్యపీఠమున విలక్షణస్థానము నాక్రమించినది. మల్లికార్జున పండితారాధ్యుని శివతత్త్వసారము, పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్రము, బసవపురాణము. ఇత్యాదు లానాటిప్రజల మతాభినివేశమునకు సమగ్ర నిదర్శనములు.

భక్త్యావేశముతో, దారుణ హింసాకాండలు శివలింగారాధన మిందలి ప్రధానవిషయము. కేవలము ధూప దీప నైవేద్యాది సమర్పణ సమర్చనల భక్త్యున్మాదమును వర్ణితములు. వీని నాధారముగా గొని శైవమతము వైదికమని, అవైదికమని ద్వివిధములుగ నేర్పడినదని శ్రీ నిడదవోలు వేంకటరావుగారి యభిప్రాయము.[6] కాని వైదికశబ్దము పారిభాషిక పదముగ పరిమిత మగుటవలన పైన పేర్కొనిన విభజనము సమంజసము కానేరదు.

కర్ణాటకదేశ వీరశైవమే సంస్కారమును చెంది ఆంధ్రదేశమున నారాధ్య శైవముగ మార్పు పొందినది. వేదోక్తములుగ శివపూజాదిక్రమములు జరుగును. పత్ర పుష్ప ఫల తోయముల మూర్త్యారాధనము ధూప దీప కర్పూర షోడశోపచార పూజావిధానము వీరికి నాచరణీయములు.

శివభక్తియే ప్రధానముగ కలిగినవారు ఆరాధ్యులు.

రాజశేఖర చరిత్రము - శైవమతము

విగ్రహారాధనాది పూజాదికము, భక్తి ప్రధానమగు. నారాధ్యసంప్రదాయము వర్ణితమగుటచే నిందు ప్రతిపాదించిన మతము ఆరాధ్యశైవము.

శైవమత ప్రస్తావనకు సాక్ష్యములు కలవు.

కృతికర్త మల్లన, శైవుడు. ఇతడు అఘోర శివాచార్యుని శిష్యుడని ఆశ్వాసాంత గద్యములో కలదు.[7] నంది మల్లయ, ఘంట సింగనలకును నితడే

---

6. ఉద్భటారాధ్య చరిత్ర - పీఠిక-పుట. 49.

7. 'ఇది శ్రీ మదఘోర శివాచార్యగురు కరుణా విశేషలబ్ద సారస్వత మాదయామాత్య పుత్ర మల్లయ నామధేయ ప్రణీతంబైన రాజశేఖరచరిత్రము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురువు.[8] నంది తిమ్మన గురువు అఘోర శివాచార్యులే.[9] అఘోర శివాచార్యులు తెలుగుదేశమున కడప మండలమున నున్న పుష్పగిరి మఠాధిపతి. ఈతడు క్రీ. శ. 1501, [శా. శ. 1423] లో నున్నట్లు ఆంధ్రప్రభుత్వమువారి శాసనవేదికలో కలదు.[10]

అపరశివుడుగ గ్రహింపబడిన శైవగురువుల కిది దీక్షానామము. ఆగమ శైవము ననుసరించి పంచముఖ లింగమునందు పంచముఖములును చిత్, ఆనంద, ఇచ్ఛా, జ్ఞాన, క్రియారూపములను తెలియచేయుచున్నవను సిద్ధాంతము కలదు. ఇవి క్రమముగ ఈశాన, తత్పురుష, సద్యోజాత, అఘోర, వామదేవయను నామములతో పేర్కొనబడియున్నది. గురుముఖమున దీక్షను గ్రహించునపుడా ముఖ నామముతో నాచార్యపదము గృహీతమగును. కావున అఘోర శివాచార్యులనుట గురునామము మాత్రమే.

శివాచార్యులు మల్లన గురువగుటచే కావ్యమున శైవప్రశంస యనివార్యము. కావున ప్రబంధమున మహాదేవుని మహిమాతిశయములుద్దేశ్యపూర్వకముగ ప్రవేశపెట్టబడినవి.

గ్రంథస్థ సాక్ష్యములు:—కథాపాత్రల నామకరణమున శివప్రశంస ధ్వనించును. రాజశేఖరుడు - అనగ చంద్రశేఖరుడగు నీశ్వరుడు. హేమధన్వుడనగ -

---

8. నెలకొన్న భక్తి సద్గురు
కుల చూడారత్నమగు నఘోర శివాచా
ర్యుల దివ్యపాద పద్మం
బులకు నమస్కృతి ఘటించి పూతాత్ములమై. వరాహ-1-19.

9. పారిజాతాపహరణము..............5-108.

10. Andhra Pradesh Government Report on Epigraphy for 1965. Page-106, 1968 - Another record from Pushpagiri dated I 1423 Dumati (A. D . 1501-1502) falling with the reign of the same monarch mentions. Aghora Sivacharya the Stanadhipathi of Vidyanatha and Chennakeswara temples He was very probably the spiritual preceptor of the Telugu Poets Ghanta Singaya, Nandi Mallaya and Nandi Timmana.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బంగారు విల్లు కలవాడు. శివుడు త్రిపురాసుర సంహారమున హేమగిరిని విల్లుగ ధరించినవాడు. కాంతిమతి - పార్వతీదేవి. తిరునల్వేలి శివాలయము నెల్లయప్పన్‌గ ప్రతీతి గాంచిన శివుని యర్ధాంగి కాంతిమతి.

వస్తు స్వీకరణమునందే మహేశ్వరభక్తి, మాహాత్మ్యములు ప్రతిపాదితములు. శంకరపూజావిధానము, శంభు సేవావిధము, శైవమత మహిమము సందర్భానుసారముగ ప్రస్తావింపబడినవి.

శివపూజావిధానము:—అఖిలమున కాదికారణ మీశ్వరుడు. ఆ దేవదేవుని కరుణ లేక మనోభీష్టములు సిద్ధింపవు. [1-64] శర్వుని శిరసున జలకము చల్లి కొంచెము పత్త్రిరి వైచిన వానికి కామధేనువు వానింటి గాడిపశువుగను, కల్పవృక్షము మల్లె చెట్టుగ నుండునట.

గీ. నీలకంఠుని శిరసుపై నీళ్ళుచల్లి,
పత్త్రిరి సుమంత నెవ్వండు పాలువైచుఁ
గామధేనువు వా నింటిగాడి పసర
మల్లసురశాఖి, వానింటి మల్లెచెట్టు. 1-65.

శివుని కభిషేకము చేసి పత్రితో పూజచేసిన వానికోర్కెలు సమస్తము ఫలించును.

స్వచ్ఛమగు చంద్రకాంత శిలావేదికను కళ్లు జవ్వాదిచే నలికి, కట్టాణి ముత్యములతో మ్రుగ్గుపెట్టి, అర్ఘ్యోదకముచే నభిషేకముచేసి, రత్నపీఠమున శివుని ప్రతిష్ఠించి, కస్తూరిపంకము లలది, క్రొవ్విరుల సమర్పించి, ధూప మర్పించి, కర్పూర దీపమిడి, అమృతదివ్యాన్న రుచికరమైన ఉపహారమిచ్చి చంద్రధరుని రాజదంపతులు కొలిచిరి. [1-73]

గాజు గుప్పెలలో గంగోదకము నభిషేకముచేసి మంత్రసహితముగ పూగుత్తులతోపురారాతికి ముప్పూటల పూజలు గావించిరి. [1-74]

పత్రి పుష్పఫలతోయ సమర్చనము, ధూప దీప నైవేద్య సమర్పణము శివారాధనములోని ప్రధానాంగములు.

శంభుసేవాప్రశస్తి:—శంభుసేవ, సంసారసాగరమునకు కాక, కైవల్య సీమకు పెనుద్రోవ, భోగభాగ్యములకు ముత్తియముల క్రోవ, సకలవేదజ్ఞాన మహీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాతములకు సారము, సంతమసః, దుర్గమారణ్యమును దహించు గంధవాహ సహిత శిఖామాలిక [1-67] నవరత్న భూషణధారులు, సింహాసనస్థులు, జిజ్ఞాసులు, ప్రాజ్ఞులు, దానశీలురు, యశస్వంతులు పూర్వజన్మమున సద్భక్తితో శివుని పూజించియుందురట, శంభుసేవ సమస్తసంపదలప్రాప్తికి హేతువు [1-66]. మహేశ్వరసేవ పురుషార్థముల కలిగించును. సంపత్ఖ్యాతికి, సన్మార్గప్రాప్తికి మూలము.

శివప్రసక్తి:—సముచిత సందర్భముల పురస్కరించుకొని మల్లన శివ ప్రసక్తి గావించెను. రాకుమారుని ఫాలమున రత్నముల రావిరేకు నలంకరించుట త్రినేత్రుని మూడవ కన్నువలె భాసించినది. [2-6] శివశిరస్థ సుధాకరుడు వాడని పూవు. ఏతత్పుష్పము నందించినవాడు సముద్రుడు. కావున నది కలశవార్ధికి గౌరవ హేతువయ్యెను. [2-47] నాయిక విలాసమునకు హరి విరించుట భ్రమపొంది పంచసాయక శరాహతులైరి. [3-73], హరుని ప్రస్తావన లేదు. ఈవిషయము శాంభవీ విభునియెడ మల్లనకు గల భక్తికి ప్రబలతార్కాణము.

శివకామిని శక్తిస్వరూపలీలలు దండకమున నభివర్ణింపబడినవి. [1-89]

అభవు డిచ్చిన ఫలమును గ్రహించి హేమధన్వుడు "శివభక్తులకును కలఁగనిన ఫలంబెన్న నిజముగా చేకుఱుగా" యని సంతోషించెను. [1-82]

పాలిక 'శివార్పణమంచు' ఫలము నారగించెను. [1-83]

కౌశికుని కోపోద్రిక్త వచనములకు హేమధన్వుడు 'శివశివ' యని వెఱగందెను. [2-22]

జటిసంఘాత సమీప సంఘటిత రజ్యద్వాలుకాలింగ సంస్ఫుటముల్ [3-33] అనగా లింగప్రతిష్ఠలు జరుగుచుండెను.

వివాహసమయమున స్త్రీలు గౌరీకల్యాణము పాడిరి,

మత సామరస్యము:—కృతిపతి నాదెండ్ల అప్పన వైష్ణవుడు. అప్పన మనోభీష్టమునకై మల్లన యెడనెడ వైష్ణవమత ప్రసక్తి గావించెను. శ్రీ వేంకటేశ్వరస్వామి స్తుతి కావ్యమునకు శ్రీకారము చుట్టినది. [1-1]

కథాభాగమున నరుణుడను బ్రాహ్మణుడు శ్రీమన్నారాయణ భక్తియుక్తుడై హరిని ధ్యానించెను. ఈసందర్భమున నవకాశము కల్పించుకొని మల్లన విష్ణుభక్తిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివరించుచు తద్ద్వారమున తనకు నాదిండ్ల అప్పనయందుగల గౌరవవిశ్వాసము ప్రదర్శించెను.

నారాయణ ప్రస్తుతి ప్రస్తావింపబడినది.

గీ. విష్ణు కరుణావిశేషంబు విశ్వమునకుఁ
గారణము గాక మఱి యేది కలదు దిక్కు?
కాన నలిలేని భక్తి నోకంబు కఱి!
మనలఁ గొల్చిన మనుపఁడే మదన గురుఁడు? 3-27

తరుణీమణులు, ద్వీపశ్రేష్ఠములు, భోగభాగ్యసంపదలు హరిసేవాపరుల కివి, లెక్కలోనివి కావు. కావున చింతవీడి యాహరిని ధ్యానించుటే మన కర్తవ్యము. [3-23]

విశ్వమునకు విష్ణుకరుణయే కారణము. సంపూర్ణ భక్తిభావముతో కొలిచిన మాధవుడు మనుపగలడు. హరి సేవాపరుల కెల్లప్పుడును చింతలేదు.

లక్ష్మీరమణాధీన మనోగతి [3-31] తో జలశాయిన్ జక్రపాణిం, జగదవన పరున్, జంభ సంభేది వంద్యున్. [3-29] కొలువవలెనట.

అరుణుడు పంచేంద్రియములు నడంచి పంచాగ్నిమధ్యమున హరినిగుఱించి తప మాచరించెనట. [3-11]

నాదిండ్ల అప్పన 'రాధామాధవ మంత్రలిఖితమతి' [1-39] యగుటచే మల్లన యమునానది పావనగుణసంపన్నతను [3-32], ప్రత్యేకించి నుతించెను. యమునాతటిని మహర్షులు సైకతలింగములు నిర్మించినటుల వర్ణించి తన శైవ భక్తిని పరోక్షముగ ప్రతిపాదించెను. యమునానది జన్మ పరంపరాఘ లతికా మూల చ్ఛేదనోపాయము, మోక్షప్రదాయకము, ఆ సైకతశ్రేణుల వసించు నరుని కెట్టి చింతలును సోకవు. [3-33]

యమునానది మహిమాతిశయమును వర్ణించుసందర్భమున సూర్యుని వర్ణించుటలో సూర్యనారాయణ స్తవము ధ్వనితము. సూర్యుడు పూర్వసంధ్యలో ప్రజాపతి, మధ్యందినవేళ మహేశుడు, సాయంసంధ్యలో పరంధాముడుగ ప్రజ్వరిల్లుచుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. రేపుల్దామర చూలిచందమున సంక్రీడించి, మధ్యాహ్న వే
ళాపూర్తింగన కావనీధర ధనుర్లాలిత్యము ల్చూపి. తా
మాపుల్మాధవ లీలన్వెలయునమ్మార్తాండుఁడో యమ్మ! ని
న్నే పుణ్యంబునఁగాంచెనో! యతని పెంపింకేమనన్ భావనీ!
3-39

ప్రచండుడు త్రిమూర్తి స్వరూపుడని పురాణములు చెప్పుచున్నవి.[11]

కావ్యమున మల్లన మహేశ్వరభక్తి, అప్పనకొరకు వైష్ణవ ప్రస్తుతులు సమానప్రాధాన్యముతో నభివర్ణింపబడినవి. నాటి కృష్ణరాయలకు అతని ఏలుబడి లోని వారికి పరమత సహన ముండెననుట ప్రసిద్ధము గదా। ఆ విషయములే రాజ శేఖర చరిత్రలో నెల్లయెడల ద్యోతకము.

శాక్తము:—

మల్లన తన కావ్యమున శివ కేశవుల కభేదమును పాటించినరీతిగనే శాక్త సిద్ధాంతములను, రహస్యములను గుప్తపరచెను. శక్తిని నిర్దేశించి చేయు నుపా సనా విధి శాక్తమగును. హ్రప్రశాంతము, నిత్యజ్యోతి స్వ్వరూపమునగు పర తత్త్వభావము విశదముగ వర్ణింపబడినది.

యేన అన్య దేవతానామ కీర్తితం జన్మకోటిషు
తస్యైవ భవతి శ్రద్ధా శ్రీ దేవీనామ కీర్తనే
చరమే జన్మని యథా శ్రీ విద్యోపాసనో భవేత్.

[బ్రహ్మాండ పురాణము]

ఇతర దేవనామ కీర్తనము కోటిజన్మలయందు చేసినవారికే శ్రీ విద్యో పాసనాసక్తి సిద్ధించును. అటుల సిద్ధించిన నది చరమ జన్మమని భావింపవలెను.

11. ఏషబ్రహ్మా చవిష్ణుశ్చ శివః స్కన్దః ప్రజాపతిః
మహేన్ద్రో దనదః కాలోయమస్సోమోహ్యపాం పతిః —8
బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్య వర్చసే
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషేనమః. 19
రామా-యుద్ధకాండ-ఆదిత్యహృదయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోక్షసంపాదకము, గుప్తతమమునగు 'శ్రీవిద్య' విషయము రాజశేఖర చరిత్రమున ప్రస్తావింపబడినది. స్థూలప్రబంధ కథాభాగమును గ్రహించి శ్రీ విద్యోపాసనావిషయమున కన్వయింప ప్రయత్నించుటకంటెను, కవి నిజజ్ఞానప్రవృత్తితో సహృదయులకొఱకు, తాను సంక్రమింపచేసికొనిన విద్యాపరిజ్ఞానమును ప్రస్తావించుచు వచ్చిన సన్నివేశముల చూతము.

కథాన్వయము :

కావ్యము మూడాశ్వాసము కలది. మూలాధార నివాసిని, సూక్ష్మరూపిణి, కోటిసౌదామనీ ప్రభయునైన కుండలిని, స్వయంభూలింగమును వలయసార్ధత్రయముతో చుట్టియుండును. "ధ్యాయేత్కుండలినీం, సూక్ష్మాం మూలాధారనివాసినీం, తామిష్టదేవతారూపాం సార్ధత్రివలయాన్వితామ్, కోటిసౌదామనీ భాసాం, స్వయంభూలింగవేష్టికం" ఆ మహాదేవిరూపమును మంత్రముతో లేపి సాధకుడు సచ్చిదనందస్వరూపు డగును.

స్వాధిష్ఠాన మణిపూరములనడుమ రుద్రగ్రంధి, మణిపూర, అనాహతముల మధ్య విష్ణుగ్రంథి. అనాహత విశుద్ధములనడుమ బ్రహ్మగ్రంథి అనునవి కలవు. మాతృకాచక్రము సోమసూర్యాగ్ని స్వరూపముచే మూడు ఖండములు.

కావ్యమున ప్రథమాశ్వాసమున రాజశేఖర జననము వలయత్రయమున రుద్రగ్రంథికిని ఖండత్రయమున అగ్నిఖండమునకు నన్వర్థమగును. రుద్రమహిమచే కుమారోదయము జరిగినది. ద్వితీయాశ్వాసమున విశంకటుడను దనుజుని మాయలు, రాజశేఖరుడు దైత్యుని మాయలను భంజించుటయు, నాయిక కాంతిమతి ప్రథమసందర్శనము అను కథావిషయములు కలవు. తృతీయాశ్వాసమున అరుణుడను బ్రాహ్మణుని విష్ణుమూర్తిగుఱించిన తపస్సు కలదు. ఇంతటి కథాభాగమును విష్ణుగ్రంథికిని, సూర్యఖండమునకును సమన్వయింపనగును. మాయాభంజనము, విష్ణుమూర్తి ప్రస్తుతి ఇందలి ప్రధానాంశము లగును. రాజశేఖరుడు కాంతిమతిని వివాహము చేసికొను కథావిషయము బ్రహ్మగ్రంథికి చంద్రఖండమునకును సరితూగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ విద్యాప్రస్తావన :

కావ్యమున మూడవ ఆశ్వాసమున-

శ్రీ చక్ర చారుకుచయుగ
సూచక గాఢోపగుహా సూచిత పులక
ప్రాచుర్య! తత్త్వ తత్పర
యాచక సంస్తుత్య! మంత్రి యప్పామాత్యా!

అని ఆశ్వాసాది పద్యము, శ్రీవిద్యకు యంత్రము శ్రీచక్రము. దీనిని మహా వజ్రమనియు నందురు. జగన్మాత స్తనద్వయ చిహ్నబిందువులు హరి హరాత్మకము లైన చంద్రాగ్ని తత్త్వములని శ్రీవిద్య వివరణమున కలదు.

రాజశేఖరుడు విశంకటుడను శాంభవి భక్తుడైన దైత్యుని అణంచుటకు కౌశిక మహర్షినుండి మాయాభేదిని అను మహావిద్యను పొందెను.

విశంకటుడు తన దైత్యమాయలవలన విభిన్నరూపముల పొంది రాజశేఖరునితో యుద్ధమునకు కడంగెను. అతని మాయలను ఛేదించుటకు మహావిద్య అవసరమైనది.

'కుండలిన్యాః సముద్భూతా
గాయత్రీ ప్రాణధారణీ
ప్రాణవిద్యా మహావిద్యా యస్తాం
వేత్తి సవేదవిత్.'

[యోగ చూడామణి]

కుండలినివలన పుట్టి ప్రాణాధారమైన దానిని గాయత్రి ప్రాణవిద్యయని, మహావిద్యయని పేర్కొందురు.

విశంకటుడు మహాకాళిని శరణువేడి, అభయప్రదానముచేయ ప్రార్థించెను. అప్పుడు భద్రకాళీశ్వరి రాజశేఖరునుండి రాక్షసుని రక్షింప పూనుకొనినది.

పంచబ్రహ్మాత్మకమైన చక్రేశ్వరి శ్రీ త్రిపురసుందరీదేవి ఇచటి రసము శాంతము. ఈ దేవి చంద్రకలాకిరీటముకలిగి మందస్మితము చేయుచుండును. "కొప్పుపై నొప్పెడు కొదమవంద్రునితోడ, కస్తూరికా తిలకంబుతోడ, ముద్దు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోమున లేనవ్వు మొలకతోడ శాంతరూపంబు గైకొన్న శంభురాణి.'' [2-87] ప్రత్యక్షమైనది.

మంగళప్రదమగు 'జయ జయ' అను ప్రారంభముతో దండకస్తుతి కలదు. ఇది స్తోత్రపరమైనది. ఇందు ఈమె అనశ్వరి, కల్పవల్లి, శాతోదరి, భవానీ, సమ్మోదినీ, ఫాలనేత్ర, శాకంభరీ, నేత్రవతీబాల, చండముండామరారాతులచే నెత్తురుల గ్రక్కించినది. వారి మస్తకముల ఖండించి నిజహస్తముల పూనినది. ఘోరాసురుని మూర్ధము పాదపీఠము గావించుకొన్నది. శుంభని శుంభుల శూల ముల ద్రుంచి ఉవ్వెత్తుగ లేచు క్రొన్నెత్తురుల గ్రోలినది. దుర్గువిద్రుంచి దుర్గాభి ధానమును పొందినది. శాకసంపత్తితో కాపాడి శాకంభరి నామవిఖ్యాతి పొందినది. వేదముల నన్నింటిని కాదనిచెప్పి తనకని ప్రత్యేకవేదమును నేర్పరచుకొనినది. ఈ దేవి రూపఛాయ 'తమాలప్రభానీలము, కటిసీమయందు శోణమాణిక్య భాస్వ దంబరమును ధరించినది.

శ్రీ మహాకాళి స్తోత్రము మూలము.

'ఖడ్గం చక్ర గదేషు చాప పరిఘానీ శూలం భుశుండీం శిరః
శాఖం సందధతీం కరైః త్రిణయినాం సర్వాంగ భూషాభృతాం
నీలాశ్మద్యుతి మాస్యపాద దశకాం సేవే మహాకాళికాం
యామస్తౌత్ స్వపితే హరౌ కమలజోహంతుం మధుంకైటభం'

'భీభత్సమింద్ర నీలాభగుణమని' అలంకారశాస్త్రములు చెప్పుచున్నవి.

నవావరణములయందు అయిదవ అవరణము బహిర్దశారము. ఈ చక్రము నకు భీభత్సరసము ప్రధానము. ఇది దశావతారాత్మకమైనది. వారిలో సర్వమృత్యు ప్రశమని సర్వసౌభాగ్యదాయిని అను వారలును కలరు. విశంకటుని మృత్యుబారి నుండి తప్పించుటకు, నాయకునకు సర్వసౌభాగ్యముల చేకూర్పుటకీ రూప సాక్షా త్కారము సంభవించినది.

కురువింద రత్నరాగము రౌద్రమునకు సంకేతము. ఆరవ ఆవరణము రౌద్ర రస నిష్ఠము. ఇది సర్వరక్షాకర నామము కలది. దశావతారాత్మకములలో సర్వరక్షాస్వరూపిణి కలదు. 'శోణమాణిక్య భాస్వత్కటీచేలవై' అను విశేషణము లోని భావము. విశంకట దానవ రక్షాస్వరూపిణి రూప నిర్దేశకము కావచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండకమున పదునైదు సంబోధనలు, పదునైదు విశేష్యము లుండుట గమనింపదగిన విషయము. శ్రీవిద్యమంత్రము పంచదశాక్షరి.

జయ జయ! జగదీశ్వరి?

1. సంతతానశ్వరీ, విశ్వదైశ్వర్య సంకల్పనా కల్పవల్లీ.
2. కృపాపుల్ల మల్లీమతల్లీ.
3. కృతోల్లాస యోగీశ హృచ్చంచరీకా.
4. విపంచీ నినాదాను మోదా.
5. పదారాధ నోద్భూత కౌతూహలాయత్త జంభాసురా రాతి శాతోదరీ.
6. ముఖ్య లేఖాంగనా మండలా.
7. పుష్పవత్కుండల.
8. కుండలగ్రామణీ కంఠహార ప్రియంభావుకా.
9. భావుకా శ్రేణికా భావుకాపాద నాయత్త చిత్తా.
15. మనోదృగ్విధా జ్ఞాతవృత్తా.
11. భవానీ.
12. భవానీత ఖేదద్రుమూలచ్ఛ టాచ్ఛేదినీ.
13. నిత్యసమ్మోదినీ.
14. నిగమ వినుత శంభుకళ్యాణ వేళాబలాల్లబ్ధ శోణాక్షతభ్రాంతి కృత్ఫాల నేత్రా.
15. సదా సచ్చరిత్రా.

అను సంబోధనలకావించి, 'భవారాతికిం బ్రీతి గల్పించు నన్నాతియున్ నీవే కావే' అని కథావిషయ మన్వయింపబడినది.

తరువాతిభాగము దేవి లీలామాహాత్మ్యములు వర్ణింపబడినవి. అందును విశేష్యములు, క్రియలు, పదునైదేయుండి ఆ యా క్రియాంతములై యుండుట విశేషము. 1. నీలవై. 2. చేలవై, 3. బాలవై. 4. ఇల్లాలివై, 5. శోభాకరా, 6. గ్రక్కవే, 7. పూనవే, 8. పెద్దిటవై, 9. ఉన్నవే, 10. నొంపవే, 11. గ్రోలవే, 12. చెందవే, 13. పొందవే, 14. శాకంభరీ, 15. ఓ అమ్మా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీవిద్యతో పంచదశబీజములు కామేశ్వరీ మొదలగు పదునైదు నిత్యలుగ నున్నవని ఆర్యోక్తి. ఇవి శుద్ధ పాడ్యమి మొదలు అమావాస్యవరకు తిథి రూపములుగ నున్నవి. అనగ పదునైదు నిత్యలు. పదునాఱవది నిత్యకల-అమాకల. ఈమె లలితాదేవి.

దండకానంతరము శార్దూలపద్య విశేష్యమున శాంభని స్తుతి కలదు.

"తల్లీ! శాంభని! లోకపావనీ, సముద్యద్భ కితో నెవ్వడేన్ హృల్లేఖన్ భవదీయ మంత్రకలనా ఒహీనస్థితిగ'ంచు" అను వినుతులు గలవు. హృల్లేఖ అనగ 'హ్రీం' కారము పరమేశ్వరీ వాచకము. మంత్రశాస్త్రమున దీనికి మాయా బీజమనియు హృల్లేఖా మంత్రమనియు సంకేతము. 'హ్రీంకారీ, హ్రీమతీ, హృద్యాహేయో పాధేయ వర్జితా' అని లలితా సహస్రనామమున కలదు.

వినుతుల నందిన భవానీదేవి రాజశేఖరున కభీప్సితముల నెరవేర్ప నొక్క-దివ్యమణి నిచ్చి, తాపసుడు కొల్పోయిన కుమార్తెను ఒక యోగిని కొనివచ్చి యిచ్చునని పలికి అదృశ్య యయ్యెను. యోగిని రూపవర్ణనమునందును రక్త తిలకము, విభూతి, మాణిక్యమయ వీణ అను విషయములు గమనింపదగిన యంశము లగును.

ఇట్లు కావ్యాద్యంతము శ్రీవిద్య ప్రస్తావన యెడనెడ గావింపబడినది.

సాంఘిక వ్యవస్థ

దేశకాలపరిస్థితుల ననుసరించి సాంఘికవ్యవస్థ మారును. కావున నొక నిర్దిష్టకాలమునందలి సాంఘికపరిస్థితిని సమగ్రముగ పరిశీలించి చెప్పు సాక్ష్యము లతి స్వల్పములు. ఈ విషయమున కాయా కాలములందు వెలసిన కావ్యము లప్పటి సాంఘికపరిస్థితుల తెలుపుటకు కొంతవఱకు తోడ్పడును.

రాయలయుగమున సాహితీపీఠము నలంకరించిన కావ్యములలో రాజశేఖర చరిత్రము ఒకటి. అందా కాలమునాటి యాంధ్రుల బహుముఖవైభవము, విజ్ఞాన వినోద వైవిధ్యము స్థూలముగ నవగత మగుచున్నది.

వర్ణవ్యవస్థ:—వృత్తుల ననుసరించిన వర్ణవిభజన మాదరింపబడుచుండెను బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను చాతుర్వర్ణము లుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదపఠనము, శాస్త్రసమాలోచనము, ఇంద్రియసంయమనము, సదాచార వృత్తి బ్రాహ్మణధర్మములు. [3-9] పాడిపంటలవలన నధికాదాయమున్నను గర్వింపడు. అవసరముకన్నను నధిక ద్రవ్యార్జనకై ప్రయత్నింపడు. అతనికి స్వార్జనమే సంతృప్తిదాయకము. మితవ్యయము శేషభాగగోపనము చేయుటయే వారి కర్తవ్యము. తమ ధనలోపమునకు దైన్యమును, పరుల ధనార్జనకు నీర్ష్యను వారెరుగరు. పరులకు హృదయవిదారకములగు పరుషభాషణల నాడరు. సర్వభూత దయ వారి సహజగుణము. [3-10]

అంతేవాసుల కన్నమిడి ఆమ్నాయబోధ గావించును, శాస్త్రరహస్యముల వెల్లడి చేయును. మఖములచే సురలను నితర కృత్యములచే భూసురులను సంతోష పెట్టెడివారు. [3-11] శాస్త్రపరిశోధనలయందు ప్రజ్ఞ చూపెడివారు. పురాణేతిహాస పారంగతులు. కావ్య నాటక పరిశీలనాదక్షులు. [3-20]

క్షత్రియులకు రాజ్యపాలనము బ్రాహ్మణాది సకల ప్రజారక్షణము విహిత ధర్మము. వీరు ప్రతిపక్షులు నిజరాజ్యమును కవయనట్లు రాజ్యరక్షణము చేయుదురు. ప్రజల భద్రత వీరికి పరమలక్ష్యము. ఎదురు చెప్పనివారు శత్రువులైనను వారిని గౌరవింతురు. ఎదిరించినవారిని నణగద్రొక్కుదురు. రథ గజ తురగ పదాతులు రాజునకు చమూ విధానము. కవి కుటుంబమున కతడు కల్పశాఖి. [1-54] రాజు తన పూర్వభూపతుల యశస్సు నార్జించుటకు యత్నించును. [1-55] ప్రజల కాపద్బాంధవుడు అవ్యాజ బాధితుల పరుషవాక్కుల వినగలిగిన క్షమ యితనిలోని గుణవిశేషణము. [2-16, 21]

వైశ్యులు లక్ష్మీపుత్రులు. వీరి గృహములు కనకరాసులకు కాణాచి. సస్యములను గాదెలలో నిలువయుంతురు. ఒక పోకకు పుట్టెడమ్మినను కొన్ని యుగములకు తరుగని ధాన్యములు వారి కుండును. [1-50]

పౌరులు వినోదప్రియులు. పుష్పములయందు ప్రత్యేకాభిమానము కలవారు. చూతలతాగృహములు, [2-168]; పువ్వు జప్పరములు [2-173]. వారి వినోద స్థానములు. లతా తోరణ మాలికాలంకృతంబులు నవరత్న కీలితహర్మ్యంబులు వారి విడిదిగృహములు.

చందనకావులు [2-164], జిలుగు వలువలు [2-153]. వారి వస్త్రములు, క్రొత్త చెంగావి దుస్తులయందు వారికి ప్రీతి యధికము.[1] [2-169]

1. ఆంధ్రుల సాంఘికచరిత్ర. పుట-108.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలమాన్నము, ఘృతము, ఊరుపిండ్లు వీరి కిష్టమగు నాహారము. భోజన పంక్తిలో నంబళ్ళు వడ్డించుట కలదు. [2-127]

మ. కలమాన్నంబు, ఘృతంబు, బాయసము, శాకవ్రాతముల్, పిండివం
టలు, పా, ల్దేనియ, జున్ను, వెన్న, యిడి, యానా, లుక్కెరల్ చక్కెరల్,
ఫలముల్, పానకముల్, రసాయనములం, బళ్లూరుఁ బిండ్లూ, రుఁగా
యలు, బజ్జల్, దధిపిండఖండములు, నందావిర్భవించెం దగన్.
[2-127]

భోజనానంతరము కదళీఫలములు తిందురుఁ [2-131]

తీరికసమయములం దుబుసుపోకకై రాచిలుకల పెంచెడివారు. 'మది మెచ్చ నీకుబుసు పుచ్చున్ నెచ్చెలింబోలి, యీ రాచిల్కం గయికొమ్ము' [2-102] స్త్రీలు మాటపోరులయందు చతురులు.

ఉ. కొప్పులు వీడఁగా, బిగువు గుబ్బలు పల్మఱుజాఱఁ బయ్యెదల్
గప్పుచు రత్నకంకణ ఝుళంఝుళనాదము మించహస్తముల్
ద్రిప్పుచుఁ గానుదీఁగెలు చలింపఁగ వేచని తోడివారితోఁ
జెప్పుచు, నద్దిరా! యనుచుఁ జిట్టలు మీటుచు సంగడింపుచున్.
[3-46]

స్త్రీ లలంకరణప్రీతి కలవారు. నొసట కస్తూరితిలకము, పాపట పింధూరము, నాసాపుటమున క్రొత్త ముత్తియపు చేర్పుక్క, కర్ణములకు దంతతాటంకములు, కంఠసీమ నాగహారము వారి యలంకరణవిధానము [2-87]. పెన్నెరి కొప్పుల లలంకరించుట, కన్నులకు కాటుకలు తీర్చుట, రత్నపుసొమ్ముల తాల్చుట, ముక్తాహారము ధరించుట, పైడి పాదుకలు తొడగుట, వారి వేషభూషణములు [2-92]. మేఖలలతో నందెలు ధరించెడివారు. 'కటీఁదట హాటక మేఖలా సమభ్యంచిత కింకిణీరవము నందియమ్రోతలు సందడింపగా', 'మంజీర పుంజ మంజుల సంజాత రవము చెవుల చవులు ఘటింపన్.' [2-167]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలంకరణములయందు దృష్టి తగులకుండునట్లు చిటిబొట్టు పెట్టెడివారు. మగబిడ్డల కందెలు వేయుట, నొసట రావిరేకు బొట్టు నుంచుట యానాటి ఆచారము.

స్త్రీలు పుట్ట చెండాడెడివారు [1-45]. క్రీడలయందు కలహమున కల్పించి సజ్జనులవలె సంధిని కలిగించుచుందురు [1-47]. పురబాహ్యప్రదేశమున క్రీడా కానన మొకటి ప్రత్యేకింపబడియుండును. అచ్చట శుక శారికా కిన్నర ద్వంద్వ ములు వినోదించును [1-71]. రాచిల్కలకు దొండపండు పెట్టుట, చూతపోతముల పాదులలో నీరుపోయుట, తోడి కన్నియలతో సురపొన్నల నీడలలో కూడి యుండుట, బృందావనములను పెంచి యట తిన్నెలమీద ముగ్గులు పెట్టుట, బాలి కల క్రీడావిశేషములు [2-35] తీగయుయ్యెల లూగుదురు [2-146]. పసిడి బుఱ్ఱట కొమ్మల చేతబూని తోటి సఖులతో క్రీడింతురు [2-153]. చిల్కల కొల్కులందు వారి పూరముల నించి పూధూళి చిమ్మనటుల నొకరిపై నొకరు చల్లుకొనెడివారు. [2-155], [2-160]. వారి విలాసకేళు లానాటి ప్రజల ప్రశాంతజీవితమునకు ప్రతిబింబములు.

లింగప్రతిష్ఠ మూర్త్యాభిషేకము పుష్పార్చనము, ధూప దీప నైవేద్య సమ ర్పణము. ఆనాటి పూజావిధానము [1-65, 73]. గాజు కుప్పెలలో దీపము వెలి గించెడివారు [1-73]. ఇది యానాటి యాచారము.[2]

ప్రజలు విలాసప్రియులు. తాంబూలసేవనము వారి నిత్యకృత్యములు, [3-152]. సుగంధద్రవ్యముల విరివిగ వాడెడివారు [2-62]. కస్తూరికా కాలా గర్వానులేప సౌరభము లాఘ్రాణించుట వారి విలాస విశేషము [2-136]. వార కాంత లుండెడివారు.

దేవతానిలయముల మర్దళ నృత్యగీత క్రీడావిధములును, శుకచంచువుల బోలిన శిల్పవైభవముల రత్న ఖచిత స్తంభము లుండెడివి. మిక్కిలి యున్నతము లైన గోపురనిర్మాణము లుండుట ఆనాటి వాస్తుశిల్పాది కళావైభవములకు సమగ్ర సాక్ష్యము. [1-72]

పుత్రోదయానంతరము సూతకదినముల పుచ్చుట వారి సాంఘికాచారము. [1-90] బారసాల, ఉగ్గులు పెట్టుట మొదలగు సంప్రదాయముల పాటించెడివారు.

---

2. ఆంధ్రుల సాంఘికచరిత్ర - పుట. 369.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[2-4,107] పౌరులు పుష్పలావికులతో మేలము లాలెడివారు. [1-69] వివాద తీర్మానములకు రచ్చలుండెడివి. [3-15]

వైవాహికాచారములు :— మల్లన, కాంతిమతీ రాజశేఖరుల వివాహమును వర్ణించునెడ నాంధ్రుల యాచారసాంప్రదాయములను, సదాచారములను పరోక్షముగ వివరించెను. ఈ వివాహము రాజులయింట జరిగినదగుటచే సామాన్య ప్రజానీకమునకు సంబంధించిన యాచారములమాత్రమే గ్రహింపవలెననుట గమనింపదగిన విషయము.

వివాహమునకు శుభలగ్నమును నిర్ణయించి శుభలేఖ వ్రాసి దానితో సకల బంధుమిత్రులకు నాహ్వానపత్రికల పంపెడివారు. తోరణమాలికలతో సింగారించి, రంగవల్లులతో, కదళీ స్తంభములతో వివాహమంటపము నలంకరించెడివారు. [3-156]

సైరంధ్రులు నవోఢను సింగారింతురు. సంపెంగనూనెతో శిరసంటి గంధామలకము పెట్టి కమ్మని పన్నీట మజ్జనమార్చి వెలి పట్టుపావడతో తడి యొత్తుదురు చెంగావివస్త్రముగట్టి క్రొవ్విరులు తురిమి కస్తూరి అలది రత్నభూషణములతో సేయుదురు. [3-158]

కాహళ పటాహభేరుల మంగళనినాదములు మిన్ను ముట్టగ బ్రాహ్మణుల ఆశీర్వచనారావము ప్రతిధ్వనించుచుండును.

వివాహము వధువునింట జరుగుట ఆనాటి యాచారము. కావున వరుని వధువు తండ్రి సబంధుడై తోడ్కొనివచ్చును. ముత్తైదువులు వరునకు నీరాజనమునెత్తి బంగారు వెలిపట్టుపరచిన కనకపీఠముపై కూర్చుండబెట్టుదురు. ఈ సందర్భమున నా స్త్రీలందరు కలసి గౌరీకల్యాణమును గానము చేయుదురట. [3-167] వధువు తండ్రి వరునిపాదముల కడిగి పురోహితులు వేదోక్తసంకల్పములు చదువగా తన కుమార్తెను ధారపోయును. వధూవరుల మధ్య కట్టినతెర తొలగించిన యనంతరము వరు డామెకు మంగళసూత్రము కట్టును. తదనంతరము వారిరువురు సేసలు చల్లుకొందురు. ముచ్చటగ మూడునాళ్ళు పెండ్లి జరుగుట యాచారము. [3-173]

నాలుగవనాడు నాగవల్లి పంచె వన్నెలముగ్గులు తీర్చువారు. పూజకుండల నిలుపుదురు. సున్నముల నలదిన బరేనికడవల నమర్తురు. వివాహమంటపముల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెల్లెడలను దీపకళికలను వెలిగింతురు. దంపతులు హోమకార్యముల నిర్వర్తింతురు. [3-174, 178]

గురుజన వందనము కులదేవతా సందర్శనము వారు చేయు తదనంతర ధర్మములు. ఆ వధూవరు లిరువురు తమ చేతులార కల్యాణమునకు విచ్చేసిన బంధుమిత్రులకు తాంబూలములను పంచిపెట్టుదురు. వివిధాభరణములు, చిత్రవర్ణ సంక్రాంత వినూత్నాంబరములు వైభవోపేతముగ వచ్చిన బంధుజనులు వధూవరులకు చదివింతురు. [3-180, 181]

వధువుతండ్రి తన శక్తినుసరించి వరునకు వస్తుజాలములను బహూకరించును. తన కుమార్తెకు పసుపునకై బహుమతుల నిచ్చుట యానాటి యాచారములలో నొకటి. [3-185] తల్లి కట్టాణి ముత్తియముమ తన కూతురునకు ముంగరగా నిచ్చుటయు కలదు. ఇవిగాక సకలభూషణములు చిత్రవర్ణపటములు సుగంధద్రవ్యముల నిచ్చుటయు కలదు.

ఇక అప్పగింతలనునవి ఈ వైవాహికాచారములలో నొక తంతు. తల్లి తన కూతునకు ప్రబోధముల చేయును. [3-193] పుట్టినింటికి మెట్టినింటికి పేరు ప్రతిష్ఠలు తెచ్చుట సకలబంధుకోటికి పూసలలో దారముగ మెలగుట. భర్తకు ననుకూలవతిగా చరించుట యనునవి యామె చేయు ప్రబోధములు. తన కుమార్తెను పెంచి పెద్దచేసినదాదిని ఆమెవెంట పంపుట యనునది రాజగృహములయందు కలదు. వీరుకాక సైరంధ్రులు, నర్మ సఖీజనములు, హితులు, వృద్ధకంచుకులు మొదలగువారిని, తమ్మపడిగెము పట్టుటకు, కుంచియవైచుటకు అడపము ఇచ్చుటకు, పావడపట్టుటకు, పాదుకలు తొడుగుటకు వేర్వేరుగ స్త్రీలను పంపెడివారట. [3-202]

ఇట్లు సకలవైభవముతో వధూవరులను స్వాగతవాక్యముల పలికి వరుని తల్లిదండ్రులు ఆహ్వానింతురు. పెండ్లికుమారుడు తన తల్లిదండ్రులకు గురుజనులకు మ్రొక్కి ఆశీస్సులనందును. కోడలు కులదేవతా నమస్కృతికి పూనుకొనును. ఈవిధముగ వైవాహికాచరము లానాటి సంఘమున జరుగుచుండెననుటకు కావ్యమునందలి కాంతిమతి రాజశేఖరుల వివాహము ముకురప్రాయమై యున్నది.

బహుముఖ వైభవోపేతమగు నాంధ్రుల ఐశ్వర్యము, ఆంధ్రప్రజల జీవితవృత్తవిశేషము కావ్యమున సహజముగ సముచిత సుందరముగ వివరింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఛందః పరిశీలనము

ఛందము వేదాంగములలో నొకటి.[1] వేదము ఛందోబద్ధము. సంస్కృత మున సమస్తశాస్త్రములు, ఛందస్సహితములు. విషయమును నియమిత సంఖ్యాక్షర ఘటితమగు పాదమున కూర్చువిధానమును 'ఛందస్సు' అందురు. సంస్కృత ఛందోవృత్తము లనేకములు తెనుగున కంగీకృతములు. కావ్యగౌరవమునకు కవితా శ్రావ్యతకు కొన్ని విశేషవృత్తముల పలికించుటలో మన కవులకు ప్రత్యేకాభి మతము కలదు.

దండకము:— ఇది సంస్కృత వృత్తభేదము. 26 అక్షరములకు పైబడిన వృత్తములలో దండక మొక భేదము. ఇది ఉపరివృత్తము.[2] యతిప్రాసరహితము. సంస్కృతములో మొదట నగణద్వయము నియమితము. లేదా యగణము కాని తగణముకాని యుండవచ్చును. తెలుగున తగణ దండకము ప్రసిద్ధము.

కవి జనాశ్రయ పూర్వపాఠ మతానుసారము,[3] న, న, హ లతో ప్రారంభించి తగణములలో వ్రాయుచు గురువు నంతమున నిలిపినచో నది సంస్కృత లక్షణ నగణద్వయము పై రగణముల కూర్చుట యగును.

రాజశేఖర చరిత్రయం దిట్టి దండకమే కాననగును. నగణద్వయముపై రగణమును నిలుపుట యగును. తెలుగుకావ్యమున నిట్టి సంస్కృతదండక లక్షణముతో తెనుగున వ్రాయుట విశేషము.

న	న	ర	ర	ర
I I I	I I I	U I U	U I U	U I U
జ య జ	య జ గ	దీ శ్వ రీ	సం త తా	న శ్వ రీ

1. శిక్షాకల్పే వ్యాకరణం నిరుక్తం ఛందసాంచయః
జ్యోతిషా మయనంచైవ వేదాంగా నిషడేవతు.
2. తెలుగుభాషలోని ఛందోరీతులు-రావూరి దొరస్వామి శర్మ. పుట. 131
3. కవిజనాశ్రయము - వృత్తాధికారము - వృత్తసంఖ్య 131, పుట-54.
[ఉత్తరపాఠము, స, న. హ.]
కావ్యాలంకార చూడామణి - అష్టమోల్లాసము. పుట. 142.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లుకాక కవిజనాశ్రయ పూర్వపాఠమునను ననుసరించిన న, న, హ తగణముపై దాని కన్వయించును.

న	న	హ	త	త	
I I I	I I I	U I	U U I	U I U	U
జ య జ	య జ గ	దీ శ్వ	రీ సం త	తా న శ్వ	రీ

కాని పై మతము తెనుగు లాక్షణికుల కంగీకారము కాకపోవుటచే సంస్కృత లక్షణమే తెనుగున నన్వయింపబడినదనుట సమంజసము.

రగడ:—తాళాన్వితమైన వైతాళీయభేదము మాత్రాగణబద్ధము. యతి నియమము కలదు. ఆద్యంతప్రాసములు నియతములు. మాత్రాసంఖ్య ననుసరించి నవవిధ రగడ విభాగముల నేర్పరచిరి.

రాజశేఖర చరిత్రమునందు రగడభేదమగు మధురగతి రగడ యొక్కటి మాత్రమే కలదు. పాదమునకు చతుర్మాత్రా గణములు నాలుగు. అనగ 16 మాత్రలు. పాదాది వర్ణమునకు 9 వ అక్షరమునకు యతి. మాత్రాసంఖ్య ప్రధానము. అంత్యానుప్రాసము పాటింపబడినది.

2 1 2 1 1 1 1 1 1 1 2 1 1
పట్టు పట్టుమని పడతుక చెంగున
నెట్టు దాటనే యిది పెలుచంగన

పాదమునకు 16 మాత్రలు. 9 వ అక్షరము యతిప్రాస నియమము, అంత్యానుప్రాసము కలదు, రెండేసిపాదములుగ ద్విపదవలె కూర్పబడును. కాని యిందు 21 పాదము లుండుట విశేషము.

యతులు:—యతిశబ్దమునకు విచ్ఛేదమని యర్థము.* ఇది సంస్కృత పద్యమున కన్వయము. తెనుగుపద్యమున నక్షరమైత్రి పాటింపబడును.

ప్రాదియతి :—

1 సీ. ప్రాణవాయువులోని కరచె నవగ 3-110.
2 సీ. ప్రాణ సఖీరత్న మర గొను గెంగేల 3-171.
3 ఉ. ప్రాణము ప్రాణమైన తనయామణి నప్పుడు జేరబిల్చి యిం 3-187.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4 గీ. ప్రాణ సఖులును కక్ష్యాంతరములు గడచి 3-216.

5 గీ. ప్రాణ సఖి పల్క పల్కుల పగిది చూచి 3-146.

6 సీ. ప్రాణము ప్రాణమై పాయక నిను కూడి 3-201.

7 క. పని పాటలు విన్నవించు ప్రాణేశున 3-214.

8 ఉ. వాదనం-బెచ్చట జూచినన్ శివ సమీహిత పుణ్యకథాను కీర్తనం 1-70.

9 ఉ. వైభవం-బుప్పతిలన్ ధరామర సముత్కరముం బిలిచియిచ్చి 1-89.

10 ఉ. అహమికల్ హరింపుచు నిరంకుశ విక్రమకేళి చూపను 2-81.

11 సీ. సాష్టాంగ వినతులు నాచరింప 2-104.

12 గీ. యౌవనామృతవృష్టి సంప్రాప్తికొఱకు 3-78.

నిత్య సమాసయతి :—

సీ. ద్వీపాంతరంబుల తెలుగు లాకర్ణించి 2-20.

దేశ్యనిత్య సమాసవిశ్రాంతి :—

1 చ. క్రి-క్కిఱిసిన క్రొవ్విరిం దొలుత నించిన వేడుకకోసితాన

2 క్ర-మ్మఱనొక సంచర ద్భ్రమర మంజరి నల్లనజూచి కోయఁగే 2-147.

నిత్యయతి :—

గీ. అరుగుదెంచె-నిట కుమారిక నన్ను నెంతేని గార 3-145.

అఖండయతి :—

1 గీ. సౌఖ్య-కరణ కరమగు నావంచి కాఖ్యపురము 1-44.

2 ర. నును పలుకులచే నున్నతిఁ గెరలుచు 2-149.

3 ఉ. మీ-కాపనికాదు దైత్యకుల ఘస్మరశాత కఠోర చక్రధా 3-34.

4 క. లసమానము లూళ్లనూఱు లక్ష్యము గాఁగ 3-185.

---

4. యతిర్విచ్ఛేద సంజ్ఞితా - వృత్తిరత్నాకరము.
ప్రథమ అధ్యాయము - సూ. 12. పుట. 13.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[అఖండ శబ్దములుగ భాసించు సందర్భములకుమాత్రమే యిది చెల్లునని 'చేసున్నతి' వంటి పదములలో హల్లునకు యతి కూర్చుట అఖండయతి కాజాల దని కొందరి మతము. కాని కవి ప్రయోగములుండుటచే నియ్యది గ్రాహ్యము.[5]]

చతుర్థీ విరామము :— చతుర్థీవిభక్తి కై, కయి అను రూపమున రెంటి యందుఉభయ యతి చెల్లును.[6]

ఉ. అ-మ్మకక్కవనీ విహారమునకై చనుదెంచిన పంచబాణుడే 2-172.

గీ. వేది-కై కుమారిక తెమ్మని యచటి కపుడు 3-162.

ప్రాసము - రెండవయక్షరము ప్రాసము.

అభేదప్రాసము :—

1 ఉ. సాళువ....ధరుం, దై లవణాబ్ధి....ఖుండాల వితాన....రే, ఖాలలితాంగు ....దై 1-19.

2 క. శీలవదాళి....కు, సాళువ....ను, ద్వేల స్పర్శ....త, త్రైలోక్య....తిఁ 1-42.

శా, కేళీ....యో, ప్రాలేయా....పో, వే లావణ్య....నన్, జోలల్.... మణుల్. 2-4. [అని చింతామణి పాఠము.]

3 శా. కాళీదత్త....దం, భోళిక్రూర....ముల్, గ్రాలఁ....ముల్, దోలుఁ ....గఁ. 2-29.

4 ఉ. వాళిన....మ్మహీ, పాలక....మ, ఙ్కాలభుజంగ....మ్మహ, కాళి కురోజ....కిఁ. 2-85.

5 శా. కాళీదైవత....రే, ఖాలాలిత్య....ధా, రాళస్వచ్ఛ....కా, కాలాగర్వ....నే. 2-136.

6 మత్త. ఓలవెట్టు....హూ ధూళిగప్పుచు....లఁ, వాలి రువ్వ....లో, గేలి దేలుచు....చుఁ. 2-160

7 ఉ. మాళవ....పం, శీలలఁగా....రే, ఖాలలితాంగ....భూ, పాలకు....కుఁ. 3-186.

---

5. తెలుగుభాషలో ఛందోరీతులు. పుట. 305.

6. అప్పకవీయ భావప్రకాశిక. పుట. 168.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉభయప్రాసము :—

1 క. కనిచేర ని, పనుపున....లా, వనిజాత....జా, ప్రణుత....చుక్.
2.97.

2 క. అని పలికి....కీ, ప్రణామ....ఖుల్, చనిరిట ... యు, ప్రణుత....చెక్.
3.65.

ప్రాసవైరము:- ర-అ.

ఉ. వీఱిడి....కా, తీరము....కం, తీరవము ...కిం, బోరఁగ....ముల్. 3.52.
[చింతామణి ప్రతిలో 'వీరిడి' అని కలదు[

ప్రాసయతి విశేషము :—

గీ. మ-రం రస పూర సంతత మండితంబు. 3.7.

యతి మైత్రిక్రమమున ప్రాసయతిని నిర్వహించియుండుట యిందలి వైలక్షణ్యము. అప్పకవి మతమున నిది అప్రశస్త ప్రాసము.

యతులు - ప్రాసయతులు [అలంకారికములు]

1 గీ. చంద్రధరుఁగొల్చు నారాజ చంద్రుఁడెపుడు. 1-73

2 సీ. పలుచని చెక్కు-లు పలకఁబాఱె. 1-86

3 గీ. పసర-మల్ల సురశాఖి, వానింటి మల్లె చెట్టు. 1-65

4 సీ. పద యుగంబున పైడి పాదు కలును. 2-94

5 గీ. రాజ కీరంబునకు పెట్టె రాజ వదన. 2-131

6 గీ. రత్నమే పారె నారాజ రత్న మెదుట. 2-133

7 సీ. ఈ-వల్లి బెల్లియై యీ వల్లి పూఁబోఁడి
లేమావి చిగురాకు లేమావి వేయింక
కురువింద మొలనూలు కురువింద లవెచూడు. 2-143

8 గీ. ఏల వాడుదు చూడుమా! యేల లీల. 2-143

9 గీ. నాలుకలు గ్రోయుపగిది వనాలి చలిత 2-145

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10 రగ. బాలచేత నీ ఫలములు రాలవు
తలిరుబోఁడి ! ఏ తలపున కన్నెర 2-149

11 గీ. నిలువుటీఁతలఁబో, దాని నీలవేణి. 2-157

12 సీ. రవల పావల ముద్దు రవము గులుక. 2-169

13 గీ. పలికెనేని - యంచలంచలవచ్చు రాయంచ కదుపు. 2-177

14 సీ. నవనవాకృతి నొప్పు నవలాలగమి టెంకి. 3-7

15 లయ. కల్లోలములు, భక్తజనలోలములు, పాపవన. 3-40

16 లయ.ఁ తత్తద్వాలిశ జన ప్రకర పాలతల పద్మజ. 3-40

17 క. లోకంబున ! నిఖిల రాజ లోకవతంసా ! 3-67

18 సీ. ముద్దాడ వేటికి ముద్దులాడి ! 3-106

19 సీ. కలువలు కన్నుల కలఁచి యెత్తె నొకర్తు. 3-110

20 సీ. కల్పనా కల్పనా కల్ప ! నీకు. 3-120

21 గీ. విడిదిగావించి, యవ్విభు విడియఁజేసి. 3-137

22 సీ. పోయి-లిమి యట మున్న కాంతిమతి కుమారికా. 3-145

23 సీ. కైదండ లిచ్చుచుం గ్రందు కొనఁగ. 3-171

24 సీ. విక్రమార్కునికంటె విక్రమోన్నతిగల. 3-191

25 గీ. అనుఁగుఁ గూఁతును నిప్పుడ యనుపమనిన. 3-193

26 గీ. నీరు దొలకంగఁ బలికె, నన్నీరజాక్షి. 3-193

పై యుదాహరణములనుబట్టి మల్లన దేశీయవృత్తములయందు దేశీయ సంప్రదాయమగు ప్రాసయతులను ప్రయోగించియుండుట స్పష్టమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వృత్తాదుల పట్టిక

వృత్తముల నామములు	ప్రథమ ఆశ్వాసము	ద్వితీయ ఆశ్వాసము	తృతీయ ఆశ్వాసము	మొత్తము
ఉత్పల	16	35	36	87
చంపక	6	8	13	27
శార్దూలము	13	13	10	36
మత్తేభము	6	10	17	33
మాలిని	1	—	1	2
లయగ్రాహి	—	1	1	2
మత్తకోకిల	—	1	1	2
సుగంధి	—	1	—	1
మహాస్రగ్ధర	—	1	1	2
దండకము	—	1	—	1
సీసము	13	22	32	67
కందము	25	57	77	159
గీతము	7	25	29	61
ఉత్సాహము	—	—	1	1
రగడ	—	1	—	1
వచనము	6	11	17	34
	93	187	236	516

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా షా వి భా గ ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధ్వనులు - ధ్వనిమార్పులు (PHONOLOGY)

మల్లన రాజశేఖర చరిత్రమునందలి వర్ణముల పట్టిక ఈక్రింద నీయబడినది.

హల్లులు (Consonants)

	ఓష్ఠ్యము (Labial)	దంత్యము (Dental)	దంతమూలీయము (Alveolar)	మూర్ధన్యము (Retroflex)	తాలవ్యము (Palata!)	కంఠ్యము (Velar)
స్పర్శము (Stop)	ప ఫ బ భ	త థ ద ధ		ట ఠ డ ఢ	చ ఛ జ ఝ	క ఖ గ ఘ
ఊష్మము (Fricative)		స		ష	శ	హ
అనునాసికము (Nasal)	మ	న		ణ		
పార్శ్వికము (Latcral)			ల	ళ		
తాడితము (Flap)			ర			
కంపితము (Trill)			ఱ			
అంతస్థము (Semi-Vowel)	వ				య	

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చులు (Vowels)

	పూర్వ (Front)	పర (Non-Front)
సంవృతము (Close)	ఇ	ఉ
అర్ధ సంవృతము (Half Close)	ఎ	ఒ
అర్ధ వివృతము (Half Open)	—	—
వివృతము (Open)		అ

"Forwarded free of Cost and with the Complements of the Department of Education Government of India New Delhi".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్ని అచ్చులకు దీర్ఘమున్నది. దీర్ఘము అర్థభేదన సమర్థకమైనది. కావున దీర్ఘము ప్రత్యేకవర్ణము.

మహాప్రాణములైన ఖ, ఛ, ఠ, థ, ఫ అను శ్వాసములు, ఘ, ఝ, ఢ, ధ, భ అను నాదములు, ఊష్మములైన ష, శ, హ లు సంస్కృతమునుండి తత్సమరూపములతో కూడి తెలుగున ప్రవేశించినవి.

అచ్చులలో ఋ, ౠ, ఌ వర్ణములు సంస్కృతమునుండి వచ్చినవి. రాజశేఖర చరిత్రలో ఋ వర్ణముతోడి పదములేగాని ౠ, ఌ వర్ణములతోడి పదములు కానరావు.

అ ఇ, అ ఉ ల సమాహారరూపములే ఐ, ఔ లు.

ఆయా వర్గాక్షరములకు ముందలి వర్గాను నాసికములకు బదులుగ వ్రాతలో పూర్ణానుస్వారము వ్రాయుట తెనుగున పరిపాటి. ఈ లేఖనపద్ధతియే తత్సమరూపములందును వాడబడుచున్నది. ఇతరములైనచోట్ల సహితము అనుస్వారము తత్సమములతో వ్రాయబడుచున్నను దానివిలువ సంస్కృతమునందువలెనే యుండును.

విసర్గ, హకారమునకు సవర్ణముగా పరిగణింపవచ్చును. విసర్గ సర్వసాధారణముగ పదమధ్యమునందును, సమాసములందుమాత్రమే ప్రయుక్తము. దీనికి జిహ్వామూలీయముగను, [ప్రాతఃకాలము] ఉపధ్మానీయముగను [అంతఃపురము] మాత్రమే ప్రయోగము కలదు.

వర్ణోచ్చారణ విశేషములు:—

క్ష:-దీనికి యతి మైత్రివర్ణములు, కవర్గము, ఊష్మములు, చవర్గము.

నన్నయ 'క' వర్గమునకుమాత్రమే యతి కుదిర్చెను. నన్నెచోడుడు కవర్గమునకు, ఊష్మమునకును యతి మైత్రి గావించెను. రాజశేఖర చరిత్రలో చ వర్గమునకును యతి మైత్రి కలదు.

ఇది కొంతవఱకు క్షకారోచ్చారణములోనున్న భేదమును సూచించుచున్నది.

రాజశేఖర చరిత్రలో 'క్ష' కారముతోడి యతిమైత్రివర్ణములు. క [6 మార్లు] చ [5 మార్లు] స [4 మార్లు] కలవు.

శా. వీ-క్షా దాక్షిణ్యానివాసభూమియన లోకఖ్యాతిమించె న్మహిన్. 1-25

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ. క్రియా-జనకంబైన ఫలంబు మాళినిడి వక్షః పీఠిపై దార్చి. 1-79

సీ. సకల క్షమాధృతి క్షమ సత్త్వసంపత్తి 3-27

వర్ణవినిమయము [Phonemic Variation]

ఒకేపదమునం దొక వర్ణమునకు మారుగ వేరొకవర్ణము వచ్చును. రాజశేఖర చరిత్రయందీ క్రిందిపదములలో వర్ణవినిమయము కలదు.

గ/వ	చిగురు	3-146	చివురు	3-107
	తీగ	1-67	తీవ	2-146
ర/ద	రక్కు	3-49	దక్కు	3-88
య/వ	కోయిల	3-111	కోవిల	3-80

ద్విరుక్తము/అద్విరుక్తము [Gemination/Non Gamination]

అక్కట	2-172	అకటా	2-23
అచ్చటన్	3-103	అచటన్	2-60
అప్పుడు	3-219	అపుడు	3-157
ఒక్క	2-28	ఒక	1-84
మున్ను	2-44	మును	3-16

దీర్ఘాచ్చు + అద్విరుక్తము/హ్రస్వాచ్చు + ద్విరుక్తము.

ఏది	3-27	ఎద్ది	2- 3
పూవు	3-146	పువ్వు	1-38

ధ్వని మార్పులలో నీ క్రింది విశేషములను పేర్కొనవచ్చును.

1. నామాంతమున 'ఇయ'కు మారుగ 'ఎత్వము' వచ్చును. [బాల. అచ్చిక 23]

ఇయ	కన్నియ	3-7'	కన్నె	3-176
	తేనియ	3-111	తేనె	3-111
	మల్లియ	3-110	మల్లె	1-65

ఇయాంతములుగనే యున్నరూపములు కొన్ని గలవు. అందియ 2-5' ఉంచియ 3-202, గద్దియ 1-3, గుండియ 3-214, దండియ 3-14?, నూనియ 3-159, వీణియ 3-106.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పదాది హల్ వర్ణలోపము [Loss of initial Consonant]

చిగురు	2_107	ఇగురు	2_149
వేయు	3_93	ఏయు	2_9

3. లోపదీర్ఘత [Loss of medial syllable and lengthening of previous vowel)

నీలాలు	[నీలములు]	3_106
పట్టాన	[పట్టమున]	3_211
మోము	[మొగము]	2_179

పూర్వస్వరము దీర్ఘము కాని రూపము.

మీసలు 2_8 [మీసములు_మీసాలు]

4. పద మధ్యవర్ణలోపము [Loss of medial syllable]

ఏటికి	2_149	ఏమిటికి	3_150
కాన	1_62	కావున	1_62

5, అచ్చుల పరస్పరాకర్షణ [Vowel harmony]

తొడుగు	3_171	తొడిగి	3_171
మగుడు	3_217	మగిడి	3_217

6. విప్రకర్షము [Anaptyxis]

కొన్నియెడల ఛందస్సునకై విప్రకర్ష జరుగుట కలదు.

చందురు	1_62	చంద్రు	2_112
పెండిలి	3_171	పెండ్లి	3_204

7. పద మధ్యాజ్లోపము [Syncope]

పదమధ్యమునందలి న, ల, డ, రలపైని 'ఉ, ఇ' లు లోపించుచున్నవి. [బాల. ప్రకీర్ణ. 17]

ఉ.	కనుగొను	1_78	కన్గొను	3_162
	కొలుచు	3_29	కొల్చు	1_73
ఇ.	పలికి	2_22	పల్కి	1_2
	కూరిమి	2_95	కూర్మి	3_202

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. వర్ణవ్యత్యయము [Metathesis]

క్రిందిపదముల జంటకు వర్ణవ్యత్యయరూపము వైకల్పికము.

అనుధాతువు :

అన	2-43	నా	2-4
అనగ	3-8	నాగ	2-112
అలవు	2-143	లావు	2-82

9. వర్ణసమీకరణము [Assimilation]

వ్రేళ్ళు	3-171	(వ్రేళులు)
నీళ్ళు	1-65	(నీళులు)
పిడికిళ్ళు	1-57	(పిడికిలిలు)
పుప్పొళ్ళు	3-107	(పుప్పొడులు)
మొగుళ్ళు	1- 57	(మొగులులు)
వాకిళ్ళు	3-156	(వాకిలులు)

సంధి (SANDHI)

రెండు పదములను కలిపి యుచ్చరించునపుడు పూర్వపదాంత్యవర్ణము పరపదాదివర్ణము కలియుట సంధి. ఇందు పూర్వపదాంత్యవర్ణము పరపదాది వర్ణము ప్రధానములైనవి.

పదాదిని అన్ని అచ్చులు, ఙ, ళ తప్ప అన్ని హల్లులు రావచ్చును. పదాది ఋ వర్ణము ర తుల్యము. (బాల. ప్రకీర్ణ 1)

పదాంత్యవర్ణములుగ 'ఋ' తప్ప అన్ని అచ్చులు రావచ్చును. (ఋకారాంతంబున కత్వంబును త్రివద్భావంబునగు బాల. తత్సమ. 52) ద్రుతనకారమును, క్వాచిత్కముగ 'ర', 'ల' లు కూడ రావచ్చును.

సంధివిధానమును నీ క్రిందివిధముగ విభజింపవచ్చును.

అచ్చు + అచ్చు
అచ్చు + హల్లు
హల్లు + అచ్చు
హల్లు + హల్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చు + అచ్చు

ప్రాతిపదిక, ప్రత్యయము కలిసి పదనిర్మాణము జరుగునపుడు పూర్వ పదాంత్యాచ్చు లోపించుచున్నది. (బాల. సంధి. 11)

నిర్జి + ఇంచు 1_13

పుట్టు + ఎడు = పుట్టెడు 1_50

సంధి రెండు పదములమధ్య జరుగునపుడు పూర్వ పదాంత్యాచ్చు లోపించుటయో లేక 'య' కారమాగమముగా వచ్చుటయో జరుగును.

I పదాంత్య 'ఉ' కారము.

పూర్వపదాంత్యా 'ఉ'కారము పరాచ్చుతో కలియునపుడు లోపము నిత్యము.

ఒండు + ఒండు = ఒండొండు 3_175

పండు + ఇడి = పండిడి 2_35

పెంపు + అంది = పెంపంది 2_10

II పదాంత్య 'ఇ' కారము :

1. ఉత్తమ, మధ్యమ, ప్రథమ పురుషలలోని భూతకాలిక సమాపక క్రియల లోని అంత్య 'ఇ'కారము నియతముగ లోపించును.

ఉదా :

ఉ. పు. ఏక.	మెచ్చితి నీఫలము	1_ 81
ప్ర. పు. బహు.	చదివించిరాత్మ	3_181
	పాడిరప్పుడు	3_167
	మ్రొక్కించిరపుడు	3_225

2. మధ్యమ పురుష భూతకాలిక సమాపకక్రియలలోని సర్వనామ ద్యోతక ప్రత్యయము 'వి' లోపించినను తత్పూర్వ 'ఇ'కారము సంధిలో లోపించును.

మెచ్చితి + అవి = మెచ్చితివి 2_149

3. అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి అను సర్వనామములయందు, ఏమి, మఱి మున్నగు నవ్యయములందు మరియు షష్ఠికిఁలోని ఇకారము వైకల్పికముగ లోపించును. (బాల. సంధి. 5)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లిన రాజశేఖర చరిత్రమున క్రింది ప్రయోగములు మాత్రమే కలవు.

అది - అదియేల 1-84.

అవి - అవియేల 1-84.

ఇది - ఇదియేమి 3-114.

ఏది - ఏదేని 1-4.

ఏమి - ఏమని 3-74.

మఱి - మఱియేమి 1-51

కి - చేతికినిచ్చి 1-81, చేతికిచ్చినారు 3-205.

4. తత్సమ నామములయందు లోపించుట లేదు.

కాంతిమతి యా రాచిల్క. 3-130

5. కొన్ని తెలుగుపదములందు లోపించుచున్నది.

చేమంతీవల 2-149, పైడందెలు 1-63.

6. కొన్నియెడల క్త్వార్థక ఇత్తునకు సంధి జరుగుట కలదు.

ఎఱిగెఱిగి 2-23.

7. ప్రథమ పురుష సర్వనామ ప్రథమేతర విభక్త్యంగ 'ఇ' కారము నియతముగ లోపించుచున్నది.

వానింటి 1-65. వానిల్లాలై 2-90.

8. శబ్ద పల్లవ క్రియల 'ఇ'కారము లోపించుట కలదు.

తొంకాడు 3-233. (తొలికి + ఆడు. శ. ర)

9. పదాంత్య దీర్ఘ 'ఈ' కారము లోపింపదు.

నీ యెమ్ములు 3-149.

III పదాంత్య అకారము:

1. తత్సమ, దేశ్యములందలి 'అ'కారము లోపించుట లేదు.

శివయని 2-22. ఒక యచ్చెరువు 1-80.

2. ఏవార్థక 'అ'కారము లోపించుట లేదు.

అట్టిద యెంత 3-4.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. పదాంత్య దీర్ఘ 'ఆ'కారము లోపింపదు.
నాయది 3-44. మాయమ్మ 2-95.

4. విశేషణ ద్యోతక లేక షష్ఠ్యర్థక 'అ'కార లోపము వైకల్పికము.
చేసినట్టి 3-150, పుట్టినిల్లు 3-209.
మేనల్లుని 3-22. చొచ్చిన యిల్లు 3-209.
మించిన యట్టి 3-201. ఉన్నయది 3-115.

5. వ్యతిరేకా సమాపక క్రియలోని 'అ'కార లోపము వైకల్పికము.
కూర్పకయ్యో 3-150. చేయక యుండుట 1-8.

6. శబ్ద పల్లవ క్రియానిర్మాణమునందు 'అ'కారలోపము కలదు.
ఓలాడు 3-219. ఓలార్చు 1-74. పోకార్చు 2-112.

సామాన్యముగా తెలుగులో మొదటి పదాంతాచ్చు లోపించును. కాని కొన్ని సందర్భములలో పరపదాద్యచ్చు లోపించుట కనబడును. (బాల. సంధి. 45)

ఉదా:

మంచి + అది = మంచిది 2-55.

అచ్చు + హల్లు :

I నిర్దేశార్థక ఆ, ఈ, ప్రశ్నార్థక ఏ అను అచ్చుల యనంతరము ర, శ, ష, స, హ అను హల్లులుతప్ప తదితరములు పరమైనపుడు దీర్ఘము హ్రస్వమై, పరహల్లు ద్విత్వమగును. (బాల. సమాస. 14.)

అక్కోన 2-28. అన్నగరి 1-51.
ఇత్తెఱంగున 2-10. ఇవ్విధంబున 1-77.
ఎవ్వారు 1-54. ఎవ్వారి 2-205.
యడాగమముకూడ ద్విత్వమగుట కలదు.
అయ్యంగన 1-87.
సంఖ్యావాచక విశేషణములలోకూడ నిట్టి నిర్మాణము కలదు.
ముజ్జగంబులు 2-57. ముప్పూటన్ 1-74.

II ప్రథమమీది పరుషములు సరళములుగ మార్పునొందును. దీనివే గ, స, డ, ద, వాదేశసంధి యందురు. ఈ సంధివిధానము వికల్పము. (బాల. సంధి. 13)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రవి గ్రుంకఁ 3-110 పూజల్ సేయుదు 1-74

సుగుణాంబుధి దిమ్మయ 2-3 గురుకుచ వోవగ 3-113.

వికల్పమగుటచే ఆదేశములు రానిరూపములును కలవు.

బలము చొచ్చు 2-78. చెక్కులు పలకబాఱె 1-86.

1. కొన్ని యవ్యయములందును కలదు.

అందు వుట్టి అందు పర్వ

2. శబ్ద పల్లవములందు కలదు.

తల గ్రుచ్చి 3-215, సమకూర్చు 2-92, లెక్కసేయరు 3-15.

చనుదెంచు 2-48, ఏతెంచు 3-142

చిన్నవోవగఁ 2-147. కొనిపోవు 2-28.

3. కొన్ని క్రియలమీద జరుగును.

కాదు సువ్వె 2-21.

4. సంఖ్యాపూర్వక విశేషణములందును కలదు.

నలుగడలు 3-153.

5. ద్వంద్వసమాసములయం దిది నిత్యము.

తల్లి దండ్రులు 1-62.

శబ్ద పల్లవ ధాతువులందు 'ఉ'కారలోపము భయంపడు, విజయం చేయు మొదలగునవి ప్రత్యేకపదముగా నున్నపుడు భయము, విజయము అని యుండును.

హల్లు + అచ్చు :

తెలుగుభాషలో పదాంతమున వచ్చు హల్లు 'న' కారమే యెక్కువ అని చెప్పవచ్చును. దీనినే మన వ్యాకరణజ్ఞులు ద్రుత నకారమందురు. సామాన్యముగ పదాంతమున నుండు ద్రుత నకారము పరపదాద్యచ్చుతో కలియును.

పోవఁ + అదిలించి = పోవ నదలించి 2-32.

'ఇంకఁ' శబ్దమున 'న'కారలోపము వైకల్పికము. (బాల. సంధి. 9)

ఇంకిట 2-36, ఇంకేల 3-134, ఇంకనో విశుద్ధ చరిత్రా 3-196.

చారిత్రకదృష్టితో చూచినపుడు 'మ'కారమే ప్రత్యయమని తెలియును. (వ్యా. సం. స. పుట. 1339)

ద్రుత ద్విత్వ - పయోగములును కలవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పురి న్నెచట.[1]

హల్లు + హల్లు:

ద్రుత నకారమే ఎక్కువగా పదాంతమున నుండును. ద్రుతముమీది పరుష ములైన క, చ, ట, త, ప లు సరళములైన గ, జ, డ, ద, బ లుగా మారును. వైయాకరణులు దీనిని సరళాదేశమనిరి. అప్పుడు అనునాసికధ్వని యుండవచ్చును. కొండొకచో లోపింపవచ్చును. ఉన్నపుడు ఆయా వర్గాను నాసికముగా నుచ్చరింప బడును. లేనపుడు వ్రాతలో అరసున్న వాడుదురు.

నాపైఁ గావింపుము 1-14, గణంబులను గడలుకొన 2-73.
కొట్టుఁ జెవులు 2-75, మనుజులం జుట్టుముట్టి 2-73.
పోరుఁ దలుపు 2-8. ఒసంగినం బ్రీతి చేతస్కుండవై 1-15.
వగఁ దిరుగుట 3-63. పెలఁచందల పడి 2-73.

ఆగమములు (Augments)

1 నగాగమము :

ఉదంత తద్ధర్మార్థక విశేషణము న కచ్చు పరమగునపుడు.

[బాల. సంధి. 33.]

ఉదా.

ఏలు నరుణపురము 3-6.

విశేషణాత్మక సమాసములయందు పూర్వపదము 'ఉ' వర్ణాంతమై పరుష ములు పరము లగునపుడు.

వాలుఁగంటి 2-178. పోటుఁ గూతలు 3-80.
పువ్వుఁ జప్పరము 2-124. పలుకుఁ దేనియ 3-20.
పువ్వుఁ బాన్పులు 3-73.

గుణవాచకములకు 'తనము' పరమగునపుడు. [బాల. సంధి. 35]

చక్కఁదనము 1-66, దొడ్డఁదనము 1-86.

ఉదంత అమ హద్వాచకములకు అందు పరమగునపుడు

(బాల. తత్సమ. 29)

1. చూ. అనుబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురమునందు 2-28.

ఉదంత నామవాచకములకు షష్ఠి 'కున్' పరమగునపుడు.

[బాల. తత్సమ. 28]

మహాత్మునకున్. 3-11.

ద్వితీయ 'న్', తృతీయ తోడన్, పంచమికంటె పరమగునపుడు వైకల్పికముగ ఎచ్చును. [బాల. తత్సమ. 23]

మగవిన్ 2-110, చంద్రునితోడ 2-87, రామునికంటె 2-11.

II 'టు' గాగమము :

ఉకారాంత కర్మధారయ సమాసములకు అచ్చు పరమగునపుడు టుగాగమమగును. [బాల. సంధి. 28]

చిగురుటాకులు 3-43. నిలుపుటీఁతలు 2-157. వేల్పుటావు 3-7.

టుగాగమము రాని రూపములును కొన్నియెడల గలవు. [బాల. సంధి. 29]

చిగురాకు 3-75, 3-111, పేరోలగము 1-12, అలరులమ్ములు 1-49.

III 'రు'గాగమము :

కర్మధారయ సమాసములందు 'ఆలు' శబ్దము పరమగునపుడు 'ర్' అగమమగును. [బాల. సంధి. 30]

సేవకురాలు 3-3, జవరాలు 3-226.

ఆదేశములు (Replacives)

I 'డు' వర్ణాంత పదములకు కర్మధారయ సమాస సంధిలో అచ్చు పరమగునపుడు 'ట్' ఆదేశమగును.

నట్టింటి 3-104, నిట్టూర్పులు 3-146.

II కర్మధారయ సమాసములో 'ము' వర్ణాంతములకు పుంపులాదేశము లగుచున్నవి.

కవ్వంపుమల 2-231, కప్పురపుం దిన్నె 2-124,
కవ్వంపుఁ గొండ 2-28, కీరంపుఁ గొదమ 2-177
గారాపుఁ బట్టి 3-202. నిద్దపు రత్నభిత్తి 2-2,
ముత్తెపుఁ గోవ 2-175.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుంపులతోపాటు నుగాగమము గల రూపములు గలవు.

సన్నపుఁ బయ్యెద 3-78. హేరాళంపుఁ బూగుత్తులన్ 1-74.

షష్ఠీ సమాసములందు పుంప్వాదేశము రాజశేఖర చరిత్రలో వచ్చుటలేదు. నన్నయాది ప్రాచీన కవులలోను లేదు. తర్వాతి కొందరి కవులలో షష్ఠియందును పుంప్వాదేశము కలదు.

ఆమ్రేడితము (Iteratives)

ఆమ్రేడితమున విభక్తి లోపంబగు.

అప్పటప్పటికిన్ 2-20, మాటిమాటికి 2-109, వారివారికిన్ 2-160.

నాడు న కామ్రేడితము పరమైనపు డంతిమాక్షర లోపము కలిగిన రూపము, కలుగని రూపము రెలడును ప్రయుక్తములై యున్నవి.

నానాటిన్ 2-12, నాడు నాటికి 1-86.

పొదఁడు శబ్దమున కంతిమాక్షర లోపము కలుగని రూపము మాత్రమే యున్నది.

పొదఁడు పొదండు 3-59.

కొమ్మ, (కొనుము) శబ్దమునకు ఆమ్రేడితమునందు కొమ్మ+కొమ్మ = కోకొమ్మ. 1-37 అని ప్రయోగము కలదు. [ప్రౌఢ. సంధి. 2-3]

ఇవిగాక, చెల్లాచెదరు 2-61 [చెదరు + చెదరు]

మిఱుమిట్లు 3-78 [మిట్లు + మిట్లు]

తుత్తునియలు 2-25 [తునియలు + తునియలు]

తుత్తుమురు 2-39 [తుమురు+తుమురు] మున్నగు ప్రయోగములు కలవు.

ప్రాచీన రూపములు (Older Forms)

సమాసముల కొన్నింటియందు ప్రాచీన భాషారూపములు కలవు. ప్రత్యేక పదములుగా ప్రయుక్తములైనపుడు వీనిరూపము భేదించును.

తెంపఱలు 2-14 [తెంపు] క్రొమ్మించులు 3-78 [క్రొత్త]

క్రొవ్విరులు 2-118 [క్రొత్త] నెమ్మవమున 3-58 [నెఱ]

9

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామములు (Nouns)

తెలుగున నామవాచకములు రెండువిధములు. దేశ్యములు. అన్యదేశ్యములు. సామాన్యముగ దేశ్యములు ప్రత్యేకార్థ ద్యోతక ప్రత్యయములను కల్గియుండవు. కొన్ని నామములు మాత్రము లింగ వచన ప్రత్యయములను కలిగియుండును.

పుం. ఏక. -ండు, -(డు; స్త్రీ ఏక. -అలు; న. ఏక. -ంబు, -మ్ము, -ము.

పుంలింగ, నపుంసకలింగ ప్రత్యయములు తత్సమములకు చేరుచుండును. కాని పుంలింగమున 'ఇ' కారాంత ప్రాతిపదికకును, నపుంసకలింగమున 'ఇ'కారాంత 'ఉ'కారాంత ప్రాతిపదికలకును నే ప్రత్యయములు చేరవు. 'ఇ'కారాంత ప్రాతిపదికలకు మూడు లింగములందును ఏ ప్రత్యయములు చేరవు.

దేశీయనామవాచకములను రెండు విధములుగ విభజింపవచ్చును. ప్రాథమిక నామములు (Primary nouns) ద్వితీయ నామములు (Secondary nouns) ప్రాథమిక నామములు అవ్యుత్పన్నములు. వీనికి ధాతు ప్రత్యయ విభాగము చేయ జాలము. ద్వితీయ నామములు క్రియాధాతువులనుండియు నామములనుండియు నిష్పన్నము లైనవి.

ప్రాథమిక నామములు :

లింగ వచన ప్రత్యయములు చేరనివి.

పుం. తండ్రి 2-19. మామ 3-182

స్త్రీ. తల్లి 3-187, అత్త 2-34

న. చిలుక 2-31 చెట్టు 1-65

లింగ వచన ప్రత్యయములు చేరినవి.

పుం. బల్లిదుడు 2-44 అల్లుండు 3-190

స్త్రీ. కోడలు 3-228

న. అడపంబు 3-202.

ద్వితీయ నామములు :

క్రియాధాతువులకు కొన్ని కృత్ ప్రత్యయములు చేరి ఈ నామవాచకము లేర్పడును. వీనినే కృదంతరూపము లందురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

I కృదంతములు :

1. కొన్ని క్రియాధాతువు లెట్టి ప్రత్యయము లేకయే నామములుగా ప్రయోగింపబడును.

ఒప్పు 1-8, కట్టు 3-134. చల్లు 2-155. మెచ్చు 1-9.

3. -అ, కా-య (కాయు 3-187), వీ-క (వీగు 3-9)

3. -అమి, చేయ-మి (చేయు- 1-61] నేర-మి- 2-21, (నేరుచు 3-98).

4. -అము. తల్లడ-ము 2-36 (తల్లడిల్లు 2-51)

5. -అవు, తగ-వు 3-48 (తగు) తెర-వు

6, -ఇ, చేయి 3-228 (చేయు)

7. -ఇక, చూడ్కి 1-50 (చూచు)

8. -ఇమి/మి, -కలిమి 3-10 (కలుఁగు), కూరిమి 2-95, కూర్మి 2-172 (కూర్చు), లేమి 1-59 (కలుగు)

9. -క, ఈ ప్రత్యయము ధాత్వంతమునగల -గు, -చు, -ంచు లకాదేశ మగును.

అలు -క (అలుగు), కలఁక 2-165 (కలుఁగు),

నడ -క (నడచు), రా-క 3-145 (వచ్చు),

పో -క 2-83 (పోవు), ఉమ్మలిక 3-101 (ఉమ్మలించు),

10. -టు, ఆ-ట 3-106 (ఆడు).

11. -టు, ధాతు స్వరము దీర్ఘ మగును. చేటు (చెడు)

12. -త, ఈఁత 2,157 (ఈఁదు). చేఁత 2-148 (చేయు) పూఁత 2-163 (పూయు)

13. -పు, చూ. పు 2-147 (చూచు), తలఁపు 1-78 (తలఁచు), తీర్పు 2-38 (తీర్చు), నేర్పు 3-76 (నేర్చు), పను-పు 2-40 (పంచు) పిలుపు 1-89 (పిలుచు), పెంపు 3-126 (పెంచు), వలపు 2-11 (వలచు).

14. -వు, కొలు-వు 2-12 (కొలుచు), చెయు-వు 3-56 (చేయు), పూ-వు 3-146 (పూయు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

II తద్ధితములు :

నామమునకు ప్రత్యయములు చేరుటచే వేరొక నామవాచకరూపము లేర్పడుట కలదు. వీనినే తద్ధితములందురు. ఈ తద్ధితప్రత్యయములు సామాన్యముగ త్వార్థ, స్వార్థ, మతుబర్థ, మానార్థ, దఘ్నార్థాదులను వ్యక్తము చేయును.

1.—అరి, మిటారి 1-48, సోమరి 1-76, కల్లరి 2-149.

2.—అికము, రాచఱికము 2-16.

3.—ఇమి, మగంటిమి 2-55.

4.—ఇలి 1-లి, పెండిలి 3-171, పెండ్లి 3-201.

5.—ఎడు, పుట్టెడు 1-50.

6.—కత్తె, చెలికత్తెలు 2-147.

7.—కాడు, అంకఁగాడు 1-45, ఎక్కుడుఁగాడు 1-5.

8.—తనము, నాలితనము 2-143, గయ్యాళితనము 3-47, చక్కఁదనము 1-66, దంటఁ దనంబుల్ 3-45, దొడ్డఁదనము 1-86, నిఱుపేదఁదనము 3-69, నెఱఁదనంబున 3-142, నెఱవాదిఁదనము 2-139.

9.—న, ఒయ్యన 3-82.

తత్సమములు

అజంత ధాతువులు :

పుంలింగము (మహత్తు) ప్ర. ఏక, సం. పుం. అకారాంత ప్రాతిపదికకు పుంలింగ (మహత్తు) ప్రత్యయమగు-డు చేరును. ప్రాతిపదికలోని చివరి 'అ' స్వరసామ్యముచే 'ఉ' గ మారును.

నాయకుఁడు 1-2, నృపాలుఁడు 3-145.

ఉత్వము రాని రూపములును కలవు. దుర్గని 2-89 (దుర్గుడు అనుదాని ద్వితీయ రూపము.)

అప్రాణి వాచకములు కొన్నియెడల నీ ప్రత్యయములలో చేరి మహద్వాచకములుగ ప్రయుక్తము లగును. మేఘుండు 1-28.

కొన్ని 'అ' కారాంత ప్రాతిపదికలు, ప్రాతిపదికల రూపమున నుండును. ఉదా: దూత, అసుర/అసురుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—ఇ, ఇకారాంత ప్రాతిపదికలు లింగ ప్రత్యయముల గ్రహింపదు. కవి 1-8, హరి 3-28.

—ఉ, ఉకారాంత ప్రాతిపదికలకు 'వు' చేరును.

విష్ణువు 3-27, కొన్నియెడల 'ండు' చేరుటయు కలదు. విష్ణుండు.

—ఋ, దీర్ఘాంతమైన 'ఋ' వర్ణధాతువు హ్రస్వమై గ్రహింపబడును. ధాత, విధాత.

స్త్రీలింగము (మహతీ) ప్ర. ఏక.

—ఆ. ఆకారాంతము స్త్రీలింగ ద్యోతకములు. దీర్ఘము హ్రస్వమగును.

ఉదా: కన్యక 3-99.

—ఈ. ఏకాచ్కములు కాని 'ఈ' కారాంతధాతువులయందలి దీర్ఘము హ్రస్వమగును. సతి 3-200.

ఏకాచ్కకములకు హ్రస్వము కలుగుటలేదు.

ఉదా: స్త్రీ, శ్రీ.

—ౠ, దీర్ఘ 'ౠ' కారము హ్రస్వ అకారమగును. మాత.

నపుంసకలింగము (అ మహత్తు) ప్ర. ఏక.

జ్ఞానరహితములు, అప్రాణివాచకములు (అమహత్తు) అయిన సంస్కృత అజంత ధాతువులకు లింగభేదమును పాటింపక యీ క్రింది మార్పులు తెనుగున జరుగును. పుం-అకారాంత ప్రాతిపదికకు -ంబు, -మ్ము, -ము, లు చేరును. గణంబు, విధమ్ము, వృక్షము.

—ఇ, ఇకారాంతములు మార్పులేక గ్రహింపబడును. వారిధి 2-48.

—ఉ, ఉకారాంతములకు 'వు' చేరును. తరువు. 'వు' చేరని రూపములు కలవు. నిడుద బాహు 2-8.

బహువచన ప్రత్యయములు చేరునపుడు పదాంత్యవర్ణము లోపించుచున్నది. బాహులు 1-59 (బాహువులు), కర్మలు 2-169 (కర్మవులు), బంధులు 2-164 (బంధువులు).

—ఓ, ఓకారాంతములకును 'వు' వర్ణము చేరును. ఉదా: గో-వు.

—ఆ, ధాత్వంత దీర్ఘము హ్రస్వమగును. ఉదా: దిశ, విద్య.

—ఈ, ధాత్వంత దీర్ఘము హ్రస్వమగును. ఉదా: నది 3-32 .

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—ఉ, ఊకారాంత ధాతువులకు 'వు' చేరును.
ధేనువు 2-107, సంస్కృత భూ ధాతువు ప్రథమైక వచనరూపము భువి 'గ' తెనుగున గ్రహింపబడును.

నపుం. అరవిందము, జలము, వనము, విశ్వము అనునవి సంస్కృత మకారాంత నపుంసక లింగప్రథమైక వచనరూపములనుండి తెనుగున గ్రహింపబడినవి. అరవిందమ్, జలమ్, వనమ్, విశ్వమ్ తెనుగున నివి ఉకారముతో-మ్ము, -౦బు ప్రత్యయముల గ్రహించుచున్నది. జలము, జలమ్ము, జల౦బు. చరిత్రశబ్దమున చివరి హల్లు లోపించి 'చరిత' రూపముగ మారును 3-227.

—ఇ. ఇకారాంతము మార్పులేక గ్రహింపబడును. వారి 2-160,

—ఉ. ఉకారాంతములకు 'వు' చేరును, మధువు.

హలంత ధాతువులు :

పుంలింగ ప్రాతిపదిక (మహత్తు) ప్ర. ఏక.

—న్, దీర్ఘాంతము హ్రస్వమై లింగప్రత్యయము చేరును. ఆత్ముడు, సఖుడు కొన్నింటిలో దీర్ఘము హ్రస్వమగును. కాని లింగప్రత్యయము చేరదు. బ్రహ్మ తపస్వి కొన్నింటిలో దీర్ఘము హ్రస్వమై 'ఉ' చేరును. రాజు 2-132.

—స్, దీర్ఘాంతము హ్రస్వమగును. వేధ.
ద్వి. ఏక.

—జ్. ప్రాతిపదికలోని చివరి హల్లు లోపించి లింగప్రత్యయము చేరును. ఋత్విజులు.

—త్, ప్రాతిపదికలోని చివరి హల్లు లోపించి లింగప్రత్యయము చేరును. హిమవంతుడు.

నపుంసకలింగ ప్రాతిపదిక [అమహత్తు] ప్ర. ఏక.

జ్ఞాన రహితములైన హలంతధాతువులు లింగభేదము పాటింపక తెనుగున నీ క్రింది మార్పులకు లోనగును.

—చ్, చివరి హల్లు ద్విత్వమై 'ఉ' వర్ణము చేరును. వాక్కు.

—త్, చివరి 'త్' లోపించి లింగప్రత్యయము చేరును. జగము తరువాతి కాలమున జగత్తు అయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—న్, దీర్ఘాంతము హ్రస్వమగును. మహిమ కొన్నింటికి హ్రస్వముతోపాటు లింగ ప్రత్యయము చేరును. ప్రేమము, తరువాతి కాలమున ప్రేమ.

—స్, చివరి హల్లు లోపించి లింగ ప్రత్యయములు చేరును. తపము, మనము చివరి హల్లు ద్విత్వమై 'ఉ' చేరి తపస్సు, మనస్సు అను రూపములును కలవు.

—శ్, చివరి వర్ణము ద్విత్వ మగును. దిక్కు.
ద్వి. ఏక.

—ద్, 'ఉ' వర్ణము చేరును. ముదము ద్వి. ఏకరూపమున -మ్ లోపము సంపదం

—వ్, 'ఉ' వర్ణము చేరును. దినము.

సమాసములు (COMPOUNDS)

తెలుగునందలి సమాసములు రెండు విధములు. సంస్కృతములోని సమాసముల నున్నది యున్నట్లుగా గ్రహించుట - సాంస్కృతిక సమాసములు. తెలుగు పదములతో కలిసి యేర్పడుట, సాధ్య సమాసములు; సాధ్య సమాసములను మూడు విధములుగ వింగడింపవచ్చును. ఆచ్ఛికము, తత్సమము, మిశ్రము.

ఎట్టి సంస్కృత సమాసమునైనను చివర యవసరమైన కొన్ని చిరు మార్పులు గావించి గ్రహింపవచ్చును.

ఉదా: "నిలింప కామినీబృంద లతాంతకాంత కబరీభర సౌరభ సార సమ్మిళ న్మందర కందరా నవిధ మంధర బంధుర గంధవాహ-ముల్ 2-45- రమాంభోజాననాయ కోత్కట నిధ్యాన సుధాధునీలహరి మగ్న స్వచ్ఛ విర్ణిద్ర హృ త్తటిన్. 3-55.

సాధ్య సమాసములను ఆచ్ఛిక, తత్సమ, మిశ్రభేదముల నాధారముగ గొని యీ క్రిందివిధముగ విభజింపవచ్చును.

I ఆచ్ఛిక సమాసము:

దేశ్యము - దేశ్యము. ఉదా: చలి - గాలి 2-150, తెలిగన్ను 2-93, తొంటి - మేనులు 1-66, పుట్టు - వెండ్రుకలు 1-63, మును - మావులు 1-61, వెట్టి - పట్టి 3-48, దేశ్యము - తద్భవము. ఉదా: నలువ - రాణి 3-92, పసిడి - తామర 1-51, వసిడి - వీణియ 3-106, బొండు - మల్లియలు 3-110. ముద్దు - మోము 2-87.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తద్భవము - దేశ్యము. ఉదా: అంచ - చాలు 2-152, తామర - చూలి 3-39, పుడమి - ఱేడు 2-49, మల్లె - చెట్టు 1-65, రక్కెస-మాట 3-49.

తద్భవము - తద్భవము. ఉదా: రాచ - కొమరుండు 3-143, రా - యంచ 3-162.

II తత్సమ సమాసము :

తత్సమము - తత్సమము. ఉదా: స్ఫటికంపుఁ - గుండలములు 2-94, మానంపు - రవి 2-110.

III మిశ్ర సమాసము :

తత్సమము - దేశ్యము. ఉదా: కీరంపు - కొదమ 2-77. శేషాహి - నాలుకల్ 1-31, రత్నపు - సొమ్ము 2-126, లత - కూన 3-5.

తత్సమము - తద్భవము. ఉదా: అభవు - రాణి 3-9?, కంఠ - సరులు 3-94, పంచ - వన్నెలు 3-175, హింస - దెస 3-12.

దేశ్యము - తత్సమము. ఉదా: చిగురు - దర్పులు 2-107, తొంటి-భవంబు 3-38, పూ - ధూళి 2-160, పెక్కు - మూర్తులు 2-157. పెద్ద-కాలంబు 1-59, పైడి - పాదుకలు 2-94, మంచి - లగ్నము 3-154, వెడద - యురము 2-8.

తద్భవము - తత్సమము :

తద్భవము - తత్సమములలో కూడిన సమాసములు చాల తక్కువ. సాంస్కృతికసమాసములనే యించుక మార్పుతో ప్రయోగించుట యగును.

ఉదా:—అంతిపురము 3-127.

అర్థదృష్టితో సమాసములు మూడు రకములు. (1) తత్పురుష, కర్మధారయ, ద్విగు. (2) బహువ్రీహి. (3) ద్వంద్వము.

తత్పురుషము. ఉదా:—అమ్మల-వాన 3-140, తేటుల-పిల్లలు 1-83. తెక్కల-తడి 2-123.

కర్మధారయము. ఉదా:—తెలి-కన్నులు 1-48; నిట్టూర్పులు 3-146, సన్నపు-బయ్యెద 3-78. ముద్దు-పట్టి 3-192.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్విగు. ఉదా:—ఇరు-పక్కి-యలు 2-75, మూడు-వానలు 1-57, కోటి-తలలు 2-75, వేయి-నోళ్ళు 3-133.

బహువచన ప్రత్యయము లేక ము-ప్పూట 1-74, ముల్లోకము 3-37. నల్గడ 2-64, ప్రయోగములు కలవు.

బహువ్రీహి :

తెలుగున బహువ్రీహి సమాసప్రయోగము తక్కువ, ఉన్న కొన్ని ప్రయోగములు సంస్కృత సమాస రచనారీతి ననుసరించినవే. ఉదా:—గట్టు-రా-చూలి 2-89, నలువ-రాణి 3-92, పాల-మున్నీటి-చుట్టము 3-7, ఇత్యాదులు, తలిరుఁబోఁడి 3-106, ఇగురుఁబోఁడి 2-149, తలిరాకుఁబోడి 3-66, చిగురాకుఁబోడి 3-75 వోఁడి రెండవపదముగ బహువ్రీహి సమాసము కనఁబడుచున్నది. (బాల. సమాస, 23.) నన్నయలో నిట్టి సమాసము లేదు.

ద్వంద్వము :

ఉదా:—అత్త—మామలు 3-205, తల్లి—దండ్రులు 1-62.

సర్వసాధారణముగ ద్రావిడభాషలలో నందును, తెలుగున రెండుపదముల కూర్పుతోడి సమాసములే ఎక్కువగా కాననగును. మూడుపదములతో సమాసరచన క్వాచిత్కముగ నుండును. ఈ క్రింది సమాసములు మూడు పదముల తోడివి. అడుగుఁ-దామర-దోయి 2-169, కాటుక-కన్నీటి-కాలువ 3-146, చిన్ని-పై-దంటెలు 1-63, చిన్ని-ముద్దు-కూతు 3-184, చిఱుత-ముద్దు-కూతు 3-188, పలుకుం-దేనియ-కొలకు 3-206, ముద్దు-పెండ్లి-కూతు 3-225, ముద్దు-లే-నగవు 2-178. ఐదు పదములలోని సమాసమును గలదు. క్రొ-న్నెల-దాలుపు-ముద్దు-పట్టి 1-5.

ఇంద్రశబ్దము సమాసమున శ్రేష్ఠతావాచకము. ఇంద్రశబ్దమునకు బదులు దాని పర్యాయపదములనుకూడ శ్రేష్ఠతావాచకములుగ ప్రయోగించుట కలదు. కీర సునాసీర 3-232, ఉరలోక పాకశాసనుడు 2-137.

తద్భవములు

సంస్కృత ప్రాకృత పదములు, తద్భవములుగ రూపొందునపుడీ క్రింది విధములగు మార్పులు కనిపించుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చుల మార్పు :

అ > ఎ   ఉదా: వీణ > వీణె

ఆ > అ   ఉదా: ఆకాశము > ఆకసము, ఆశ్చర్య > అచ్చెరువు, ప్రయాణము > పయనము.

ఇ > ఎ   ఉదా: దిశ > దెస.

ఉ > ఒ   ఉదా: ముఖము > మొగము.

ఊ > ఉ   ఉదా: కర్పూరము > కప్పురము.

ఋ > ఉ   ఉదా: పృథ్వి > పుడమి.

ఋ > ఎ   ఉదా: హృదయము > ఎడద.

ఔ > ఆ   ఉదా: గౌరవము > గారవము.

ఔ > అవ్   ఉదా: యౌవన > జవ్వన.

విప్రకర్షవలన శ్రీ > సిరి, చంద్ర > చందురువంటి రూపములు కలవు.

హల్లుల మార్పు :

వర్ణ సమీకరణము పొందినవి. ఉదా: ఆశ్చర్య > అచ్చెరువు. కన్య > కన్నె. కర్పూరము > కప్పురము, ముక్తము (ముత్యము >) ముత్తెము,

పరుషములు సరళము లగును. ఉదా: అటవి > అడవి, జట > జడ, ముఖము > మొగము.

మహాప్రాణము అల్పప్రాణము లగును. ధూళి > దూళి, భాష > బాస, స్థిరము > తిరము.

జ్ఞ > న   ఉదా: ఆజ్ఞ > ఆన.

ధ్య > జ   ఉదా: సంధ్య > సంజ.

వ > బ   ఉదా: వీరము > బీరము.

య > జ   ఉదా: యౌవన > జవ్వన.

స > చ   ఉదా: హంస > అంచ.

శ > స   ఉదా: ఆశాశ > ఆకసము, శ్రీ > సిరి.

హ > య   ఉదా: నందేహ > నందియము.

హ >   ఉదా: హంస > అంచ.

కడపటి యక్షర పముదాయము లోపించును. తామరసమ్ > తామర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లింగము (GENDER)

తెలుగు భాషలో లింగము మహద మహద్వేదములచే రెండు విధములు. వీనినే జ్ఞాన వంతములు, జ్ఞాన రహితములందురు. ఏక వచనమున స్త్రీ లింగము జ్ఞాన రహితమునందు చేర్పబడినది. కాని బహు వచనమున స్త్రీ లింగము జ్ఞాన వంతమునందు చేర్పబడినది. సంస్కృతము నందువలె శబ్దమును బట్టిగాక, తెలుగున నర్థమును బట్టి లింగవిభజన జరుగును. అన్ని నామ వాచకములకు లింగద్యోతక ప్రత్యయముండ నక్కరలేదు. కాని కొన్ని నామ వాచకములు లింగ-వచన ప్రత్యయముల గ్రహించు చుండును.

పుం. -డు, స్త్రీ -అలు, -త, -తు, -తె; న, -మ్బు, -మ్మ, -ము,

లింగ ద్యోతక ప్రత్యయ రహిత ప్రాతిపదికలు.

ఉదా: పుం. తండ్రి 2-19, మామ 3-182.
భర్త 3-6, విష్ణువు 3-27.

స్త్రీ. తల్లి 3-187, పాప 3-204.
దేవి 1-184, కుమారిక 3-63.

న. చిలుక 2-31, పులి 2-107.
వారినిధి 1-32.

లింగ ద్యోతక ప్రత్యయ సహిత ప్రాతిపదికలు.

ఉదా: పుం. అల్లు—ండు 3-190, మగ—ఁడు 3-197.
బల్లిదు—ఁడు 2-44, తనయుండు 3-154.
నృపాలు—ఁడు 3-145.

ఇకారాంత పుం వాచక తత్సమ ప్రాతిపదికలకు లింగ ప్రత్యయములు చేరవు.

విరించి 3-73, హరి 3-73.

స్త్రీ. —అలు, చెలియలు.
—త, ఒక్కత
—తు, ఓర్తు 2-94, ఒకర్తు 2-130
—తె, ఒక్కతె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీ వాచ్య ద్యోతక తత్సమ నామ ప్రాతిపదికలకు లింగ ప్రత్యయము చేరదు.

న. —ంబు, భయంబు 1-72, కీరంబు 2-122.

—మ్ము, గేహమ్ము 1-95.

—ము. పురము 3-6, ధర్మము 3-99.

వచనము (NUMBER)

తెనుగున వచనము ద్వివిధము. —ఏక వచనము, బహు వచనము నామ ప్రాతిపదిక లింగద్యోతక ప్రత్యయముతో కాని అట్టి ప్రత్యయ మేదియు లేకుండ కాని ఏకవచనమునందు ప్రయుక్తము. ప్రాతిపదికలు బహు వచన ప్రత్యయమును గ్రహించి బహు వచనమునందు ప్రయుక్తములు అన్య దేశ్యములుకూడ దేశ్య ముల వలె బహు వచనమున, ప్రత్యయమును గ్రహించి బహు వచనమున ప్రవర్తిల్లును.

తెలుగులోని బహువచన ప్రత్యయములు, -ము, -బు, -రు, -లు, -ము సర్వనామముల యందు చేరుచుండును. -బు, -రు లు పుం, స్త్రీ లింగముల యందు వచ్చును. నపుంసకమున కివి రావు. -లు అన్ని ప్రాతిపదికలకును లింగ భేదము లేకుండ వచ్చును.

ము. ఉ. పు బహు. ఏ—ము, మే—ము, మన—ము ఆత్మార్థక. బహు. తా—ము.

బు. ఈ ప్రత్యయ ప్రయోగము పరిమితము. అంద—బు, కొంద—బు. తద్ధిత ప్రత్యయమైన కాడునకు బహు వచనమున 'బు' వచ్చును. వేటకా—బు.

రు. పుం. అల్లు—రు, బాలు—రు.

స్త్రీ. వెలియాండ్రు (డ్—రు).

లు. పుం. సుర—లు 3-149.

స్త్రీ. తల్లు—లు 2-158.

న. అడవు—లు, కొమ్మలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎ కారాంత ప్రాతిపదికలకు—'లు' ప్రత్యయము చేరునెడ ప్రాతిపదికలో నెట్టి మార్పుండదు. ఉదా: కన్నె—కన్నె—లు.

స్త్రీ వాచకమైన కూతురు బహువచనమున కూతు—లు. కూతురులు రూపము లేదు. తరువాతి కాలములో 'రు' వర్ణముకూడ నుండును—కూతురులు. రాజశేఖర చరిత్రములో కూతురు 3-194, ఏకవచనము నందును, కూతులు బహువచనమున ప్రయోగింపబడినవి. ఉదా: కూతునకు 3-188, కూతులు.

ప్రాతిపదికలకు బహువచన ప్రత్యయము చేరినపుడు ప్రాతిపదికలో జరుగు మార్పులు ఈ క్రింద నీయబడినది.

I ప్రాతిపదిక + రు.

(1) ప్రాతిపదికలోని చివరి వర్ణము—'ఉ' లోపించును. గుండు—గుండ్లు. ఏఁడు—ఏండ్లు.

(2) ప్రాతిపదిక చివర -డ్/డు, -ర్, -లి/లు ఉన్నచో బహువచన ప్రత్యయము చేరునెడ వర్ణ సమీకరణము చెంది—'ళ్'గ మారును. (బాల. అచ్చిక. 14) సర్వ సామాన్యముగ బహువచన ప్రత్యయ 'ల' కారమే అలఘు 'ళ' కారముగ మారును. ఉదా: పువ్వొడి—పువ్వొళ్ళు 3-107, నాడు—నాళ్ళు 3-215, ఊరు—ఊళ్ళు 3-185, గోరు—గోళ్ళు 1-107, నీరు—నీళ్ళు 1-65, వారు—వాళ్ళు 2-49, పిడికిలి—పిడికిళ్ళు 1-57, అంబలి—అంబళ్ళు 2,27, వాకిలి-వాకిళ్ళు 3-156, దోయిలి—దోయిళ్ళు 3-175, మొగులు—మొగుళ్ళు 1-57.

చివర 'లి' వర్ణమున్నచో బహువచన ప్రత్యయము చేరునెడ 'లి' వర్ణమునకు బదులు 'ండు' వర్ణము వచ్చుట కలదు. (బాల. అచ్చిక. 16). ఆకలి-ఆకండ్లు 1-57.

(3) బహువచన ప్రత్యయములు చేరునెడ ద్విరుక్త మద్విరుక్త మగును. చెట్టు—చెట్లు 1-52.

(4) మొదటి అక్షరము (Syllable) మీది చివరి వర్ణములు లోపించుట కలదు. మీను—మీలు 1-86.

(5) బహువచనము పరమగునపుడు పూర్వపదాంత్య అక్షరములు లోపించుట విశేషము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా: క్రమ-ము—క్రమలు 3-152, కర్మ-వు—కర్మలు 3-169, బంధు-వు—బంధులు 3-164, బాహు-వు—బాహులు 1-59.

(6) యి/యు, అంత ప్రాతిపదికలకు బహువచనమున 'తు' ఆదేశమగును. చేయి/చేయు—చేతులు.

(7) 'ను' వర్ణాంతశబ్దములకు బహువచనమున 'ఁకు' ఆదేశమగును (బాల. అచ్చిక 18) కొలను—కొలఁకులు 2-166. దీనికి ఏకవచనమున కొలఁకు. అనియు ప్రయోగము గలదు. ఒక్క విండు కొలకుం గనియె 2-121.

(8) ప్రాతి పదికలోని చివరి 'ఇ' వర్ణ సమీకరణమును పొంది 'ఉ' అగును. (బాల. తత్సమ. 45) పులి—పులులు 2-107, తేజి—తేజులు 2-115 పూర్వ పదాంత్యవర్ణము దీర్ఘమైనచో నీమార్పు రాదు. తేజీలు 3-191.

'లు' పరమగునపుడు పూర్వ పదాంత్య 'ము' ప్రత్యయమునకు లోపమును, తత్పూర్వస్వరమునకు దీర్ఘము నగుచున్నది. (బాల. తత్సమ. 43).

నీలములు—నీలాలు 3-175.

లోపము జరిగి పూర్వస్వరము దీర్ఘముకాని రూపమును కలదు. మీస—లు 2-8. ఇది బహుశ మీసములు > మీసాలు > మీసలుగా మారియుండవచ్చును.

బహువచనముపై మరియొక బహువచనప్రత్యయము చేరుట కలదు. వార—లు 2-5, చూపఱుల్ 1-49.

గౌరవ బహువచనమునందు 'మీరు' ప్రయోగము కలదు. "కినుకన్ మీరొక యింత చూచిన త్రిలోకీ లోక సంచారముల్ పొనుగై పోవె?"—3-60. ఒక ఋషిని ఉద్దేశించి 'మీరు' అని ప్రయోగింపబడినది. "అలకేలి వనములో మీరంపఁ బోయితిమి" 3-145. రాజు నుద్దేశించి పలికినవి.

విభక్తి (DECLENSION)

సంస్కృతమునందు, వలెగాక తెలుగునందు మూడు లింగములందును ఒకే విధమైన విభక్తి ప్రత్యయములు చేరును.

ప్రథమా విభక్తి:

తెలుగున ప్రథమావిభక్తిలో ప్రత్యేక ప్రత్యయములు లేవు. ప్రాతిపదికయే ప్రథమ. వైయాకరణులు డు, ము, వు, లు—లను ప్రథమావిభక్తి ప్రత్యయము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బగ పేర్కొనిరి. వీనిలో 'డు' పుంలింగ ద్యోతకము. 'ము' అమహ ద్యోతకము. 'వు' ఉచ్చారణ సౌలభ్యార్థము వచ్చినది. 'లు' బహువచన ప్రత్యయము.

ప్రథమ—ఏక :

లింగవచన ప్రత్యయములు చేరవి ప్రాతిపదికలు.

పుం. తండ్రి 2-19 మామ 3-182, గురువు.

స్త్రీ. తల్లి 2-90 అత్త 2-34, అద్రిబ 1-2.

న. చిలుక 2-31 ధేనువు 2-107 వారిధి 2-48.

లింగవచన ప్రత్యయములు చేరిన ప్రాతిపదికలు.

పుం. —ండు/డు. అల్లు—ండు 3-190, బల్లిదుఁడు 2-44.

స్త్రీ —అలు కోడలు 3-228.

న. —oబు, మ్ము, ము అడపంబు 3-202, గేహమ్ము 1-95, పురము 3-6.

ప్రథమ—బహు :

పుం. —లు తండ్రు—లు, పాలు—లు 1-61.

—రు అల్లు—రు.

—ఱు వేటకా—ఱు.

స్త్రీ. —లు తల్లు—లు 2-158.

—రు వెలయాండ్రు.

—ఱు కొంద—ఱు.

న. —లు పులు—లు 2-107, తల—లు 2-75.

కూతురు అను పదమునందలి 'రు' ప్రథమా బహువచనమునందు లోపించుచున్నది. ప్రథమేతర విభక్త్యంగమునందును నీ 'రు' లోపము కనబడును. కూతును 3-225, కూతునకు 3-188.

ప్రథమేతర విభక్త్యంగ రూపమునకు ద్వితీయాది విభక్తి ప్రత్యయములు చేరును. కొన్ని ప్రాతిపదికలు మార్పు పొందకయే ప్రథమేతర విభక్త్యంగరూపముగా నుండును. మరికొన్ని ప్రాతిపదికలు ఔప విభక్తి ప్రత్యయముల పొందును.

ప్రథమేతర విభక్త్యంగ రూపము, సంబంధార్థమును బోధించు షష్ఠి రూపమును పోలియుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఔప విభక్తిక ప్రత్యయములు :

—ఇ—, —తి—, —టి—, —ంటి— అని వైయాకరణుల మతము. కాని 'అ'కార మీ యర్థమునే తెలుపుటవలన దీనినికూడ ఔప విభక్తిక ప్రత్యయముగ గ్రహింపవచ్చును. కావున —ఇ—, —అ—, —తి— ఆగమములుగను, —టి—, —ంటి— ఆగమములుగను, నాదేశములుగను వచ్చును. —తి— సంధికార్యమునందు —టి—, —ంటి— లుగ మారును. సామ్యకారణముచే —టి—, —ంటి— లు ఇతర రూపములపైనను చేరుట జరిగినది.

'డు' వర్ణాంత పుంలింగ రూపములకు ప్రథమేతర విభక్త్యంగమునందు '(డు' లోపించును. విభక్తి ప్రత్యయమునకు ముందు వికల్పముగ 'ని' గాగమము వచ్చును. ఉదా: చంద్రునితోడ 2-87 (ప్ర. చంద్రుడు) చరిత్రాత్మకముగ పరిశీలించునపుడు 'ని' గాగమమందలి —'ఇ'— ఔప విభక్తిక ప్రత్యయమే. —న్— పుంలింగ ప్రత్యయమునకు పూర్వరూపము. (రామ > రామ—న్, ప్రథమేతర విభక్త్యంగరూపము రామన్ —ఇ— రామున్ —ఇ) సామ్యకారణముచేత —ఉ— ప్రాతిపదికాంతముని చేరినది. (రాము — ండు < రామండు < రామ—న్టు < రామ—న్) ఔప విభక్తిక ప్రత్యయములతో కూడిన ప్రాతిపదికలు.

ఏక. —ఇ— కొలని—లోవల.
—తి— చే—తి—ని, చే—తి—కి 2-103.
—టి— అప్పు—టి—కి, ఏ—టి—కి 3-103.
—ంటి— ఇం—టి—కి, వి—ంటి—తోడ.
మి—ంటి— కెగయు 2-116.

బహు. —అ— మన—ల—గూర్చి 3-150, పలుకు—ల—చే 2-140, 'నోరు' శబ్దమున కౌప విభక్తిక రుంప మిట్లున్నది. కాని తర్వాతి తెలుగులో దాని రూపము వేరు.

నోరి వాకట్టు 2-21 తర్వాతి తెలుగులో (నోటి).
నోరి కండయై 2-112 తర్వాతి తెలుగులో (నోటి).
నోర వల్కగ 3-205 తర్వాతి తెలుగులో (నోట).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయా విభక్తి.

ఇందలి ప్రత్యయములు న్/ను/ని, కూర్చి, గుఱించి.

—న్ జలశాయి —న్ 3-29.

—ను పాప—ను 3-204.

—ని అల్లు—ని 3-221.

—కూర్చి, మనల—ఁ గూర్చి 2-150, వీణియ—ఁ గూర్చి 3-106.

—గుఱించి, నారదాదుల—గుఱించి 1-11.

'గుఱించు' ప్రత్యేక పదముగా ప్రయుక్తము. "నాగవల్లి యొనర్చుటకై గుఱింప" 3-174.

తృతీయా విభక్తి:

ప్రత్యయములు—న్, —అన్ —నన్: —చేతన్, —చేన్: —తోడన్, —తోన్: —మెయిన్/—మైన్,/చేసి.

—న్ అకార, ఇకారాంత అప్రాణి వాచకములపై చేరును. దయ—న్ 1-3.

—అన్. ఔప విభక్తులు చేరు పదములపై చేరును. నోరఁ బల్కనే 3-205.

—నన్. ఉకారాంత అప్రాణి వాచకములపై చేరును. గౌరవము—నన్, మందయానము—నన్ 3-171.

—చేతన్. పారికాంక్షుల—చేతన్ 3-231. బాల—చేతన్ 2-149. ప్రత్యేక పదముగను ప్రయుక్తము.

చేతఁ—బట్టి 2-148, చేత విడిముడియ 3-2.

—చేన్. కిన్క—చేన్ 2-89, ధార—చేన్ 2-30. ప్రత్యేక పదము. నాచేఁ దగిలినవిరి. 3-48.

—తోడన్. అధిపు—తోడన్ 3-119. మచ్చికఁ—తోడన్ 1-6 ప్రత్యేక పదముగ—అందుకు —తోడు 3-147.

—తోన్. అవనీశ్వరు—తోన్ 3-230, శిఖామణి—తోన్ 3-88.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యేక పదముగ—తోఁబఱతెంచు, తోతెర 3-90.

మెయిన్. కినుక—మెయిన్ 2-25, లీల—మెయిన్ 3-87.

—మైన్. ఓర్పు—మై నుండంగ 3-205. లీల—మై నేగిరపుడు3-218,

ప్రత్యేక పదముగ—మైమఱచి 3-142.

—చేసి నీ వచ్చుటఁ—జేసి ప్రాణములు వచ్చె 3-222.

తృతీయా విభక్తి ఈ క్రింది భావముల యందుపయోగింప బడును.

(కర్త్రర్థము) బాల-చేత నీ ఫలములు రాలవు 2-149; (బాల కారక 3),

(హేత్వర్థము) ప్రతిభ-చే—వితర్కింప 3-68.

(కరణార్థము) ఖడ్గము-చే బలియిత్తు 2-85.

(గ్రహ్యార్థము) పారికాంక్షుల-చేత దీవెనలు 2-231. (బాల. కారక. 4.)

(సహార్థము) కంకణంబుల-తోడ గొలిచి 3-191.

(తుల్యార్థము) వ్యాసుల-తోడినైన .... వాదింతున్. 3-122 (బాల. కారక. 5)

చతుర్థీ విభక్తి :

ప్రత్యయములు—కై/కయి (షష్ఠి—కు+అయి, అగునకు అసమాపక క్రియ) కొఱకు.

—కై. రహస్యముల-కై 1-71, సేవ-కై 2-35.

—కయి. భూభృత్ప్రేమ-కయి 1-76.

—కొఱకు. సంప్రాప్తి—కొఱకై 3-70, క్రొవ్విరి—కొఱకై 3-144.

పంచమీ విభక్తి :

ప్రత్యయములు. —న్, —అన్, —నన్, —ఉండి, —కంటె, —కన్నన్, —పట్టి, —వలన.

—న్. భీతి—ఁ, పస—ఁ 2-126.

—అన్. ఒడల—న్, పాలిండ్ల—ఁ 2-108.

—నన్. క్రొవ్వువన్ 2-52.

—ఉండి. పురంబున—నుండి 2-28. వేదిపై—నుండి 2-97.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—కంటె. రాముని—కంటె 2-11. పరశురాముని —కంటె 2-11.

—కన్నఁ. కరువలి —కన్నఁ. 3-191. లతాంగి—కన్నన్ 3-131.

నన్నయ నన్నెచోడాది కవులలో 'కన్నఁ' పంచమీ విభక్తి లేదు. మధ్యయుగ కవులలో నిది కలదు—ఆధునిక భాషలో దీని ప్రయోగము ఎక్కువ.

—పట్టి చూలు—పట్టి 2-27.

ప్రత్యేక పదముగ—"చేపట్టి పెండ్లి చేసితివి." 3-204.

—వలనన్. ధ్వానంబు—ల—వలన 2-74. ఘీంకారంబు—ల—వలన 2-71.

షష్ఠీ విభక్తి:

ప్రత్యయములు —కున్, —కిన్, —ఇ, —తి, —టి, —ంటి, —అ, ఇవన్నియు సంబంధార్థమును తెలుపును.

—కున్. ఉకారాంత ప్రాతిపదికలకు —న ఆదేశ మగును. కుమారకు—న—కుఁ 2-4. సౌధము—న—కుఁ 2-60.

—కిఁ. ఇకారాంత ప్రాతిపదికలకు చేరును. కలశవార్ధి—కిఁ 2-47. చేతి—కిఁ 2-103.

—ఇ. కొల—ని—దరి.

—తి చే—తి—విల్లు.

—టి మున్నీ-టి చుట్టము 3-7.

—ంటి క్రేగ—ంటి చూడ్కి 2-21. మ—ంటి కమ్మని తావి 1-86.

—అ. సామాన్యముగ బహు వచన రూపమున వచ్చును. చూచువారల చూడ్కుల్ 2-5, మంత్రు—ల—మోములు 2-55.

సప్తమీ విభక్తి:

ప్రత్యయములు —న్, —అన్, —నన్, —అందు, —లోన్, —లోపలఁ, లో, లోపలఁ షష్ఠి విభక్తి ప్రత్యయములని వైయాకరణుల మతము. కాని యివి సప్తమ్యర్థమును సూచించును.

—న్. పుడమి—న్, పురి—న్ 1-52.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—అన్. మింటణ 1-60. ఇంటణ 3-11.

—నన్. గగనాంగణంబు నన్ 2-74.

—అందున్. —ప్రోదల యందు 2-162.

ప్రత్యేక పదముగ—అందు ముకుందు 3-8, అందుకు తోడు 3-147.

—లోణపాదుల—లోణ 2-35, తమ తమ—లో 2-149.

—లోవణ పూట —లోనణ 2-57, అత్తఱి —లోనణ 2-34.

ప్రత్యేకపదముగ—లోనగముల్ 3-35.

సంబోధన రూపములు :

సంస్కృత అకారాంత పుంలింగములు తెలుగున మహత్తులైనపుడు. పుంలింగ ద్యోతక ప్రత్యయము 'డు' చేరక దీర్ఘాంతమగును. కృష్ణమాంబాకుమారా 1-93 దీర్ఘాంతములు కానివియు కలవు. చతురతర వచన రచనా చతురానన 1-92.

(1) లింగవచన ప్రత్యయమునితో కూడిన ప్రాతిపదికలోని చివరి 'ఉ' వర్ణమునకు - 'అ' ఆదేశమగును. నృపాలుడా.

(2) ఇకారాంతములు దీర్ఘము లగును. నీకచెల్లు కుమారీ 3-187, చేరరాకు లతాంగీ 3-19?. దీర్ఘములు కాని రూపములు కలవు. పరమమైనట్టి బుద్ధి పోం బద్మ గంధి 3-213.

(3) నామవాచకము బహువచనాంతమైనచో-ఆర ప్రత్యయము చేరును. కమలముఖులార 3-61.

(4) ఓ, ఓరి, ఓయి, ఓసి పూర్వమునవచ్చి సంబోధన ప్రథమలు వచ్చునని వైయాకరణులు (బాల. తత్సమ 14) 'ఓ' ముందుచేరి దీర్ఘాంతములైన రూపము 'ఓ వధూమకరాంకా' 2-128.

దీర్ఘాంతములు కానివియు కలవు. ఓ పతగ కులోత్తంస 2-137, ఓ రాజనందన 2-91.

ఒక విభక్తికి బదులు మరొక విభక్తి [Functional Syncretism]

ప్రథమకు షష్ఠి :

ఈ రచన ప్రాఙ్నన్నయ యుగపు శాసనములలోను, ప్రాచీన కవులలోను వాడి ఎక్కువ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా రచియింప బూనిన [నేను] 1-15.

నా యొనర్పం బూనిన [నేను] 1-43.

నీ వచ్చుట [నీవు] 3-222.

కుసుమాస్త్ర బాణ వశ మానసు జేయుట నీకో నాకో చెపుమా. [నీవో, నేనో] 3-53.

ద్వితీయకు ప్రథమ :

భాషలో నిట్టి రచన సర్వసాధారణము [బాల. కారక 24].

క్రియా కేళికలు చూపుదురు. [కేళికలను] 1-45.

మునిగించె ధరణీ వల్లభ నందనుండు చూచువారల చూడ్కులు [చూడ్కులను] 2-5.

పూర్వను పర్వ సైన్యముల్ .... నడపించు [సైన్యములను] 2-71.

పతగ భాషలు వినుచు [భాషలను] 2-97.

తృతీయకు ప్రథమ :

మౌని.... కరంచునది నేర్పు [నేర్పుతో] 3-52.

పంచమికి ప్రథమ :

గద్దియ దిగ్గి [గద్దియనుండి] 2-15.

నృపకేసరి తేరుదిగ్గి [తేరునుండి] 2-73.

పురము వెల్వడ [పురమునుండి] 3-218.

ద్వితీయకు షష్ఠి :

లేమా విజృంభింపలేరు నీకు [నిన్ను] 2-143.

చతుర్థికి షష్ఠి :

నాకుగా నిద్దనుజుని మన్నింపుము [నాకొఱకు] 2-93.

షష్ఠికి చతుర్థి :

కల్యాణివేదికై కుమారిక [వేదిక] 3-162.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వ నామములు [Pronouns]

సర్వ నామములు నాలుఁగు విధములు. [1] యుష్మ దస్మ దర్థకము, [2] ఆత్మార్థకము, [3] నిర్దేశార్థకము, [4] ప్రశ్నార్థకము.

యుష్మదస్మ దర్థక, ఆత్మార్థక సర్వ నామములలో పుం, స్త్రీ, లింగముల రెంటికి నొకే రూపముండును. నిర్దేశార్థక, ప్రశ్నార్థక సర్వ నామములు లింగ భేదముల ననుసరించి మారుచుండును. నామముల వలె సర్వ నామములు విభక్తి ప్రత్యయములను తీసికొనును.

ప్రథమేతర విభక్త్యంగము మూడు విధములుగ నేర్పడును. [1] సర్వ నామ ప్రథమా రూపములోని చివరి అక్షరము [Syllable] లోపించుట చేత. [ఉ. పు. మ. పు. సర్వ. ఏక. నా. నీ: బహు. మా, మీ.] [2] ప్రథమా రూపములో నున్న దీర్ఘము హ్రస్వమగుట చేత. [ఏక. నన్, నిన్;, బహు. మమ్మ్, మిమ్మ్,] [3] దీర్ఘము హ్రస్వమగుట మాత్రమే కాక ఔప విభక్తిక 'అ'కార మొకటి, ఆత్మార్థక ఏక, బహు వచనము లందు చేరుట చేత — తన, తమ, ఔప విభక్తిక 'ఇ' కారము మాత్రము చేరుటచే— వారి. దాని.

నిర్దేశార్థక సర్వనామ ప్రాతిపదికలకు లింగ వచన ప్రత్యయములు చేరుట వలన నిర్దేశార్థక సర్వనామము లేర్పడును. అ— దూర సూచకము ఇ— సామీప్య సూచకము. దూరస్థతా బోధకమగు నిర్దేశార్థక సర్వనామ 'అ'కారమునకు లింగ, వచన ప్రత్యయములు చేరి ప్రథమ పురుష సర్వనామము లేర్పడును. ప్రశ్నార్థక సర్వనామము; నిర్దేశార్థక సర్వనామము వలెనే ఏర్పడును. నిర్దేశార్థక, ప్రశ్నార్థక సర్వ నామములకు ఔప విభక్తిక 'ఇ' చేరుటచే వాని ప్రథమేతర విభక్త్యంగ రూపము లేర్పడుచున్నవి.

ప్రథమేతర విభక్త్యంగ రూపము, షష్ఠీ విభక్తి రూపము లొకే విధముగ నుండును.

ఈ కావ్యము నందలి సర్వనామ రూపము లీ క్రింద నుదాహరింపబడినవి.

1. యుష్మ దస్మ దర్థకములు [Personal pronouns]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. పు.

ప్రథమ: ఏక. నేను 3-145. ఏను 3-93.

బహు. ఏము మేము 3-115 [ఎదిరిని కలుపుకొనక [Exclusive]

మనము 1-68 [ఎదిరిని కలుపుకొని Inclusive]

ద్వితీయ: ఏక. ననున్ 2-178 । నన్నున్ 2-32.

బహు. మమున్ । మమ్మున్ 2-18.

తృతీయాదులు: ఏక. నా 1-69

బహు. మా [Exclusive] 2-41.

మన [Inclusive] 1-80.

షష్ఠ్యర్థమున విశేష ప్రయోగము కలదు.

ఏక. నాదు 2-77.

మ. పు.

ప్రథమ: ఏక. నీవు 1-81. ఈవు 2-41,

బహు. మీరు 3-20. మీరలు 3-20.

ద్వితీయ: ఏక. నిన్ 3-51. నినున్/నిన్ను 2-52.

బహు. మిమున్/మిమ్మున్ 2-23.

తృతీయాదులు: ఏక: నీ 2-57.

బహు: మీ 2-19.

షష్ఠ్యర్థమున విశేష ప్రయోగము:

ఏక: నీదు 1-2.

"Forwarded free of Cost and with the Complements of the Department of Education Government of India New Delhi".

ప్ర. పు.

పుం. ప్రథమ ఏక. వాఁడు 2-55.

బహు. వారు 3-35, వారలు 2-5.

ద్వితీయ: ఏక. వానిన్ 2-100.

బహు. వారిన్ 3-16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయాదులు: ఏక. వాని 2-59.

బహు. వారి 3-158, వారల 3-25.

స్త్రీ ప్రథమ: ఏక. ....

బహు. వారు 2-160.

ద్వితీయ: ఏక. దానిన్, దీనిన్ 3-202.

బహు. వారిన్ 3-64, వారలన్.

తృతీయాదులు: ఏక. దాని 2-157.

బహు. వారి 3-82, వారల 3-205.

న. ప్రథమ: ఏక. అది 3-59.

బహు. అవి 1-84.

ద్వితీయ: ఏక. దానిఁ, దీనిఁ 2-77.

బహు. వానిఁ 2-148.

తృతీయాదులు: ఏక. దాని, దీని 2-38.

బహు. వాని 3-176.

2. ఆత్మార్థక సర్వనామములు (Reflexive Pronouns)

ప్రథమ: ఏక. తాను 1-16.

బహు. తారు 2-102.

ద్వితీయ: ఏక. తనున్/తన్నున్.

బహు. తమున్/తమ్మున్ 1-57.

తృతీయాదులు. ఏక. తన 2-33.

బహు. తమ 3-138.

షష్ఠ్యర్థమున విశేషప్రయోగము కలదు.

ఏక. తనదు 2-131.

3. నిర్దేశార్థక సర్వనామములు (Demonstrative Pronouns)

దూరసూచకము (Remote)

పుం. ప్రథమ: ఏక. అతడు 2-112.

ద్వితీయ: ఏక. అతనిన్ 1-34.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయాదులు: ఏక. అతని 1-18.

సామీప్య సూచకము (Proximate)

పుం. ప్రథమ: ఏక. వీఁడు 3-147.

ద్వితీయ: బహు. వీరలఁ 1-32.

పుం. ఏక. 'త' ప్రాతిపదికగా నున్నపుడు.

ప్రథమ: ఏక. ఇతఁడు 2-112, ఈతడు 1-22,

స్త్రీ. ప్రథమ: ఏక. ఇది 3-63.

ద్వితీయ: ఏక. దీనిఁ 3-202.

తృతీయాదులు: ఏక. దీని 3-102.

న. ప్రథమ: ఏక: ఇది 3-112.

బహు. ఇవి 3-101.

ద్వితీయ; ఏక. దీనిన్ 3-201.

బహు. వీనిన్ 3-176.

తృతీయాదులు: ఏక. దీని 3-183.

అను సర్వనామములు మాత్రమే కావ్యమునందు ప్రయుక్తములు.

4. ప్రశ్నార్థక సర్వనామములు (Interrogative Pronouns)

పుం. ప్రథమ: ఏక. ఎవ్వండు 1-65.

బహు. ఎవరు 2-149, ఎవ్వరు 3-27, ఎవ్వారు 3-203.

ద్వితీయ: బహు. ఎవరిఁ 3-4.

తృతీయాదులు: బహు. ఎవరి 3-57.

స్త్రీ. తృతీయాదులు: ఏక. ఎవ్వతె 2-143.

బహు. ఏరికి 3-25.

న. ప్రథమ: ఏక. ఏది 1-4, ఏద్ది 1-38, ఎయ్యది 3-112.

బహు. ఎవ్వి 1-86.

మొదలగు సర్వనామ ప్రయోగము లున్నవి.

'మీరు' గౌరవ బహు వచనమున వాడబడుట కలదు. "మీరొక యింత చూచిన త్రిలోకీ లోక సంచారముల్ పొనఃగై పోవే?" 3-60. [ఒక. ఋషి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుద్దేశించి పలికినవి.] "అలకేలి వనములో మీరంప బోయితిమి." 3-145. [రాజు నుద్దేశించి పలికినవి.]

బహు వచనముపై మరొక బహు వచన ప్రత్యయము చేరుట కలదు. "మునిగించె ధరణీ వల్లభనందనుడు, చూచు వారల చూడ్కుల్." 2-5. [వార—లు]

బహు వచనముపై మరొక బహు వచన ప్రత్యయము చేర్చి గౌరవార్థమున ప్రయోగించుట విశేషము. "మీరల ల ముకుందుని కన్నవేవెలితి? చెపుడు."—[భర్త నుద్దేశించి భార్య పలికినవి.]

వాడు, ఇది, దీని, దాని అను సర్వనామములు ఆధునికాంధ్రమునందు వలె నర్థ న్యూనతను సూచించుట లేదు.

వాని : "అక్కటతోఁడ వానిఁ గల యంగను నంగన భాగ్యము." 3 135. [రాజసుతుని]

వాని కళ్యాణ వేళకై వచ్చినట్టి 3-176. [రాజసుతుని]

శంబరారి యట్టి వానికి దయ పుట్టకున్నె 3-104. [మన్మథుని]

ఇది : "కుమారికయై యిది జనించి." 3-63. [లత యను నామె]

దీని : "అమ్మలార! యవగాఢము దీని వియోగవహ్ని" 3-102. [కాంతిమతి నాయిక]

దాని : పడఁతిఁ దఱుము....దాని నీలవేణి 2-157. [ఆ స్త్రీ]

ఆత్మార్థక సర్వనామము 'తారు' అనునది ఉత్తమ పురుష బహు వచనమగు 'మనము' అను నర్థమున వాడబడి యుండుట విశేషము. "అమ్మలార, యవగాఢము దీని వియోగ వహ్ని దార్వేంటఁ దొలంగి పోవలయుఁ గ్రేవకనన్ వలవంత లింక నే వెంట భరింపవచ్చు"3-102. [ఈమె వియోగ వహ్నికి మనమే తొలగి పోవలయు నన్న ననుభవించుచున్న యామె యెట్లు భరించుచున్నదో కదా!]

సంఖ్యా వాచకములు [Numerals]

సంఖ్యా వాచకము లీ క్రింది విధముగ నున్నవి.

పుం. ఒక్కఁడు. ఒరుఁడు ఒకాండు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీ. ఓర్తు ఒకర్తు

నపుం. ఒకటి ఒక్కటి.

ఒండు, రెండు, మూడు, నాల్గు, ఆఱు, ఏడు, పదియైదు, నలువది, నూఱు, వేయి, కోటి.

సంఖ్యా వాచకము లన్నియు నపుంసక లింగములే ఒకటికి మూడు లింగము లందు భిన్న రూపములు కలవు.

పుం. ఒక్కడు —అరుణుండవ నొక్క డతని యట్ల 3-13.

స్త్రీ. ఓర్తు —యోగిని ఓర్తు వచ్చి 2-94.

ఒకర్తు —తెలవ యొకర్తు తోడి సఖి 2-147.

న. ఒకటి —హర్మ్యమొకటి విడిది గావించి 3-137.

ఒక్కటి —పదువు రొక్కటియై నొక్క వడతి 2-157.

ఒండు—వేరొక వస్తువు లేదా విషయమును నర్థమున ప్రయోగము.

ఒండు తలంపక యుండుమ. 2-39.

మహన్మహతీ బహు వచనము [Epicene Plural]

ఒరుడు, ఒరులు అనునవి వేరొకడు, వేరొకరు అను నర్థము నందు వాడబడినవి.

ఒరుడు—ఒరుదెవ్వడు నేడిట కేలవచ్చు 2-172.

ఒరులు—మఱచి తప్పియు నొరులకు మనసురాని 3-10.

ఒండొరులు - పరస్పరము అను నర్థము.

మంజరి చూచి యొండొరుల కడవపాటి 3-43.

ఒకానొక - ఉద్దేశింపని విషయమును చెప్పునపు డుపయోగింపబడినది.

పుం. ఒకానొక ధరాధిప నందనుడు 2-172.

న. ఒకానొక కారణమున 3-61.

ఒంటి - 'ఏకాకి' అను నర్థమున ప్రయోగము.

ఒంటి వసించియున్న పతి 3-102.

సంఖ్యా వాచకముల ప్రథమేతర విభక్త్యంగము ఔప విభక్తికములను తీసికొని యేర్పడును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా: —మూ - టి - కి [మూడు] ఏ-టి-ది [ఏడు] 2-33.

సంఖ్యావాచక సమాసములు [Numeral at Compounds].

కూడిక గుణింతములచేత నీ సమాసము లేర్పడును. ఒకటి మొదలు తొమ్మిది వఱకు గల సంఖ్యా వాచకములకు పది గుణింతముతో కలుపుటవలన కూడిక లేర్పడును. సమాసమున పది, నూఱు, వేయి అనునవి ఉత్తర పదముగ వచ్చునపుడు గుణింత మేర్పడును. అనగా పూర్వ పదముగా రెంటి నుండి పది వఱకు గాని, నూరు, వేయి, లక్ష మున్నగునవి కాని ఉండును.

కూడిక :

పది - హైదు. $10+5=15$. 3—10.

గుణింతములు :

1. నలు —వది. $4\times10=40$. 3-215.
2. అరు —వేలు. $6\times1000=6000$. 2-187.

సంఖ్యా వాచక విశేషణములు :

సంఖ్యా వాచకములు ఒకటి తప్ప మిగిలినవన్నియు నితర నామ వాచకములకు ముందు విశేషణములుగా నెట్టి మార్పును లేక ప్రయోగింపబడును.

ఉదా: రెండు - పక్కియలు 3-160. మూడు —వానలు 1-57.

నాల్గు - మొగములు 1-3. ఆఱు వేలు 2-187.

నూఱేండ్లు 1-57. వేయి తెఱంగులు 1-30, వేయి నోళ్లు.

3-133, వేయి యుగంబులు 1-50, కోటి తలలు 2-75.

సంఖ్యా వాచకము లన్నియు నామమున కుత్తర పదముగ ప్రయోగింపబడి ఆ నామ సంఖ్యను వ్యక్తము చేయును.

ఉదా: హర్మ్యమొకటి 3-137, ఊళ్ళు నూఱులు 3-185, దంతావళములు వేయి 3-191, తేజీలు లక్ష 3-19, భటులు కోటి 3-191.

ఎట్టి మార్పును లేక సంఖ్యా వాచక విశేష్య రూపములే విశేషణములుగా కూడ వాడబడుట గమనించితిమి. అంతేకాక తద్భిన్నమైన విశేషణ రూపములను సంఖ్యా వాచకము లందు కలవు.

ఒక, ఒక్క అనునవి అన్ని లింగములకును విశేషణములుగ కలవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక పుం. ఒక రాజనందనుడు 3-115.
స్త్రీ. ఒక కాంత చల్లె 3-110.
న. ఒక రత్నవేది 2-97.

ఒక్క పుం. ఒక్క విప్రకుంజరుడు 3-8.
స్త్రీ. ఒక్క విశాలనేత్ర 3-159.
న. ఒక్క కోన 2-28.
ఇరు—ఇరు పక్కియలు 2-75.
ము—ముజ్జగంబులు 2-57.
నల్—నల్గడలు 3-15.
నలు—నలు దిక్కుల్ 2-73.

బహు వచనము లేకుండ కొన్ని రూపాలు కలవు.
ఇరు— ఇరు వాగున్ 2-74.
ము—ముప్పూట 1-74.
ముల్లోకము 3-37.
నల్—నల్గడ 2-64.
సంఖ్యాభి దానములు [Appellative nouns of number].

గురు/పురు ప్రత్యయములు సంఖ్యా వాచక విశేషణములకు చేరుట వలన సంఖ్యాభిదానము లేర్పడును.

గురు. 1. నల్గురు 3-51.
వురు. 2. అయ్యిరువురు 3-47, పదువురు 2-157, నూఱువురు 3-136.

సంఖ్యా వాచక విశేషణమైన 'ఇర్' ఆత్మార్థక సర్వనామ బహు వచన రూపమైన 'తారు' కలపి ఇర్+తారు=ఇద్దఱు అనురూప మేర్పడును. కాంత లిద్దఱున్ 3-42, ఇద్దఱు జవ్వనులకు 3-44, ఇద్దఱ తారతమ్యముల్ 3-52.

సంఖ్యేయ వాచకము [Ordinals]

సంఖ్యా వాచక పూరణార్థమునందు 'అవ' ప్రత్యయము వచ్చును. మూడవ కన్ను 2-6, నాలుగవ నాడు 3-174, ఏడవ యేటిది 2-33, ప్రాచీన కవులలో సంఖ్యా వాచక పురాణార్థక ప్రత్యయముగా 'అగు' కాననగును. ఇది మధ్యయుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవులలో రాజశేఖర చరిత్రలోను 'అవ' గా పరిణమించి కనబడుచున్నది. ఆధుని కాంధ్రమున 'ఓ' గా పరిణతి పొంది దర్శన మిచ్చుచున్నది.

క్రియా - నిర్మాణము [VERBS]

క్రియా రూపములు ద్వివిధము. అసమాపక క్రియా రూపము. సమాపక క్రియారూపము. సమాపక క్రియ యందు క్రియా ధాతువు + కాల, భావ. ద్యోతక ప్రత్యయములు + సర్వనామ ప్రత్యయములు చేరియుండును. అసమాపక క్రియా రూపములో సర్వనామ ప్రత్యయము లుండవు. సమాపక క్రియ కొన్ని యెడల సంపూర్ణార్థ బోధక వాక్యమగును. అసమాపక క్రియ కట్టి యోగ్యత లేదు. ఇది సమాసక క్రియకు సహాయక క్రియగ మాత్రము వచ్చుచుండును.

సమాపక క్రియలు ద్వివిధము. సామాన్యము, సంయుక్తము. సామాన్య క్రియా నిర్మాణమునందు క్రియాధాతువు ప్రత్యక్షముగా కాల, భావ, సర్వనామ ప్రత్యయములతో సమసించును. భూత, తద్ధర్మ, వ్యతిరేక, విధ్యా శీరర్థకను, వ్యతిరేక విధి అనునైదు సామాన్య సమాపక క్రియలు. సంయుక్త క్రియయందు అసమాపక క్రియ - సహాయ సమాపక క్రియ యుండును. వర్తమాన భవిష్య త్కాల క్రియలు సంయుక్త క్రియలని చెప్పవచ్చును.

క్రియాధాతువులు :

క్రియాధాతురూపములు సామాన్యములని (Simple) సంశ్లిష్టములని (Complex) సంయుక్తములని (Compound) మూడు విధములు.

ప్రత్యయరహితములైన అచ్ఛికధాతువులు సామాన్య క్రియాధాతువు లగును. —ఇంచు, —ఇల్లు/ఇలు అను క్రియాత్మక ప్రత్యయములు కాని సకర్మక ప్రేర ణార్థక ప్రత్యయములు కాని ధాతువునకు చేరుటచే సంశ్లిష్ట క్రియాధాతువు లేర్పడు చున్నవి.

సంశ్లిష్ట క్రియాధాతువులయందు అచ్ఛిక సంశ్లిష్ట క్రియాధాతువులని, తత్సమ సంశ్లిష్ట క్రియాధాతువులని రెండు విధములు కలవు.

నామధాతువు, క్రియా ధాతువు తుమున్నర్థకము, క్త్వార్థకము మున్నగు వానిపై సహాయక్రియ చేరి సంయుక్త క్రియాధాతువు లేర్పడుచున్నవి. దీనినే ధాత్వాదులకు ధాతువులను ప్రయుక్తములై విలక్షణార్థాభి దాయకములగునవి శబ్ద పల్లవములని సూరి సూచించెను. (బాల. క్రియా. 118.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

I సామాన్య క్రియాధాతువులు (Simple Verbal Roots)

కాలభావ బోధక ప్రత్యయములు చేరునపుడు ధాతువు పొందుమార్పుల ననుసరించి మల్లన రాజశేఖర చరిత్రమునందలి భాషలోని సామాన్య ధాతువులను ఐదు తరగతులుగ విభజింపవచ్చును.[1] ఈ ధాతువులకు కొన్ని ఉదాహరణములు క్రింద సూచింపబడినవి.

మొదటి తరగతి (Class-I)

అడుగు	2-184.	కరగు	2-163.
ఉడుగు	3-149.	కొట్టు	2-160.

రెండవ తరగతి (Class II)

—చు, —చ్చు అంతమందు కలవి. ఈ వర్గమునకు చెందును.

—చు :

అడఁచు	1-84	ఒడుచు	3-142
ఊచు	2-156	కాచు	2-40
ఏచు	3-150		

—చ్చు :

గ్రుచ్చు 3-175 తెచ్చు 3-107 మెచ్చు 1-9.

మూడవ తరగతి (Class III)

—యు/-య్యు అంతమందుగల క్రియాధాతువు లీ వర్గమునకు చెందినవి.

అరయు	2-20	ఉమియు	2-180
అలయు	2-30	కురియు	1-88

నాల్గవ తరగతి (Class IV)

—ను అంతమందు గల హ్రస్వద్వ్యక్షర క్రియాధాతువు లీ వర్గమునందలివి. ఇవి ఎనిమిది ధాతువులు మాత్రమే,

అను	2-4	కొను	2-43
కను	2-43	మను	2-76

1. చూ. అనుబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఐదవ తరగతి (Class V)

కాల భావద్యోతక ప్రత్యయములకు ముందు అనియతమగు మార్పు పొందు క్రియాధాతువు లీ వర్గమున చేర్చబడినవి.

అగు	2-60	ఉండు	3-144
ఇచ్చు	2-57	చొచ్చు	2-61

కొన్ని ధాతువులు వ్యతిరేకక్రియయందుమాత్రమే ప్రయోగమునం దున్నవి.

మిన్నక 3-32

II సంశ్లిష్ట క్రియాధాతువులు (Complex verbal Roots)

నామక్రియా ధాతువులకు —ఇంచు, —ఇల్లు/ —ఇలు ప్రత్యయములు చేరుటచే నీ సంశ్లిష్ట క్రియాధాతువు లేర్పడును. సంశ్లిష్ట క్రియాధాతువులు రెండు విధములు.

1. అచ్ఛిక సంశ్లిష్ట క్రియాధాతువులు.

(వీనిలో తద్భవములును చేర్చబడినవి.)

2. తత్సమ సంశ్లిష్ట ధాతువులు.

నామక్రియా ధాతువులకు చేరు ప్రత్యయముల ననుసరించి వీనిని రెండు విధములుగ పేర్కొనవచ్చును.

a. —ఇంచు ప్రత్యయాంతములు.

అచ్ఛిక తత్సమ ధాతువులు అకర్మకముగా కాని సకర్మకముగా కాని యుండును.

b. —ఇల్లు/ —ఇలు ప్రత్యయాంతములు.

అచ్ఛిక తత్సమ ధాతువులు. ఇవి అకర్మకముగనే యుండును.

1. అచ్ఛిక సంశ్లిష్ట క్రియా ధాతువులు: మల్లన రాజశేఖర చరిత్రయందు అచ్ఛిక సంశ్లిష్ట క్రియాధాతు రూపము లీ క్రింది విధముగా నున్నవి.

కొన్ని గుణ విశేష్యములకు - ఇంచు చేరుటచే అచ్ఛిక సంశ్లిష్ట ధాతువు లేర్పడుచున్నవి. ఇట్టి యెడ అగమాదేశ లోపములు కలుగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీవించు [దీవన + ఇంచు] 3-215.

గారవించు [గారవము + ఇంచు] 3-145.

బుజ్జగించు [బుజ్జగము + ఇంచు] 3-106.

కొన్ని క్రియా ధాతువులతో - ఇంచు చేరుటచే ఆచ్ఛిక సంశ్లిష్ట ధాతువు లేర్పడుచున్నవి. ఇట్టి యెడ ఆగమాదేశ లోపములు కలుగుచున్నవి.

అదలించు [అదలు + ఇంచు] 2-100.

ఆరగించు [కన్నడము + ఆరగిసు] 1-83.

పిచ్చలించు [పిచ్చిలు + ఇంచు] 3-98.

ముట్టించు [ముట్టి + ఇంచు] 3-178.

కొన్ని మూలధాతువులకు—ఇల్లు/ఇలు ప్రత్యయములు చేరి ఆచ్ఛిక సంశ్లిష్ట ధాతువు లేర్పడుచున్నవి.

అత్తమిలు [ఒలుగు] 2-34.

పరిఢవిల్లు [పరిఢవము + ఇలు] 3-175.

తత్సమ సంశ్లిష్ట ధాతువులు, వైయాకరణులు. "ఉపకృతి పరిణతి సంవృతి భేదాత్ త్రివిధా క్రియా" అని పేర్కొనిరి. అనగా 'పోషనుతి, స్తుతి, అనుమతి, సంతోష, రోష, మోహ, ఛేద, భేద, విరోధ ఇత్యాదులు ఉపకృతి క్రియలు. ఇవి కృత్ప్రత్యయాంతములై తత్సమ క్రియలకు మూల రూపము లైనవి. పరిణతి క్రియ అనగా, అయ్, అవ్, అర్ అను వానితో కూడినవై తత్సమ క్రియలకు మూల రూపములైనవి. జయ్, క్షయ్, సంశ్రయ్, అనుభవ్, పరిభవ్, భర్, వర్, హర్ ఇత్యాదులు. సంవృతి క్రియ సిద్ధమైన స్వరూపముతో కూడినవై మూల రూపమగును. రంజ్, వస, అర్థః, గర్వ, గుణ, దండ, భజ ఇత్యాదులు.

తత్సమ సంశ్లిష్ట క్రియా ధాతువుల నిర్మాణము ప్రధానముగా రెండు విధములుగ జరుగును.

1. సంస్కృత క్రియా ధాతువుల నుండి యేర్పడినవి.
2. సంస్కృత నామ ధాతువుల నుండి యేర్పడినవి.

1. సంస్కృత క్రియా ధాతువుల నుండి యేర్పడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత ధాతువులకు 'ఇంచు' ప్రత్యయము చేర్చుటచే నేర్పడిన తత్సమ సంశ్లిష్ట ధాతువులు మల్లన రాజశేఖర చరిత్రమున గలవు.

భజించు [భజ్ + ఇంచు] 1-75.

రచించు [రచ్ + ఇంచు] 1-34.

వచించు [వచ్ + ఇంచు] 3-133.

భజ్, రచ్, వచ్ అనునవి సంస్కృతమున ధాతు రూపములు.

సంస్కృత ధాతువులకు 'ఇల్లు' ప్రత్యయము చేర్చుటచే నేర్పడిన తత్సమ సంశ్లిష్ట ధాతువులు కొన్ని గలవు.

చింతిల్లు 3-28.

రంజిల్లు 3-189.

చింత్, రంజ్ అనునవి సంస్కృతమున ధాతు రూపములు.

సంస్కృత నామములకు 'ఇంచు' ప్రత్యయము చేర్చుటచే నేర్పడు తత్సమ సంశ్లిష్ట ధాతువు లనేకములు.

అంకురించు 3-104.

అనుకరించు 2-74.

కలహించు 1-56.

నిశ్చయించు 3-154.

నుతియించు 1-35.

సంస్కృత నామములకు 'ఇల్లు' ప్రత్యయము చేరుటచే నేర్పడు తత్సమ సంశ్లిష్ట ధాతువులు.

అతిశయిల్లు 1-28 అవహిల్లు 2-104 నంధిల్లు 1-4

—ఇంచు చేరునపుడు తత్సమ సంశ్లిష్ట ధాతువులలో నీ క్రిందివిధముగ రెండు రూపములు సిద్ధించుట కలదు.

ఘటించు	3-193	ఘటియించు	3-142
నటించు	1-4	నటియించు	2-156
పఠించు	3-9	పఠియించు	3-20
రచించు	1-34	రచియించు	1-15
వసించు	3-33	వసియించు	2-27

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

III సంయుక్త క్రియాధాతువులు (Compound verbal Roots)

పూర్వపదము నామముగాగాని, క్రియా ధాతువుగాగాని, తుమున్నర్థక రూపముగాగాని, క్త్వార్థకముగాగాని యుండి పరపదమున క్రియారూపములు చేరుటచే. సంయుక్తక్రియ లేర్పడును. వీనికే శబ్దపల్లవములను పేరు ప్రసిద్ధి,

సంయుక్త క్రియాధాతువులు నూత్నపదనిర్మాణమునకు దోహదకారి యగుచున్నవి.

ఉట్టిపడు	2-94	ముద్దుచేయు	1-61
కడుపార	1-97	మేలుకొల్పు	1-80
కొనియాడు	2-48		

శబ్ద పల్లవ క్రియలలో మూడు పదములుండుట కూడ కనబడును. ఉదా: వెలవెల బాఱు.

1. ఇందు గ, స, డ, దవా దేశము వైకల్పికము. ధారవోసె 3-169, నిద్రవోవు 2-31, ముద్దు సేయు 1-61, చనుదెంచు 2-48, లెక్కసేయు 3-15, సమకూర్చు 2-92, బయల్‌పడు 3-82.

2. సరళాదేశము జరిగిన రూపములు కలవు. గేలిఁబుత్తురు 3-99, పెనఁగొను 2-60.

3. పద మధ్య సంధిలో వలె అచ్సంధులు జరిగిన రూపములు ఓల+అర్చు-ఓలార్చు 1-74, ఓల+ఆడు-ఓలాడు 1-88. తుమురు+ఆడు—తుమురాడు 2-39, నిండు+ఆరు—నిండారు 1-88.

4. కొన్ని శబ్ద పల్లవ క్రియలలో ప్రాచీన రూపములు నిలిచియుండును. ఏ-తేర 3-142. ఏ-తెంచు 3-142. [ఏగునకు పూర్వ రూపము.]

సర్వ నామ ప్రత్యయములు.

సర్వ నామ ప్రత్యయ పరిసర ప్రవృత్తి ఈ క్రింది విధముగా నున్నది. [T. V. B. 190]

	ఏక.	బహు.
ఉ. పు.	—ను, —ని.	—ము, —అము, —మి
మ. పు.	—వు, —ము.	—రు, —రి, —ండు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్ర. పు. పుం. —ను, —ండు పుం. స్త్రీ. —రు, —రి, —నుం
స్త్రీన. —ను, —దు న. —ను, —వు.

ఉ. పు. ఏక. —ను, —ని.

—ను. ఈ క్రింది కాల భావ ద్యోతక ప్రత్యయముల యనంతరము వచ్చును.

తద్ధర్మ — ఎద ఛైందెదను 3-26.
— దు అంపుదును 2-38.
వ్యతిరేక — అ చేయను

—ని. భూత — ఇతి తెచ్చితిని 3-118.

ఉ. పు. బహు. —ము, —అము, —మి.

—ము. తద్ధర్మ — ఎద రప్పించెదము 3-114.
— దు పుడుకుదుము 2-57.
వ్యతిరేక — అ చేయము.

అము, ఉభయ ప్రార్థనము — ద్ నిల్తము 2-48. [<నిలుచుదము. చ్ + ద్ = త్ బాల క్రియా. 108]

—మి. భూత — ఇతి చేసితిమి.

మ. పు. ఏక. —వు, —ము/మ్ము.

వు. తద్ధర్మ —ఎద తగిలెదవు 3-148.
—దు చేయుదువు 2-128.
వ్యతిరేక —అ మ్రోయింపవు 3-106.

—ము, విధ్యాశీరర్థకము —ఉ అవధరింపుము 3-2.

[ఏకాచ్కములైన హ్రస్వాజంత ధాతువులకు - మ్ము చేరుచుండును.]

పో —ఁమ్ము, పొమ్ము 3-101.
ర —ఁమ్ము, రమ్ము 3-153.
వ్యతిరేక విధి — అక్-డ. ఓడకుము. 1-84.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ. పు. బహు. — రు, — రి, — ండు.

రు. తద్ధర్మ — ఎద బెదరెదరు 3-114.

— దు చూపుదురు 1-45.

వ్యతిరేక — అ పలుకరు 3-15.

—రి. భూత— ఇతి చేసితిరి.

—ండు విధ్యాశీరర్థకము — ఉ చెప్పుఁడు 3-20.

వ్యతిరేక విధ్యర్థక— అక్-ఉ చేయకుఁడు.

సర్వ నామ ప్రత్యయములోని అను నాసికము కొన్ని క్రియా రూపములలో లోపింపదు. ర—φ—డు రండు 2-151. పొ—φ—డు పొండు మొదలగునవి.

ప్ర. పు. పుం. ఏక. —ను, —ండు.

—ను భూత. —ఎ. అరుగు దెంచెను 3-145.

తద్ధర్మ —φ అగును 3-72.

—ఎడు పెట్టెడును 2-77.

విధ్యాశీరర్థకము —ఎడు అయ్యెడుఁ 3-122.

—త ప్రోచుఁగాత 1-1.

—ండు. వ్యతిరేక —అ చేయఁడు 3-128.

ప్ర. పు. స్త్రీ. న. ఏక. — ను, —దు,

—ను. భూత. —ఎ అలదెను 3-159.

తద్ధర్మ —φ అగును 3-18.

—ఎడు. న. పొదివెడును 2-107.

స్త్రీ. సల్పెడును 3-66.

విధ్యాశీరర్థకము —ఎడు. ఎలుకొనజాలెడును 3-40.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—త ఈవుత 1-5.

—దు. వ్యతిరేక —అ చేయదు 3-15.

ప్ర.పు.పుం.స్త్రీ. బహు. —రు, —రి, —ను.

—రు. తద్ధర్మ —ఎద చేసెదరు.

—దు చరింపుదురు 1-48.

వ్యతిరేక —అ పలుకరు 3-15.

—రి. భూత —ఇ అలరిరి 1-29.

—ను. విధ్యాశీరర్థకము —ఎడు చేసెడును

—త చేయుతను.

ప్ర. పు. న. బహు. —ను, —వు.

—ను. భూత —ఎ కురిసెను 1-88.

తద్ధర్మ —ø చూపును 1-32.

—ఎడు పరిగెడును 3-42.

విధ్యాశీరర్థకము —ఎడు చేసెడును.

—త చేయుతను.

—వు. వ్యతిరేక —అ పాయవు 3-99.

ప్రాచీనాంధ్రము నాధారముగా గొని వివిధ కాల భావముల యందు సామాన్య సమాపక క్రియా నిర్మాణమును డా॥ బి. హెచ్. కృష్ణమూర్తి వివరించిరి. [2] వీరు వండు ధాతువుతో నిచ్చిన సామాన్య సమాపక క్రియా నిర్మాణ మీ విధముగా నున్నది.

2. T. V. B. — P. 189.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

	క్రియా.ధాతువు (Verb-Stem)	కాల భావప్రత్యయములు (Tense-Mode suffixes)	సర్వనామ ప్రత్యయములు Person-Suffixes							
			ఉత్తమ (I st, Person)		మధ్యమ (II nd, Person)		ప్రథమ (III rd Person)			
			ఏక	బహు	ఏక	బహు	ఏక		బహు	
			—	—	—	—	పుం.	స్త్రీ., న	పుం	స్త్రీ
భూత కాలము Past	వండ్	ఎ					ను	ను	ను	
		ఇ								రి
		ఇతి	ని	మి	వి	రి				
తద్ధర్మము Habitual	వండు	φ }					ను	ను	ను	
	వండ్	ఎడు }								
	వండ్	ఎడి					ని	ని	వి	
ఉభయ ప్రార్థనము Hortative	వండ్	ఎద }	ను	ము	వు	రు				
	వండు	దు }								రు
	వండు	ద్		అము						
వ్యతిరేకము Negative	వండ్	అ	ను	ము	వు	రు	ండు	డు	వు	రు
విధ్యాశీరర్థకము Imperative Benedictive	వండ్	ఉ			ము	ండు				
	వండ్ /వండు	ఎడు/త					ను	ను	ను	ను
వ్యతిరేక విధ్యర్థకము Prohibitive (Negative, Imperaitve)	వండ్	(Neg.) (Imp.) అక్ - ఉ			ము	ండు				

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టికను గమనించినపుడు ఇందు ఐదు సామాన్య సమాపకక్రియలు గలవని తెలియును. మరియు నందలి భూత తద్ధర్మ వ్యతిరేక సమాపక క్రియలలో నెనిమిది క్రియారూపము లున్నవని గోచరించును. విధ్యాశీరర్థకమునందు ఉత్తమ పురుష లోని ఏక, బహు వచన రూపములు మృగ్యము. వ్యతిరేక విధియందు ఉత్తమ పురుష ప్రథమ పురుషలోని రూపములు కనబడవు.

పట్టికలోని సమాపక క్రియా నిర్మాణవిధానము ఆయా ప్రత్యయముల జాబితా రాజశేఖర చరిత్రకు సరిపోవును. ఏభేద మేమాత్రము లేదు.

సామాన్య సమాపక క్రియలు [Simple Finite verbs]

సమాపక క్రియలలోని కాల భావ ద్యోతక ప్రత్యయ విభాగము ఈ క్రింది రీతి నున్నది. [T. V. B. – P. 191].

భూత కాలము. —ఎ, —ఇ, —ఇతి 1_టి.

అను, కను, మను, విను మొదలగు నాల్గవ తరగతి [class iv]. ధాతువులకు — టి ప్రత్యయము పరమగునపుడు ధాతువులు అణ్, కణ్, మణ్, విణ్ లుగ మారును.

ఉదా :—

అను — అంటిని

కను — కం — టి —[వే] 2-44.

మను — మం — టి — [ని] 2-89.

విను — విం — టి — [వే] 1-80.

కొన్ని యెడల భూత కాలిక సమాపక క్రియ త్వరితార్థమున భవిష్యత్కాలమును సూచించుట కలదు. [ప్రౌఢ క్రియ - 7].

ఉదా: వాఁడె వచ్చె కాలాంతకు భంగి 2-83.

తద్ధర్మము. —ϕ, —ఎడు/—ఎడి, —ఎద, —దు,
—ద్/దు, తు —త్.

అను, కొను మొదలగు నాల్గవ తరగతి ధాతువులకు 'డు' ప్రత్యయము పరమగునపుడు మధ్యమ, ప్రథమ, పురుష బహు వచనములకు పూర్వము అణ్-కొణ్ — లుగ మారును. మ. పు. బహు, ప్ర. పు. పుం. స్త్రీ. బహు.—రు,
ఉదా: అను—దు—రు > అందురు > అండురు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తద్ధర్మార్థక విశేషణమునకు సర్వ నామము చేరగ తద్ధర్మార్థక సామాన్య సమాపక క్రియా రూపమేర్పడుట కలదు.

ఉదా :

నిలుచు—వారు 2-57.

'చు' ధాత్వంత మందున్నపుడు 'తు' గ మారును.

ఉదా :

నిలుచు—నిల్తుము 2-48, ఒనర్చు—ఒనర్తు [న్] 2-77.

పరిణమించు—పరిణమింత్రు 1-57.

'చ్చు' ధాత్వంత మందున్నపుడు 'త్తు'గ మారును.

ఉదా :

ఇచ్చు—ఇత్తుము 2-57. పుచ్చు—పుత్తురు 3-99.

వచ్చు—వత్తురు 1-28.

తద్ధర్మార్థక సమాపక క్రియ తాచ్ఛీల్య, సంభావన, సంప్రశ్న, సాతత్య, వర్తమాన, భవిష్యత్, ఆశీస్సు భూతకాలము లందు వాడబడుట కలదు. [బాల - క్రియా 5.]

తాచ్ఛీల్యము : అన్నది మునిగిన యన్నరుఁ డమ్మరుని తండ్రి యనఁ దగు పెరిమన్ 3-32.

సంభావనము : శివభక్తులకును గలఁగనిన ఫలంబెన్న నిజముగాఁ జేకుఱుఁ [గా] 1-82.

సంప్రశ్నము : కాకోదరస్వామి కంఠ నాళంబులు పుడుకుదుమే 2-57.

సాతత్యము : చెప్పఁదగుఁ గవిత రసముల్చిప్పిల 1-8.

వర్తమాన కాలము : సితమయూఖ! యేల త్రుళ్ళెదవు 3-149.

భవిష్యత్కాలము : వాదింతున్ బహు వేద శాస్త్రకలనావైయాత్య సంసద్ధి నవ్వేద వ్యాసుల తోడనైన 3-122.

భూత కాలము : ఓడ కోడకు మనియూఙడిలింగఁ బలుకును 2-84.

వ్యతిరేకము : —అ, —అ క/ø, క,—అ వ్యతిరేకము.

—అక వ్యతిరేక విధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హలంత ధాతువులకు, __అ, __అక చేరును.
చేయము, చేయకుము.

__ ఢ, __ క ప్రత్యయములు ఏకాచ్క ధాతువులలో దీర్ఘాంతములైన వానికి చేరుచున్నవి.

లేఢడు 3-10, పోకుము 3-89.

వ్యతిరేక క్రియ మూడు కాలములందు అనగా భూత, వర్తమాన, భవిష్యత్తులందు ప్రయోగింపబడును. సందర్భాను సారముగ అర్థము గ్రహింపవలయును. [ప్రౌఢ. క్రియా-8.] భూత. ఉదా: కలచు కొంచును ద్రావఁగాఁ గాచియున్నారు. సురలు, నీయెమ్మెలు స్రుక్కవేల 3-149, దేవతల, త్రాగ కాచికొనియున్నను [చంద్రు నుద్దేశించి] నీ విలాసము లింతవఅకు తరగలేదు. వర్తమాన. ఉదా: నలిపి వైవకేనవ కలికావలి....అది మా కావలి 2-149. మాకు రక్షణమగు దానిని నలిపి వేయకుము. భవిష్యత్తు. ఉదా: పొత్తునఁ గుడువక తాఁగడి యెత్తదు. 2-34. తోడు భుజింపకయున్న తాను నెప్పుడు కబళమైనను తినదు.
విధ్యాశీరర్థకషులు. __ఉ, __ఎడు, __త/__ఢ – ఈ రూప శూన్య పదాంశము. ఏకాచ్క హ్రస్వాంత ధాతువులకు వచ్చును.

మ. పు. ఏక.	రమ్మ 3-153	పొమ్మ 3-10
	రఢమ్ము 3-153	పొఢమ్మ 3-10.
,, బహు.	రఢండు	పొఢండు 3-63.

అసమాపక క్రియలు [Non - Finite Verbs]

రాజశేఖర చరిత్రలోని అసమాపక క్రియా నిర్మాణ విధాన మిట్లున్నది.

1. క్త్వార్థకము [Past - Participle] __ఇ
   అని 1-56, పోయి 2-51.

2. క్తవదర్థకము [Past adjective] __ఇన, __న, __అ.
   కాల్చిన 3-27, అన్న 3-51, పడ్డ 3-94.

3. చేదర్థకము [Conditonal] __ఇనన్, __నన్, __అన్.
   అనినన్ 3-83, అన్నన్ 2-3, మెచ్చన్ 3-89.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. తద్ధార్మార్థక విశేషణము [Habitual Adjective] —ఫ,- ఎడు -ఎడి.
వలయు [వారలన] 3-202, పొదవెడు 2-107, సల్పెడి 3-66.

5. వ్యతిరేక క్త్వార్థకము [Negative Participle] —అక, —క.
పల్కక 3-205, పోక 3-12.

6. వ్యతిరేక తృవర్ణకార్థము [Negative adjective] —అని, ని.
పాటింపని 1-69, రాని 1-83.

7. తుమర్థకము [Infinitive] —అన్, —న్.
మించన్ 1-53, రాన్ 3-130.

8. అనంతర్యార్థకము [Post action] —డున్.
అనుడున్ 3-147.

9. శత్రర్థకము [Present - Participle] —చున్.
చేయుచున్ 2-13.

10. వర్తమాన విశేషణము [Present - Adjective] —చున్న,
—చునున్న.

పోవుచున్న; పోవుచునున్న.

ప్రత్యయ పరిసర ప్రవృత్తి [Distribution of Suffixes]

హలంత ధాతువుల కజాది ప్రత్యయములును, అజంత ధాతువులకు హలాది ప్రత్యయములును చేరుచుండును.

క్తవదర్థమున 'న', చేదర్థమున 'నన్' నాల్గవ తరగతికి చెందిన 'న' కారాంత ధాతువులకు చేరుచుండును. [అన్న, అన్నన్] మరియు ఐదవ తరగతికి చెందిన 'ఉండు' ధాతువునకుకూడ చేరుచుండును. ఉన్న విభుని 2-15.

ఉకారాంత ధాతువులకు క్తవదర్థకమున 'అ' చేదర్థమున 'అన్' ప్రత్యయములు కనిపించును. పడు—పడ్డ 3-94, చెడు—చెడ్డన్ 3-25.

వ్యతిరేక క్త్వార్థకమున —క, తృవర్ణకార్థమున —ని, తుమున్నార్థమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—న్, దీర్ఘాంతములగు ఏకాచ్క ధాతువులకు చేరుచున్నవి. రాక 3-145, రాని 1-83, రాక 3-75.

సమాపక క్రియకు 'ఏని' అను ప్రత్యయము చేరి చేదర్థక మేర్పడుచున్నది. కదిలించిరేని 2-33, కలయదేని 1-28.

సంయుక్త సమాపక క్రియలు (Compound Finite Verbs)

సంయుక్త క్రియా నిర్మాణ విధానము వర్తమాన, భవిష్యత్కాల క్రియల యందు గలదు. అసమాపక క్రియపై సమాపక సహాయక క్రియ జేరి సంయుక్త క్రియ లేర్పడును. 'ఉండు' యొక్క క్తవదర్థక రూపమైన 'ఉన్న' వర్తమాన కాలము నందును, అస్త్యర్థక రూపమగు 'కలుగు' యొక్క క్తవదర్థక రూపమైన 'కల' భవిష్యత్కాలము నందును అసమాపక క్రియలపై జేరి ఆయా కాల క్రియ లేర్పడుచున్నవి.

వర్తమాన కాల క్రియలు

ప్ర. పు. పుం. ఏక. తలపోయుచున్నాడు 3-138.

స్త్రీ. ఏక. పోవుచున్నది 3-66.

,, పుం. స్త్రీ. బహు. చేయుచున్నారు.

న. బహు. చేయుచున్నవి.

భవిష్యత్కాల క్రియలు

'కల' ప్రత్యయముతో కూడియుండును.

ఉ. పు. ఏక. చూడంగలను 3-22. [శక్త్యర్థకము]

ప్ర.పు.న.ఏక. ఎటుగాఁ గలదో 3-147.

వ్యతిరేకము

'ఉండు' ధాతువు సమాపక క్రియలు వ్యతిరేకక్త్వార్థక రూపముపై చేరి వ్యతిరేక సంయుక్త క్రియ లేర్పడును. ప్ర. పు. స్త్రీ. న. ఏక. చేయకయుండెను. ప్ర. పు. పుం. స్త్రీ. బహు. చేయక యుండిరి.

వ్యతిరేక సమాపక క్రియపై 'అగు' సహాయక క్రియ యొక్క సమాపక క్రియా రూపము కలసి, సంయుక్త క్రియ లేర్పడుటయు గలదు. ఎఱుగనైతి. ఆత్మార్థకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar,

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్త్వార్థక రూపములకు 'కొను' సమాపక క్రియా రూపములు చేరుటవలన నాత్మార్థక క్రియ లేర్పడును.

ఉ.పు. ఏక. తెచ్చికొంటి.

ప్ర.పు.పుం. ఏక. తెచ్చికొనియె.

,, స్త్రీ.న. అము కొనియె 2-120.

,, పుం.స్త్రీ. బహు. చేసికొనిరి.

'కొను' నకు కొన్ని యెడల 'కో' ఆదేశమైన రూపములు కలవు. అందు కో నలవికాదు 2-143, అను కో సిగ్గయ్యెడిఁ 3-122.

కొన్ని యెడల 'క' ఆదేశమైనది. ఈడ్చు క వచ్చి 2-57.

ఆత్మార్థక 'కొను' ప్రత్యయము చేరక యా యర్థమున ప్రయోగింపబడుట కలదు. తెలిసి బాలిక విభ్రాంతిఁ దీర్పు 3-115 [తెలిసికొని], నీ మగవిం బ్రీతునిఁ జేసెదవా ! 3-196. [చేసికొనెదవా].

కర్మణ్యర్థకము

తుమర్థక రూపముపై 'పడు' సహాయక క్రియ యొక్క సమాపక క్రియా రూపముతోకూడి కర్మణ్యర్థక క్రియలు ఏర్పడును.

ఉదా :

అనుఁగుబోటి తోడఁ జెప్పు నడుగఁబడ్డ పద్ధతుల్ 3-94.

అభిధాన క్రియలు (Appelative Verbs)

సర్వ నామ ప్రత్యయములు నామ వాచకములకు చేరుటచే ఉత్తమ, మధ్యమ పురుష అభిధాన క్రియ లేర్పడును. నామ ధాతువుల అంతము ననుసరించి సర్వనామ ప్రత్యయములలో విపర్యయముండును. ఆ విపర్యాసము ఈ క్రింది విధముగ నుండును.

ఉ. పు.	ఏక.	బహు.	మ.పు. ఏక.	బహు.
ప్రాతిపదికాంతము	—అ, —ను	—	—వు	—
	—ఇ, —ని	—	—వి	—
	—ఉ, —అను	—[అము]	—అవు	[అరు]

ఉ. పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా : అనాధను 3-60, సదయ హృదయను 2-89.
తంద్రిని 3-150.
శిష్యుడను 2-26.

మ. పు.

ఉదా : బాలవు 2-88, దిట్టవు 2-88.
త్రికాలవేదివి 2-183, బాలుండవు 2-41.

అకర్మక — సకర్మక — ప్రేరణార్థక క్రియలు

అకర్మక క్రియలకు ప్రత్యేకముగ ప్రత్యయము లుండవు. కాని సకర్మక క్రియలకు కొన్ని యెడల ప్రత్యయము లుండును. కొన్ని యెడల నుండవు.

అకర్మక క్రియా ధాతువులపై —చు, —పు/—ంచు, —చ్చు, —ప్పు, —ఇంచు అను ప్రత్యయములు చేరి సకర్మక క్రియా రూప మేర్పడును. అన్ని అకర్మక క్రియలకును సకర్మక క్రియ లుండ వలయునను నియమము లేదు.

సకర్మక క్రియలకు— ఇంచు ప్రత్యయము చేరి ప్రేరణార్థక రూపము లుండవలసిన నియమము లేదు.

1. సకర్మక ప్రత్యయములు

—చు.

ధాత్వంతము నందలి —ను, —రు, —లు, లకు సకర్మక క్రియా ప్రత్యయము 'చు' చేరునెడ ధాత్వంత 'ఉ'కారము లోపించును.

పూను	పూంచు	తీరు	తీర్చు
మాను	మాన్చు	వారు	వార్చు
విను	వించు	కూలు	కూల్చు
అమరు	అమర్చు	తగులు	తగుల్చు
ఎదురు	ఎదుర్చు	తెమలు	తెమల్చు
చేరు	చేర్చు	తేలు	తేల్చు
తనరు	తనర్చు	పోలు	పోల్చు

(a) చెడు, పడులు సకర్మకములయందు - చెఱు - పఱు - లుగ మారును.

చెడు	చెఱుచు, చెఱచు
పడు	పఱుచు, పఱచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(b) అడు. ఒడు, కూడులు ఆర్-. ఓర్-, కూర్ - లుగ మారును.

ఆడు ఆర్చు
ఓడు ఓర్చు
కూడు కూర్చు/కూరుచు

2 (a) —గు, —చు.

అడఁగు	అడఁచు	తూఁగు	తూఁచు
కలఁగు	కలఁచు	పెనఁగు	పెనఁగు
కాఁగు	కాఁచు	మలఁగు	మలఁచు
క్రాఁగు	క్రాఁచు	వంగు	వంచు
దాఁగు	దాఁచు	వీఁగు	వీఁచు

(b) 'యు' వర్ణాంత ధాతువులకు—చు ఆదేశము.

ఒలియు ఒలుచు కమియు కముచు

3. -ంచు ధాత్వచ్చుమీది వర్ణముల కన్నిటికి ఆదేశముగా వచ్చును.

చిరుగు	చి-ంచు	త్రెవ్వు	త్రె-ంచు
మునుగు	ము-ంచు	మిగులు	మి-ంచు
దిగు	ది-ంచు		

4. —డు, —చు.

నిండు నించు ఉండు ఉంచు

5. -'చు' వర్ణాంత ధాతువులకు సకర్మకమున -'పు' ఆదేశమగును.

కడచు కడపు చూచు చూపు నిలుచు నిలుపు

6. —'యు' వర్ణాంత ధాతువులకు —'పు' ఆదేశము.

'ఇ' కారము 'ఉ' కారముగా మారుట. గమనింపదగినది.

కలియు	కలుపు	తనియు	తనుపు
తడియు	తడుపు	తెలియు	తెలుపు

7. —చ్చు, -ంపు.

[చచ్చు చంపు]

-చ్చు -ంపు/నుపు చొచ్చు చొంపు/చొనుపు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై ప్రణాళికకు నిముడని సకర్మక రూపభేదములు కొన్ని కలవు. ఇందు ధాతువునకు వేరురూపము (Suppletive Morph) ఆదేశముగ వచ్చుచున్నది.

అగు కావించు వచ్చు రావించు పోవు పుచ్చు

కొన్ని అకర్మక క్రియలకు సకర్మక క్రియలు రెండు విధములుగ నేర్పడు చున్నవి.

ఉదా: అడగు అడ-చు అడగ్ — ఎంచు.

ప్రేరణార్థకములు :

ప్రాచీన వైయాకరణులు సకర్మక క్రియలను ప్రేరణార్థకములను ప్రత్యేకించి పేర్కొనలేదు. సకర్మక క్రియాప్రత్యయములగు -చు, -పు, ఇంచు మొదలగువాని నన్నింటిని ప్రేరణార్థకములయందు కలిపిరి.

'చు' వర్ణాంత సకర్మక క్రియలకు ప్రేరణ - ఇంచు పరమగునపుడు 'చ' వర్ణము 'ప' వర్ణముగ మారుట గమనింపదగినది.

కాచు కాపించు త్రోచు త్రోపించు

కాల్చు కాల్పించు మోచు మోపించు

కొన్ని సకర్మక క్రియలకు ప్రేరణార్థక ఇంచు చేరునపుడు మార్పేమియు నుండదు.

ఎఱుగు ఎఱిగించు 3-145, కట్టు కట్టించు 1-72.

చేయు చేయించు త్రావు త్రావించు పెట్టు పెట్టించు

క్రియాధాతు వర్గీకరణము - ధాత్వంతమునందలి విపర్యయములు

(Classification of Verbal stems on morpho phonomic writing)

డా. బి. హెచ్. కృష్ణమూర్తిగారు, కాల-భావ ప్రత్యయములు పరమగునపుడు క్రియా ధాతువులో జరుగు మార్పుల ననుసరించి తెలుగు ధాతువులను ఐదు తరగతులుగ విభజించిరి. ఈ తరగతి విభజనమున కనువుగ కాల భావ ప్రత్యయములను మూడు వర్గములు చేసిరి. A, B, C.

A. హలాది ప్రత్యయములు

1. —చున్ శత్రర్థకము (Present Participle)
2. —త విధ్యాశీరర్థకము (Imperative - Benedictive)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. —డుఁ అనంతరార్యర్థకము (Post Action)
4. —φ తద్ధర్మార్థక విశేషణము (Habitual Adjective) చూడు. B - 6.
5. —దు తద్ధర్మార్థకము (Habitual Tense)
6. —తి భూతకాలము (Past - Tense)

చూడు. B - 1.

B. పూర్వాజాది (Front - Vowels) ప్రత్యయములు.

1. —ఇ—, —ఎ—, —ఇతి—భూతకాలము (Past-Tense)
2. —ఇ. క్త్వార్థకము (Past Participle)
3. —ఇన క్తవదర్థకము (Past-Adjective)
4. —ఇనన్ చేదర్థకము ((Conditional)
5. —ఎడు-/-ఎడి-/-ఎద— తద్ధర్మము (Habitual)
6. —ఎడు-/-ఎడి— తద్ధర్మార్థక విశేషణము (Habitual-Adjective)

C. పరాజాది (Back -Vowels) ప్రత్యయములు.

1. —అన్ తుమున్నర్థకము (Infinitive)
2. —అ వ్యతిరేకము (Negative Tense)
3. —అక్ వ్యతిరేక విధ్యర్థకము (Negative-Imperative)
4. —అక వ్యతిరేక క్త్వార్థకము (Negative-Participle)
5. —అని వ్యతిరేక విశేషణము (Negative-Adjective)
6. —ఉ విధ్యాశీరర్థకము (Imperative-Benedictive)

పై ప్రణాళిక ననుసరించి కాల-భావ ప్రత్యయములు చేరునపుడు క్రియా ధాతువులలో జరుగు మార్పులు ఈ క్రిందివి. [చూ. T. V. B. PP. 204-205] ఉదాహరణములు మాత్రము ఈ కావ్యము నుండి గ్రహింపబడినవి.

1. అజంత ధాతువులకు హలాది ప్రత్యయములు చేరునపుడు ప్రాతిపదికలో నెట్టి మార్పు జరుగదు. అజాది ప్రత్యయములు చేరునపుడు ధాత్వంత అచ్చు లోపించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా: కొట్టు 2-160.

కొట్టు - చు॒ (A-1)

కొట్ట్ - ఇ (B-2)

కొట్ట్ — అన్ (C-1)

2. త్ర్యక్షర ధాతువు నందలి రెండవ అక్షరములోని 'ఉ' కారము పూర్వాజాది ప్రత్యయములు [B. వర్గము] పరమగునపుడు 'ఇ' గ మారును.

ఉదా: ఉడుగు 3-149.

ఉడుగు - చు॒ (A-1)

ఉడిగ్ - ఇ (B-2)

ఉడుగ్ - అన్ (C-1)

3. -యు/య్యు అంతమందుగల ప్రాతిపదికలకు పూర్వాజాది ప్రత్యయములు పరమగునపుడు స్/స్ స్ లుగ మారును.

ఉదా: కురియు 1-88, వ్రయ్యు 2-76.

కురియు - చు॒ (A-1)

కురిస్ - ఇన (B-3)

కురియ్ - అక (C-4)

వ్ర-స్స్ - ఇ (B-2)

4-(a) -'చు' అంతమందుగల ప్రాతిపదికలకు తద్ధర్మార్థకమునందు -తు-, -త్-లు పరమగునపుడు 'చు' వర్ణలోపము జరుగును.

ఉదా: చూచు 2-85

చూ-తు-ను (తద్ధర్మ)

చూ-త-ము (ఉభయప్రార్థనము)

5. హ్రస్వాచ్చు పూర్వకమైన 'ను' అంతమందుగల ప్రాతిపదికలకు (IV వ తరగతి) భూతకాలిక -ట్-, తద్ధర్మకాలిక -డ్- సపదాంశములు పరమగునపుడు -ణ్ ఆదేశమగును.

ఉదా: అను 2-4.

అణ్ - ట్ - ఇ - ని = అంటిని.

అణ్ - డ్ - ఉ - రు = అందురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. హ్రస్వదీర్ఘ ఏకాచ్క ప్రాతిపదికలకు పరాజాది ప్రత్యయములు పరమగు నెడ ప్రత్యయాద్యచ్చు లోపించును.

ఉదా: వచ్చు 3-103.

రా + (అ) న్ > రాన్.
ర + (ఉ) + మ్ము > రమ్ము.
ర + (ఉ) + న్డు > రండు.
రా - /ర - వచ్చు.
తె + (ఉ) + మ్ము - తెమ్ము. మ. పు. ఏక.
తె + (ఉ) + ండు - తెండు. మ. పు. బహు.

కాల భావ ప్రత్యయములకు ముందు క్రియాధాతువు పొందు మార్పుల ననుసరించి క్రియాధాతువుల నీ క్రిందిరీతిగ ఐదు తరగతులు చేయవచ్చును. (చూ. T. V. B. P. 203)

మొదటి తరగతి (Class I)

a. అడు, కొట్టు, మూగు వంటి ద్వ్యక్షర ధాతువులందును, అడగు, కరగు. వంటి ద్వితీయవర్ణము -ఉ-కారము కాని, త్ర్యక్షర ధాతువులందును మొదటి సూత్రము వర్తించును. కొట్టు 2-160, కరగు 2-163.

A	B	C
కొట్ట్-	కొట్ట్-	కొట్ట్-
కరగు-	కరగ్-	కరగ్-

b. ద్వితీయవర్ణము -'ఉ'- కారముగనున్న త్ర్యక్షరధాతువులకు మొదటి రెండు సూత్రములు వర్తించును. అడుగు 2-184, ఉడుగు 3-149.

A	B	C
అడుగు	అడిగ్-	అడుగ్
ఉడుగు	ఉడిగ్	ఉడుగ్

రెండవ తరగతి (Class II)

-చు, -చ్చు అంతమందుగల ధాతువులకు 1, 2, 4 సూత్రములు వర్తించును. వీనిని నాలుగు అంతర్విభాగములు చేయవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

a. 'C' వర్గ ప్రత్యయములు పరమగునపుడు మార్పు లేదు.

ఉదా: మెచ్చు 1-9.

A	B	C
మెచ్చు-(1-4)	మెచ్చ్-	మెచ్చ్-
మెత్-(5, -తు-, త్)		
పుచ్చు-(1-4)	పుచ్చ్-	పుచ్చ్-
పుత్-(5, -తు-, -త్-)		

b. -చు, -ర్చులకు వు/వ్వులు వచ్చును.

ఉదా: పూచు 3-21, నేర్చు 3-25.

A	B	C
పూచు-(1-4)	పూచ్-	పూవ్-
నేర్చు-(1-4)	నేర్చ్-	నేర్వ్/నేర్
నేర్-(5. -తు-, -త్-)		

c. -చు, ంచులకు -పు, -ంపులు వచ్చును. అనుచు 2-60.

A	B	C
అనుచు-(1-4)	అనిచ్-	అనుప్-
అను-(5, -తు-, -త్-)		
పంచు-(1-4)	పంచ్-	పంఫ్-
పన్-(5, -తు-, -త్-)		

d. -'చు' కు -పు ఆదేశము.

ఉదా: తాల్చు 1-55.

A	B	C
తాల్చు-(1-4)	తాల్చ్-	తాల్ప్-
తాత్-(5, -తు-, -త్-)		

మూడవ తరగతి (Class III)

-యు/-య్యు అంతమందుగల ప్రాతిపదికలకు 1, 3 సూత్రములు వర్తించును. ఈ విభాగమున ద్వితీయవర్ణము 'ఉ' వర్ణము కాకపోవుటచే రెండవ సూత్రము వర్తించదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా: చేయు 1-61.

చేయు-	చేస్-	చేయ్-

నాల్గవ తరగతి (Class IV)

-ను అంతమందుగల హ్రస్వద్వ్యక్షర క్రియాధాతువులకు నాల్గవ సూత్రము వర్తించును. ఈ విభాగమున ఎనిమిది క్రియాధాతువు లున్నవి. అను, కను, కొను, చను, తిను, మను, విను, కను.

ఉదా: అను 2-4.

A	B	C
అను-/అన్-(1-5)	అన్-	అన్-
అను-(2-4)	అన్-/అనియ్ (i, e-5,6	
అణ్ - -(6)		

ఐదవ తరగతి (Class V)

అనియతమగు మార్పు పొందిన ప్రాతిపదికల నీవర్గమునందు చేర్చవచ్చును. ఈ వర్గమునందు క్రియాధాతువు రూప సాదృశ్యరహిత పదాంశము (Suppletiv Morph) ను తీసికొనును. A, B, C ప్రత్యయములు చేరునపుడు ప్రాతిపదికల జరుగు మార్పు లీ క్రింద నుదాహరింపబడినవి.

ఉదా: అగు 2-60, ఇచ్చు 1-4, ఉండు 1-8, కాన్ 2-38, చూచు 2-35, చొచ్చు 2-51, తెచ్చు 3-96, పోవు 2-78, వచ్చు 3-103, వలచు 2-11.

	A	B	C
1.	అగు-1 అవు-1 ఔ	అయ్-(ఇ-) అయ్యే-(ఎ-)	కా-(అ-)
2.	ఇచ్చు-(1, 3, 4) ఇత్-(5-తు-, -త్-) ఈవు-(2, -త-)	ఇచ్చ్	ఈ-ఈయ్ (అ) ఈ (6)
3.	ఉండు (2-4) ఉండు-(5-దు-, -ద్)	ఉండ్-(1-6) ఉన్-(3-4)	ఉండ్-
4.	—	—	కాన్-(అ-)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. చచ్చు-(1-4)	చచ్ఛ్-	చా-(అ-)
చత్-(5, -తు-, -త్-)		
6. చూచు-(1-4)	చూచ్-	చూడ్-(అ-)
చూత్-(5, -తు-, -త్-)		చూడ్-/చు-(6)
7. చొచ్చు-(1-4)	చొచ్ఛ్-	చొర్-
చొత్-(5, -తు-, -త్-)		
8. తెచ్చు-(1-4)	తెచ్ఛ్-	తేర్-/తే-
తెత్-(5, -తు-, -త్-)		తె-(6)
9. నొచ్చు-(1-4)	నొచ్ఛ్-	నొ-(అ-)
నొత్-(5, -త్తు-, -త్-)		
10. పోవు-(1-4)	పోయ్-	పోవ్-/పో-(అ-)
పో-(5, -దు-, -ద్-)		పొ-(6)
11. లేచు-(1-4)	లేచ్-	లేవ్-(అ-)
		లె-(6)
12. వచ్చు-(1-4)	వచ్ఛ్-	రా-(అ-)
వత్-(5, -తు-, -త్-)		ర-(6)
13. వలచు-(1-4)	వలచ్-	వలవ్-(1-6)
వల-(5, -తు-, -త్-)		ఒల్ల్-(2-4)

భావార్థకము (Verbal Noun)

-ట, -డు క్రియాధాతువులకు చేరుటవలన భావార్థకము లేర్పడును. (బాలం. క్రియా 58) అగు-ట 2-60, ఉండు-ట 1-8, అగుడు, ఉండు-డు, కావు-డు.

విశేషణములు (ADJECTIVES)

I సహజముగనే కొన్నిరూపములు విశేషణములుగ నుండును.

ఉదా: ఎల-(తీగ) 2-153, కెం (దలిరాకు) 1-63, క్రొం (దమ్మి) 2-8, క్రొన్ (వన) 3-51, క్రొవ్ (విరులు) 1-78, చె౯ (కావి) 3-159, చె౯- (దొనలు) 2-152. తలి-(కాలము) 1-57; నివ్-(వెలుగు) 3-38, నెచ్-(చెలి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2-102, నెత్-(తావి) 1-88, నెమ్-(మొగము) 1-63, నెఱ-(దాలు) 3-40, పెఱ-(నెఱి) 2-126, లే-(నవ్వు) 2-87.

విశేషణ రూపముగనున్న 'నెఱ' శబ్దమునకు తద్ధిత ప్రత్యయము 'తనము' చేరి తద్ధితముగ వాడబడియుండుట విశేషము. నెఱతనంబున 3-142.

II a. కొన్ని నామవాచకములు వేరు నామవాచకములకు పూర్వమున ప్రయోగింపబడుటవలన విశేషణము లగును. గాలి-(కొదమల్) 1-88, చక్కెర-(బొమ్మ) 3-150. పట్టు-(పావడ) 3-159. ముద్దు-(పట్టి) 3-192, ముద్దు (రవము) 2-169, వెండి-(పళ్లెరంబులు) 3-142, సంపంగి-(నూనియ) 3-159,

b. కర్మధారయ సమాసములయందు పూర్వపదము 'ఉ' వర్ణాంతమైన 'క, చ, ట, త, ప, లు ఆదిగాగల పదములు పరమగునెడ న్' ఆగమ మగును. అపుడు క, చ, ట, త, వ లు. గ, జ, డ, ద, బ లుగ మారుట కలదు.

ఉదా: అనుగుఁ-(దనూభవ) 3-42 అనుగుఁ-(దమ్ముడు) 1-16, కౌనుఁ-(దీగెలు) 3-46, గండుఁ-(దుమ్మెద) 3-80, గారాపుఁ-(బట్టి) 3-202, వలుకుఁ-(దేనియ) 3-20, పువ్వుఁ-(జప్పరము) 2-124, పువ్వుఁ-(బాన్పులు) 3-73, పోటుఁ-(గూతలు) 3-80, వాలుఁ-(గంటి) 2-178.

III నామ, క్రియా ధాతు విష్పన్నములైన విశేషణములు కలవు. ప్రత్యేకమగు విశేషణార్థక ప్రత్యయములు చేరుటచే నివి యేర్పడును.

—అ అమ్ముల (వాన) 3-140, ముద్దుల (రాచిలుక) 3-143.

—ఇ తెలి (గన్ను) 2-94, మేని (యుక్కు) 3-146, వెలి (పట్టు) 3-166.

—ని కమ్మ-ని (పలుకుల్) 3-119, చల్ల-ని (నీడఁ) 2-123. తెల్ల-ని (సున్నము) 3-117, పచ్చ-ని (వింటివాడు) 3-75,

—ంటి తొంటి (భవంబునఁ) 3-38, తొంటి (రాజులు) 2-17, వింటి (వాడు) 3-75.

—టి మున్నిటి (చుట్టము) 3-7.

—అ, -ఇ, [న్] టి ప్రత్యయములు షష్ఠ్యర్థమునకును, విశేషణమునకును సమానముగా నుండుట గమనార్హము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశేషణార్థ ద్యోతకమగు 'ట్' వర్ణము సామ్యకారణముచే సంధి విధానమున కొన్నిట—ఉకారాంతమై అచ్చు పరమగునపుడు కనబడుచున్నది.

ఉదా: చిగురుటాకులు 3-43.

—త చిఱు-త [యేనుఁగు] 1-51.

—పు/-౦పు. ము వర్ణాంతక నపుంసకములకు, కప్పురపుం [దిన్నె] 2-124, కవ్వ-౦పు [కొండ] 2-28, గారా-పు [సతి] 3-15, చొక్క-౦పు [గోమేధికముఁ] 3-175, తోర-పుఁ [గొర్కెలు] 3-131, నిద్ద-పు [రత్న భిత్తి] 3-2, ముత్య-పుం [దలఁ(బాలు] 3-173,

—అగు తద్ధర్మార్థక విశేషణమగు 'అగ' ప్రత్యయము చేరుటచే విశేషణము లేర్పడుట కలదు. నీదగు పరాక్రమము 2-95, కూర్మి పట్టియగు కాంతిమతి 3-87.

—అయిన 'అగు' ధాతువునకు భూతకాలిక విశేషణము.

ఉదా: పరమాప్తులయిన [సద్భటులు] 3-19, బంధుడయిన [నను] 3-129.

IV సంఖ్యావిశేషణములు.

ఉదా: ఒక—[కాంత] 3-110, ఇరు—[పక్కియలు] 2-75, మూడు-[వానలు] 1-57, నాల్గు—[మొగములు] 1-3, ఇరు—[వాగున్] 2-74, ము—[ప్పూటల] 1-74, నల్—[గడ] అనునెడ బహు. 'లు' చేరుటలేదు. వేయి [నోళ్ళు] 3-133, కోటి [తలలు] 2-75.

V నిర్దేశార్థక విశేషణములు :

ఉదా: సామీప్యము ఈ- ఈ—[రీతి] 1-85.

ఇ—[వ్విధంబున] 1-77.

దూరస్థము ఆ. ఆ—[పలుకులు]

అ—[క్కోన] 2-28.

ప్రశ్నార్థకము ఏ. ఏ—[ప్రొద్దు] 2-3.

ఎ—[వ్వారి] 2-205,

పరిమాణవాచకములు : అంత 2-112, ఇంత 2-23- ఎంత 2-52.

ప్రకార వాచకములు : అట్టి 1-18; ఇట్టి 3-126, ఎట్టి 3-229.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఖ్యామహన్మహతీ : అందఱు, ఇందఱు, కొందఱు.

సంఖ్యా అమహత్తు : అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని.

VI క్రియాజన్య విశేషణములు :

ఉదా: భూత: విణ, ఉన్న-[విభుని] 2-15. చేసిన [యట్టి] 1-63.

వర్తమాన: విణ. పొగులుచున్న — [యువిద] 3-101.

భవిష్యత్: విణ. అదలింపఁగల—[కప్పు] 2-126.

తద్ధర్మ: విణ. చూచు—[వారలు] 2-5, క్రోలెడు—[వారణములు] 2-107, తెరలెడి—[వారు] 3-106.

వ్యతిరేక: విణ. చేయని [యది] ఎఱుగని [వాడు].

VII కొన్ని అవ్యయములు విశేషణములుగ ప్రయోగింపబడియున్నవి.

ఉదా: కడు [దూరము] 1-67. చాల [చెందిన] 3-231, మిగుల [కలహము] 3-45.

అవ్యయములు (ADVERBS)

భాషలో వ్యాకరణదృష్ట్యా పరికించినపుడు అవ్యయములను ప్రత్యేకవర్గముగా పరిగణింప నక్కఱలేదని చెప్పవచ్చును. 'A noun diclinable or indeclinable, or a verbal theme, or the infinitive, or gerund of a verb is used as an adverb in Telugu as in other Dravidian Languages. [C. G. D. PP. 553, 554.]

రాజశేఖర చరిత్రమునందలి అవ్యయముల నీ క్రిందివిధముగ విభజింపవచ్చును.

I నిర్దేశార్థక ప్రాతిపదికలనుండి అ—దూరస్థ సూచకము. ఇ—సామీప్య సూచకము. ఎ—ప్రశ్నార్థకము.

ఉదా:

అ—అప్పుడు 3-136, అక్కడ, అచ్చట, అందు, అట్లు 2-110. అట 2-28. అల 2-39.

ఇ—ఇప్పుడు 3-104. ఇక్కడ, ఇచ్చట 2-99, ఇందు. ఇట్లు 2-18, ఇట 2-12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎ—ఎప్పుడు, ఎన్నడు, ఎక్కడ, ఎచ్చట 2-89, ఎందు 1-82, ఎట్లు, ఎట.

II 'అగు' నకు తుమర్థ రూపకములైన కన్/కాన్‌లు నామములకు తుమర్థ రూపములకు చేరుటవలన అవ్యయములుగా ప్రయుక్తము లగును.

ఉదా: —కన్—కొల్వ—గన్ 2-142.

— కాన్—చూడ—గా 2.107, చల్ల—గా 2-107, సరి—గా 1-16, ఎదురు—గా 2-108.

కొన్ని తుమర్థ రూపములు అవ్యయములుగ ప్రయుక్తములు.

ఉదా: కొల్వ [వచ్చెన్].

III 'అగు' నకు క్త్వార్థక రూపములైన అయి/ఐలు నామములకు చేరుటచే నవి అవ్యయము లగును.

ఉదా: వ్రతులమై 2-20.

IV 1. నామవిభక్తులు చేరని రూపములు (indiolinables) కొన్ని అవ్యయములుగ వ్రయోగింపబడును.

ఉదా: ఇంచుక 2-82, కరము, గ్రక్కున 1-78, పైన్ 2-76.
మాడ్కి 2-144, పగిది 2-61, మాత్రలోన 2-57.
'మాత్రము' లో 'ము' వర్ణము లోపించినది.

2. ధ్వన్యనుకరణములు :
గల్లు గల్లుమన 1-63, కొల కొలమని 2-21.
తళతళమని 2-121, తహతహ 3-48.
నిగనిగ 3-142, వెదవెద 3-82.
చురుక్కున 2-181, తటుక్కున 2-148.

3. అభ్యస్తరూపములు :
అల్లనల్లన 3-218.
ఒయ్యొయ్య 3-171; ఇంతంతన 3-181.

4. ఉపమా వాచక ద్విరుక్తులు :
అట్టి కరణి 3-153, అట్టి పగిది 3-173.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

V కొన్ని నామములు ఎట్టి మార్పును పొందక అవ్యయములుగ ప్రయుక్తములు.

1. పగది 2-61, మిక్కిలి 2-23, మెల్లన 2-61, సువ్వె 2-21.

2. కొన్ని నామములకు —న్, —నన్ చేర్చి యవ్యయములుగ నుపయోగింపవచ్చును.

VI —న్, వరుస—న్, భంగి—న్.
—నన్, ఒయ్య—నన్ 3-82.

3. ఎట్టిమార్పును లేకుండ కొన్ని సంస్కృతనామములు అవ్యయములుగ ప్రయోగింపబడును. వేగ జెప్పుమా 3-144.

VII ప్రశంసార్థకములు, ఆశ్చర్యార్థకములు అవ్యయము లగును.

ఉదా : అప్పప్ప బళిబళీ—(యన) 1-8, మర్ఘా—(యంచు) 1-9, ఆహా (పుట్ట) 3-126, ఆహా (వెసం) 2,162, పలికె నమ్మక్క (యనగ) 2-15, అద్దిరా-(యనుచు) 3-46.

VIII సంస్కృతములోని యవ్యయములు తెలుగున నుపయుక్తము లగును.

ఉదా : కించిత్తు (దప్పకయుండ) 3-20.

పదకల్పముల వర్ణకములు (CLITICS)

రాజశేఖర చరిత్రయందు దీ క్రింది పదకల్పముల వర్ణకములు ప్రయోగింపబడినవి.

I ఏవార్థకము (Emphatic) —అ.

—అ, నామములకు, అవ్యయములకు, సమాపకా, సమాపక క్రియలకు చేరును. అందకావి 1-53, అట్టి ద 3-4, తామతము 1-9, దున్నకయ పండు 1-57 నాక నాక 3-122, -నీకచెల్ల 3-197, ముద్దియ 1-63, మెచ్చకుండుటయ 1-9.

II ప్రశ్నార్థకము (Interrogative)—ఎ/—ఏ.

—ఎ/ఏ. ఇవి నామములకు, సమాపక క్రియలకు మాత్రమే చేరును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

—ఎ. అల్పంబె తలప 1-84, కొందుమె 1-61.

చూచితివె 2-118, చేరవచ్చునె 2-54.

రానిచ్చునె 2-75, రానిత్తుమె 2-57.

—ఏ. చెల్లునే 3-106, తరమే 1-30.

మంత్రిమాత్రుడే 1-24, మాననేర్చునే 3-79.

III సందేహార్థకము (Expressive of doubt)—ఒ/ఓ, —ఒ/ఓ నామములకు, సమాపక క్రియలకు చేరి సందేహార్థకమును సూచించును.

—ఒ చిలుక బోదయొ 2-175, విడుదలొ 2-158, వెడదలొ 2-158.

—ఓ ఎట్టిదో 1-60, బొమ్మయో 2-175, భ్రమసితో 2-54, వచ్చెనో 2-44.

ఒకొ, ఒకో, ఒక్కొ అను వానివి ప్రయోగించుటవలనను సందేహార్థము వచ్చును.

—ఒకొ ఎన్నడొకొ 1-63.

—ఒకో ఏమయ్యెనొకో 2-34, క్రొత్తయొకో 2-184, దేవియొకో 2-184

—ఒక్కొ, చేసెనొక్కొ, కాంతు నొక్కొ 3-97.

IV సముచ్చయార్థకము (Conjunctive)—ఉన్, ఉనున్, —న్—నున్.

—ఉన్—ఉనున్ అనునవి అవర్ణాంత ఇవర్ణాంత నామములకు. అవ్యయములకు అసమాపక క్రియలకు చేరును. —న్, —నున్ అనునవి ఉ వర్ణాంతములపై చేరును.

—ఉన్ ఇంచుకయేనియుఁ 1-61, ఏమియుఁగా జరుగనీక 2-30.

—ఉనున్ ఇంతయును లేక 1-28.

—న్, ఇచ్చలుం గని 1-61.

—కదలుం దరికించి 1-78.

—నున్, చక్రవాకంబులు నున్ 3-142, విమలాపగా జలంబు నున్ 1-53.

శరీరంబును నయోధ్యాపురంబునుం బోలి 1-53.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఏని'కి సముచ్చయముచేరి భిన్నార్థములందు ప్రయుక్తమగును. ఇంచుక 'యేని'యుఁ బాయవు 1-61. (కూడ).

V నియతార్థమున నుపయుక్తమగు 'ఏని' ప్రత్యయము భిన్నభావనులను తెలియచేయును.

ఇంచుకయేని గణింపడు 2-52 (కూడ అను నర్థమున)

ఒకవేళ నడఁగఁడేని 2-28 (యెడల అను నర్థము)

చపలానుషంగంబు సడలెనేని 2-28 (యెడల అను నర్థము)

భేషజంబూని యుండరేని 2-28 (యెడల అను నర్థము)

నన్ను నెంతేని గారవించి 3-145 (అధికముగ అను నర్థము)

వాక్య నిర్మాణము (SYNTAX)

పదక్రమము (Word - order)

వాక్యము సామాన్యముగ కర్త, కర్మ, క్రియ అను వరుసలో నుండును. కర్త కగు విశేషణము కర్తకు పూర్వముగను, కర్మ కగు విశేషణము కర్మకు పూర్వముగను, క్రియ కగు విశేషణము క్రియకు పూర్వముగను ప్రయోగింపబడును.

పద్యరచన యందీ క్రమము మారుట కనబడుచున్నది. ఈ మార్పు ఛందస్సు కొఱకు కాని భావమునొత్తి వ్యక్తీకరించుటకు గాని జరుగును.

క్రియతో వాక్యమును ప్రారంభించుట కలదు. కురిసెంబువ్వుల వాన చూపఱుల చూడ్కుల్ వేడ్క నోలాడగా 1-88, ఇచ్చెఁబో తెప్పలుగా కరుత్హరులు, ధేనువు లంబరముల్ మణి వ్రజంబు 1-89, కట్టికి చంద్రకావులు, పెట్టిరి రత్న హారములు, పట్టిరి కేలి పద్మములు 2-164.

వాక్య మధ్యమున క్రియ వాడుటకలదు.

వసుధావర! నీకథ కంపె వేడుకన్ 3-87.

ఇందు సమాపక క్రియ వాక్య మధ్యమున నుండి క్రియా విశేషణము తదనంతరము వాడబడినది.

నరు చెంతన్ చేరవే చింతలున్ 3-33.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాపక క్రియ వాక్య మధ్యమున నుండి కర్మ తదనంతరము వాడబడినది.

క్రియా విరహిత రచన (Appositional Construction)

ఇది క్రియారహిత వాక్య నిర్మాణము, ప్రాజ్నన్నయ శాసనముల యందు తఱచుగ కనిపించుచున్నది. ఇట్టి దీ కావ్యమునను కలదు.

కడలేని సంసార జలధిలో మునిగిన జనులు పాలిటినావ, శంభుసేవ 1-67. భువన త్రయ భ్రాజి పురరాజి తలకట్టు, కైటభారి వధూటి యాట పట్టు........ అప్పట్టణంబు 3-7. కుల నిర్మూలన కారణంబు, ప్రతిభా కుట్టాకము, ఉద్వేగ కోపలతా దోహదము ... లేమి 3-14.

విశేషణములు (Adjectives)

విశేషణములు విశేష్యములకు పూర్వ ముండును. కొన్ని యెడల విశేషణ ద్యోతక ప్రత్యయములు చేరుట కలదు. అయిన, ఐ, అగు మొదలగు ప్రత్యయములు.

విశేషణ ద్యోతక ప్రత్యయములు లేక విశేష్యములు విశేషణములుగ వాడుట కలదు.

మత్త విరోధి వీరగుణ మర్దనశాలి, కపర్ది సత్కృపాదత్తుడు, అనూన ధైర్య నిధి తావక పుత్రుడు 2-39.

పెక్కు విశేషణము లున్నపు డన్నింటికిని ప్రత్యేకముగ 'అయి' ప్రత్యయమును వాడుట కలదు. (బాల-కారక 31.)

చిత్పుభీ కేళీ పరతంత్రుడై, గుణ గరిష్ఠుడై, సదాచారామార్గ ఖురీణ శ్రముడై ....ఖ్యాతి గాంచె౯ 3-9.

లింగము (Gender)

కొన్ని యెడల వాక్యమున నొక లింగమునకు బదులు వేరొక లింగమును ప్రయోగించుట కలదు. కావ్యమున గల రెండు సందర్భములకును పాఠాంతరములు తాళపత్ర ప్రతియందు కలవు.[1]

---

1. చూ. అనుబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచనము (Number)

కర్తకు క్రియకు భిన్నవచనము వాడుట కలదు, (ప్రౌఢ. వాక్య. 25).

తాను బంధులు సంభృతోత్సాహుడగుచు. (ఉత్సాహు లగుచు) 3-164.

అరాచిల్కయు తాను....సౌధమెక్కెను (సౌధమెక్కిరి) 3-190.

చెలులు, ఁదాను విహారంబు సలుప వచ్చి పోవుచున్నది (పోవుచున్నారు) 3-66.

చలిగాలి, కాము కాలరి కలితాం భోజాత పత్రికలు కొని వచ్చెఁ. (కొని. వచ్చిరి) 2-150.

బహు వచనమున నేక వచన ప్రయోగము కలదు. జప తపోనిష్ఠ లేమియుఁ జరగనీక. (ఏవియు) 2-30.

సురపొన్న నీడలు (సురపొన్నల నీడలు) 2-35.

విభక్తులు (Case)

ఒక విభక్తికి మరియొక విభక్తి వాడుట కలదు.[2] (బాల. కారక. 21.) ప్రథమకుమారుగ షష్ఠీ విభక్తిని వాడుట కొన్ని యెడల కనిపించుచున్నది. ఇట్టి వాక్య నిర్మాణమువలన కర్మ ప్రాధాన్యము స్పష్టమగును.

ప్రథమకు షష్ఠి.

నా రచియింప బూనిన యిమ్మహా ప్రబంధంబు 1-15.

(నేను రచింప బూనిన)

నా యొనర్పం బూనిన యిమ్మహా ప్రబంధంబునకు 1-43.

(నేను ఒనర్పం బూనిన)

నీ వచ్చుటఁ జేసి ప్రాణములు వచ్చె 3-222.

(నీవు వచ్చుటం జేసి)

కుసుమాస్త్ర బాణ వశమానసు జేయుట నీకో, నాకో చెపుమా 3-53.

(చేయుట నీవో, నేనో చెపుమా)

---

2. చూ. అధ్యాయము. విభక్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సముఖ వాక్యము (Direct Speech)

ఇందు 'అను' ధాతు సమాపక క్రియ యుండును. 'ఇట్లు' అను ప్రకార బోధకముతో చేరి 'ఇట్లనియె' 'ఇట్లనున్' అను రూపముతో సముఖ వాక్యము ప్రారంభమగును. వాక్యాంతమున 'అను' ధాతువు అసమాపక రూపముండి సముఖ వ్యవహారము సాగును. శుక వల్లభునకు, భూ వల్లభుం డిట్లనియె. "నీ కాలది నలువ రాణికిఁగా కొరులకు నెట్లు తెలియగా వలయు ననఁగ లోకమున నెవ్వియైనను నీకు నసాధ్యములు గలవె! నిర్మల హృదయా! నిను బాపియొంటి నేనీ వనమున నిలఁబోప జాల, వనితామణికిఁ మనల నెఱిగించి రమ్మీయనఘా! కను తెప్పవేయు నంతటి లోనఁగ." అనుచు పల్కి. 3-91-94.

సంబంధ బోధక సర్వనామ రచన (The relative Pronouns)

సంబంధ బోధక సర్వనామ రచన, వాక్యరచనలో నొక విశేషాంశము.

ఎవ్వడు—వాని- పత్త్రిరి సుమంత నెవ్వడు, పాలువైచు కామధేనువు వానింటి గాడి పసరము 1-65.

ఎవడు—వాని, ఎవడేఁ హృల్లేఖన్ భవదీయ మంత్ర కలనాఒహీనస్థితిం గాంచు వానిల్లాలై 2-90.

కర్మణ్యర్థక రచన (The Passive)

'పడు' అను బంధక క్రియా ధాతువు అసమాపక క్రియకు చేరి సంయుక్త క్రియతో వాక్యముండును. చేయబడును, చేయబడెను.

ఆధునిక కాలమున నిట్టి వాక్యనిర్మాణము అధికము. ఇది సంస్కృత వాక్యరచన ప్రభావము.

అనుఁగు బోటి తోడఁ జెప్పు నడుగఁబడ్డ పద్ధతుల్ చను మటన్న 3-94.

అర్థ విపరిణామము (Semantics)

కొన్ని పదముల యర్థములు కాలక్రమమున మారుచుండును. కొన్నిట అర్థము, వ్యాకోచించును, కొన్నిట సంకోచించును, మరికొన్నిట అర్థ విపర్యయమే జరుగుచుండును. అర్థ విపరిణామము భాషకు సహజము. ప్రబంధ కాలమ్మునాటికి భాష సుస్థిరమైనది. ఆ పిమ్మట గ్రాంథిక భాష పొందిన మార్పు అల్పము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజశేఖర చరిత్రమున నేటి దృష్టితో గమనించిన అర్థ విపరిణామము చెందిన ప్రయోగములు చాలా తక్కువగ కన్పించుచున్నవి. కొన్ని జాతీయములు, జాతీయ పద బంధ ప్రయోగములును నీ కావ్యమున గలవు.

అర్థ వ్యాకోచము (Extension of meaning)

అటికలు — ఒక దినుసు మంటిపాత్రము. శ. ర. "పసింది యటికలు దొంతులు గావించి" 2-128, అనునెడ 'అటిక' పదము పాత్ర సామాన్య వాచి యైనది. నియమితార్థమునకు విస్తృతి యేర్పడినది.

ఈ క్రింది పదము విలక్షణార్థమున ప్రయోగించుట విశేషము.

ఎదిరించు — ధిక్కరించు, పోరు సలుపు. శ. ర. "అక్కుమారకుః నింకొక్కమా రెదిరించి". 3-97, అను ప్రయోగమున నా కుమారుని నింకొకమారు నెదురుగ చూచి అని యర్థము. నియమితార్థము సడలి శబ్దార్థమిందు గ్రహింప బడినది.

అర్థ సంకోచము (Restriction of meaning)

ఉక్క — వేడి అను సామాన్య వాచికముగ నున్నది. "మేని యుక్క చేకమలిన ఏరి." 3-146 ఆ. ఆం. ఉక్క - వేసవిలో చెమటతో కూడిన దేహమున వేడి.

పావడ—ధౌత వస్త్రమని ప్రాచీనుల ప్రయోగము. "వెలిపట్టు పావడఁ దడియొత్తె." 3-159 ఆ. ఆం. పావడ - స్త్రీలు ధరించు కుచ్చులు గల వస్త్ర విశేషము, పరికిణి లేక లంగా (Petty - Coat).

అర్థ విపర్యయము (Transference of meaning)

తప్పు — తరగదు.

"విడి ముడి తప్పఁ గాదు." 3-10. ఆ. ఆం. తప్పు చేయు, సరియైనది కాదు.

ఒత్తుకు వచ్చు — జగడమునకు వచ్చు.

"నన్ను వేమఱు నొత్తుక వచ్చెద వేమిట నాతోడ." 3-50. ఆ. ఆం. పోడుచు, అదుము.

13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓడు — భయపడు.

"ఓడక వచ్చి నాయెదుర నూరక ప్రేలెడు" 3-56. ఆ. ఆం. ఓటమిని పొందు.

తత్సమపదములు సహజార్థమున కాక వేరర్థమున ప్రయోగింపబడియున్నవి.

భేషజము — మందు. శ. ర.

"సౌందర్యమునఁ గొంత సరివత్తురాశ్వినే
యులు, భేషజం బూని యుండరేని" 1-28.

భేషజము — బడాయి యను నర్థము నన్వయమగును.

పక్షము — లెక్కలేక ప్రక్క, పగ. శ. ర.

"నామీద పక్షంబు మఱవకమ్మ" 3-134.

పక్షము అనగ ప్రేమ అను నర్థమున ప్రయుక్తము.

రాజశేఖర చరిత్రమునందలి జాతీయములు

"తల పూవు వాడక, తామర తంపరై ప్రజలు
నూఱేండ్లును పరిణమింత్రు" 1-57.

తలయందలి పూవు వాడక, అనగ నిజ ప్రసభోగముతో తామర తంపరై యనగ అభివృద్ధిచెంది ప్రజలు నూఱేండ్లు సుఖించుచుందురు.

"నెల మూడు వానల నెలమి కురియు" 1-57.

అనగా తగు వర్షపాతము మాత్రమే కలుగు ననుట.

"మనపాలిటి కొంగు పసిండి" 1-80.

మన కొంగులోనున్న బంగారము.

"అల్లారు బెల్లమై"........మెలిగెను. 2-5.

అందరికి ముద్దును (నానందమును) కలిగించుచు నుండెను.

"కొఱవిం దల గోకుకొనుట" 2-23.

తనను తానుగ నాశనము చేసికొనుట.

"పచ్చడి చేయువాడను" 2-79.

పచ్చడి నూఱినట్టుల నాశనము చేయగలనని భావము. ఇప్పటికిని నీ యర్థమునసే ఇది వాడబడుచున్నది.

"తూ. చా. తప్పకయుండన్" 2-102, 3-230.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతమున— తు. చ. పాద పూరణార్థము వచ్చు ఏకాక్షరపదములు. వానినికూడ చదువుట అనగ నొక్క యక్షరమైనను పొల్లుపోక నేర్చుకొనుట.

"ప్రన్నని పాదమ్ముల్ .... మేనుదీఁగె .... నెమ్మొగము....చెక్కులు ....

క్రొన్నుదురు .... కొమల బాహావులు కన్నుల గట్టినట్లు పొడగావఁ నయ్యెడు" 2-176.

ఆమె శరీరసౌందర్యము [కన్నులకు కట్టినట్లుగ అనగ] స్పష్టముగ, స్థిరముగ నిలిచెనని యర్థము.

"మనసు రాని పరుషభాషణ లెందైన పలికి యెఱుగడు" 3-10.

ఇష్టములేని కఠినోక్తులు మాటలాడడు.

"రచ్చ కెక్కెడుమాట" 3-15.

పదువురికి తెలిసిపోవునట్లు బహిరంగమగు విషయమగునని భావము.

"మంగలమువంటి సంసారము" 3-19.

మంగలములోని ప్రేలలభంగి ఎగిరిపడుచు ఒడుదుడుకుగల సంసారమని యర్థము.

"పూచిన తంగెడు గతి విద్యాచతురుడు" 3-22.

సంపూర్ణ విద్యావికసనముతో విలసిల్లువాడు.

"సూది పిఱింది దారము....పూర్వకృత కర్మఫలంబు" 3-26.

సూదిలో దారమువలె కర్మఫలములను స్యూతములు, అనుభవయోగ్యములు.

"మొగమోటయు లేదు కొమ్మ." 3-48.

ఏమాత్రము సంకోచము లేదు.

"నిక్కుచు నీల్గుచుం బలుకచేర్చిన నీవు" 3-49.

గర్వముతో పలికిన నీవు.

"నల్గురుమెచ్చ నాడు" 3-51.

అందరు మెచ్చుకొనునట్లు పలుకుము.

"కంటిఁ....గన్నుల పండువుగాఁ దలోదరిన్" 3-77.

మనస్సున కానందమగునటుల నామెను చూచితిని.

"ఎఱిగించి రమ్మ....కనుఱెప్ప వేయు నంతటిలోనన్" 3-93.

నిముషములో విషయము నెఱిగించి రమ్ము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నట్టింటి పగయైన శంబరారి" 3-104.
జన్మశత్రువగు మన్మథుడు.
"ప్రాణము ప్రాణమైన" 3-187. 3-201.

మిక్కిలి ప్రీతిపాత్రమగు. సంస్కృతనుడిని యథాతథముగా తెనుగున ననువదించిన ప్రయోగమిది. 'ప్రాణస్య ప్రాణః'.

"మూసిన ముత్యమవై.... మెలగుము" 3-198.
గుప్తముగా ప్రకాశించుట.

కొన్ని జాతీయ పదబంధ ప్రయోగములు

"పటాపంచ చేసి" 1-31, చెల్లాచెదరు చేయుట.
"ఒక బుద్ధితోచె" 1-64, ఒక ఆలోచన తోచినది.
"అచ్చు పడంగజేసె" 1-70, అచ్చు ఒత్తినటుల చేయు.
"విందులు విందులు విందులంచు" 2-3, తృప్తిగా విందు లనుభవించుట.
"వేరు విత్తు" 2-21, హానికరము.
"పట్టుగొమ్మ" 2-21, ఆధారము.

"ఎదురుచుక్క" 2-21, విరోధము. 'పురశ్శుక్రమివ' అను కాళిదాసు ప్రయోగము ప్రసిద్ధము కదా! కు. సం. 3-43.

"కానక కన్నకుమారుని" 2-38, లేకలేక పుట్టిన కుమారుడు.
"ఉట్టిపడ్డట్టు" 2-94. తటాలున.
"ఉబుసుపుచ్చు" 2-102, కాలక్షేపము చేయు.
ఉగ్గులు వెట్టు" 2-107, శైశవమున నేర్పించు.
"ఱెప్ప లల్లార్పక" 2-178, తదేక దృష్టితో.
"మనసార" 3-64, హృదయపూర్వకముగ.
"చెక్కిలి నొక్కి యూఱార్చి" 3-105, బుజ్జగించి.
"పెదపెద మాటలు" 3-112, నిష్ఠురములగు పలుకులు.
"ఆహా పుట్ట" 3-126, ఆశ్చర్యము కలుగు.
"మన కాంతిమతి" 3-157. మన అప్యాయతను సూచించును.
"ముంచిన సిగ్గుల" 3-180, సిగ్గు నిండుకొనగ.
"నీవు నాతల్లి కాన" 3-201, నీవు నా ప్రియమైన బిడ్డవలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనములు మొదలగునవి తిప్పలూరి కైఫీయతు

Local Records Vol. II. Compiled by C. P. Brown,
Page 356.

3. యీ యర్రగుడిపాటి గ్రామమునికి పడమర ౧ పరువుదూరమున మంచి తిప్పలూరు సంమతుపైడి కాలువగ్రామము కైఫీయ్యత.

౧ పూర్వం చోళరాయలవారి ప్రభుత్వంలో వడ్డెరాయలు యేలుతూండ్డగాను అప్పుడు యలమ తిప్పనాయుడు అనే అతడు వచ్చి గ్రామం కట్టించెను. గనుక గ్రామానికి తిప్పలూరు అనే నామము కలిగెను అని స్థానికులు చెప్పుతూవున్నారు. యీ గ్రామానకు తూర్పున పాడుపడిన విఘ్నేశ్వరుని దేవాలయంవద్ద దిగువ పడి వుండ్డే రాతిపైన ప్రాచీనహళె కన్నడ అక్షరాల శాసనం వున్నది. అందులో శక సుష్వత్పతు రాజపేరు యఉత్తమాత్రమున్ను అన్వయం వ్యక్తం కాలేదు. ఆశాస నంలోవున్న అక్షరాలప్రకారం దిగువ వ్రాసినాను.

తిప్పలూరు కైఫీయతు

తరువాత మరికోంన్నిదినములకు విజయనగర శింహాసనాధీశ్వరుండే శ్రీ కృష్ణదేవ మహారాయలవారి వద్దనున్న అష్టదిగ్గజ కవీశ్వరులకు యీ గ్రామం ధార వోశి యిచ్చివుండ్డిరి. అప్పుడు దొంమ్మరవాడ్లు యీగ్రామములో యిచ్చేవర్తన దేవునికి యిచ్చిరి. యింద ధాఖవాయీగ్రామానికి తూర్పున సొప్పవాముడ్డ నిలవ రాతికి వుండ్డె శాసనముయొక్క సారాంశము.

శాలివాహనశక వరుషంబులు శా. శ. ౧౪౩౦ అగు నేంటి సర్వజితును "శ్రావణ బ. ౩౦ సోమవారం పుంణ్యకాలమందు శ్రీ కృష్ణరాయ మహారాయల వారి ప్రభుత్వంలో రాయలవారు అష్టదిగ్గజ శవీశ్వరులకు ధారవోశి యిచ్చిన తిప్ప లూరు అగ్రహారానకు దొంబది మీసరగండ కొమరగిరి రడివి కూతురి పాపరాజున్ను వీడు విడిశ్ని తిప్పల్లూరిలో యెడుగుకి గ్రామంవారు యిచ్చె. ౯౧౦ స్వామికి మా ఇరువైనాల్గు కులాలవారికింన్ని పుంణ్యముగాను సమర్పిస్తిమి అని వ్రాశివున్నది.

ఈ అష్టదిగ్గజ కవీశ్వరులకు యీదేశం మ్లేఛ్ఛాక్రాంతం అవుపర్యంతం కవీశ్వరుల వంశికులకు నడుస్తువుండెను."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంది దుర్గాలయ శాసనము Page 46

శ్లో. యత్కీర్తిః భువనైక భూషణ మభూద్యస్య ప్రసాదాన్నరాః
సర్వేరాజ సమానతా ముపగతా స్సంప్రాప్య విత్తంబహూ
యస్యాష్టౌ కవి దిగ్గజాః పృథుయశోభారై ర్జగచ్ఛోభనా
యద్దానోదక సామ్యమేవ సరితా మాసేతు సీతాచలమ్.

అస్యార్థః :—అస్య శ్రీకృష్ణరాజస్య కీర్తిః యశః భువనస్య లోకస్య, ఏకం, ముఖ్యమ్, భూషణమ భూత్ తద్యశసః సర్వజగత్ప్రియ త్వాదితిభావః యస్యశ్రీ కృష్ణరాజస్య, ప్రసాదాత్ విశ్వాసాత్ సర్వేపి నరాః బహూ అధికం విత్తం సంప్రాప్య రాజ సమానతాం బహూ ధనతయా రాజతుల్యత్వం ఉపగతాః ప్రాప్తాః యస్య కృష్ణరాజస్య అష్టౌకవి దిగ్గజాః దిగ్గజ సదృశాః కవయః పృథు యశోభారైః అధిక కీర్తి సముదాయైః జగచ్ఛోభనాః, జగంతి శోభయంతిస్వకృతీ ప్రబంధజాలైః ఆనందయన్తి తాదృశాః ఆసేతుసీతా చలం సేతు ప్రభృతి హిమాచలపర్యంతం, సరితాం నదీనాం యద్దా నోదక సామ్యమేవ, యస్య కృష్ణరాజస్య దానోదకం "తుభ్యమిదం నమ మేత్యాదినా" ప్రతి గృహీ తృహస్తే ప్రక్షిప్తం జలం, తస్యసామ్యం సమత్తైవ కృష్ణ రాజేన దానేషు క్రియ మాణేషు నద్యః కృష్ణరాజ దానోదక మివ ప్రవహన్తీతి మహాన్ ప్రవాహో భూదిత్యర్థః.

అర్థము:—ఏ కృష్ణదేవరాయలయొక్క కీర్తి జగత్తుకు ముఖ్యమయిన భూషణమాయెనో, యే రాజులయొక్క విశ్వాసంచేతను నరులందరు అధిక ధనమును పొంది రాజ సమానత్వమును పొందినారో, యే రాయలకు అధికమైన కీర్తి, భారములచేత జగత్ప్రసిద్ధిగల యెనిమిదిమంది కవి దిగ్గజములు కలరో, సేతు సీతాచలపర్యంతము సకలనదులకున్ను యే కృష్ణదేవరాయలయొక్క దానోదకంతోటి సామ్యమో భూషణమో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Bulletin of the Govt. Oriental Manuscript Library, Madras. Vol. II No. II Page 41.

Nandi Durga Sasan with Tika

Edited by T. C. Narasimha Rao, B.Sc.

This is a paper manuscript in the library bearint D. No. 15947. This is complete with a commentary in Sanskrit in Telugu script. This also contains Verse to Verse Telugu annotation in the end. The size of the Volume is 10″ by 5″. The condition of the manscript is sound but the writting is not clear and legible.

This purports to be a copy of a grant to a temple of God Siva in Nandi-durga Village in the Kollar districts, by Sri Krishnadevaraya, the great patron of Sanskrit and Telugu literature, who had at his court eight celebrated poets distinguished as astadiggajas (Ref. S I 8 in the Sasana; L. R. Lg (Local Records Compiled by C. P Brown) (Tippaluru) P. 357 dated 1527 A.D. which records the grant of an agrahara by Krishna devaraya to the astadiggajas). The inscription edited below contains seventeen versas, verse— 1 to 6 are prayers to Kasi-visveswara. The actual Text of the Sasana begins from the 7th Verse. The 11th Verse gives the date of the construction of the temple as 3486 Kali year. The date however, does not really, correspond to the cyclic ye a Vikriti which falls in the year 4631 Kali, the year in which the death of Krishnadevaraya has been established.

Though the date of the inscription appears to be spurious it has got its own value in describing in architecture of Indian temples.

Ins : of Krishnaraya's Time Vol. III

No. 19 (No. 334 - T.T.)

(On the north wall of the second prakara of Tirupat. Temple)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Text 25-12-1511

Translation 1-2 - Hail : May it be prosperous

On Thursday 8th day of Uthirathadi (Uttarabhadra star) being the 5th lunar day of the bright fortnight of the month of Dhanus (Margali month) in the year Prajapathi (Prajotpathi). Current with the illustrious Saka year 1433, the Sthanathar of Tirumalai executed the (following stone record in favour of Lakshmi Ammangar wife of Pradhani Saluva Timmarasayyangar, who was the son of Racharasar Koundinya gotra and yajusaka to wit 2.5. The sum which you paid today into Sri Bhandaram (temple treasury) for the purpose of offering one Tirupponakam daily in your name to Tiruvenkatam daily in 1200 narpanam. This sum of 1200 narpanam shall be utilised for the excavation of temple and channels in Tiruvidaiyattan (temple) Village and with the produce raised there by shall be issued daily from the Sri-Bhandaram for the preperation of Tirupponakam.

1 Marakkal of rice measured with the Malai – Kuniyamuram – kal (Tirumalai Temple measure)

1 Alakku of ghee.

1 Alakku of green gram, pepper, vegetables, curds and salt.

5.6. The Appayan son of Nadindla Timmaraja and son-in-law to you will be entitled to receive the one nali of Prasadam due to the donor out of the offered Prasadam. The balance of Prasadam we will receive at the time of early distribution.

7.8. This practice shall continue to be inforce through out the succession of your descendants till the lasting of the moon and the sun. This is the writing of the temple - accountant Tiruninra — Ur. Udayam with the permission of the Sri Vaishnavas. May this the Sri Vaishnavas protect !

Tirumala Tirupati Devastanam

Epigraphical report 2× : 72 P. 192

Twenty days prior to the above gift by Saluva Timma his wife Lakshmi Amman, provided for offering of the diety through the payment of 1200 narpanam into the Sri Bhandaram and stipulated that the donor's quarter share of the offered

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Prasadam belonging to her should be issued to her son-in-law (Marumakkan) Appayan the son of Nadindla Timmaraja. This is Nadindla-Appa the second son of Nadindla Timma and the elder brother of Gopa. From the above stipulation it seems as if Appa was in or near Tirupati at the time and quite probably at Chandragiri, holding some office under the King so that he would be able to receive the Prasadam at least through any local agent of his.

మల్లన ప్రామాణికత

అప్పకవీయము - అప్పకవి

2 ఆశ్వా. 150 పద్య. పుట. 68.

1. ట వర్గాక్షరభేదములు ;

డాకేలన్నిజ కన్యకామణులు కంఠశ్రేణి గీలించి, వ
షౌకం జాతము లాత్మపాదన రేఖందార్చి, సంగీత వి
ద్యాకౌశల్యము గానరామదికి నాహ్లాదంబు సంధిల్ల, గౌ
రీకల్యాణముఁ బాడిరప్పుడు, పురంధ్రీరత్నముల్ వేడుకన్.

రా. శే. చ. 3-167.

2 ఆశ్వా. 245 పద్య. పుట. 98.

2. రేఫలోపమున కుదాహరణముల నిచ్చుచు 'రేఫలోపము రామికి' :

ఏరికి బుద్ధిబలంబులు
కారణములుగావు సువ్వె కలరె ధరిత్రిన్
నేరిచి బ్రతికిన వారలు
నేరక చెడ్డట్టివారు నీరజనేత్రా ! రా. శే. చ. 3-25.

3 ఆశ్వా. 65 పద్య. పుట. 136.

3. అనునాసికాక్షర యతికి నుదాహరణము:

కలమాన్నంబు ఘృతంబు పాయసము శాకవ్రాతముల్ పిండివం
టలు ఖాల్దేనియ జున్ను వెన్న యిడి యా నాలుక్కొరల్బక్కొరల్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫలముల్ పానకము ద్రసాయనము లంబళ్లూరుఁ బిండ్లూరుగా
యలు బజ్జాల్దధి పెండఖండములు నందావిర్భవించె న్వేసన్.

రా. శే. చ. 2-127.

3 ఆశ్వా. 364 పద్య. పుట. 176.

4. అభేదప్రాసమున కుదాహరణము :

కేళీకాంచన సౌధవీధి కల చక్కన్ దొట్లలో పెట్టియో
ప్రాలేయాచల కన్యకాధవ కృపాపారంగ తా నిద్రవో
వే లావణ్య పయోనిధీ యనుచు నావిర్భూత మోదంబుతో
జోలల్పాడుదు రక్కుమారకునకున్ శుద్ధాంత కాంతామణుల్.

రా. శే. చ. 2-4.

సర్వలక్షణ సారసంగ్రహము[1] - కూచిమంచి తిమ్మకవి

1 ఆశ్వా. 183 పద్య. పుట. 33.

షష్ఠికి 'న' కారము వచ్చుట కీ క్రింది పద్య ముదాహృతము :

అన్నగరి చిఱుత యేనుఁగు
గున్నలపై నెక్కి, నిక్కి కోయగవచ్చున్
మిన్నేటి పసిడి తామర
లన్నన్ మఱి యేమిచెప్ప నందలి కరులన్.

రా. శే. చ. 1-51.

పుట. 166, 2 ఆశ్వా. 429 పద్యము. కోవెల పదమునకు తెలతెల వార్చి
కోవెల పోటుకూకలు పెట్టెనేవి రా. శే. చ 3-80.
పాఠాంతరము-1. ము పెళపెళవార్చి.

---

1. పరిష్కరణ: కోవెల సంపత్కుమారాచార్య, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, హైదరాబాద్-4. ప్రచురణ-Nov. 1974.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట. 226, 3 ఆశ్వా. 286 పద్యము రేఫయగుటకు.

ఉ. రాహువుగాను నిన్నరయ రాచిన శూలినిగాను నీ తను
ద్రోహముచేసి నట్టియుల రోహిణి తండ్రినిగాను తజ్జగ
న్మోహిని నీల నీల కచ ముద్దుల చక్కెరబొమ్మ కూర్పక
య్యోహరి ణాంకతావక మయూఖ మఖంబుల నేచ నేటికిన్.

రా. శే. చ. 3-150.

ఆనంద రంగరాట్ఛందము - లక్షణకవి కస్తూరి రంగయకవి

పుట. 94, 3 ఆశ్వా, 165 పద్యము.

భిన్నయతి కుదాహరణము :

చొచ్చినఁబోకు పోకుమనుచు న్నృపకేసరి తేరుడిగ్గి నీ
వెచ్చటి కేగినన్ విడుతునే పటు బాణ పరంపరాహతిన్
బచ్చడి సేయువాడనని ఫాలనట ద్భ్రుకుటీ కరాళుడై
యిచ్చ నొకింతయేనియుఁ జలింపక తద్బలవీధి దూఱగన్.

రా. శే. చ. 2-79.

ప్రబంధమణి భూషణము - పూర్వకవి సంచితము

సంపాదకులు : విద్యారత్న శ్రీ నిడదవోలు వేంకటరావు,
డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు, 1971:

అంగవర్ణనమునందు [పుట. 72, పద్యము 417]

కలిత సుధారసంబు తొలుకన్ సరసప్రియ భాషణంబులన్
బలికిన శీతకాలమగుఁ బల్లవపాదము లెత్తి లీలమై
మెలగ వసంతకాలమగు మించుఁ గనుంగవ బాఱచూచినన్
తలకొను కారు కాలమగు తన్వి విలాసము చిత్రమెన్నగన్.

రా. శే. చ. 3-72.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాలవ్యాకరణము - గుప్తార్థప్రకాశిక

కల్లూరి వేంకటరామశాస్త్రులవారు

1. సంధిపరిచ్ఛేదము—సూ. 5. ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగా నగు,

కెందలిరాకు పాదముల కీల్కొన చేసినయట్టి చిన్న
పైదండెలు గల్లు గల్లుమన నాడుచు. రా. శే. చ. 1-63.

2. సూత్రము. 8 క్త్వార్థంబైన యిత్తునకు సంధి లేదు.

ఎఱిగెఱిగి యుండి యకటా. రా. శే. చ. 2-23.

3. క్రియాపరిచ్ఛేదము. 53. 'కొను' ధాతువు పరంబగునపు డిగాగమంబు బహుళంబుగా నగు.

సుత్రాముబట్టి యీడ్చుకవచ్చి యిట వ్రేల గట్టింతుమే.
రా. శే. చ. 2-57.

అదియునుగాక మేనంతయు కాచి పట్టుకరాదొడంగె నీవికృతియేల.
రా. శే. చ. 3-149.

4. క్రియా. సూ. 60. ముజ్జు పరంబగునపుడు 'కో' శబ్దంబు కొనునకు బహుళంబుగానగు. బహుళంబనుటచే దీనికి నొకానొకచో నతి చారంబని యెఱుంగునది.

ఎవ్వతె కందుకో నలవికాదు. రా. శే. చ. 2-143.
శ్రీ దాంపత్యము నాకానాక యనుకో సిగ్గయ్యెడున్. రా. శే. చ. 3-122.

బాలకవి శరణ్యము - (ప్రయోగదీపిక)

గిడుగు వేంకట రామమూర్తి పంతులుగారు

బాలకవి శరణ్యము. పుట. 36.

'అంట కొంట' మొదలైన రూపములు తప్పని అధర్వణుడు, అహోబలుడు చెప్పినారని వారిమాట శిరసావహించి తర్వాతి కవులు ఆ రూపములు ప్రయోగిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుట మానివేసినారా! పరిశీలింతము. తిక్కన, ఎఱ్ఱన, కేతన, మారన, భాస్కరుడు, పాల్కురికి సోమన, నాచన సోమన, మంచన, శ్రీనాథుడు, పోతరాజు, పిన వీరన, ప్రౌఢకవి మల్లన్న, నంది మలయ్య, నంది తిమ్మన, కృష్ణ దేవ రాయలు, మాదయగారి మల్లన్న, రామభద్రుడు మొదలయిన గొప్ప కవులందరు ఈ రూపముల వాడియున్నారు.

కం. తొలి నోముల ఫలమిపు డీ
చెలువుని కనుగొంట యిందుచే భాగ్యంబో
చెలులార కల్గె నిట్టుల
దలపగ నద్భుతము కాదె ధరుణియందున్. రా. శే. చ-పుట. 145,

పట్టుకో—ప్రయోగమునకు.
ప్రార్థనార్థకరూపమైన పట్టుకొనుము.
తుమర్థక రూపమైన పట్టుకొన (న్) వ్యతిరేక.
క్త్వార్థక రూపమైన 'పట్టుకొనక' లోకవ్యవహారములో.
'పట్టుకో', 'పట్టుకో' (న్) 'పట్టుకోక' అయినవి.

ఈ మూడువిధములయిన శబ్దములలోను మొదటిదానికే బాలవ్యాకరణములో (క్రియా సూ. 60) ముజ్జు పరంబగునపుడు 'కో' శబ్దంబు కొనునకు బహుళంబుగానగును. అనేసూత్రము నాధారముగ నున్నది. మిగిలిన రెంటికిన్ని బాలవ్యాకరణములో ప్రత్యేకించి సూత్రమేదీ లేదు. కాని పై సూత్రముక్రింద బహుళంబనుటచే దీనికి నొకానొకచో నతి చారంబని యెఱుంగునది. అనేవాక్యమున నాధారము చేసు కొని సూత్రంబులో చెప్పిన ముపర్ణక డు జ్వర్ణకంబులయొద్దగాక తక్కిన మిజీనుజీ ప్రత్యయాది సమావేశంబునందును నీ యాదేశంబు కానంబడియెడి దానంజేసి చదువుకోనేర్చెను. కైకోమి, ఇచ్చుకోలు పుచ్చుకోలు ఇత్యాది ప్రయోగంబులు రక్షితంబులయ్యె అవి గుప్తార్థప్రకాశికా కాదులు వాఖ్య వ్రాసి రాజశేఖర చరిత్ర నుండి అందుకోనలవికాదు, అనుకో సిగ్గయ్యెడిఁకా' అనే ప్రయోగములు గల పద్యము ఉదాహరించినారు.

ఆంధ్రభాషాను శాసనము (సూర్యనారాయణీయము) ప్రథమ ద్వితీయ భాగములు మల్లాది సూర్యనారాయణశాస్త్రి. పుట. 153-154.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. సూ, లు, ల పరమగునపుడు లి, ల్లి, న్ను వర్ణములు తుదగల కొన్ని శబ్దముల తుది వర్ణములకు పిండుసున్న వెనుకగల డకారము బహుళముగా నగును.

"కడువడిఁ దా నొక్కొక్క యెడఁ గండ్లెలచేయుచు"

రా. శే. చ. పుట. 247-248,

2. సూ. అను ప్రయుక్తమైన కొను ధాతు వు క్త్వార్థక రూపమునకు, క-కు అనునవి వైకల్పికముగా నాదేశములగును. అగుచో పూర్వమందున్న 'ఉ' కారము 'ఇ' కారము కాదు.

సుత్రాముబట్టి యొడ్చుకవచ్చి. రా. శే. చ. 2-57.

3. ప్రయోగ విశేష ప్రకరణము. సూత్రము-14.

ద్రుతద్విత్వ సంధి గ్రాహ్యము :

వారక యీపురిన్నెచట. రా. శే. చ.

(ఈ ప్రయోగము కావ్యమున మృగ్యము) సూ. 33.

సహాయాది విశేషణములు విశేష్యములు కూడనగును.

ఉదా: సహాయము, స్వతంత్రము, ఉచితము, ఇష్టము, నష్టము, జ్ఞాపకము. అబద్ధము, వాఙ్మయము, క్రూరము, దారుణము, ఘోరము, సారస్వతము, శీతలము, స్థిరము మొదలగునవి.

తరుణుల కొక్కింతయును స్వతంత్రము కలదే. రా. శే. చ.

సూక్తి సుధాకరము—

సంపాదకుడు: పండిత పెనుమెత్స సత్యనారాయణరాజు, 1963.

1. కవితాదర్శము.

చెప్పఁదగు కవిత రసముల్
చిప్పల నప్పప్ప బళిబళియన, లేదా
యెప్పుడు చెప్పక యుండుట
యొప్పుసుమీ: సుకవి యెంత యుచితజ్ఞుడొకో! రా. శే. చ. 1-6.

2. దారిద్ర్యము 3-14; 3. బుద్ధిబలము 3-25 రా. శే. చ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధశబ్ద విచారము - సమన్వయము

మల్లన రాజశేఖర చరిత్రము మహాప్రబంధముగ పరిగణింపబడినది.[1] ప్రబంధరచన లనునవి ప్రత్యేక సాహిత్య ప్రక్రియ యని విమర్శకుల యభిప్రాయము.[2] ఇట్టి రచనలు జరిగినకాలమును ప్రబంధయుగమనియు, ఆ రచనలను పోషించిన సామ్రాట్టు శ్రీ కృష్ణదేవరాయలగుటచే రాయల యుగమనియు వ్యవహరించుట జరిగినది. ఈ ప్రక్రియతో నుద్భవించిన గ్రంథముల పేకరించి వానియందు సమానముగ కనిపించు సామాన్యలక్షణములను క్రోడీకరించి యవి ప్రబంధలక్షణములని సాహిత్యవేత్తలు నిర్వచించిరి,[3]

వారిలో శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు ప్రబంధములకు కొన్ని లక్షణములను పేర్కొనిరి.[4] ఏకనాయకాశ్రయమై వస్త్వైక్యము కలిగి శృంగార ప్రధాన రసముగ నష్టాదశవర్ణనాత్మకమై యాలంకారిక శైలితో కూడిన స్వతంత్రరచనము ప్రబంధమనుట వారి సారాంశము.

ఈ నిర్వచనము విద్వన్మండలిచే నేకగ్రీవముగ నంగీకరింపబడినది. కావున నీ పరిమితార్థమున ప్రబంధశబ్దము ప్రత్యేక కావ్యవిశేషముగ పరిగణింపబడినది.

ప్రబంధశబ్ద నిర్వచనము :

ఇది సంస్కృతశబ్దము. శబ్దకల్పద్రుమమున ప్రబంధః, పుం. ప్రబధ్యతే ఇతి.

ప్ర + బన్ధ్ + ఘఞ్ - సందర్భకావ్యాది గ్రథనమ్.

ప్రబన్ధ ÷ భావే ఘఞ్ అనగా ప్రకృష్టమగు బంధనముతో కావ్యాదుల గూర్చుట యని.

---

1. నా యొనర్పంబూనిన యిమ్మహా ప్రబంధంబునకు. (1-43).
2. పింగళి—గౌతమ వ్యాసములు. పుట-30.
3. విజ్ఞానసర్వస్వము-Vol. III. ప్రబంధయుగము (1500-1875)
4. పై పుస్తకమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిఘంటువులవలన స్వల్పమగు నన్నృత కథాకల్పనము, ప్రకృష్టబంధనము అను సూత్రరచన ప్రబంధలక్షణమని తెలియుచున్నది.[5]

ప్రాచీన సంస్కృతాలంకారికులు :

దండి (క్రీ. శ. 630) భామహుడు (క్రీ. శ. 600-680) వామనాచార్యాదులు కావ్యభేదములయందు ప్రబంధశబ్దమును నుపయోగించినట్లు తెలియరాదు. ఆనందవర్ధనుడు (క్రీ. శ. 850) ధ్వన్యాలోకమునందు కావ్యనిర్వచన సందర్భమున ప్రబంధశబ్దము నుపయోగించెను.[6]

పర్యాయబంధము, ఆఖ్యాయిక, కథ అనునది ప్రబంధముగ పేర్కొనబడినవి. ఇట్టి ప్రబంధములయందు రస విషయమును చర్చించెను.[7]

ప్రబంధములయం దనేకరసములు ప్రసిద్ధమైనను నొక రసమును నంగిరసముగ కూర్చుట యుత్కర్షహేతువని భావించెను.

వీరి వివరణములవలన సాహిత్య ప్రక్రియ లనేకములు ప్రబంధవాచకములైనవి.

అర్వాచీన సంస్కృతాలంకారికులు :

ఆచార్య హేమచంద్రుడు [క్రీ. శ. 1185] కావ్యానుశాసనమున ప్రబంధాత్మకమగు కావ్యభేదములు ద్వివిధములని మొదటిది ప్రేక్ష్యమని, రెండవది శ్రవ్యమని విభజించెను.[8]

---

5. వాచస్పత్యము. N. S. ఆప్టేగారి నిఘంటువులు.

6. పర్యాయబన్ధః ఖణ్డకావ్యస్వరూపః
సమాప్తాయా మస్యవాన్తర క్రియాయామ్
వసన్తాద్యేకత మవర్ణనీయ
వస్తు వర్ణనాత్మకః ప్రబన్ధః.

7. ప్రసిద్దేఽపి ప్రబన్ధానాం నానా రస నిబన్ధనే
ఏకోరసో ఽంగీ కర్తవ్య స్తేషా ముత్కర్ష మిచ్ఛతా. [3-21] ధ్వ.లో.

8. అధ ప్రబంధాత్మక-కావ్యభేదా మహాకావ్యం ప్రేక్ష్య,
శ్రవ్యంచ, ప్రేక్ష్యం పాఠ్యమ్, గేయమ్ చ, శ్రవ్యమ్
మహాకావ్యమాఖ్యాయికా కథాచం పూరని బద్ధంచ.
[అధ్యా. 8-196, 200]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రవ్యకావ్యమునందు మహాకావ్య మంతర్విభాగము దీనికి నాటకాదులవలె సంధి నిర్వహణ మపేక్షణీయ మనెను.[9]

ప్రాచీన సంస్కృతాలంకారికుల యభిమతమునకు భిన్నముగ అర్వాచీన సంస్కృతాలంకారికుల కొందరు మహాకావ్యమును, కావ్యమునుమాత్రమే ప్రబంధ మని వానికిగల లక్షణముల కొన్నింటిని పేర్కొనిరి.

కాని సంస్కృతకవులు ప్రబంధశబ్దమును గ్రంథ సామాన్యవాచిగ ప్రయోగించి యున్నారు.[10]

నాటకము, ప్రహసనము లక్షణగ్రంథములుకూడ ప్రబంధశబ్దవాక్యము లగుట గమనింపదగిన అంశము.[11]

ఆధునిక సాహిత్యచరిత్రము నాధారముగగొని విమర్శకులు వస్తువిషయము ననుసరించి గద్య ప్రబంధమునందు చతుర్విధభేదముల నేర్పరచిరి. విచారాత్మక ప్రబంధము, వర్ణనాత్మక ప్రబంధము, ఆఖ్యాయనాత్మకము లేదా వివరణాత్మక ప్రబంధము, వ్యాఖ్యానాత్మక ప్రబంధము.[12]

---

9. ముఖ ప్రతిముఖ గర్భవిమర్శ నిర్వహణ సంధి
సుందరమ్ శబ్దార్థవైచిత్ర్యోపేతమ్ మహాకావ్యమ్,
కావ్యానుశాసనమ్. 8-201.

10. చంపూరామాయణము.
పాగ్భోజోదిత పంచకాండ.
విహితానందే ప్రబందే—యుద్ధకాండమ్, 904.
శ్రీహర్ష నైషధము,
ద్వైతీయీ కతయామితో ఒయమగ
మత్తస్య ప్రబంధే మహాకావ్యే చారుణి నైషధీయచరితే. 2-ఆశ్వా.

11. నాట్యప్రబన్ధ మతిమంజుల సంవిధానమ్.
ప్రసన్నరాఘవమ్. —జయదేవ.
శ్రీ వేంకటేశకవి భాను ప్రబంధ ప్రహసనము.
శ్రీ విశ్వనాథకవి సాహిత్యదర్పణము. సా.ద. 10.
శ్రీ విశ్వనాథకవి రాజకృతం ప్రబన్ధమ్.

12. సంస్కృత ప్రబంధప్రదీప్—శ్రీ హంసరాజు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధునిక సంస్కృతాలంకారికుల మతము ననుసరించి కావ్యమహాకావ్య వాచకమగు ప్రబంధశబ్ద నిర్వచనమును ఆంధ్రవిమర్శకు లంగీకరించిరి.

కాని దక్షిణదేశమున మన తెలుగుభాషతో సాహిత్యశాఖల నల్లుకొనిన తమిళాది భాషలయందు ప్రబంధశబ్ద ప్రయోగమునుకూడ విమర్శింపవలసియున్నది.

తమిళ సాహిత్యమునకు ప్రబంధశబ్దము సుపరిచతమైనదే. వీరి నిఘంటువులయందు ప్రబంధశబ్దమునకు శ్రుత్యాత్మకమగు తొంబదియారు విభాగములు. పాటలు, భావసంబంధముగల చర్చలు, ఉపదేశములు, కథలు అను అర్థములు కలవు.[13]

తమిళ ఆలంకారికులు తొంబదియారు విభాగములుగా పేర్కొనబడిన ప్రబంధములకు లక్షణముల నేర్పరచిరి. ఉలా, తూదు, కలంబగమ్ మున్నగు భేదములకు ఛందోవిషయములను కథాభాగములను పేర్కొనిరి.[14]

తమిళ కవుల నాదమునివర్ [11 వ శతాబ్దము] క్రీ. శ. 700 ప్రాంతమునకు చెందిన పంద్రెండుగురు ఆళ్వారులు అల్లిన పాటలను సేకరించి నాలాయిర దివ్య ప్రబంధమ్ అను పేరిట ప్రచారమునకు తెచ్చిరి. ఇవి ద్రావిడవేదముగ వినుతికెక్కినవి. విష్ణుభక్తి ప్రధానములైనవి. కాని ఆ ఆళ్వారు లెవ్వరును తమ కృతులను ప్రబంధములుగా పేర్కొనలేదు.

భక్తి ప్రధానములగు పాటలనుమాత్రమే ప్రబంధము లనిరి. కాని కావ్యములను ప్రబంధములుగ పేర్కొనలేదు.

కావున తమిళభాషయందు ప్రయుక్తమగుచున్న ప్రబంధశబ్దమునకును, మన భాషయందున్న ప్రబంధశబ్దమున కెట్టి సంబంధమున్నట్లు తోచుటలేదు.

కన్నడభాషయందు ప్రబంధశబ్దము సంస్కృతభాషయందువలె ప్రయోగింపబడియున్నది.[15]

---

13. ప్రబంధమ్. 1. Poetic Composition of 96 varities. 2, Musical composition. 3. Connected discussion discourse narrative.
Tamii Lexicon. Vol. V Part I

14. కలై కళంజియమ్. Vol. VII.

15· Kannada English Dictionary Rev. F. Kittle
ప్రబంధ- 1. A connection, 2. a tie, 2. A continuous serial, 3. Continous application, or action, 4. A connected discussion or narrative, 5. Compositionn any litearary composition, a treatise.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ సాహిత్యమున భారతము ప్రబంధముగ నా కవులచే పరిగణింపబడి యున్నది.[16] క్రీ. శ. 941 కాలమున రచింపబడిన విక్రమార్క-విజయము క్రీ. శ. 1200, హరిహరకవి గిరిజాకల్యాణమును, రాఘవాంకుని హరిశ్చంద్ర కావ్యమును ప్రబంధములుగ పరిగణింపబడియున్నవి. కావున నీ భాషయం దీ శబ్దము గ్రంథ సామాన్యవాచకముగ ప్రయోగింపబడినను కాలక్రమమున నొక నియమితార్థ కావ్య శబ్దమునకు పర్యాయపదమైనది.

తెనుగు సాహిత్యమునకు ప్రబంధశబ్దము సుపరిచితమైనది. బ్రౌను తెలుఁగు, ఇంగ్లీషు నిఘంటువునం దీ శబ్దమునకు క్రిందివిధముగ నర్థము కలదు. ప్రబంధము ప్ర-బంధము, Treatise book, Work, Composition, కల్పించిన కథ గల గ్రంథము. కావ్యము.

ప్రబంధము—సం. వి. అ. పుం, కావ్యము. సూర్యరాయాంధ్ర నిఘంటువునను, శబ్దరత్నాకరమునందును నీ శబ్దమునకు, సంస్కృత నిఘంటువుల గల యర్థమే కలదు.

తెలుగు ఆలంకారికులయందు విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణి యందు ప్రబంధ మష్టాదశవర్ణనములతో కూడియుండవలెనని నిర్దేశించెను.[17]

నరస భూపాలీయమునందు నష్టాదశవర్ణనలతో కూడినది ప్రబంధమని కలదు.[18]

అప్పకవి కావ్యభేదముల నుదాహరించుచు నిరువది రెండు వర్ణనలతో కూడి నది ప్రబంధమని నిర్దేశించెను.[19]

---

16. పంపెన పెళగుమ్ యంద పండితరె తగుళ్దు చిచ్చటిసె పేళలొదర్పిదెమ్.
ఈ ప్రబంధమమ్. ప్ర. ఆశ్వా.

17. అట్లు కవికృతమైన కావ్యత్రయంబు
గద్య పద్యవిమిశ్ర సంపాద్య మంద్రు
నగర ముఖ్యాష్టదశ వర్ణనములచేత
బరగునదియును భవ్య ప్రబంధమనగ. [3-91]

18. కావ్య. అలం. ద్వి. 165, 167.

19. అప్పకవీయము. ప్ర. 28.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రసాహిత్యమున యుగకర్తలని ప్రసిద్ధికెక్కిన వారెల్లరును తమ గ్రంథములయందు ప్రబంధశబ్దమును వాడియున్నారు.

నన్నయ భారతమును కావ్యముగ పేర్కొనెను. భారత మహిమగురించి చెప్పుచు ప్రబంధశబ్దమును నుపయోగించెను.[20] నన్నెచోడుని కుమారసంభవమున నవతారికలో ప్రబంధశబ్దము ప్రయోగింపబడినది.[21] ఈతడాశ్వాసాంత గద్యలో మాత్రము కావ్యమనికాని, ప్రబంధమనికాని వాడక 'కథ' యని వ్రాసెను. ప్రబంధమునం దుండవలసిన వర్ణనలుగ పదునెనిమిదింటిని పరిగణించెను.[22]

పాల్కురికి సోమన మొదలు, శ్రీనాథుని వఱకు గల కవులెల్లరును నించుమించుగ తమ గ్రంథములను ప్రబంధమనియే పేర్కొనిరి.[23]

శ్రీనాథుని యనంతరము సాహిత్యలోకమున ప్రవేశించిన కవులు పెద్దనాదులు. ఆంధ్రదేశమును విజయనగరరాజులు పాలించినకాలము. ప్రజలు సుఖశాంతులతో జీవించిన స్వర్ణయుగమనుటకు మన చారిత్రకులు లిఖించిన యాధారములు, సాక్ష్యములు.[24] సాహిత్యసమాదరమునకు; సామ్రాజ్యవిస్తరణకు సాహిత్య సమరాంగణ సార్వభౌముడైన శ్రీ కృష్ణదేవరాయల యుగము ప్రారంభమైన తరుణము.

ఆ సార్వభౌముని ఆస్థాన ప్రవేశమునకై కవి పండితులయందు తీవ్ర ఘర్షణ జరుగుచుండెను. కావున స్పర్థగల కవులెల్లరును ధిషణాకషణముతో నిజ పాండిత్య ప్రదర్శనమునకై యొకే ప్రణాళికకు చెందిన గ్రంథములను సంతరించిరి.

---

20. సత్యవాక్ప్రబంధ శత సహస్ర శ్లోకసంఖ్యమైన దాని. [1-32]

21. విస్తరించెద ప్రబంధము సద్రస బంధురంబుగన్. [1-41]

22. వనజల కేళీ రవి శశి
తనయోదయ మంత్రగతి రతి క్షితి ప రణాం
బుక్ష్నిధి మధు ఋతు పురోద్వా
హన వివాహ దౌత్యవర్ణ నష్టాదశమై. [1-44]

23. ప్రబంధ వాఙ్మయ వికాసము — పల్లా దుర్గయ్య.
[పుట. 31 నుండి 60.]

24. South Indian History—Sri P. Neelakanta Sastry, P. 284.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సార్వభౌముని మన్ననలఁ బొందుటకై తమ గ్రంథమునందలి నాయకుని పేరుతో నన్యాపదేశముగ రాజును స్తుతించుటను మొదలిడిరి.[25] రాయల యుగానంతరము వెలసిన మన్నారుదాస విలాసముపై యంశమును బలపరచుచున్నది.[26] ఈ కారణముచే నేకనాయకాశ్రయ కథాభాగము గ్రంథమున చోటు చేసికొనినవి. జీవితావసరములను సంతృప్తిగ ననుభవించుచుండిన ప్రజానీకమునకు కవి లోకమున ప్రకృతిజాలముల తీరికగ నవలోకించి యానందించుసమయము లభించుచుండెనేమో. ఈ కారణముచేతనే సవిస్తరవర్ణనలు, వారి గ్రంథముల కనివార్యములైనవి.

విశ్వైకభావము, రసరాజమునగు శృంగార మిందు ప్రధానమైనదనుటలో నాశ్చర్యము లేదు. పండిత కవులు తమ సర్వంకష సకలశాస్త్ర పరిజ్ఞానమును ప్రదర్శించుటకై తమ గ్రంథములను నలంకారములచే భూషించిరి.

ఈ కారణములచే శ్రీ కృష్ణదేవరాయల కాలమున వెలసిన గ్రంథములందన్నింటియందును సమానమగు కొన్ని విశిష్టలక్షణము లేర్పడినవి. శ్రీనాథుని కాలమువఱకు గ్రంథసామాన్యవాచిగ ప్రయోగింపబడుచున్న 'ప్రబంధ' శబ్ద మీకాలమున కవులెల్లరును తమ గ్రంథములకు వాడిరి. సాహిత్యపరిణామదశయందు విశిష్ట లక్షణములతోకూడిన ఒకే ప్రణాళికకు సంబంధించిన గ్రంథము లేర్పడి, యవియు ప్రబంధములుగ పిలువబడుటచే ప్రబంధమనగ నొక పారిభాషికపదమని, యది ప్రత్యేకమగు ప్రక్రియాభేదమని ఊహించుట కవకాశ మిచ్చుచున్నదే కాని యవలోడనము చేసినచో ప్రబంధము గ్రంథమునకు పర్యాయపదమే యనుట స్పష్టమగుచున్నది.

సామాన్యముగ కొన్నిసందర్భములలో పదముల కర్థవిపరిణామము జరుగుట భాషాపరిణామ చరిత్రయందు చూడగలము. నన్నయకాలమున 'అవ్వ' పదము స్త్రీ సామాన్యవాచకముగ ప్రయోగింపబడినది. కాలక్రమమున నాధునికభాషలో వృద్ధాప్యమునగల స్త్రీ అను నొక నిర్దిష్టార్థ మీ పదమునకు కలిగి అర్థసంకోచము

25. పారిజాతాపహరణము—కృష్ణుడు,
కృష్ణదేవరాయలు.

26. మన్నారుదాసు విలాసము—విజయరాఘవ నాయకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిగినది కదా.[27] ఈ సిద్ధాంతము ననుసరించియే ప్రబంధశబ్దము గ్రంథసామాన్య వాచకముగ ప్రయోగింపబడి యాధునిక విమర్శకులచే అది యొక ప్రత్యేక ప్రక్రియా భేదముగ నిర్దేశింపబడినది. కావున నిది యర్థసంకోచము చెందిన పదము.

ఈ ప్రబంధచరిత్రనుగురించి చెప్పు సందర్భమున నిది సంస్కృతాలంకారికులు నిర్దేశించిన సర్గబంధమనియు విమర్శకాభిప్రాయము. దండ్యాదులు సర్గబంధమును వివరించిరి.[28]

పై యంశముల నాధారముగగొని ప్రబంధలక్షణమును వీ క్రింది విధముగ నిర్వచింపవచ్చును.

ఏకనాయకాశ్రయముతో కథను జరుపుచు నాటకమునందువలె సంధి నిర్వహణమును [హేమచంద్రుని కావ్యానుశాసనమున నిర్దేశించినరీతిగ] పాటింపవలెను. ప్రకృతి వస్తువిషయ వర్ణనముల యథేచ్ఛముగ కథానుక్రమణమున కొనసాగింపవలెను. [అనగ అష్టాదశవర్ణనలను నియమములేదు.] ప్రధానేతివృత్తమున ప్రధానముగ శృంగారము, ప్రాసంగికేతివృత్తములయం దితర రసమును పోషింప

---

27. 'దమయంతిం జూచి యచ్చెరువడి యవ్వా నీ వెవ్వరిదానవు.'

శ్రీ మదాంధ్ర మహాభారతము. 3-2-98.

28. సర్గబంధో మహాకావ్య ముచ్యతే తస్యలక్షణమ్
ఆశీర్నమ స్క్రియావస్తు నిర్దేశోవాపి తన్ముఖమ్. ॥౧౪॥
సర్గేణబంధో యస్య సః
ఇతిహాస కథోద్భూత మితరద్వా సదాశ్రయమ్
చతుర్వర్గ ఫలోపేతమ్ చతురోదాత్త నాయకమ్. ॥౧౫॥
నగరార్ణవ శైలర్తు చన్ద్రార్కోదయ వర్ణనైః
ఉద్యాన సలిలక్రీడా మధుపాన రతోత్సవైః. ॥౧౬॥
విప్రలంభై ర్వివాహైశ్చ కుమారో దయవర్ణనైః
మంత్రదూత ప్రయాణాజి నాయకాభ్యుదయైరపి. ॥౧౭॥
అలంకృతమ్ సంక్షిప్తమ్ రసభావ నిరంతరమ్
సర్గైరనతివిస్తీర్ణైః శ్రవ్యవృత్తైః సుసంధిభిః. ॥౧౮॥

కావ్యాదర్శమ్, ప్రథమః పరిచ్ఛేదః. పుట. 6 నుండి 9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలెను. కేవల అలంకారశాస్త్రమువలె కాక, కవి నిజ పాండిత్యప్రదర్శనమునకై యలంకారములను కథాగతియందు స్వేచ్ఛగ వివరింపవచ్చును. స్వతంత్రరచనయై యుండవలెనను నియమము లేదు. మిశ్రమ కథాభాగము సామాన్యముగ ప్రధానముగ నుండును.

రాయల యుగమున వెలసిన గ్రంథములయం దంతటను పైన పేర్కొనిన గుణములు సమానముగ నుండుటచే మల్లన రాజశేఖర చరిత్రయందును నీ లక్షణములు కలవు.

రాజశేఖర చరిత్రమునకు మూల కథ సంక్షిప్తముగ జక్కన విక్రమార్క చరిత్రయందు కలదు. ఈ కథాభాగము నించుక పెంచి ప్రబంధోచితముగ కల్పించెను. రాజశేఖరుని వృత్తాంత మిందు వర్ణితమగుటచే నిది యేకనాయకాశ్రయమైనది.

రాజశేఖర కాంతిమతుల కల్యాణ మిందు ముఖ్యాంశమగుటచే శృంగారము ప్రధానరసము. నాయకుని వికంకట దైత్యసమర మభివర్ణించుటచే వీరమ ప్రధానమైనది. కథాసన్నివేశములబట్టి రౌద్ర, శాంత, భయానకాద్భుత రసములు పరిపోషింపబడినవి.[29] లాక్షణికుల పరిగణనమున కేమాత్రము కొఱగాని వర్ణనాంశము లందుండుటచేతనే శ్రీ వీరేశలింగం పంతులుగారు రాజశేఖర చరిత్రమొక లక్ష్య గ్రంథమనిరి.[30] ఉపమా ఉత్ప్రేక్ష్యాద్యలంకారములకై సేసి సమగ్ర సుందర ప్రబంధశిల్పమును సంతరించిన ప్రతిభ మల్లనకే గిట్టినది. ఇట్టి ప్రబంధరచనకు 'రాజశేఖర చరిత్ర వినాయకపూజ'[31] చేసినదట. ఈవిధముగ ప్రబంధలక్షణము లన్నియు నిందుండుటచే నిది సమగ్ర ప్రబంధమైనది.

ముఖ, ప్రతిముఖ, గర్భ, అవమర్శ, నిర్వహణ సంధ్యంగములతో కథ నిర్వహింపబడినది. మూడాశ్వాసములయందు సమగ్రముగ సంధ్యంగములు పాటింపబడియున్నవి. ఇందు రాజశేఖరుడు కథానాయకుడు. ఇతని కల్యాణము కావ్యఫలము. ఈ ఫలప్రాప్తికై నాయకుని ప్రయత్న ప్రారంభాదులందు సంధి విభాగములు స్థాపింపబడినవి.

29. చూ. అధ్యాయము—రసనిర్వహణము.
30. కవుల చరిత్ర—ద్వితీయభాగము. పుట. 63.
31. సమగ్ర ఆంధ్రసాహిత్యము—ఆరుద్ర. సం. VII. పుట. 56.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకుడు పిశంకట దనుజాపహృతయగు కౌశిక కుమార్తె భానుమతిని రక్షించుటకై కౌశికుని అనుసరించి, దనుజుని మాయల నడంచెను. నాయకుడు మహావీరుడనుట కిట్టి సన్నివేశములు కల్పింపబడెను. తదనంతర మాతడు సేద దీర్చుకొనునెడ కౌశికుడా వనాంతర సీమల చూపుచు నది పుష్పనారాచ విహార సౌధమని నుడివెను, రాబోవు కథాభాగమున కుపశ్రుతిగ పలికిన బీజము స్థాపింప బడినది. ఇయ్యది పెక్కు ప్రయోజనములకును, రసమునకును హేతువగుటచే ముఖసంధియైనది. (2-116)

రాకుమారుడు రాచిలుకతో నుబుసు పుచ్చుచున్నసమయమున నాయిక కాంతిమతి సఖీజన సహస్రముతో వనకేళికై యేతెంచెను. భూపతి చూతలతాగృహము వెడలి నాయికను చూచి కందర్ప శరాహతుడగు సన్నివేశమునందు బీజమునకు దోహదము జరిగి ఆముఖసంధి విస్తరింపబడినది. (2-117 నుండి 184).

ఆమె వృత్తాంతమును ప్రసంగింపగ చిలుక నుల్లేఖించు కథాభాగమునందు 'లత వ్రాతఫలముగ మర్త్యలోకమున జన్మించినదని' చిలుకచే చెప్పించుటచే దృశ్యాదృశ్యమైన బీజ ప్రకాశనముతో ప్రతిముఖ సంధి కలదు. ఇది బిందుస్థానము. (3-1 నుండి 65)

నాయిక చెలులతో హృదయగత భావములను ప్రకటింపలేక తల్లడిల్లు సన్నివేశమును, నటులే నాయకుడు చిలుకను రాయబారిగ పంపి మనోరథ మీడేరునో లేదోయని సంశయించు కథాభాగములయందు దృష్ట నష్ట బీజాన్వేషణము జరుగుటచే గర్భసంధి యగును.

చ. చెలులకు నా మనోరథము చెప్పిన నేమని గేలిఁ బుత్తురో?
తలఁకెదు నామనంబుఁగని తల్లియుఁ దండ్రియు బుద్ధినేమిగాఁ
దలఁతురొ! రాజకన్యకల ధర్మముగా దిదియంచుఁ బంధువుల్
పలుచనగాఁగ జూతురొకొ! పాయవుఁ గోరికలేమి చేయుదున్. 3-99.

క. క్షితి పాలకుఁ డేమనియెం?
జతురిక యేమనియె? నితర సఖు లేమని? రా
సతిమణి దా నేమనియెను?
మతిశాలీ! వేగఁ జెప్పుమా? యన నదియున్. 3-144.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెలులు విషయమును కాంతిమతి తల్లికి నివేదించు ఘట్టమునం దామె 'ఇది యేమి తప్పుగా నిటు బెదరదరే!' (3-114) అనుచు కార్యోన్ముఖ యగుటచే గర్భసంధియందు ప్రకాశించిన బీజార్థమునకు పర్యాలోకనము జరిగి అవమర్శ సంధియైనది. చిలుక మహీపతి శౌర్యగుణముల నుడువుటచే ఫలాగమము జరుగు ననుట పొసగును.

సింధుభూపాలుడు రాజశేఖర మేదినీ రమణవరుని, తాను నియోగించి కాంతిమతిని కైసేసి మంగళకరణీయ కల్యాణము చేయించుటతో నిర్వహణసంధి సమాప్తమైనది. (3-157 నుండి 233).

ఇట్లు స్థూలముగ పరిశీలించినచో నీ కథాభాగమున సంధ్యంగములు పోషింపబడినవి.

ఇట్టి సమగ్ర ప్రబంధముల సంతరించిన కవి పండితులు రాయల ఆస్థానమున నష్టదిగ్గజనామముతో ప్రఖ్యాతి వహించిరి.

పాఠాంతరములు

తాళపత్ర ప్రతుల సావధానముగ పరిశీలించి నశించినభాగముల సందర్భోచితముగ పూరించి సాధుపాఠ నిర్ణయముల గావించి యా ప్రతులకు ముద్రణావకాశము కల్పించి తెలుగుసాహిత్యమున కపారకృషి సలిపిన, సలుపుచున్న సాహిత్యాభిమాన మహానుభావు లెందరో! వారందరికి నా వందనములు.

మాదయగారి మల్లన రాజశేఖర చరిత్రమున కిట్టి ముద్రణావకాశమును కలిగించి అగ్రతాంబూలము నందిన అగ్రేసరులు శ్రీ వీరేశలింగం పంతులుగారు. వీరికి క్రీ. శ. 1898 లో కీ॥ శే॥ నందిరాజు చలపతిరావుగారు గుంటూరు వాస్తవ్యులైన శ్రీ మతుకుపల్లి సరస్వతిశాస్త్రులు గారింట దొరికిన యొక తాళపత్ర ప్రతి నిచ్చిరి. పంతులుగారు తొలుత 'చింతామణి పత్రిక' లో ప్రకటించి ఆ వెనుక క్రీ. శ. 1899 లో చింతామణి ముద్రాక్షరశాల రాజమహేంద్రవరములో పుస్తకరూపమున వెలువరించిరి. ఇది రాజశేఖర చరిత్ర మొదటి ముద్రణము.

తంజావూరు సరస్వతీ మహలు గ్రంథాలయమునందు మూడు తాళపత్ర ప్రతు లున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాని వివరములు :

225	M 208	16½ × 1½ - 70	1-3 సమగ్రము
226	M 209	16 × 1⅓ - 51	,, ,,
227	M 210	16½ × 1½ - 32	,, అసమగ్రము

(225 కేటలాగు సంఖ్య, M 208 తంజావూరు తాళపత్ర ప్రతి సంఖ్య, 16½ × 1½ తాళపత్రము పొడుగు వెడల్పులు 70 తాళపత్రముల సంఖ్య).

ఇందు M 210 లో ప్రథమాశ్వాసమున 1-42 పద్యములవఱకే యున్నది. తరువాతి భాగములు లేవు. కాని M 209 సమగ్రమని కేటలాగులో నున్నప్పటికి అందు ప్రథమాశ్వాసమున 43 వ పద్యమునుండియే యున్నది. అంతకు పూర్వము లేదు. కావున M 210 అసమగ్రభాగము M 209 సమగ్రభాగమని చెప్పిన భాగము కలిపిన సంపూర్ణముగ నొక తాళపత్ర ప్రతి లభించినట్లగును.

కీ॥ శే॥ నందిరాజు చలపతిరావుగారు క్రీ. శ. 1937 న ఏలూరు మంజు వాణీ ముద్రాక్షరశాలలో ముద్రించిరి. ఇది రెండవ ముద్రణము.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, నెల్లూరు వర్ధమాన సమాజమునుండి యొక్క ప్రతి గ్రహించి దానిని పరిష్కరించిరి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ హైదరాబాదువారు ఆచార్యులవారి పీఠికతో క్రీ. శ. 1967 లో ప్రచురించిరి.

మూ డాశ్వాసముల రాజశేఖర చరిత్ర మిప్పటివఱకు మూడు ముద్రణము లను సంతరించుకొనినది.

సాహిత్య అకాడమీవారిచే ప్రచురింపబడిన రాజశేఖర చరిత్రమును దగ్గర నిడుకొని తంజావూరు సరస్వతీ పుస్తక భాండాగారములోని M 209, M 210 తాళపత్ర ప్రతుల పోలికతో పాఠాంతరములు గ్రహింపబడినవి. ఆయా సందర్భ ములయందు చింతామణి, మంజువాణి ముద్రణల పాఠములుకూడ పోల్పబడినవి. సాధు పాఠ నిర్ణయమునకు మూడంశములు ప్రధానముగ గ్రహింపబడినవి. ఛందో వ్యాకరణాదులు, సారస్యపాఠము సమన్వయక్రమము.

మచ్చునకు కొన్నింటిలో పైన పేర్కొనిన సిద్ధాంతముల సమన్వయము గావించి సాధుపాఠము లెట్లు గృహీతములైనవో క్రింద చూపబడినవి.

ఛందోవ్యాకరణ విషయములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఎఱిఁగింపకున్న సతులని
తెలియంగారాదు, నాడుఁ దీఁగెలు జడలుఁ
జలరుహములు మొగములు, నళి
కులభంబులుఁ జూపుచాలుఁ గత్తరఁ గలియన్. 2-159

పైపద్యమున ప్రాసభంగము కలదు. చిం, మం, ఆం. సా. అ. ప్రతులయం దన్నిట నట్లే కలదు. కాని M 209 తాళపత్ర ప్రతిలో 'ఎలఁగింపకున్న' అను పాఠమున్నది. ఇయ్యది సందర్భోచితము. ప్రాస సమన్వితము. కావున నీ పాఠ మిచ్చట గ్రహింపనగును.

ఇట్టిదే ఈ క్రిందిది కూడ.

క. అని పలికి లి, తమ సంతాపంబు....విసక,
జని....లు, ననలుం....మెఱయన్. 3-107

ప్రాసభంగము కలదు. ఆం. సా. అ. ప్రతియందుగల పాఠమిది. కాని చిం. మం. M 209 ప్రతులయందు. 'తను సంతాపము' అని యుండుటచే ప్రాస భంగము నివారింపబడినది. సందర్భోచితము నగుటచే నీ పాఠమే యిచ్చట గ్రహింపనగను.

మత్త. బాల! యౌవన గర్వరేఖఁ బిసాళమాడెదవేల? నా 3-57.

చిం, మం, ఆం. సా. అ. ప్రతులయం దన్నిట నిట్టిపాఠమే కలదు. యతిభంగము జరిగినది, M 209 ప్రతిలో 'చాల యౌవన గర్వరేఖ' అను పాఠ భేదముండుటచే యతిభంగము లేదు. కావున M 209 పాఠము సాధుపాఠమైనది,

ఇట్టివింకను ననేకములు కలవు. ఈవిషయమును పాఠభేద సూచి పట్టికలో సాధు పాఠక్రమమున సందర్భము ననుసరించి ఆయాపాఠముల గ్రహించుటకు గల కారణములు పరిగణింపబడి యున్నది.

సారస్యము :

సందర్భోచితభావముల ననుసరించియే పాఠము భావాన్వయమున కనుగుణ ముగనుండి సారస్యముగ నున్నదో దానిని సాధు పాఠముగ గ్రహింపవచ్చును.

శా. గాఢార్థ ప్రతిపాదనక్రమ కళాకౌశల్యము ల్లేక వా
చాధక్కార్భటితోడఁ, దామతము 'మద్ధ్యాయంచు గై వారముల్
ప్రౌఢిం జేయుచుఁ, బ్రాజ్ఞులన్నగుచు గర్వగ్రంథులై యుండు న
మ్మూఢస్వాంతులు మెచ్చకుండుటయు సమ్మోదంబు మాబోంట్లకున్. 1-9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది ఆం. సా. అ. ప్రతిలోని పద్యము. 'అమ్మాధస్వాంతులు' అనునెడ చిం, మం, M 210 ప్రతులలో 'అమ్మాధస్వాంతుల' అని గలదు, ఆం. సా. అ. ప్రతి పాఠమునకు 'అట్టి మూఢులైనవారు మమ్ము మెచ్చకుండుటయె మాకు సంతోషము' అను భావము వచ్చును. చిం, మం, M 210 ప్రతుల పాఠమునకు 'అట్టి మూఢులను మేము మెచ్చుకొనకుండుటయే మాకు సంతోషము' అను అర్థము వచ్చును. ఈ రెండు పాఠముల భావమునందు, మొదటిదానికన్నను రెండవ దానికి భావాన్వయము సారస్యముగ నుండుటచే రెండవ పాఠమే గ్రహింపవచ్చును.

సీ. బృందావనంబులు పెంచి తిన్నెలమీఁద
సూటిఁ బెట్టిన ముగ్గు చూచి చూచి. 2-35

అని ముద్రితప్రతులు, M 209 లో 'సొరిదిఁ బెట్టినముగ్గు చూచి చూచి' అని కలదు. సందర్భమునగాని ఛందోవిషయమునగాని రెండు పాఠములు యుక్తమే. కాని ముగ్గు సూటిగ పెట్టుటకంటె సొరిదిగ పెట్టుట సారస్యము.

అన్వయక్రమము :

ఛందోవ్యాకరణాదులు పాఠాంతరములకు సమన్వయించినను సందర్భోచిత భావమున కన్వయింపనిచో నా పాఠము పరిహారయోగ్యమగును.

రవము—నెఱసి కకుబంత సీమలు నిండనపుడు
చెదరి పాఱెడు మృగములు, నదరి. 2-50

అనుట ముద్రితప్రతులు. M 209 లో 'చెదరిపోలేని మృగములు నదిరి' అని కలదు. పాఱెడి, పోలేని అను పదములు రెండును, గణభంగమును కలిగించుట లేదు. కాని భావాన్వయ క్రమమున 'గాఢరవమునకు పాఱెడి మృగములు' అనుట సహేతుకము. గాఢరవమునకు పోలేని మృగములనుట సమన్వయింపదు. కావున ముద్రిత ప్రతిపాఠము గ్రహింపబడినది.

గీ. ఆదికారణ మీశ్వరుం డఖిలమునకు. 1-64.

అని ముద్రితప్రతులు M 209 లో 'అదియ కారణ మీశ్వరుం డఖిలమునకు' అని, ఇందు ఛందస్సు రెండింటను కుదిరినను, ముద్రిత ప్రతిపదమే భావాన్వయమై యున్నది. అఖిలమునకు ఆదికారణ మీశ్వరుడు అను భావము సందర్భోచితము. అఖిలమునకు అదియ కారణ మీశ్వరుడు అనుట సమన్వయము కాదు.

అట్లు ప్రధానముగ కొన్ని అంశములపై పాఠ నిర్ణయములు గావించుటచే కావ్యమునకు వ్యాకరణశుద్ధి, సౌందర్యసిద్ధి యేర్పడుట కవకాశము కలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గమనిక:—ఆంధ్ర సాహిత్య అకాడమి ప్రతికి ఆం. సా. అ.
చింతామణీ ముద్రాక్షరశాల ,, చిం.
మంజువాణీ ముద్రాక్షరశాల ,, మం.
} అను సంకేతములు వాడబడినవి

ఆశ్వా. పద్య. సంఖ్య.	M 210	ఆం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
1. 4	కాంభోజ నీ కోదండంబుగురించి	కరాంభోజ వీణాదండం చిగిరించె [చిం. మం.]	ఆం. సా. అ.	గణ సమన్వయము
1. 9	అమ్మూఢ స్వాంతుల మెచ్చకుండుట [చిం. మం.]	అమ్మూఢస్వాంతులు మెచ్చకుండుట	M 210, చిం. మం.	భావసారస్యము
1.12	రారమ్మని నను పిలిచి [చిం. మం,]	రారామ్మని నను పిలిచి	M 210, చిం మం.	వ్యాకరణశుద్ధి
1.36	శ్రీ దాంపత్యము చూపు నెవ్వడు [చిం. మం.]	శ్రీదాంపత్యము చూపు నెప్పుడు	M 210. చిం. మం.	భావసారస్యము
1.41	శ్రీ కలి తాప ఘ నాఢ్య వ్యాకోటి నవీన రోమసంఘమిషవస ల్లోకో త్తర గుణ బుం స్తోకాంకుర నిధికి, దానదుగ్ధాం బుధికిన్	శ్రీ కవితా పఘనోద్ధు [మిషవస ష్యా (?) కోటి నవీన రోమ సంఘు ల్లోకో త్తర గుణ బీజా స్తోకాంకుర విధికి, దానదుగ్ధాం బుధికిన్. [చిం. మం.]	ఆం. సా. అ. చిం. మం. కలితా M 210	అన్వయక్రమము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్వా. పద్య. సం.	M 210	ఆం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
1-53	పట్టాభిషేచనోచిత యమునా గంగా ప్రవాహంబునంబోధి నినుపార విహారమాణ లక్ష్మీకటాక్ష వీక్షంబు విలాసంబులు ప్రాసాద లక్ష్మీ విహరిత కచనిచయ గళిత కలితోత్పల కులదళంబులు M 209	పట్టాభిషేచనోచిత కచనిచయ గళిత కలితోత్పలకందళంబు [చిం, మం.]	ఆం. సా. అ. చిం. మం.	భావసారళ్యము క్రింద గీటు గల వాక్యములు ఆం. సా. అ. చిం. మం. ప్రతులలో లేవు.
1-59	పెక్కు కాలంబున	పెద్దకాలంబున [చిం. మం.]	ఆం. సా. అ. చిం. మం.	ప్రసిద్ధ ప్రయోగము
1-64	అదియ కారణ మీశ్వరుండు	ఆదికారణ మీశ్వరుండు చిం. మం.	ఆం. సా. అ. (చిం. మం.) M 209	అన్వయక్రమము
1-67	విబుధ జన్మపరంపరా విద్యమాన (ఐదవ పాదముగ నున్నది)	— చిం. మం.		ప్రథమపాదముగ గ్రహించిన అన్వయక్రమము శుద్ధ మగును. ఆం. సా. అ. చిం. మం. లో కుండలీకర ణముననున్నపాదము పరి హరింపవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్వా. పద్య, సం.	M 209	అం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
1.84	చూపుతేంటుల పిల్లది	చూపుతేటుల పిల్లలు [చిం. మం.]	అం. సా. అ. (చిం. మం.	అన్వయక్రమము
1.91	పాండవాగ్రజ బలీయ	పాండవాగ్రజ మహీయ (చిం. మం.)	అం. సా. అ. చిం. మం.	భావసారస్యము
2.12	మండలోద్భేద నిర్వేదములు (చిం. మం.)	మండలోచ్ఛేద నిర్వేదములు	అం. సా. అ.	భావసారస్యము
2.35	సొరిది పెట్టిన ముగ్గు	సూటి పెట్టిన ముగ్గు (చిం. మం.)	M 209	భావసారస్యము
2.47	గరుడ కేతనునకుం గన్యకారత్నంబు ధారవోసినయట్టి ధన్యు డితడు [రెండవ వరుసలో నున్నది]	—(చిం. మం.)—	M 209	భావసారస్యము అం. సా. అ. చిం. మం. ప్రతులలోని కుండలీకరణ మునను్న నాల్గవపాదము పరిహరింపనగును.
2.50	చెదరిపోలేని. మృగములు	చెదరిపాతెడి మృగములు (చిం. మం.)	అం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
2.71	కాలకాల స దృశార్భటి (చిం. మం.)	కాలకాల ప దృశార్భటి	అం. సా. అ.	ప్రసిద్ధ ప్రయోగము
2.89	—	సదా సచ్చరితా (చిం. మం.)	అం. సా. అ. చిం. మం.	భావసారస్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్వా. పద్య. సం.	M 209	ఆం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
2.93	ఒక్కయోగిని ... యదృశ్యయయ్యె (చిం. మం.]	ఒక్కయోగిని .... యదృశ్యమయ్యె	M 209 చిం. మం.	వ్యాకరణశుద్ధి
2.107	కొనగోళ్ళదువ్వెదు (చిం. మం.)	కొనగోళ్ళ దుద్దువె	M 209 చిం. మం.	అన్వయక్రమము
2.120	పథికులెచ్చెదర (చిం. మం.)	పథికులెచ్చెదర	M 209 చిం. మం.	భావసారస్యము
2.132	రసిరసాన్నము (చిం. మం.)	రసరసాన్నము	ఆం. సా, అ.	ప్రసిద్ధప్రయోగము
2.134	సమ్మదమునఁబొంది (చిం. మం.)	సమ్మదమును పొంది	ఆం. సా. అ.	అన్వయక్రమము
2.138	గారాపున్నుతునట్లు (చిం. మం.)	గాగాబు న్నుతునట్లు	M 209 చిం. మం.	వ్యాకరణశుద్ధి
2.147	నవ్వీరి చిన్నబోయినన్	నవ్వీరి చిన్నవోవగఁ (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
2.149	పడతుక చంగున	పడతుక చెంగున పడతుక చంగన (చిం. మం.)	ఆం. సా. అ.	ప్రసిద్ధప్రయోగము
2.152	పక్వఫలపుష్ప	పత్రఫలపుష్ప (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
2.156	సన్నుతులెసగఁ (చిం. మం.)	సన్నతు లెసగఁ	ఆం. సా. అ.	భావసారస్యము
2.159	ఎలుగింపకున్న	ఎలిగింపకున్న (చిం. మం.)	M 209	ప్రాసమన్వయము
2.185	మోదపద స్పరః కమల	మోదపురస్సరత్కమల మోదపురస్సరః కమల (చిం. మం.)	చిం. మం.	భావసారస్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్వా. పద్య. సం.	M 209	ఆం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
3-6	అరుణకేతన మన నొక్కపురము	అరుణపుర మనగా నొక్కపురము (చిం. మం.)	M 209	రచనాసారళ్యము
3-21	ఆతని నడవడి (చిం.)	ఆతని నడవడి (మం.)	M 209 చిం.	గణసమన్వయము
3-27	మరివేరెదిక్కు	మరియేది దిక్కు (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
3-31	విమలాచారు డతండతి శమయుతుండై	విమలాచారుండ విరళ శమయుతుడయి విమలాచారుం డతిరతి శమయుతుండై (చిం. మం.)	చిం. మం.	భావసారస్యము
3-40	జాలుకొని మించు (చిం. మం.)	చాలుకొనిమించు	M 209 చిం. మం.	ప్రసిద్ధప్రయోగము
3-40	పావన సలిలములు	పాపవనకీలములు (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	గణసమన్వయము
3-43	నవ్వుచు వచ్చివచ్చి	నవ్వుచు వచ్చిచెంత (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
3-57	చాల యౌవనగర్వ రేఖబిసాళ	బాలయౌవన గర్వరేఖాబిసాళ (చిం. మం.)	M 209	యతిసమన్వయము
3-61	తప్పవైనఁ గానిమ్ము	తప్పవైనం గానిందు (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ఆశ్వా. పద్య. సం,	M 209	ఆం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
3-69	ఎలకౌను మదకేసరి సన్నిభమై (చిం. మం.)	ఎలకౌను మదకేసరి సన్నిభయై	M 209 చిం. మం.	వ్యాకరణశుద్ధి
3-80	పెళపెళనార్చి (చిం. మం,)	పెళపెళవార్చి	M 209 చిం. మం.	ప్రసిద్ధప్రయోగము
3-85	చెంగలువలకచ్చు (చిం. మం.)	చెంగలువలు కచ్చు	M 209 చిం. మం.	అన్వయక్రమము
3-104	అన జొలివెల్లచాటు	అనమేని వెలిచాయ (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
3-104	కుటిల కుంతలి (చిం. మం.)	కుటిలకుంతల	ఆం. సా. అ.	వ్యాకరణశుద్ధి
3-106	నేర్పవదేటికి నంబుజాక్షి (చిం, మం.)	నేర్పవదేటికే యంబుజాక్షి	ఆం. సా. అ.	భావసారస్యము
3-107	తను సంతాపంబువాప (చిం. మం.)	తమ సంతాపంబు వాప	M 209 చిం. మం.	ప్రాససమన్వయము
3-111	ఏటికి సురటి గాడ్పులకువడక	ఏటికి సురటి గాడ్పులకుఁ బాల (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	భావసారస్యము
3-141	జలజాతాహిత మాంత్రికాగ్రణి (చిం. మం.)	జలజాతాహిత మంత్రికాగ్రణి	M 209 చిం. మం.	వ్యాకరణశుద్ధి
3-161	రోమాంచము లంగకంచుకమునై	రోమాంచము లంగకములై (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	గణసమన్వయము
3-166	నవనవంబైన ముత్యాల చవికెలోన	చవులు గొలిపెడు ము త్యాల	ఆం. సా. అ. చిం. మం.	యతిసమన్వయము

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ఆశ్వా. పద్య. సం.	M 209	ఆం. సా. అ. ప్రతి	సాధుపాఠము	హేతువు
3_171	క్రందుకొనగ.... 5 పంక్తులు లేవు	క్రందుకొనగ మందయానమున (చిం. మం,)	ఆం. సా. అ. చిం. మం.	సంపూర్ణము
3_188	సంచయములు కొంచుపోగ	సంచయములు కొంచురాగ (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	అన్వయక్రమము
3_195	పంకజనేత్రీ	పంకజనేత్రా (చిం. మం.)	ఆం. సా. అ. చిం, మం.	వ్యాకరణశుద్ధి
3_220	పటహఫణవ ఢక్కా-హుడుక్కా-రావ (చిం. మం.)	పటహఫణవ ఢక్కా-రావ	M 209 చిం. మం.	రచనాగాంభీర్యము
3_233	సల్పుచుండె కేళీకృత సౌఖ్య కళాభిరాముఁడై	సల్పుచుండె సురతీకృత సౌఖ్యకళాభిరాముఁడై (చిం. మం.)	ఆం. సా. అ. చిం. మం.	గణసమన్వయము
3_235	వృకా-గ్రసర్పి-స్మసృణకర కృపాణి	వృకా-సృగర్పి-మసృణకర కృపాణీ వృకా-సృగర్పీ-మసృణకరకృపాణీ (చిం. మం.)	చిం. మం.	గణసమన్వయము

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశ్యక్రియాధాతువులు

మొదటి తరగతి

అందు	2-149
అంపు	2-38
అదరు	2-38
ఆనఁగు	3-134
అమరు	2-145
అరుగు	3-145
అలఁదు	3-159
ఆడు	2-48
ఇగురు	3-88
ఇడు	1-79
ఉడుగు	3-149
ఉబ్బు	3-161
ఉఱుకు	2-50
ఉలుకు	1-36
ఊఁగు	3-14
ఎక్కు	2-148
ఎదురు	3-67
ఎన్ను	3-72
ఎఱుఁగు	3-145
ఎసఁగు	2-156
ఏఁగు	2-8
ఏలు	2-2
ఒందు	1-66
ఒత్తు	3-149
ఒదవు	3-158
ఒనరు	3-1
ఒప్పు	3-142
ఒరగు	3-108
ఒలుకు	2-108
ఒసఁగు	1-15
ఓడు	2-84
ఓపు	3-94
ఓము	3-115
కంగు	3-79
కందు	1-45
కట్టు	3-134
కదలు	3-171
కదలు	2-33
కనలు	3-146
కప్పు	2-160
కమలు	3-111
కరఁగు	2-163
కఱచు	3-149
కలఁగు	3-24
కలుగు	3-126
కుందు	2-36
కులుకు	3-100
కూరు	3-150
కూలు	3-223
కెరలు	2-116
కొట్టు	2-160
కోరు	3-114
క్రందు	3-163
క్రమ్ము	3-171
క్రాఁగు	3-111
క్రాలు	2-29
క్రోలు	2-89
గిల్లు	2-106
చదువు	3-24
చల్లు	3-146

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

చాలు	3-145	త్రుళ్ళు	3-149
చిక్కు	2-27	దక్కు	3-88
చిమ్ము	2-154	దాఁటు	2-148
చిలుకు	2-126	దువ్వు	2-106
చీఱు	1-31	దొరుకు	3-97
చుట్టు	3-80	నగు/నవ్వు	1-2
చెందు	1-57	నమ్ము	2-148
చెదరు	1-2	నిండు	2-50
చెప్పు	3-205	నిక్కు	3-49
చెలఁగు	1-30	నిమురు	2-122
చెఱు	3-106	నొక్కు	3-105
చేఁపు	1-62	పండు	1-57
చేరు	2-83	పట్టు	2-205
చొక్కు	1-21	పడు	1-86
జరుగు	2-30	పరఁగు	3-42
జాఱు	3-46	పలుకు	2-58
తగు	3-4	పాడు	3-149
తగులు	3-4	పాఱు	1-64
తన్ను	2-146	పిదుకు	3-10
తప్పు	1-57	పుట్టు	1-26
తఱుము	3-157	పూను	1-15
తలంకు	3-147	పెట్టు	1-31
తిరుగు	1-81	పెనఁగు	3-134
తీరు	3-143	పొంగు	3-128
తుఱుము	3-159	పొందు	3-87
తూలు	1-63	పొగడు	1-79
తెగడు	3-106	పొగులు	1-59
తెరలు	3-12	పొదువు	2-107
తేలు	2-160	పొసఁగు	3-198
తొడుగు	3-171	పోరు	1-71
తొరఁగు	2-165	పోలు	2-179
తొలఁగు	2-72	ప్రేలు	2-160
తోలు	1-31	బెగడు	3-215
త్రాగు	3-149	బెదరు	3-120

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రదుకు	1-59	ఊరార్చు	3-106
మగుడు	3-217	ఏఁచు	3-150
మరలు	3-83	ఏడ్చు	2-33
మరగు	1-76	ఏర్చు	1-73
మసలు	3-171	ఒడుచు	3-142
మాను	2-12	ఒలుచు	2-131
మీటు	3-142	కఱచు	3-149
ముట్టు	2-74	కఱఁచు	2-25
ముదురు	3-45	కాంచు	3-97
మునుఁగు	2-5	కాచు	2-40
మెలఁగు	2-46	కుదుచు	2-34
మెసఁగు	3-142	కొలుచు	3-29
మొఱఁగు	3-95	గారవించు	3-145
మ్రింగు	2-58	గెలుచు	2-64
మ్రొక్కు	3-221	గ్రుచ్చు	3-175
రాలు	2-118	చెఱచు	2-16
రువ్వు	2-160	తలఁచు	1-78
వదఁకు	2-14	తాల్చు	1-55
వనరు	3-18	తుడుచు	3-171
వాడు	3-193	తులకించు	3-100
వీఁగు	3-9	తొంగలించు	1-66
వీడు	3-46	తెచ్చు	3-107
వెడలు	2-74	తోఁచు	1-64
వేఁడు	3-104	త్రోచు	1-8
సడలు	1-27	దాఁచు	3-35
సలుపు	3 66	నడచు	2-59
సాగు	3-188	నిలుచు	1-31
సోఁకు	2-181	నేర్చు	3-98
రెండవ తరగతి		పఱచు	2-50
		పాచు/పాయు	1-29
అడఁచు	1-84	పిచ్చలించు	3-98
అనుచు	2-60	పిలుచు/పిల్చు	3-15
అప్పగించు	1-83	పురుడించు	1-28
ఊఁచు	2-156	పెంచు	3-202

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రోచు	1-1
బుజ్జగించు	3-106
పనుచు	3-202
మరచు	3-134
ముంచు	1-48
ముడుచు	2-148
మెచ్చు	1-9
వగచు	1-13
వెఱచు	2-9
వైచు	1-65

మూడవ తరగతి

అరయు	2-20
అలయు	2-30
అవియు	2-15
ఉమియు	2-180
ఎగయు	3-104
ఎనయు	2-151
ఏయు	2-9
కలియు	2-159
కాయు	3-187
కినియు	3-77
కురియు	1-88
కోయు	3-49
క్రాయు	2-161
గునియు	2-169
చేయు	1-61
జడియు	3-170
తివియు	2-122
నవయు	2-10
నెఱయు	3-153
దయ్యు	2-116
డాయు	2-180
పాయు	2-29
పూయు	2-163
పొలయు	1-52
పోయు	3-138
బలియు	3-80
మెఱయు	1-34
మెలయు	3-202
మేయు	2-115
మొనయు	3-152
మ్రోయు	1-4
రాయు	3-150
వడియు	3-111
విడియు	3-137
వెలయు	3-39
వేయు	3-56
వ్రేయు	2-32

నాల్గవ తరగతి

అను	2-4
కను	2-43
కొను	2-43
చను	2-48
మను	2-76
విను	1-60

ఐదవ తరగతి

అగు	2-60
ఇచ్చు	2 57
ఉండు	3-144
కాన్	2-38
చూచు	2-35
చొచ్చు	2-51
తెచ్చు	3-96
పోవు	2-79
వచ్చు	3-103
వలచు	2-11
వలయు	2-59

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్సమ క్రియాధాతువులు

అంకురించు	3-104
అంగీకరించు	1-15
అతిశయిల్లు	1-28
అనుకరించు	2-74
అనుసరించు	2-135
అభినందించు	3-41
అభివర్ణించు	1-15
అర్పించు	1-73
అవధరించు	2-2
ఆకర్ణించు	2-20
ఆఘ్రాణించు	2-136
ఆచరించు	2-67
ఆదరించు	2-20
ఆలించు	3-145
ఆలోకించు	2-20
ఆవహిల్లు	2-104
ఆవిర్భవించు	2-127
ఉదయించు	1-23
ఉద్భవిల్లు	2-30
ఉల్లసిల్లు	2-52
ఊహించు	2-78
కలహించు	1-56
కల్పించు	2-89
కాంక్షించు	3-78
గణించు	2.82
ఘటియించు/	3-142
ఘటించు	3-177
ఘట్టించు	1-90
చరించు	1-32
చలియించు	2-79
చింతిల్లు	3-28
జనించు	1-18
తేజరిల్లు	1-34
ధరించు	2-126
దీపించు	3-215
నటించు/	1-4
నటియించు	2-156
నర్తించు	1-4
నియమించు	3.154
నియోగించు	2-49
నిరీక్షించు	3-130
నిరూపించు	3-68
నిర్మించు	1-10
నిర్వర్తించు	1-87
నిశ్చయించు	3-154
నుతియించు	1-35
పఠించు/	3-9
పఠియించు	3-20
పల్లవించు	3-221
పరిణమించు	1-57
పాలించు	1-57
ప్రవేశించు	3-220
ప్రశంసించు	1-16
ప్రాపించు	3-161
ప్రార్థించు	3-168
ఫలియించు	3-195
భజించు	1-75
భక్షియించు/	3-145
భరించు	3-98

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

రంజిల్లు	3-189	వీక్షించు	2-173
రచించు/	1-34	శపియించు	3-58
రచియించు	1-15	శాసించు	3-205
రాగిల్లు	2-44	శోధించు	3-20
లంఘించు	2-54	సంక్రీడించు	3-39
వచించు	3-133	సంధించు	3-223
వరియించు	3-97	సండిల్లు	1-4
వర్ణించు	1-90	సంభావించు	2-104
వసించు/	3-33	సంభ్రమించు	3-94
వసియించు	2-27	సంవీక్షించు	3-122
వహించు	1-49	సన్మానించు	3-124
వారించు	2-9	సుఖియించు	2-20
విజృంభించు	3-142	సూచించు	2-102
వితర్కించు	3-30	సేవించు	1.77
విశ్రమించు	3-7	హరించు	2-81
విహరించు	2-90	హర్షించు	3-145

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్ద పల్లవములు

అదిరిపాటు	3-140	తడబడు	3-92
అరుగుఁదెంచు	3-145	తలఁగ్రుచ్చు	3-215
అరుగుఁదేర	2-80	తలపోయు	3-138
అల్లలనాడు	3-79	తు[illegible]రాడు	2-39
ఈగను	3-195	తెరలిపడు	3-145
ఈఁదేఱు	3-134	తేటపడు	2-31
ఉక్కడంగు	2-19	తొలకాడు	3-233
ఉట్టిపడు	2-94	తోతేరు	3-96
ఉబుసుపుచ్చు	2-102	దారవోయు	3-169
ఏగుదేరు	3-164	నడయాడు	2-35
ఏతేరు	3-142	నిండారు	2-91
ఒత్తివచ్చు	3-149	నిద్రవోవు	2-34
ఓపజాలు	3-93	నీరార్చు	2-122
ఓలార్చు	3-106	నెలకట్టు	3-171
కనుపట్టు	2-74	పరువెత్తు	2-78
కడుపారు	1-57	పెంపొందు	3-196
కూడియాడు	2-35	పెనగొను	2-60
కొండాడు	3-133	పెల్లుబ్బు	3-161
కొంచుపోవు	2-28	ఫోకార్చు	2-112
కొనియాడు	2-48	పైకొను	3-212
కొమరారు	2-191	బయల్పడు	3-82
కైకొను	2-67	మిన్నుముట్టు	2-19
కైసేయు	3-158	ముద్దాడు	3-106
గుదిగ్రుచ్చు	3-175	మేలుకొల్పు	1-80
గేలిబుచ్చు	3-99	మేలేర్చు	3-175
చనుఁదెంచు	2-48	ముచ్చటదీఱు	1-61
చిగురొత్తు	1-84	ముద్దుసేయు	1-61
చిన్నవోవు	2-147	మైమఱచు	3-142
చుట్టుముట్టు	3-80	పలకపాఱు	1-86
చూపట్టు	2-8	లెక్కసేయు	3-15
చూఱలాడు	3-164	వసివాడు	3-193
చేకూఱు	3-134	విఱ్ఱవీగు	3-10
చేపట్టు	3-204	వెంపరలాడు	3-77
డీలుపడు	1-86	సమకూఱు	3-134

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథ సూచిక

1. అమరకోశము - సంస్కృతాంధ్ర వ్యాఖ్యాసహితము :
   వావిళ్ళ ప్రచురణము. 1962.
2. అప్పకవీయము - కాకునూరి అప్పకవి :
   క్రొత్తకూర్పు - వావిళ్ళ ప్రచురణము 1966.
3. అప్పకవీయ భావప్రకాశిక - రావూరి దొరస్వామి శర్మ :
   త్రివేణీ పబ్లిషర్సు, మదరాసు 1967.
4. అష్టదిగ్గజములు - అష్టదిగ్గజ వర్ధంత్యుత్సవోపన్యాస సంపుటము:
   అష్టదిగ్గజ వర్ధంత్యుత్సవ సమితి ప్రచురణము, బషీర్‌బాగ్,
   హైదరాబాదు.
5. అష్టదిగ్గజములు - క. పాండురంగశర్మ :
   క్వాలిటీ పబ్లిషర్సు, విజయవాడ 1961.
6. అష్టదిగ్గజ కవి సమాజములో రాయల నాశ్రయించిన
   తొలికవి ఎవరు? - కె. ఎస్. కోదండరామయ్య :
   శివదేవ యాంధ్ర గ్రంథమాల, హోసూరు 1972.
7. ఆంధ్ర కథాసరిత్సాగర గద్య ప్రబంధము :
   సం. 5. వేదము వెంకటరాయశాస్త్రి 1929.
8. ఆంధ్రకవుల చరిత్రము - శ్రీ వీరేశలింగం పంతులు :
   హితకారిణీ సమాజము, రాజమండ్రి 1949.
9. ఆంధ్రకవి తరంగిణి - శ్రీ చాగంటి శేషయ్య :
   హిందూధర్మ శాస్త్ర గ్రంథనిలయము. కపిలేశ్వరపురం,
   తూ. గో. జిల్లా 1953.
10. ఆంధ్ర ప్రబంధ అవతరణ వికాసము -
    డా॥ కె. వి. ఆర్. నరసింహము :
    ఆంధ్ర యూనివర్శిటి ప్రెస్ 1965.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. ఆంధ్రుల సాంఘిక చరిత్రము - శ్రీ సురవరము ప్రతాపరెడ్డి :
ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు 1950.

12. ఆంధ్ర సాహిత్య చరిత్ర - ఆచార్య పింగళి లక్ష్మీకాంతము :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు 1976.

13. ఆంధ్ర సాహిత్యదర్పణము -
విశ్వనాథ కవిరాజ గీర్వాణగ్రంథమునకు అనువాదము :
శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులు 1035.

14. ఆముక్తమాల్యద (పర్యాలోకనము) -
వెల్దండ ప్రభాకరామాత్యుడు :
సాహిత్య నికేతనము, హైదరాబాదు 1958.

15. ఆముక్తమాల్యదా సౌందర్యము-తుమ్మపూడి కోటీశ్వరరావు :
మలయకూట ప్రచురణలు-౧. ప్రీడమ్ ప్రెస్. మద్రాసు 1971.

16. ఉద్భటారాధ్య చరిత్ర - తెనాలి రామకృష్ణకవి-1970 :
పరమేశ్వరీ పబ్లికేషన్, తెనాలి 1970.

17. ఋగ్వేద సంహిత-ప్రథమాష్టకము -
బ్రహ్మశ్రీ మన్నవ బుచ్చయపంతులుగారు :
శ్రీ రాజారామ్ మోహన్‌రాయ్ ప్రెస్, మద్రాసు 1900.

18. కలై కలంజియమ్- Vol. VII. తమిళ్ వళర్చి కళగమ్ :
కలై కలంజియ అలువులగమ్, చెన్నై 1960.

19. కవిత్రయు కవితారీతులు తరువాతి కవులపై వారి ప్రభావము :
దేశిరాజు భారతీదేవి 1959.

20. కవిజనాశ్రయము - వేములవాడ భీమకవి :
ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రకాశితము-౩. 1917.

21. కుమారసంభవము - నన్నెచోడకవి :
వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాస్ 1961.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22. కృష్ణరాయ విజయము - కుమార ధూర్జటి :
వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్,
ఆది సరస్వతీనిలయ ముద్రాక్షరశాల, చెన్నపురి 1914.

23. కావ్యాదర్శమ్ - దండి :
వావిళ్ళ ప్రచురణము 1930.

24. కావ్యాలంకార చూడామణి - విన్నకోట పెద్దన :
వేదం వేంకటరాయ శాస్త్రి అండ్ సన్స్, మద్రాసు 1936.

25. కావ్యాలంకార సంగ్రహము - భట్టుమూర్తి :
వివరణకర్త : సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి :
యం. శేషాచలం అండ్ కంపెని, మద్రాసు 1936.

26. కావ్యాలంకార సూత్ర - వామన :
వాణీ విలాస్ ఎడిషన్ 1909.

27. చిత్రమీమాంస - అప్పయ దీక్షిత :
కావ్యమాల ఎడిషన్ 1898.

28. తెలుగు కావ్యాలంకారికలు - డాక్టర్ జి. నాగయ్య :
ఫ్రీడమ్ ప్రెస్, మద్రాసు 1968.

29. తెలుగుభాషలో ఛందోరీతులు -
విద్వాన్ రావూరి దొరస్వామి శర్మ :
పెల్డన్ ప్రెస్, మద్రాసు 1962.

30. తెలుగు వాక్యం - చేకూరి రామారావు :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు 1971.

31. త్రిలిఙ్గ లక్షణశేషము అను ప్రౌఢవ్యాకరణము -
తత్త్వబోధనీ వ్యాఖ్యాసమేతము :
శ్రీ విలాస ప్రచురణలు, ఇచ్ఛాపురం, రాజమండ్రి 1963.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

32. ధ్వన్యాలోకమ్-ఆనందవర్ధన , Ed. S. కుప్పుస్వామి శాస్త్రి : రిసర్చ్ ఇన్స్టిట్యూట్. మద్రాస్ 1944.

33. పారిజాతాపహరణము - ముక్కు తిమ్మనార్యుడు : వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ 1960.

34. ప్రథమాంధ్ర మహాపురాణము - ప్రబంధ కథామూలము - డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం : శ్రీ వాణి, 1-8, 702/105. నల్లకుంట, హైదరాబాద్ 1973.

35. ప్రబంధ మణిభూషణము - పూర్వకవి సంచితము : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1971.

36. ప్రబంధ వాఙ్మయ వికాసము-రాయలయుగము - డాక్టర్ పల్లా దుర్గయ్య : ఆంధ్ర రచయితల సహకార సంఘ ముద్రణాలయము, విద్యానగరము, హైదరాబాదు 1973.

37. బాలవ్యాకరణము - చిన్నయసూరి, టీకాప్రణేత విద్వాన్ దూసి రామమూర్తి శాస్త్రి : వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ 1967.

38. భరతనాట్య శాస్త్రం - అభినవగుప్త : ఓరియంటల్ ఇన్స్టిట్యూట్, బరోడా 1957.

39. రాజశేఖర చరిత్రము - మాదయగారి మల్లన : చింతామణీ ముద్రాక్షరశాల 1899.

40. రాజశేఖర చరిత్రము - మాదయగారి మల్లన : మంజువాణీ ముద్రాక్షరశాల 1937.

41. రాజశేఖర చరిత్రము - మాదయగారి మల్లన : ఆంధ్ర సాహిత్య అకాడమీ ముద్రణము 1937.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

42. రాగ తాళ చింతామణి - పోలూరు గోవిందకవి :
మెద్రాస్ గవర్నమెంట్ ఓరియంటల్ సీరిస్,
No. IV. LXXXIX 1952-

43. రాయవాచకము - విశ్వనాథ రాయని స్థానపతి :
ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రచురణము, సంఖ్య 33 1933.

44. వృత్తరత్నాకరమ్ - శ్రీ భట్ట కేదారవిరచితమ్ :
మోతిలాల్ బనారసీ దాస్, ఢిల్లి 1972.

45. వాల్మీకి రామాయణము - యుద్ధకాండ -
గట్టుపల్లి శేషాచార్యులు :
శశిలేఖా ముద్రాక్షరశాల 1903,

46. విక్రమార్క చరిత్రము, జక్కన :
ఆంధ్రసాహిత్య అకాడమీ ముద్రణము 1967.

47. విజయనగర సామ్రాజ్యమందలి ఆంధ్ర వాఙ్మయ చరిత్రము -
టేకుమళ్ళ అచ్యుతరావు :
శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల, పిఠాపురము 1939.

48 విక్రమార్జున విజయ - పంపకవి :
కర్ణాటక సాహిత్య పరిషత్తు, బెంగుళూరు 1926.

49. విజ్ఞాన సర్వస్వము - Vol. III.
తెలుగు భాషాసమితి విశ్వవిద్యాలయ భవనము, మద్రాసు 1959.

50. శృంగారనైషధము - మహాకవి శ్రీనాథప్రణీతము :
వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్ 1961.

51. శారదాతనయ విరచిత భావప్రకాశనము -
జమ్మలమడక మాధవరామశర్మ :
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, హైదరాబాద్ 1973.

52. శైవాచార సంగ్రహము - తిరుమలనాథ కవి :
మెద్రాస్ గవర్నమెంట్ ఓరియంటల్ సీరిస్, No. LXXIV.
Ed. జి. కె. సోమయాజి 1951.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

53. శ్రీ కాళహస్తి మాహాత్మ్యము - శ్రీ ధూర్జటి :
వెంకట్రామ గ్రంథమాల, మద్రాసు 1967.

54. శ్రీ మదాంధ్ర మహాభారతము - ఆది సభాపర్వములు -
నన్నయభట్టు :
వావిళ్ళ రామస్వామి అండ్ సన్స్, మద్రాసు 1964.

55. సమగ్ర ఆంధ్రసాహిత్యం - ఆరుద్ర :
యం. శేషాచలం అండ్ కో., మద్రాసు. 1965.

వ్యాసములు

1. అష్టదిగ్గజములు - నిడదవోలు వెంకట్రావు :
ఆంధ్రపత్రిక ఉగాది సంచిక, మన్మథ.

2. అష్టదిగ్గజములు - శ్రీ మధునాపంతులు సత్యనారాయణశాస్త్రి :
భారతి. 1945 ఏప్రిల్.

3. గ్రంథవిమర్శనము - అష్టదిగ్గజములు - ఎస్. కె. :
భారతి, 1962 జనవరి.

4. రాజశేఖర చరిత్రము - మాదయగారి మల్లన,
ఎస్. వీరేశ్వర దీక్షితులు, ఎం. ఏ.
ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక 1935.

5. మాదయగారి మల్లన - చేకుమళ్ళ అచ్యుతరావు :
ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక 1937.

6. మాదయగారి మల్లన - బండారు తిమ్మయ :
ఆంధ్రపత్రిక ఉగాది సంచిక, శుక్ల.

7. Saiva Philosophy—G. Chenna Reddy,
Sri Venkateswara University, Oriental Journal 1972.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగ్ల గ్రంథములు

1. A History or Indian Philosophy Vol, V
   Surendranath Dasagupta
   Southern School of Saivism. 1955

2. A History of Telugu Literature
   P. Chenchaiyya & Raja
   M. Bhujanga Rao.

3. A History of South India - K. A. Neelakanta Sastry
   Oxford University press. 1955

4. A Kannada English Dictionary - Rev. F. Kittel
   University of Madras. 1969

5. A Study of the Language of Nannechoda Deva's
   Kumarasambhavam - L. B. Sankara Rao
   Unpublished thesis, 1967

6. Biographical Sketches of the Dekkan Poet
   Kavali Venkata Rama Swami, 1829

7. Bulletin of the Government Oriental Manuscript
   Library Ms. Vol. II No. 2
   Ed. by T. L. Narasimha Rao, 1949

8. Casselle's Classified Quotations
   W. Gurney Benham, 1924

9. Epigraphia Indica, Vol, VI
   Archeological Survey of India. 1894

10. Encyclopidia Religion and Ethics. Vol. II
    Ed. James Hastings - 1909
    Edinburgh T & T CLARK

11. History of Sanskrit Poetics - Mahopadyaya P. V. Kane
    Motilal Banarasi Dass, Delhi. 1971

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. Ksemendra studies — Dr. Suryakanta
Poona Oriental Series No. 91. 1954

13. New Catalogue Catalogorum. Vol. III
Ed. Dr. V. Raghavan, M.A,.Ph.D.
University of Madras, 1964

14. Some Mile Stones in Telugu Literature
C. R. Subramaiah Pantulu — Kitchenes Press. 1915

15. Tamil - Lexicon. Vol. V Part I
University of Madras, 1932

16. Telugu Verbal Bases— Badriraju Krishnamurthy
University of California Press. 1961

17. The Cultural Heritage of India. Vol. IV
Ramakrishna Mission. 1969

18. The Encyclopedia Americans. Vol. III
America Corporation. 1829

19. The Encyclopedia Britinica Baltimore to
Braila. Vol. 3 1768

20. T. T. Devasthanam Epigraphical Report. 2x: 72

21. T. T. Devasthanam Inscriptions — Inscriptions
of Krishnaraya's time. Translated and Edited
by Pandit V. Vijayaraghavacharya. 1935

22. Vaishnavism, Saivism and Minor Religious
System — R. G. Bhandarkar.
Collected works of R. G. Bhandarkar
Book IV. Poona. 1933

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
6747

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accos on
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar